తిరుక్కుఱళ్

తమిళ వ్యాఖ్యానం

కలైజ్ఞర్ డా॥ ము. కరుణానిధి

తమిళ మూలం

తిరువళ్లువర్

తెలుగు అనువాదం

ఆచార్య శ్రీపాద జయప్రకాశ్

హైదరాబాద్ బుక్ ట్రస్ట్

Tirukkural
by Tiruvalluvar
తిరుక్కుఱళ్, తిరువళ్లువర్

ధర : 350/-
తమిళ మూలం : తిరుక్కుఱళ్ ః కలైజ్ఞర్ ఉరై, 1996
మొదటి ముద్రణ : 2022
అనువాదం : జయప్రకాశ్
ప్రతులకు : హైదరాబాద్ బుక్ ట్రస్ట్,
ఫ్లాట్ నెం. 85, బాలాజీ నగర్
గుడిమల్కాపూర్, హైదరాబాద్ – 500 006
ఫోన్ ః 040–23521849

ముద్రణ : అనుపమ ప్రింటర్స్,
126, శాంతినగర్, హైదరాబాద్ – 500 028
ఫోన్ ః 040–23391364, 23304194
Email:anupamaprinters@yahoo.co.in

Mission Statement

This is an initiative of the Tamil Nadu Textbook and Educational Services Corporation (TNTB & ESC) under the aegis of one of the announcements of the School Education Dept for the year 2021-22, to identify and translate into English, Tamil literary works, that they might enhance the reach of Tamil antiquity, tradition and contemporaneity and enrich World literature and to also translate significant literary voices from other Dravidian languages into Tamil. Both ventures are to be undertaken as either independent or joint publications with collaborating publishers.

Members, Academic Advising Committee (Translation)

1. Dr. R. Balakrishnan, IAS, Researcher and Writer
2. Thiru. S. Ramakrishnan, Writer
3. Thiru. S. Madasamy, Educationist

Project Execution Team

1. Thiru. Dindigul I. Leoni, Chairperson, TNTB & ESC
2. Dr. D. Manikandan, IAS, Managing Director, TNTB & ESC
3. Dr. S. Kannappan, Member Secretary, TNTB & ESC
4. Thiru. R. Dhayalan, Financial Advisor, TNTB & ESC
5. Dr. T. S. Saravanan, Deputy Director (Translations), TNTB & ESC
6. Thiru. K. Subramani, Deputy Director (Publications), TNTB & ESC
7. Thiru. M. Appanasamy, Consultant, TNTB & ESC
8. Tmt. Mini Krishnan, Co-ordinating Editor, TNTB & ESC
9. Tmt. Gita Ramaswamy, Regional Co-ordinator -Telugu, TNTB & ESC

విషయ సూచిక

I. ధర్మం

II. అర్థం

III. కామం

ముందు మాటలు

హిమాలయ పర్వతాన్ని బంగారు శాలువతో కప్పడానికి ప్రయత్నించడమూ, తిరుక్కుఱళ్‌కు వ్యాఖ్యానం రాయడమూ ఒకటేనని నేను తెలియని వాణ్ణి కాదు. మున్నూటఏభైనాలుగు కుఱళ్ పద్యాలకు 'కుఱళోవియం' రచించిన తరువాత వెయ్యిన్ని మున్నూట ముప్పై కుఱళ్ పద్యాలకు వ్యాఖ్యానం రాయాలనే ఉత్సాహం నాలో పెల్లుబికింది. దానిని పూర్తిచేసి సంతోషించడం కోసం 'మురసొలి' దినపత్రికలో ప్రతిరోజూ నేను రచించిన తిరుక్కుఱళ్ వ్యాఖ్యానాల సంకలనమే ఈ గ్రంథం.

వళ్లువర్ జీవించి ఉన్న కాలానికి చెందిన నమ్మకాలు, సంప్రదాయాలు, వీటిని గురించిన వారి దృష్టి మొదలైన వాటిని వ్యతిరేకించకుండా, బలవంతంగా నా అభిప్రాయాలను రుద్దకుండా, కుఱళ్ పద్యాలలో వారు ప్రయోగించిన పదాలకు ఇంతవరకు వ్యాఖ్యాన కర్తలు స్వీకరించిన అర్థాలు మాత్రమేకాక తమిళంలో మరొక అర్థం కూడ ఉందనే వాస్తవాన్ని గుర్తించి, నేను భావిస్తున్నట్లు వారు భావించినారా అని చూడక వారు భావించి రచించినది ఏది? అనేది తెలుసుకోవడంలో మాత్రమే ఆసక్తి కలిగి నా బుద్ధి సూక్ష్మతకు, జిజ్ఞాసకు అందినంతవరకు ఈ బంగారు శాలువను నేశాను.

'దైవస్తుతి' అనే అధ్యాయం శీర్షికను 'ప్రార్థన' అని పేర్కొన్నాను. వళ్లువర్‌ను భగవద్విశ్వాసం గలవాడు, లేక భగవద్విశ్వాసం లేనివాడు అనే వాద వివాదాల్లో ఇరికించడానికి నేను ఇష్టపడలేదు. 'ప్రార్థన' అనే అధ్యాయంలోని కుఱళ్ పద్యాలకు నేను రచించిన వ్యాఖ్యానాల ద్వారా దీనిని గ్రహించవచ్చు.

అంతేగాక నేను ఇవ్వవలసిన విశదీకరణలకు చాలావాటికి ఈ గ్రంథాన్ని వెలువరించిన తిరుమగళ్ ప్రచురణ నిలయం వారి తరఫున ప్రచురణకు ముందు మాటలు రచించిన డా॥ తిరు నన్నన్ గారు సమాధానాలు చెప్పారు. తమ 'సంపాదకుల మాటల'ను ఇంచుమించు 'మదింపు మాటలు'గా రాసిన తమిళ పండితులు డా॥ నన్నన్‌గారికి నా కృతజ్ఞతలు.

తొలి పలుకులను అందమైన కవితా సందేశంగా రూపొందించిన, జాతిగౌరవాన్ని కాపాడిన, ప్రియమైన ఆచార్య వరేణ్యులు పెద్దలు అన్బళగనార్ గారికి నా కృతజ్ఞతలు. ఈ గ్రంథాన్ని నా తమిళానికి కానుకగా చేసి తమిళ ప్రజలకు సమర్పిస్తున్నాను.

ప్రియమైన

(ము. కరుణానిధి)

ఆచార్యుల అభినందనము

ఆలోచనలన్నీ సమున్నతంగా ఉండాలని నిర్ధారించి
హృదయంలో పెల్లుబికే ఆలోచనలను పరిశీలించి
మతసంబంధమైన ఊహాపోహలను తిరస్కరించి
ఉపకార చింతనయే స్వీకార యోగ్యమైనదని చెప్పారు వళ్లువర్.

చేసే వృత్తుల్లోనే భేదంగాని పెరిమె ఏ ఒక్కదానికో కాదనీ
పుట్టుకతో ప్రాణులన్నీ సమానులేనని చెప్పి
పుట్టుక కారణంగా వర్ణానికో నీతి అని చెప్పే
దుర్నీతి పరులైన మనునీతివాదులను నిరసించారు వళ్లువర్

కీర్తితోపాటు ఐశ్వర్యాన్నిచ్చే ధర్మం కంటె మించినది వేరేదీ లేదనీ,
సోమరితనానికి మించిన హాని వేరేదీ లేదనీ, నిష్కళంకమైన హృదయంలో
సంతోషం పొంగులు వారుతుందనీ, ఈర్ష్యాసూయలు దూరం చేసుకోవాలనీ
కఠినంగా మాట్లాడ్డం మానుకోవడమే ధర్మమనీ
ప్రయత్నం వలన ప్రయోజనం హాని కలిగించక సంపాదించాలన్నదేననీ
నిష్కళంకమైన ప్రేమానందాలే జీవితానికి సహచరులనీ
వంచన లేని మనోబంధం పంచేంద్రియాలను జయించగలదనీ
దోషరహితమూ, ప్రశస్తమూ అయిన జీవన మార్గాన్ని దర్శించారు వళ్లువర్.

భగవంతుడు, దేవుడు, సర్వేశ్వరుడు అంటూ ప్రార్థిస్తారు
పరిపూర్ణగుణం పొందడానికి 'ప్రార్థన' ఏది? అనీ
మరుజన్మ, ఆత్మ, స్వర్గం అనీ విశ్వసిస్తారు
ఈ జన్మలో కీర్తిని పొందడానికి మార్గం ఏది? అనీ
ఎత్తిన జన్మ 'కర్మఫలితం' అనీ, 'తలవిధి' అనీ నమ్ముతారు
పరిభ్రమించే ప్రకృతి పరిణామమే 'విధి' అనీ
ప్రజల అంతరంగ అంధకారాన్ని తొలగించి వివేకాన్ని పెంపొందించి

ప్రజా జీవనానికి తోడుగా ఉండేది (ముప్పాల్) తిరుక్కుఱళ్.
ఆకాశంలో సంచరించే మేఘాలు వర్షించే స్వచ్ఛమైన నీటివలె
సుభాషితంగా వళ్లువర్ అందించిన తిరుక్కుఱళ్ ఉన్నప్పటికీ
ఈ నీతి గ్రంథానికి వ్యాఖ్యానం రచించిన పది మంది తాము
తమ తమ మతాలకు అనుగుణంగా రంగులను రుద్దారు
ఆస్తికులేమో సంస్కృత భాషను చొప్పించారు. అందువలన
కుఱళ్ నీతి ప్రశస్తిని ఆవిష్కరించ లేని వారయ్యారు.

ఇరవయ్యో శతాబ్దపు పునరుజ్జీవనం కారణంగా
వ్యాఖ్యానాలు రచించిన అసమానులైన పండితులు ఎందరెందరో
వాళ్ల పేర్లు చెప్పుకుంటూపోతే అంతు ఉండదు
పరిశోధనా దృక్పథంతో వ్యాఖ్యానం చెప్పినవారు కొందరు
నూతనమైన ఆలోచనలను రేకెత్తించేదిగా ఉన్నప్పటికీ
ఛాందస భావాలనే ధూళిని తొలగించడానికి వీలుకాదనీ, అలా
తొలగించడానికి ప్రయత్నించినవారు అంగీకరింపబడని వారుగానే మిగిలిపోయారు.
వళ్లువర్ రూపాన్ని కల్పనాదృష్టితో దర్శించినట్లు
వళ్లువర్ ఆలోచనలు కూడ వ్యాఖ్యానకర్తల భావాలకు తగినట్లు మారింది.

ఎవరెవరి వ్యాఖ్యానాలను అధ్యయనం చేసినప్పటికీ
ఆ వ్యాఖ్యానాలు నిజతత్త్వాన్ని అన్వేషించే ఉత్సాహంలో
తిరుక్కుఱళ్‌ను హేతువాద దృష్టితో చూడ్డం వలన
వాస్తవం తెలుసుకునే శక్తి రోజురోజుకూ పెరిగింది.
తిరుక్కుఱళ్ చెప్పిన జీవన మార్గం ఒకటే; అది
ద్రావిడ సంప్రదాయపు ఊటబావి, అందువలన
తమిళవేదం అంతరార్థాన్ని అందరూ సులభంగా అర్థం చేసుకునేలా
తిరుక్కుఱళ్ భావాలను కలైజ్ఞర్‌గారు వ్రాయవలసి వచ్చింది.

కుఱళ్ పద్యం చెప్పే భావం ఒకటే అయినప్పటికీ
కుఱళ్ భావాలను అర్థం చేసుకునేవారు భిన్నంగా ఉండడం వలన
కుఱళ్ పద్యం పదాల అర్థాలను మాత్రం పైపైన చూడక
కుఱళ్ నీతిని హృదయంలో హత్తుకునేలా వ్యాఖ్యానించారు కలైజ్ఞర్‌గారు.

విస్పష్టమైన ఆలోచకుడు, పరిపూర్ణ పాండితీ సముపేతుడు
సూక్ష్మేక్షికతో, విశాలహృదయంతో ఆలోచించే విచారశీలుడు
లోతైన భావాలు, అకుంఠిత స్థైర్యం గల ప్రాజ్ఞుడు
విజయలక్ష్మిని వరించే వాక్పటుత్వం గల వాగ్మి; సోమరితనానికి దుర్మిత్రుడు
లక్ష్యసాధనయే తన సిద్ధాంతంగా స్వీకరించిన దక్షుడు
అనుకున్నది అనుకున్నట్లు నేరవేర్చగల సమర్థుడు
హేతువాద విజ్ఞాని; సంస్కృతీ సంప్రదాయాలను విస్మరించని నెరవాది
ఉప్పొంగే నడకతో, 'సంగతమిళ్' సారాన్ని అందించిన పారంగతుడు
చలువరాతి శిల్పాన్ని పోలిన 'కుఱళోవియం' సారాన్ని అందించిన విజ్ఞుడు
శైలీ రామణీయకంతో రాయగల చతురుడు కలైజ్ఞర్
'నేల వాలుతున్నది మనమైనప్పటికీ
జీవించేది తమిళంగా ఉండాలి' అని సాహసించి
తమిళమే తన ఊపిరిగా జీవించిన వదాన్యుడు
జాతి క్షేమాన్ని, భాషా క్షేమాన్ని రక్షించడమే తన
సేవయని, కర్తవ్యమని చాటిన మహామనీషి!
ఆత్మగౌరవం పితామహుడు పెరియార్
భావాలను సంరక్షించిన కుమారుడు!
జాతిగౌరవాన్ని కాపాడిన అన్నాదురైగారి
హృదయాన్ని కొల్లగొట్టిన తమ్ముడు!
జాతిప్రజల హీనత్వాన్ని నిర్మూలించడానికి
ప్రయత్నించేవారి సహచరుడు!
లక్ష్యసాధనలో కలైజ్ఞర్
నా గౌరవానికి పాత్రుడైన స్నేహితుడు!

సేవాభావంలో, త్యాగంలో, శక్తి సామర్థ్యాలలో, పొందిన
అర్హతలలో తమిళజాతికి నాయకులైన కలైజ్ఞర్‌గారు
తమిళ జీవితాన్ని సమ్మోహితంచేసే 'మాయ'ను తొలగించి
ఉజ్జీవింపచేసే మార్గమైన కుఱళ్ ధర్మాన్ని వివరిస్తూ
నేడు తన మేధాశక్తి నైపుణ్యంతో వ్యాఖ్యానించారు.
దాని సూక్ష్మాలను తెలుసుకోవడం అంత సులభమా మనకు!

తేనె తుట్టె తిరుక్కుఱళ్ అని భావిస్తే
దాని పిండితార్థమే (తేనె) ఈ వ్యాఖ్యానమని చెబుతాను
తీయనైన తేనె మాధుర్యం మాత్రమేకాదు
ఔషధ ప్రయోజనం కూడ ఈ వ్యాఖ్యానం ప్రత్యేకత!
చదవడానికి, ఆకళింపు చేసుకోవడానికి
సులభమైన ఈ గ్రంథం
నిద్రను తొలగించుకొని లేచే తమిళునికి ఒక కరదీపిక!
యువతరానికి తమ జీవితంలో
అంధకారాన్ని తొలగించి మార్గాన్ని చూపే దివ్య జ్యోతి!

– క. అన్బళగన్

సంపాదకుల మాటలు

ఆచార్య మా. నన్నన్ M.A. Ph.D.,

కలైజ్ఞర్‌గారి వ్యాఖ్యాన సంవృద్ధిని 1) ఆవశ్యకత 2) ప్రార్థన 3) భార్యావిధేయత 4) విధి 5) పెక్కు విశిష్టతలు – అని అయిదు శీర్షికలుగా విభాగించుకొని వివరించడమే ఈ ఊపోద్ఘాతం బాధ్యతగా భావింపబడుతోంది. వీటిలో ప్రార్థన (వళిబాడు) అనేది దైవస్తుతి (కడవుళ్ వాళ్త్తు) అనే విభాగానికి కలైజ్ఞర్‌గారు పెట్టిన సరియైన పేరు. అనుసరించడం అనే అర్థంలో ప్రార్థన అనే పేరు దానికి చక్కగా సరిపోతుంది. మొదట కలైజ్ఞర్‌గారి వ్యాఖ్యానం ఆవశ్యకత గురించి కొంత చెప్పబడుతుంది.

1) ఆవశ్యకత:

'అన్నం పెట్టినవాడు ఊపిరి పోసిన వాడే' అనీ, దానం, ధర్మం అనీ – చెప్పుకునే మాటలకు కారణం ఏమిటి? లోకంలో లేమి ఉండడమే కదా! అది మాత్రమే దానానికి కారణమా? ఉండవలసినది లేక పోయినట్లయితే అంటే ఆస్తిపాస్తులు లేకుంటే దానం ఏర్పడి ఉండదు కదా! అందువలన ప్రపంచంలో పేదరికమూ ఉంది. దానికి విరోధి అయిన సంపద కూడా ఉంది. దాని కారణంగానే దాన ధర్మాలు పుట్టాయి.

ఈ పరిస్థితి ద్వారా మనం మరొక విషయాన్ని కూడ తెలుసుకో గలుగుతున్నాము. అది ఏదంటే – తమ అవసరాలకు అధికంగా కొందరి దగ్గర సంపద ఉంది. అందువల్లనే వేరే కొంతమంది అవసరాలకు అది అందడం లేదు అన్నదే. మరి కొంత వివరంగా దీని గురించి చెప్పాలంటే ఈ ప్రపంచం పేదరికంలో కష్టపడడానికి కారణం వస్తువులు లేకపోవడం కాదు; ఆ వస్తువులు అందరికీ లభించే ఏర్పాటు లేకపోవడమే.

ఆ విధంగానే ప్రజా జీవనం సజావుగా సాగాలంటే అత్యవసరమైన సచ్ఛీలం అంటే సత్ప్రవర్తన, దానికి సంబంధించిన అంశాలన్నీ అత్యావశ్యకాలే. నేడు ప్రపంచంలో

ఈ సచ్ఛీలత అంటే ప్రజాజీవన విధానం వ్యాపారమై తలకిందులుగా మారుతుండడం మనం చాలా మంది చూసి కన్నీరు కార్చేవారుగా, చేతులు నలుపుకొనేవారుగా, ఆరాటపడే వారుగా, తహతహలాడేవారుగా ఉన్నాము. లోకంలో ధర్మం లేకపోవడం వల్లనో, సదాచారం పుట్టకపోవడం వల్లనో లేక అది నశించి పోవడం వల్లనో ఈ స్థితి ఏర్పడలేదు. శీలంతో కూడిన జీవన విధానం లేక ధర్మమార్గం చాలామంది తెలుసుకో దగినదిగా చేయబడక పోవడం కూడ దానికి కారణంగా చెప్పుకోవచ్చు.

ధర్మం గురించి చెప్పడానికి ప్రయత్నించే చాలామంది వాటిని నేరుగా చెబితే ప్రజలు అనుసరించరని భావించడం వల్లనో, ధర్మం రూపంలో తాము అభిలషించే వేరే సిద్ధాంతాలను ప్రచారం చేయాలనే ఆసక్తి కారణంగానో ప్రజల జీవితానికి అత్యవసర ఔషధమైన ధర్మాన్ని మతం, దైవం, పురాణ కథలు మొదలైన పెక్కింటితో కలగలిపి అందించారు. అది ఔషధం కన్న దానికి తోడుగా దానితో కలసి ఇవ్వబడిన నూనె మొదలైన వాటి ఆధిక్యం వలన ఔషధం ఫలితం లభించక పోవడంతోపాటు కల్తీ అయిన నూనె మొదలైన చెడు పదార్థాలే అధికమై సారవంతమైనవి నిర్వీర్యమై పోతుండడం చూస్తున్నాము. అందువలన పెక్కు మంది ధర్మం గురించి చెప్పడానికి తీసుకొన్న పద్ధతులు ప్రయోజనం చూపలేక పోవడమే కాక ఎన్నో విధాలుగా హానికలిగిస్తుండడం కూడ చూస్తున్నాము.

వస్తువులను అందరికీ లభించేలా చేయడం ఎంత అవసరమో ధర్మాన్ని అందరూ అర్థం చేసుకునేలా చేయడం కూడ అంతే అవసరం. ప్రజలు ఇతరుల సొత్తును కాజేయకుండా కాపాడినట్లు కొద్దిమందో, ఎక్కువ మందో ప్రజాధర్మాన్ని నాశనం చేయకుండా కాపాడ్డం తరువాతి కర్తవ్యం. మొదటి కర్తవ్యాన్ని తిరువళ్లువర్‌లాగ పూర్తిగానూ, నిష్పక్షపాతంగానూ, సూటిగానూ, సార్వజనకంగానూ, సరళమైనది గానూ చేసినవారు అన్వేషించి కనిపెట్టవలసిన వారుగానే ఇంతకాలమూ ఉన్నారు.

వళ్లువర్ అసమానమైన పద్ధతినొకదానిని పాటించి ధర్మాన్ని బోధించినప్పటికీ ప్రజల వివేకం భిన్నంగా ఉన్నపుడు దానిని అర్థం చేసుకునే శక్తిలేని వారు అయ్యారని చెప్పడం కన్న చేయబడ్డారని చెప్పడమే సరియైనది. అందువల్లనే కుఱళ్ పద్యాలకు మొదట

వెలువడిన పది వ్యాఖ్యానాలతో పాటు ఇంతవరకు ఎన్నో వ్యాఖ్యానాలు వెలువడ్డాయి. వాటిలో ఈనాటి ఆవశ్యకతను చక్కగా పూర్తిచేయడానికి సమర్థమైనదిగా ఆవిర్భవించినదే కలైజ్ఞర్‌గారి వ్యాఖ్యానమనే ఈ సులభ వ్యాఖ్యానం.

2) ప్రార్థన:

భగవంతునికి సంబంధించిన ఆలోచనలు మనిషి పుట్టిన కాలంలోనో, దాని సమీప కాలంలోనో ఏర్పడి ఉండడం సాధ్యం కాదు. ప్రజలు వివేకవంతులై ఆలోచించడం ప్రారంభించినపుడే ఆ ఆలోచన వారికి కలిగి ఉండవచ్చు. తాను దర్శించిన లోకాన్ని, దానిలో కనిపించే విభిన్న వస్తువులను సృష్టించిన వాడు ఒకడు ఉండి ఉండాలనీ, వాటి నంతా సంరక్షించి చక్కగా నిర్వాహం చేయడానికి ఒకరు ఉండడం మంచిది అనీ ప్రాచీన మానవుడు ఆలోచించడం ప్రారంభించి ఉండవచ్చు. దాని పరిణామమే భగవంతుని గురించి విభిన్నమైన సిద్ధాంతాలుగా రూపొంది పెరిగి బలపడి వృద్ధిచెంది ఉండవచ్చు. విస్పష్టమైన బుద్ధి చాతుర్యం కారణంగా హేతువాద జ్ఞానం సహాయంతో మెల్లమెల్లగా భగవంతునికి సంబంధించిన ఆలోచనలు బలహీనం కాజొచ్చింది. అంతేగాక దాని ఉనికిని, వాస్తవపరచి నిర్ధారించక పోవడం వలన భగవంతునికి సంబంధించిన వ్యతిరేకమైన అభిప్రాయాలు బలపడి పెరుగుతూ వస్తోంది. దైవస్తుతి అనే పేరుతో తిరుక్కుఱళ్‌లో ఒక అధ్యాయం ఉన్నప్పటికీ అందులో భగవంతుడనే పేరు చోటు చేసుకోక పోవడంతో పాటు నేడు భగవంతుని పేరుతో చెప్పబడే అనేక సిద్ధాంతాలకు స్థానమిచ్చేదిగా ఆ అధ్యాయం రూపొందలేదు. దీనిని గురించి కలైజ్ఞర్ వ్యాఖ్యానం తన కర్తవ్యాన్ని చేయ విస్మరించలేదు అనేది మొదటి పది కుఱళ్ పద్యాలకు వారు నిష్పక్షపాత ధోరణిలో రచించిన వ్యాఖ్యానాల ద్వారా తెలుసుకోవచ్చు.

3) భార్యా విధేయత:

ద్రాక్షపండును (అది తనకు అందలేదన్న కారణంతో) మరిచి పోవాలనుకొన్న నక్క అందుకోసం దానిని అసహ్యించు కోవడానికి ప్రయత్నించి ''ఛీ! ఛీ! ఈ పండు పుల్లగా

ఉంది'' అని చెప్పిన కారణం లాగానే స్త్రీ సుఖాన్ని మరిచి పోవాలని కోరుకునేవాళ్లు దానిని మరిచిపోలేక అసహ్యించుకోవడం ప్రారంభించి దానికోసమే స్త్రీని చులకన చేసి, అపనిందపాలు చేసి కల్పించి మాట్లాడడం ప్రారంభించారు. ఈ చర్య నాలడియార్ పోలిన సాహితీ గ్రంథాలలో అధికంగా చోటు చేసుకోనుంది. ఈ సిద్ధాంత ప్రభావానికి లోనైన పరిమేలళగర్ మొదలైన వ్యాఖ్యాన కర్తలు తిరువళ్లువర్ సిద్ధాంతాలకు కళంకం రాని విధంగా వ్యాఖ్యానం రాయలేని వారయ్యారు. దాని పర్యవసానమే 'భార్యా విధేయత' అనే అధ్యాయంలోని పది కుఱళ్ పద్యాలకు వాళ్లచే ఇవ్వబడిన వ్యాఖ్యానంగా నిలిచిపోయింది. తిరువళ్లువర్ సిద్ధాంతాలకు భంగం కలిగించే ఈ ప్రయత్నాన్ని మార్చాలని ఆశించిన కల్లైజ్ఞర్‌గారి ప్రయత్నం ప్రశంసించదగింది.

ఈ అధ్యాయంలోని పది కుఱళ్ పద్యాలకు కల్లైజ్ఞర్‌గారు అందించిన వ్యాఖ్యానాలను చూద్దాం:

మనైవిళైవార్ మాణ్‌పయన్ ఎయ్‌దార్; వినై విళైవార్
వేణ్డా ప్పొరుళుం అదు. 901

బాధ్యతాయుతంగా పనిచేయాలని అభిలషించేవాళ్లు సంసార సుఖాన్ని ప్రధానంగా భావిస్తే సత్కీర్తిని పొందలేరు.

పేణాదు పెణ్ విళైవాన్ ఆక్కం పెరియదోర్
నాణాగ నాణుత్తరుం. 902

విద్యుక్త ధర్మాన్ని వదలి స్త్రీలను వెన్నంటి తిరిగేవారు సిగ్గుతో తలవంచుకోవలసిన పరిస్థితి వస్తుంది.

ఇల్లాళ్ కణ్ తాళ్‌న్ద ఇయల్బిన్మై ఎంజాన్రుం
నల్లారుళ్ నాణు త్తరుం. 903

గుణగణాలు లేని భార్యను తీర్చిదిద్దలేక ఆమె ముందు వినయ విధేయతలతో నడుచుకునే భర్తకు పెద్దవాళ్ల ముందు సిగ్గుతో తలవంచుకునే పరిస్థితి వస్తుంది.

మనైయాళై అంజుం మఱుమ్మై యిలాళన్
వినైయాణ్మై వీఱెయ్‌దల్ ఇన్ఱు. 904

పెళ్లి చేసుకొని కొత్తకాపురం సుఖసంతోషాలు అనుభవించలేక కాపురం చేయడానికి భయపడే వ్యక్తి చేతలు ఉన్నతమైనవిగా పరిగణింపబడవు.

ఇల్లాళై అంజువాన్ అంజు మఱ్ఱు ఎంజ్ఞాన్ఱుం
నల్లార్కు నల్లసెయల్. 905

సజ్జనులకు మంచి చేయడంలో ఎలాంటి పొరబాటు జరగకూడదని భయపడేవాడు తప్పులు జరగకుండా పర్యవేక్షించే భార్యకు భయపడతాడు.

ఇమైయారిన్ వాళినుం పాడు ఇలరే ఇల్లాళ్
అమై ఆర్ తోళ్ అంజుబవర్. 906

తెలివితేటలు, మర్యాద లేని భార్య అందంగా ఉన్నదనే కారణంతో ఆమెకు విధేయుడై ప్రవర్తించేవాడు తమను తాము దైవాంశ సంభూతులుగా చెప్పుకొన్నప్పటికీ వాళ్లకు ఎలాంటి గౌరవమూ లేదు.

పెణ్ ఏవల్ సెయ్దు ఒళుగుం ఆణ్మైయిన్ నాణుడై
ప్పెణ్ణే పెరుమై ఉడైత్తు. 907

ఒక స్త్రీ కాలి అడుగుల చుట్టూ తిరుగుతూ పడి ఉన్న వ్యక్తి మగతనం కన్న మానాభిమానాలు గల ఒక స్త్రీ స్త్రీత్వమే మేలైనది.

నట్టార్ కుఱై ముడియార్ నన్ఱు ఆఱ్ఱార్ నన్నుదలాళ్
పెట్టాంగు ఒళుగు బవర్. 908

ఒక స్త్రీ అందం కోసమే ఆమెకు వశమై బుద్ధిహీనుడై ప్రవర్తించే వారు స్నేహితుల గురించి బాధపడరు. మంచి పనులు చేయరు.

అఱవినైయుం ఆన్ఱ పొరుళుం పిఱ వినైయుం
పెణ్ ఏవల్ సెయ్వార్ కణ్ ఇల్. 909

గర్వంతో మిడిసి పడే స్త్రీల ఆజ్ఞలకు తలవంచి పనిచేసే స్త్రీ వ్యామోహ పీడితులైన భార్యావిధేయుల దగ్గర ధర్మకార్యాలమీద ఆసక్తిగాని, జ్ఞానం పెంపొందించుకోవాలనే ఆకాంక్షగాని ఎదురుచూడలేము.

ఎణ్ సేర్న్ద సెంజత్తిడ నుడ్డైయార్కు ఎంజాన్రుం
పెణ్ సేర్న్దాం పేద్దైమై ఇల్. 910

చింతనా సామర్థ్యము, మనోధైర్యము కలిగినవాళ్లు కామాంధకారులై ఎటువంటి పరిస్థితుల్లోనూ స్త్రీల వెన్నంటి తిరుగుతూ ఉండరు.

అయస్కాంతానికి ఆకర్షించే గుణము. ఇనుముకు దాని నుండి ఆకర్షింపబడే స్వభావమూ ఉన్నట్లుగానే సాధారణంగా స్త్రీలకు పురుషులను కట్టి పడవేసే ఆకర్షణ, పురుషులు స్త్రీల సౌందర్యానికి సమ్మోహితులై స్త్రీ విధేయులయ్యే కామ స్వభావం కలిగి ఉన్నారు.

ఈ మూలతత్త్వం ఆధారంగానే కలైజ్ఞర్‌గారు వళ్లువర్ రచించిన భార్యా విధేయత అనే అధ్యాయాన్ని అవలోకించారు. ఆ విధంగా వీక్షించిన కలైజ్ఞర్‌గారు తమ వ్యాఖ్యానాల ద్వారా ప్రాచీన వ్యాఖ్యాన కర్తల వలన స్త్రీలోకానికి ఏర్పడిన అపనిందను తొలగించారు.

4) విధి:

భగవంతుడు, ఆత్మ ఈ రెండూ ఇంతకాలమూ స్పష్టంగా తెలుసుకోలేనివై గందరగోళాన్ని కలుగజేస్తున్నాయి. ఈ రెండు పదాలలాగ గందరగోళాన్ని కలుగజేసే భావనలు వేరేదీ ఉన్నట్లు తెలియడం లేదు. కొంత సూక్ష్మంగా పరిశీలించి చూశామంటే వాటి తరువాత స్థానంలో 'విధి' అనే పదాన్ని పేర్కొనవచ్చు. కొంతమందికి సంబంధించి నంత వరకు మొదటి రెండింటి కన్న ఈ మూడో దానికే అధికంగా తబ్బిబ్బు పడుతుంటారని చెప్పవచ్చు. విధి, తలరాత, కర్మ అని చెప్పబడే ఒక కల్పనా తత్త్వం గురించి కుఱళ్ పద్యాల వ్యాఖ్యాన కర్తలు గందరగోళాన్ని కలిగించే వ్యాఖ్యానాలనే అందించి వెళ్లారు. హేతువాదులైన కలైజ్ఞర్‌గారు 'విధి' అనే అధ్యాయానికి స్పష్టమైన వివరణ ఇవ్వడంతో బాటు ఈ అంశాన్ని గురించి ప్రజలు పడే తబ్బిబ్బు, దాని వలన ఏర్పడే భయం, వ్యాకులత, విషాదం మొదలైన వాటికి పరిష్కారం చూపియున్నారు.

విధి అనడానికి కలైజ్ఞర్‌గారు ప్రకృతి ధర్మం అనే అర్థాన్ని పేర్కొన్నారు. ప్రకృతి ధర్మం అనడానికి ప్రకృతిలోని ప్రశాంతత అంటే ప్రకృతి ఏర్పడి ఉన్న విధం అనేది అవగత మవుతుంది.

ప్రకృతి బలీయమైంది. బలంగా ఉండడం వల్లనే ప్రకృతి స్థిరంగా నిలిచి ఉంది. దానిని అర్థం చేసుకొని దానికి తగినట్లు ప్రవర్తించాలన్నదే 'విధి' అనే అధ్యాయంలో చోటుచేసుకోనున్న వళ్లువర్ సిద్ధాంతం అనేది కలైజ్ఞర్ తమ వ్యాఖ్యానంలో ఎత్తిచూపించారు.

ప్రకృతి బలం ఆధిక్యానికి 'సునిశితమైన జ్ఞానాన్ని అందించగల గ్రంథాలను ఒకరు చదివి ఉన్నప్పటికీ అతనికి గల ప్రకృతి జ్ఞానమే అధిగమించి నిలుస్తుంది' అనే వ్యాఖ్యానం దృష్టాంతంగా ఉంది. అంతేగాక 'విధిని మార్చి వేరొక పరిస్థితిని ఏర్పరచాలని ప్రయత్నించి నప్పటికీ విధి ముందుగా వచ్చి నిలుస్తుండడం వలన విధి కంటె బలీయమైంది వేరేది ఉంది'? అనే వ్యాఖ్యానం కూడ చూడవచ్చు.

'ఉత్సాహం ప్రయోజనాన్ని కలిగిస్తుంది, సోమరితనం వినాశాన్ని కలిగిస్తుంది' ఇది ప్రకృతి ధర్మంలోని వాస్తవం. మంచివి చెడు కావడం చెడు మంచిగా పరిణమించడం ప్రకృతి సహజమే.

'ఒకరు తమకు స్వంతం లేనివాటిని ఎంతో ప్రయత్నంతో రక్షించుకోదలచుకొన్నప్పటికీ అది దక్కకుండా పోతుంది' మొదలైనవన్నీ ప్రకృతి ధర్మాలనేవి ఆకళింపు చేసుకొని నడచుకుంటే ఫలితం ఉంటుంది. ఉదాహరణకు అనుభవించదగిన వస్తువు లభించలేదన్నపుడు ప్రకృతి ధర్మాన్ని తెలిసినవారు దాన్ని వదలిపెట్టినట్లయితే ఆ దుఃఖం నుండి తప్పించు కోవచ్చుకదా! మంచి చెడు జీవితంలో మారి మారి వస్తుంటాయి. మంచిని చూసి సంతోష పడేవాళ్లు చెడు ఎదురైనపుడు మాత్రం మనసులో వేదన చెందడం ఎందుకు? అని ప్రశ్నించుకొని కలైజ్ఞర్‌గారు 'కష్టాలను ఎదిరించి జయించగలిగేది ఆ కష్టాలను చూసి భయపడకుండా సంతోషంతో ఉండేమనసే' అని సూచన ఒక దానిని కూడ ఎత్తి చూపించారు. ప్రకృతి ధర్మం బలీయమైనదని గ్రహించడం, గ్రహించి ఆ విజ్ఞానాన్ని

జీవితంలో ఉపయోగించుకోవడం కలైజ్ఞర్‌గారి సరియైన పద్ధతిగా ఇక్కడ రూపొందింది. 'నిప్పుతాకితే కాల్తుంది' అనేది తెలుసుకొని దానికి తగ్గట్లు నడుచు కోవడమే కదా బుద్ధిమంతుల లక్షణం!

నూరారు విశిష్టతలు:

కలైజ్ఞర్‌గారి వ్యాఖ్యానంలో ఎన్నో విశిష్టాంశాలు కనిపిస్తున్నాయి. వాటిలో కొన్ని ఇక్కడ పేర్కొనబడ్డాయి. కలైజ్ఞర్‌గారు ఒక కవి కూడ కావడం వలన వారి వచనంలోనూ కవితా ధోరణి కనిపించడం సహజమే. ఉదాహరణకు:

అ. పద్యశిల్పం

కణ్డు కేట్టు ఉణ్డు ఉయిర్‌న్డు ఉట్రు అఱియుం ఐంబులనుం
ఒణ్ తొడి కణ్ణే ఉళ. 1101

గాజులు ధరించిన ఈ అందమైన యువతి దగ్గర చూసి ఆనందించడం, విని ఆనందించడం, స్పృశించి ఆనందించడం, ఆఘ్రాణించి ఆనందించడం అనే పంచేంద్రియాల ఆనందం నిండి ఉంది.

అశైయియఱ్కు ఉణ్డు ఆణ్డు ఓర్ ఏర్యాన్ నోక్క
పశైయినళ్ పైయ నగుం. 1098

నేను చూస్తున్నప్పుడు నామీద దయచూపించినట్లు మెల్లగా నవ్వుతుంది. అప్పుడు అసియాడుతున్న నడుము కలిగిన ఆ యువతి ఎంతో మనోహరంగా కనిపిస్తుంది.

మొదలైనవాటిని చూడవచ్చు.

ఆ. వర్ణనా శిల్పం

వేరొక బాణీలో చెప్పడం అనే శిల్పాన్ని వళ్లువర్ తన పద్యంలో పాటించారు. కలైజ్ఞర్‌గారు కూడ తన కుఱళ్ వ్యాఖ్యానంలో పై పద్ధతినే అనుసరించి నూతనత్వాన్ని తీసుకువచ్చారు.

నెడుం గడలుం తన్నీర్మై కున్రుం తడిన్డు ఎళిలి

తాన్ నల్గా దాగి విడిన్. 17

ఆవిరి అయిన సముద్రపునీరు వర్షంగా పడితేనే సముద్రం కూడ వట్టిపోకుండా నిండుగా ఉంటుంది. మానవ సమాజంలోని మహనీయులు కూడ సమాజానికి ఉపయోగపడినపుడే ఆ సమాజం వర్ధిల్లుతుంది.

ఇ. విశేషణా శిల్పం

విశేషణాలను చేర్చడం మూలంగా ఉపమానాన్ని మరింత స్పష్టంగా ఆకళింపు చేసే శిల్పాన్ని తరువాతి విభాగంలో చూడవచ్చు.

కూట్రమో కణ్ణో పిణైయో మడవరల్
నోక్కం ఇమ్మూన్రుం ఉడైత్తు. 1085

ప్రాణాలు హరించే మృత్యువా? సంభాషించే చూపులా? పట్టుబడకుండా తిరిగే ఆడ జింకా? ఈ యువతి చూపులు ఈ మూడు ప్రశ్నలను లేవనెత్తుతున్నదే?

ఈ. సంక్షిప్తత

పద్యం కురళ్ లాగ సంక్షేపంగా ఉంది. కలైజ్ఞర్ ఆ పద్యానికిచ్చిన వ్యాఖ్యానమూ సంక్షేపంగా ఉండడం ఇక్కడ చూడవచ్చు.

నలత్తగై నల్లవర్క్కు ఏర్ పులత్తగై
పూ అన్న కణ్ణార్ అగత్తు. 1305

పుష్పాలను పోలిన చూపులు కలిగిన యువతులు హృదయంలో పుట్టే ప్రణయ కలహం సభ్యతా సంస్కారాలు కలిగిన ప్రియులకు అందం చేకూరుస్తుంది.

ఉ. పదాల కూర్పు

మధ్య మధ్య కొన్ని పదాలను చేర్చడం మూలంగా కురళ్ వ్యాఖ్యానంలో అర్థం చేసుకోవడానికి అడ్డంకిగా ఉన్న సంక్లిష్ట విషయాలు తేలికగా అవగతమవుతాయి.

తున్బురూఉం తువ్వామై ఇల్లాగుం యార్మాట్టుం
ఇన్బురూఉం ఇన్ సొలవర్క్కు. 94

తీయని మాటలు మాట్లాడుతూ, అందరి దగ్గరా ప్రేమానురాగాలతో నడుచుకునే వారి జీవితంలో స్నేహ దారిద్ర్యమనే దుఃఖం ఎన్నటికీ రాదు.

వరు విరున్దు వైగలుం ఓమ్బువాన్ వాళ్క్కై
పరువన్దు పాళ్ పడుదల్ ఇన్ఱు. 83

అతిథులను ప్రతిరోజూ ఆహ్వానించి, ఆదరించి, ఆనందించేవారి జీవితం దీని కారణంగా కష్టాలపాలై చెడిపోదు.

ఇన్బం ఒరువఱ్కు ఇరత్తల్ ఇరన్దలై
తున్బం ఉఱా అవరిన్. 1052

ఇచ్చేవారు, తీసుకునేవారు వీళ్ల ఇరువురి హృదయాలకు ఎలాంటి కష్టమూ కలగకుండా ఒక వస్తువును యాచించి తీసుకున్నప్పటికీ దాని వలన సంతోషమే కలుగుతుంది.

ఊ. స్పష్టత

కరత్తలుం ఆట్రేన్ ఇన్నోయ్ నోయ్ సెయ్దార్కు
ఉరైత్తలుం నాణుత్తరుం. 1162

ప్రేమబాధను నావల్ల మరిచిపోవడానికి వీలుకావడం లేదు. దీనికి కారణమైన నా ప్రేయసి దగ్గర కూడ సిగ్గుచే ఈ విషయం చెప్పలేకపోతున్నాను.

ఎ. సంగ్రహ వ్యాఖ్యానం

సంగ్రహ వ్యాఖ్యానానికి ఉదాహరణ:

వళుత్తినాళ్ తుమ్మినే నాగ అళిత్తు అళుదాళ్
యార్ ఉళ్ళి త్తుమ్మినీర్ ఎన్ఱు? 1317

తుమ్మాను. అలవాటు ప్రకారం ఆమె నన్ను దీవించింది. వెంటనే ఏమి సందేహమో, 'నేను ఇక్కడ ఉండగా ఎవరు మిమ్మల్ని తలచుకున్నారు?' అని అడిగి ఏడవడం ప్రారంభించింది.

ఏ. నూతనార్థాలు

నూతనార్థాలను ఆవిష్కరించడంలో కలైజ్ఞర్‌గారు చూపించిన కొత్తదనానికి కింద పేర్కొన్న ఉదాహరణలు:

సిఱుమైయుళ్ నీంగియ ఇన్‌సొల్ మఱుమైయుం
ఇమ్మైయుం ఇన్బం తరుం. 98

సంకుచిత్వం లేని తీయని మాటలు ఒక వ్యక్తికి అతడు జీవించి ఉన్నప్పుడుగాని, మరణించిన తరువాతగాని కీర్తి ప్రతిష్ఠలు చేకూరుస్తాయి.

'పుత్తేళిర్' అనే పదం 'పుదుమై' అనే దాని నుండి పుట్టింది అనే నూతనార్థాన్ని ఇచ్చి పూర్వ సంశయాన్ని నివర్తించారు. దీనికి ఉదాహరణగా:

పెట్రాట్ పెటిన్ పెఱువర్ పెణ్డిర్ పెరుంజిఱప్పు
ప్పుత్తేళిర్ వాళుం ఉలగు. 58

సద్గుణాలతో కూడిన భర్త లభించినపుడు స్త్రీలకు గృహస్థజీవితమనే నూతన ప్రపంచం ఎంతో ఆనందంగా రూపొందుతుంది.

పుత్తేళ్ ఉలగత్తుం ఈణ్డుం పెఱల్ అరిదే
ఒప్పురవిన్ నల్లపిఱ. 213

పరోపకారం కంటె మించిన గొప్ప పుణ్యకార్యం ఈ లోకంలోనే కాదు ఇక రాబోయే కొత్త లోకంలోనూ చూడ్డం అరుదు.

పులత్తలిన్ పుత్తేళ్ నాడు ఉణ్డో నిలత్తొడు
నీర్ ఇయై న్దన్నార్ అగత్తు? 1323

నేలలో నీరు కలిసిపోయినట్లుగా ప్రేమానురాగాలతో కలసిమెలసి ఉన్న ప్రేమికులు ప్రణయకలహం వహించడం కన్న నూతన ప్రపంచం వేరొకటి ఉంటుందా?

నిలవరై నీళ్ పుగళ్ ఆట్రిన్ పులవరై
ప్పోట్రాదు పుత్తేళ్ ఉలగు. 234

ఇక రాబోయే నూతన ప్రపంచం కూడ నేడు లోకంలో నిస్వార్థ గుణంతో పేరు ప్రతిష్ఠలు గడించిన పెద్దలను వదలి జ్ఞానులను మాత్రం కీర్తించదు.

వీటిలో చోటుచేసుకొన్న పదాలు నూతనార్థాలను, విలువలను ఇస్తుండడం చూడవచ్చు.

ఐ. కొత్త కొత్త వ్యాఖ్యానాలు.

హృదయానికి హత్తుకునే కొత్త వ్యాఖ్యానాలు.

గుణమెన్నుం కున్రు ఏరి నిన్రార్ వెగుళి
కణమేయుుం కాత్తల్ అరిదు. 29

ధర్మస్వరూపులైన పెద్దలు కోపించినట్లయితే ఆ కోపం వాళ్ల హృదయంలో ఒక్క క్షణం కూడ నిలిచి ఉండదు.

అఱత్తాఱు ఇదువెన వేణ్డా, సివిగై
పొఱుత్తానోడు ఊర్న్దాన్ ఇడై. 37

ధర్మమార్గంలో ప్రవర్తించేవారు పల్లకిలో కూర్చుని ప్రయాణంచేసే వారివలె జీవితంలో సంతోషంగా ప్రయాణం సాగిస్తారు. చెడు మార్గాల్లో ప్రయాణం చేసేవారు పల్లకి మోసే వాళ్లలాగ మనశ్శాంతికి దూరమై సంతోషాన్ని కోల్పోయి జీవితాన్ని భారంగా సాగించవలసి వస్తుంది.

దెయ్వమ్ తొళా అళ్ కొళునన్ తొళుదు ఎళువాళ్
పెయ్యెన ప్పెయ్యుం మళై. 55

భర్తను భగవంతునికన్న ఉన్నతంగా భావించి, అతన్నే సేవించే భార్య 'కురియాలి' అని ఆజ్ఞాపించగానే భయపడుతూ కురిసేవానలాగ తనను తాను భర్తకు బానిసగా భావించుకుంటుంది.

మొదలైనవాటిని ఉదాహరణలుగా పేర్కొనవచ్చు. వీటిలో పదాలను చిందరవందర చేయక, మార్చక అర్థాలను ఆవిష్కరించిన విధం ప్రశంసించదగింది.

ఒ. కలైజ్ఞర్‌గారి సూక్ష్మమైన, విశాలమైన దృష్టితో కూడిన పాండిత్యానికి

వెళ్లత్తు అనైయ ఇడుంబై ఆటీవు ఉడైయాన్
ఉళ్లత్తిన్ ఉళ్ల క్కెడుం. 622

ప్రవాహం వెల్లువలాగ కష్టాలు ముంచెత్తినప్పటికీ వాటిని ఎలా అధిగమించేది అని తెలివితేటలు కలిగినవాళ్లు తలచినంత మాత్రంలోనే ఆ కష్టాలు తొలగిపోతాయి.

అనే వ్యాఖ్యానం ఉదాహరణగా పేర్కొనవచ్చు.

ఇడుక్కణ్ వరుంగాల్ నగుగ; అదనై
అడుత్తు ఊర్వదు అద్దు ఒప్పదు ఇల్. 621

కష్టాలను ఎదిరించగలిగేది, ఆ కష్టాలను చూసి భయపడకుండా సంతోషంతో ఉండే మనసు మాత్రమే.

పై కుఱళ్ పద్య భావాన్ని దీనితో చేర్చి చూశామంటే కలైజ్ఞర్‌గారి పాండిత్యం, ప్రజ్ఞావిశేషాలు విదితమవు తుండడం చూడవచ్చు.

కృతజ్ఞతలు:

ద్రావిడ పునరుజ్జీవనం ఏర్పడి తండ్రై పెరియార్, పేరరిజ్ఞర్ అణ్ణా, విప్లవకవి భారతీదాసన్, ముత్తమిళ్ అరిజ్ఞర్ కలైజ్ఞర్ గారు – వీళ్లు జాగృతి ఏర్పరచడానికి పూర్వం 'దీనికి సరిసమానమైన నీతి గ్రంథం వేరేదీ లేదు' అని నేటికీ ప్రశంసింప బడుతున్న తిరుక్కుఱళ్ తాను పొందవలసిన విశిష్టగౌరవం పొందకుండానే నిరాదరణకు గురై ఉండేది. దీనికి పెక్కు కారణాలున్నాయి. వాటిలో ఒకటి అది సాధారణంగా ప్రజలచే ముఖ్యంగా తమిళ ప్రజలచే అనుసరింప బడే గ్రంథంగా చేయకపోవడమే. దాని గురించి మాట్లాడ్డం, రాయడం తప్ప దానిని జీవన విధానంగా గ్రహించి జీవించేవారు ఈనాటికీ ఎంత మంది? ఆవిధంగా తిరుక్కుఱళ్‌ను మార్గదర్శిగా తీసుకోక పోవడానికి కొన్ని కారణాలున్నాయి. వాటిలో ఒకటి ఒక్కొక్క కుఱళ్ పద్యము సూచించే ప్రవర్తనా నియమావళిని స్పష్టంగా గిరిగీసి చూపించి అది ఇదీ అని నేటి తమిళునికి అర్థమయ్యే విధంగా, అర్థం చేసుకొని హృదయంలోనికి స్వీకరించే విధంగా వ్యాఖ్యానించ లేకపోవడమే. ఈ కొరతను పోగొట్టడానికి వచ్చినదే కలైజ్ఞర్‌గారి వ్యాఖ్యానం.

కలైజ్ఞర్‌గారు 'వళ్లువర్ కోట్టం' నిర్మించినట్లు, 'కుఱళోవియం' చిత్రించినట్లు ఈ కుఱళ్ వ్యాఖ్యానాన్ని తీర్చి దిద్దారు. కుఱళ్ నీతిని వ్యాపింప జేసే పనిలో ఇది సర్వోత్కృష్టమైన పనిగా నిలిచిపోయింది. పరిమేలళగర్ మొదలైన ప్రాచీన వ్యాఖ్యాన కర్తలు తిరువిక (తిరు వి. కళ్యాణసుందరం), విప్లవకవి (భారతీదాసన్), ము.వ. (ము. వరదరాజన్) మొదలైన నూతన వ్యాఖ్యాన కర్తలలో కలైజ్ఞర్‌గారు తమ రచన ద్వారా విశిష్టమైన వారుగా సంభావింపబడుతున్నారు.

తొల్కాప్పియంలోని 'అగర ముదల నగర ఇఱువాయ్' ('అ'కారంతో ప్రారంభమై 'న'తో అంతమై) అనే సూక్తికి అనుగుణంగా తిరుక్కుఱళ్ 'అ'కారంతో ప్రారంభమై 'న' కారంతో ముగిసినట్లు కలైజ్ఞర్‌గారి వ్యాఖ్యానమూ 'అ'కారంతో ప్రారంభమై 'న' కారంతో ముగియడం సంతోషించ దగ్గది.

వీరు ప్రాచీనార్థం, పదానికున్న అర్థం, స్పష్టమైన అర్థం, మూల తత్త్వం – ఈ విధమైన పద్ధతిలో అర్థం చెప్పుకుంటూ పోకుండా నేటి తమిళుడు ఒక కుఱళును చదివితే దేనిని తెలుసుకోవలసి ఉంటుందో దానిని ఇదీ అని నిరూపించి స్పష్టంగా ఆవిష్కరించడమే తమ లక్ష్యంగా కలిగి ఉన్నారని తెలుస్తున్నది. పరిమేలళగర్, తిరు వి. కళ్యాణసుందరం మొదలైన పండితుల వ్యాఖ్యానాలన్నీ వాటికి తగిన పద్ధతిలో ఉపయోగపడుతున్నాయి. ఇంకా ప్రయోజనాన్ని అందించగల సమర్థమైనవి; మనందరిచే ప్రశంసింప దగినవి అని చెప్పడంలో ఎలాంటి సందేహమూ లేదు. అలాగే కలైజ్ఞర్‌గారి వ్యాఖ్యానం ఆవశ్యకత గురించి భిన్నాభిప్రాయాలు తలెత్తడానికి అవకాశం లేదు. తందై పెరియార్‌ను విప్లవకవి భారతిదాసన్ 'ప్రజల హృదయాల్లో చొచ్చుకు పోయిన చౌక ప్రచురణ' అని ప్రశంసిస్తూ చెప్పారు. దానినే నేను ఇక్కడ అన్వయించి చెబుతున్నాను. కలైజ్ఞర్‌గారి తిరుక్కుఱళ్ వ్యాఖ్యానము 'ప్రజల హృదయాల్లో చొచ్చుకు పోయిన చౌక ప్రచురణ'గా వెలువడుతోంది ఈ విశిష్ట ప్రచురణను వెలువరించే పనిలో నాకూ ఒక చిన్న స్థానం దొరికి నందులకు గర్వపడుతున్నాను. నాకు ఇలాంటి అవకాశం కలిగించిన కలైజ్ఞర్‌గారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఈ గ్రంథాన్ని కొని చదివి హృదయంలో పదిల పరచుకోపడంతోపాటు సాధ్యమైనంత వరకు అవకాశమున్నపుడంతా అనుసరించ వలసినదిగా నేను తమిళ ప్రజలను ప్రేమతో ప్రార్థిస్తున్నాను. ఈ అంశాలను తమిళన్, మురసొలి మొదలైన దిన పత్రికల్లో రాయడానికి, ఇప్పుడు వాటిని సంకలనం చేసి గ్రంథంగా వెలువరించడానికి కలైజ్ఞర్‌గారు ఎదురుచూసే ఫలితం అదే అవుతుంది. ఆ కృతజ్ఞతలను తమిళ జనపదం చేయాలన్నదే నా ఆకాంక్ష.

అనువాదకుల ముందుమాట

సార్వకాలికమూ, సార్వజనీనమూ అయిన సాహిత్య గ్రంథాలను ప్రపంచ వ్యాప్తంగా పరిశీలించినపుడు వాటిలో మొదటి వరుసలో పేర్కొనదగిన గ్రంథం తిరుక్కురళ్. దాదాపు రెండువేల సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ తమిళ ప్రజల హృదయాలలో ఇది చిరస్థాయిగా నిలిచిపోవడానికి, దీనిలో చెప్పబడిన సార్వకాలిక సత్యాలే కారణం. తమిళవేదం (తమిళ్‌మఱై), అమోఘ వాక్కు (పొయ్యామొళి), సార్వజనీన వేదం (పొదుమఱై), త్రివర్గం (ముప్పాల్) మొదలైన పేర్లతో ఈ గ్రంథం వ్యవహరించబడుతోంది. ఈ గ్రంథాన్ని రచించినవారు దివ్యకవి (దైవపులవర్) గా ప్రస్తుతింపబడుతున్న మహాకవి తిరువళ్లువర్.

తిరుక్కురళ్ ధర్మం, అర్థం, కామం అనే మూడు విభాగాలుగా విభజింపబడి ఉంది. ధర్మవిభాగంలో 38 అధ్యాయాలు, అర్థవిభాగంలో 70 అధ్యాయాలు, కామవిభాగంలో 25 అద్యాయాలు మొత్తం 133 అధ్యాయాలు ఉన్నాయి. ప్రతి అధ్యాయమూ ఆ యా అంశాలకు సముచితములైన శీర్షికలతో పది కురళ్ పద్యాల వంతున మొత్తం 1330 పద్యాలు ఈ గ్రంథంలో ఉన్నాయి. కురళ్ పద్యంలో రెండు పాదాలు ఉంటాయి. మొదటి పాదంలో నాలుగు గణాలూ, రెండోపాదంలో మూడు గణాలూ ఉంటాయి.

ధర్మమార్గంలో ప్రవర్తిస్తూ గృహస్థ జీవితాన్ని సాగించే వ్యక్తి ఆ దైవానికి సమానంగా గౌరవింపబడతాడని తిరువళ్లువర్ ధర్మం యొక్క ఆవశ్యకతను వివరించాడు. రెంవడదైన అర్థం విభాగంలో శాంతి భద్రతలతో కూడిన లౌకిక జీవితాన్ని సాగించడానికి అనుసరించవలసిన మార్గాలను తిరువళ్లువర్ అనేక ఉపపత్తులతో వివరించాడు. జాతి మత విభేదాలులేని, ఉన్నవాళ్లు లేనివాళ్లు అనే అంతరాలు లేని సమ సమాజాన్ని ఆకాంక్షించిన దార్శనికుడు తిరువళ్లువర్. మూడవదైన కామం విభాగంలో ప్రేయసీ ప్రియుల మధ్య ఉండవలసిన ధర్మబద్ధమైన ప్రేమానురాగాలను నాటకీయ పద్ధతిలో వివరించాడు తిరువళ్లువర్. శరీరానికి ప్రాణానికి ఎలాంటి అనుబంధం ఉందో అలాంటి అనుబంధమే ప్రియుడికి ప్రియురాలికి ఉన్న అనుబంధమని తిరువళ్లువర్ అభిప్రాయం.

లియోటాల్‌స్టాయ్, అల్బర్ట్ స్విట్జర్, ఫాదర్‌బెస్కి, జి.యు.పోప్ మొదలైన విదేశీయులు తిరుక్కురళ్‌ను ఎంతగానో ప్రశంసించారు. నేను తమిళం నేర్చుకోవాలని ఆకాంక్షించడానికి కారణం వళ్లువర్ చెప్పిన సుభాషితాలను అతని మాతృభాష ద్వారా చదివి తెలుసుకోవాలని అనుకోవడమేనని గాంధీగారు చెప్పారు.

తిరుక్కురళ్‌ను ఒక అమూల్యమైన రత్నాలగనిగా భావిస్తే దీనికి వ్యాఖ్యానాలు, భావానువాదాలు చేసినవాళ్లు తమ ప్రతిభా సామర్థ్యాలతో నూతన భావాలను ఆవిష్కరిస్తూ ఎన్నో రత్నాలను వెలికి తీసుకువచ్చారు. గృహస్థ జీవితంలోనూ, సమాజంలోనూ ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొంటున్న ఆధునిక మానవుని దృష్టిలో పెట్టుకొని బహుముఖీనమైన ప్రతిభా పాండిత్యాలు కలిగిన డా॥ కలైజ్ఞర్ ము. కరుణానిధిగారు తనదైన హేతువాద దృక్పథంతో తిరుక్కురళ్‌కు ఒక చక్కటి వ్యాఖ్యానం రచించారు. ఈ వ్యాఖ్యానాన్ని తెలుగు సాహితీ ప్రియులకు పరిచయం చేసే సదవకాశం కలిగినందులకు ఎంతో సంతోషిస్తున్నాను.

కుఱళ్ పద్యాలను లిప్యంతరీకరణం (Transliteration) చేస్తున్నపుడు తమిళ 'ழ' వర్ణం తెలుగులో లేకపోవడం వలన ఆ వర్ణం ఉచ్చారణకు సన్నిహితంగా ఉన్న తెలుగు 'ళ' వర్ణాన్ని 'ழ'కు బదులు ఇవ్వడం జరిగింది. ఇది తెలుగులో 'ళ', 'య' అనే అక్షరాల ఉచ్చారణకు సన్నిహితంగా ఉంటుంది. తమిళంలో 'ఱ' వర్ణం రెండుసార్లు వరుసగా ఆవృతమైనపుడు దానిని 'ట్ర'గా ఉచ్చరిస్తుంటారు. కాబట్టి తమిళ ఉచ్చారణకు అనుగుణంగా దానిని రాయడం జరిగింది.

డా॥ కలైజ్ఞర్‌గారి 'తిరుక్కురళ్' వ్యాఖ్యానాన్ని తెలుగులో అనువదించే అవకాశం నాకు కలిగించిన 'ద్రావిడం దశ దిశలా' (Dravida in all Directions) అనే స్ఫూర్తితో తమిళ సాహిత్య గ్రంథాలను ప్రపంచ భాషలలోనికి అందిస్తున్న తమిళనాడు టెక్స్‌ట్ బుక్ అండ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ కార్పొరేషన్ అధికారులకు, ఈ గ్రంథాన్ని ప్రచురించడానికి ముందుకు వచ్చిన హైదరాబాదు బుక్‌ట్రస్ట్ నిర్వాహకులు శ్రీమతి గీతా రామస్వామిగారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. పుస్తకాన్ని చక్కగా డి.టి.పి. చేసిన మిత్రులు శ్రీ చాడ శ్రీనివాస్‌గారికి కృతజ్ఞతలు.

ఆచార్య శ్రీపాద జయప్రకాశ్

I

అఱం

ధర్మం

1. వళ్ళిబాడు
ప్రార్థన

అగర ముదల ఎళ్ళుత్తెల్లాం ఆది
బగవన్ ముదట్రే ఉలగు 1

అక్షరాలన్నింటికీ అకారమే ఆది. ఆది భగవానుడు ప్రపంచంలో జీవించే ప్రాణులన్నింటికీ ఆద్యుడు.

కట్రదనాలాయ వయనెన్‌కొల్ వాలటివన్
నట్రాళ్ తొళ్ళాఅర్ ఎనిన్. 2

తన కంటె జ్ఞానంలో ఉన్నతులైన పెద్దలకు నమస్కరించగల సంస్కారం లేకపోయిన వ్యక్తి ఎన్ని చదువులు చదివినప్పటికీ ప్రయోజనం ఏమిటి? ఏమీ లేదు.

మలర్‌మిసై ఏగినాన్ మాణడి సేర్‌న్దార్
నిలమిశై నీడు వాళ్‌వార్ 3

పుష్పాన్ని పోలిన మనసులో నిండిన వారిని అనుగమించే వాళ్ల కీర్తి ఈ లోకంలో చిరకాలం నిలిచి ఉంటుంది.

వేణ్డుదల్ వేణ్డామై ఇలాన్ అడి సేర్ న్దార్కు
యాణ్డుం ఇడుంబై ఇల. 4

లోభమాత్సర్యాలు తొలగించుకొని స్వార్థరహితులై జీవనం సాగించేవారిని అనుసరించి నడుచుకునే వాళ్లకు కష్టాలు ఎప్పుడూ కలగవు.

ఇరుళ్ సేర్ ఇరువినై యుం సేరా, ఇఱైవన్
పొరుళ్‌సేర్ పుగళ్ పురిన్దార్ మాట్టు. 5

భగవంతుడంటే ఎవరో అర్థం చేసుకొని కీర్తిని పొంద అభిలషించేవాళ్లు మంచి చెడ్డలను ఒకే విధంగా ఎదుర్కొంటారు.

పొఱి వాయిల్ ఐన్దవిత్తాన్ పొయ్‌దీర్ ఒళ్లుక్క
నెఱి నిన్రార్ నీడు వాళ్‌వార్. 6

కళ్లు, ముక్కు, నాలుక, చెవులు, చర్మము – అని పేర్కొనబడే పంచేంద్రియాలను నిగ్రహించిన, సదాచార పరాయణులైన, పునీతులైన మహానుభావుల మార్గాన్ని అనుసరించి జీవనం సాగించేవారు శాశ్వతమైన కీర్తిని పొందగలరు.

తనక్కు ఉవమై ఇల్లాదాన్ తాళ్ సేర్న్దార్క్కు అల్లాల్
మనక్కవలై మాట్రల్ అరిదు. 7

అనుపమేయుడు, సమధికుడు అయిన వాడి అడుగుజాడలను నడిచేవారికి తప్ప మిగిలినవారి మనోవేదనలు తీరడానికి మార్గం ఏదీలేదు.

అఱ ఆళి అన్దణన్ తాళ్ సేర్న్దార్క్కు అల్లాల్
పిఱ ఆళి నీన్దల్ అరిదు 8

బ్రాహ్మణుడు అనేమాటకు పెద్దలు అని ఉండడం వలన ధర్మస్వరూపులుగా వెలుగొందే ఆ పెద్దల అడుగుజాడల్లో నడిచేవారికి తప్ప మిగిలినవారికి భవదుఃఖసాగరాన్ని అధిగమించడం అంత సులభమైన పనికాదు.

కోళిల్ పొఱియిల్ గుణమిలవే ఎణ్ గుణత్తాన్
తాళై వణంగాత్తలై 9

శరీరం, కన్ను, చెవి, ముక్కు, నోరు అనే పంచేంద్రియాలు ఉన్నప్పటికీ అవి పనిచేయకపోయినట్లయితే ఏ పరిస్థితి ఏర్పడుతుందో ఆ పరిస్థితే అనుపమాన శక్తి సామర్థ్యాలు, సంస్కారంగల మహాపురుషుని నమస్కరించి నడుచుకోని వ్యక్తికి కూడ ఏర్పడుతుంది.

పిఱవి ప్పెరుం గడల్ నీన్దువర్, నీన్దార్
ఇఱైవన్ అడి సేరాదార్. 10

జీవితమనే మహాసముద్రాన్ని ఈది, తీరం చేరాలనుకునే వాళ్లు సర్వోన్నతుని మార్గాన్ని అనుసరించకపోతే ఈదలేక కష్టాలపాలు కావలసి వస్తుంది.

2. వాన్ సిఱప్పు
వర్ష ప్రశంస

వాన్ నిన్ఱు ఉలగం వళ్షంగి వరుదలాల్
తాన్ అమిళ్దం ఎన్ఱు ఉణరఱ్ పాఱ్ఱు. 11

ప్రపంచాన్ని వర్ధిల్లజేస్తున్నది వర్షం కాబట్టి అదే అమృతమని చెప్పబడుతోంది.

తుప్పార్క్కు త్తుప్పాయ తుప్పాక్కి త్తుప్పార్క్కు
త్తుప్పాయ తూ ఉం మళ్లై. 12

ఎవరికి ఆహారపదార్థాలను పండించడానికి వర్షం ఉపయోగపడుతూ ఉందో, వారికే ఆ వర్షం తాగే ఆహారంగానూ ఉపయోగపడుతూ అపూర్వ త్యాగం చేస్తున్నది.

విణ్ ఇన్ఱు పొయ్ప్పిన్ విరినీర్ వియనులగత్తు
ఉళ్ నిన్ఱు ఉడఱ్ఱుం పసి. 13

సముద్ర జలాలతో పరివేష్టింపబడిన లోకమైనప్పటికీ వర్షం కురవక పోయినట్లయితే ఘోరమైన ఆకలి తాండవమాడుతుంది.

ఏరిన్ ఉళ్లాఅర్ ఉళ్లవర్ పుయలెన్నుం
వారి వళంగున్ఱిక్కాల్. 14

సంపదలకు పుట్టినిల్లు అయిన వర్షం తగ్గి పోయినట్లయితే వ్యవసాయం క్షీణిస్తుంది.

కెడుప్పదూ ఉం కెట్టార్క్కు చ్చార్వాయ్ మఱ్ఱు ఆంగే
ఎడుప్పదూ ఉం ఎల్లాం మళ్లై. 15

వర్షాలు పడకపోయినందువల్ల ప్రాణుల జీవనాన్ని నశింపజేయ గలిగినదీ, వర్షాలు కురిసినందువల్ల ప్రాణుల పేద జీవితాలను ఆనందమయం చేయగలిగినదీ వర్షమే అవుతుంది.

విసుంబిన్ తుళి వీళిన్ అల్లాల్ మఱ్ఱు ఆంగే
పసుంపుల్ తలై కాణ్బు అరిదు. 16

ఆకాశం నుండి వర్షపు చినుకు పడితేతప్ప భూమిమీద పచ్చని గడ్డి చూడడం కూడ అసాధ్యమవుతుంది.

నెడుం గడలుం తన్నీర్మై కుఱ్ఱుం తడిన్దు ఎళిలి
తాన్ నల్గా దాగి విడిన్. 17

ఆవిరి అయిన సముద్రపునీరు వర్షంగా పడితేనే సముద్రం కూడ వట్టిపోకుండా నిండుగా ఉంటుంది. మానవ సమాజంలోని మహనీయులు కూడ సమాజానికి ఉపయోగపడినపుడే ఆ సమాజం వర్ధిల్లుతుంది.

సిఱప్పొడు పూశనై సెల్లాదు వానం
వఱక్కు మేల్ వానోర్క్కుం ఈణ్డు. 18

ఆకాశం వర్షించక పోయినట్లయితే ఆ ఆకాశంలో నివసిస్తున్నట్లు చెప్పబడుతున్నవాళ్లకు పండగలు లేవు, ఉత్సవాలు లేవు.

దానం తవం ఇరణ్డుం తంగా, వియన్ ఉలగం
వానం వళంగాదు ఎనిన్. 19

ఈ లోకంలో వర్షం పడక పోయినట్లయితే అది ఇతరులకు చేసే దానాలకు, తాను చేసే వ్రతాలకు అడ్డంకి అవుతుంది.

నీర్ ఇన్ఱు అమైయాదు ఉలగు ఎనిన్ యార్ యార్క్కుం
వాన్ ఇన్ఱు అమైయాదు ఒళుక్కు. 20

లోకంలో వర్షమే లేనపుడు ధర్మం నశించి పోతుంది. కాబట్టి నీటి గొప్పదనాన్ని అవగతం చేసుకొని నడచుకోవాలి.

3. నీత్తార్ పెరుమై

యతిగరిమ

ఒళుక్కత్తు నీత్తార్ పెరుమై విళుప్పత్తు
వేణ్డుం పనువల్ తుణివు. 21

సత్ప్రవర్తనలో స్థిరమైన చిత్తంగల ముని వరేణ్యుల మహత్వాన్ని మహనీయులు రచించిన గ్రంథాలు ఎంతోగొప్పగానూ, అభిమానంగానూ ప్రశంసిస్తాయి.

తుఱన్దార్ పెరుమై తుణైక్కూఱిన్ వైయత్తు
ఇఱన్దారై ఎణ్ణి క్కొణ్డఱ్ఱు. 22

ఈ లోకంలో చనిపోయిన వారి సంఖ్య ఎంత అని చెప్పడానికి వీలవుతుందా? ఆవిధంగా నిజంగానే బంధాలను తెంచుకొన్న ఉత్తమ వ్యక్తుల గొప్పదనం లెక్కించడానికి వీలవుతుందా?

ఇరుమై వగై తెరిన్దు ఈణ్డు అఱం పూణ్డార్
పెరుమై పిఱంగిఱ్ఱు ఉలగు. 23

మంచి ఏది? చెడు ఏది? అని లోతుగా పరిశీలించి మంచిని మాత్రమే స్వీకరించేవాళ్లు ఈ లోకంలో మహనీయులుగా పరిగణింపబడుతారు.

ఉరన్ ఎన్నుం తోట్టియాన్ ఓరైన్దుం కాప్పాన్
వరన్ ఎనుం వైప్పిఱ్కు ఓర్ విత్తు. 24

స్థైర్యం అనే అంకుశంతో పంచేంద్రియాలను అణగ ద్రొక్కినవాడు సన్యాసాశ్రమమనే భూమికి తగిన విత్తు అవుతాడు.

ఐన్దు అవిత్తాన్ ఆఱ్ఱల్ అగల్ విసుంబుళార్ కోమాన్
ఇన్దిరనే శాలుం కరి. 25

ఇంద్రియాలను నిగ్రహించలేక పతనమవుతున్న మానవులకు దేవేంద్రుడు దృష్టాంతంగా ఉన్నాడు. పంచేంద్రియాల వలన ఏర్పడే కోరికలను నిగ్రహించడం వలన ఆకాశాన్నంటే కీర్తి ప్రతిష్ఠలు పొందినవారి సంయమన నిరతిని తెలియజేస్తున్నాడు.

సెయఱ్కరియ సెయ్‌వార్ పెరియర్; సిఱియర్
సెయఱ్కరియ సెయ్‌గలా దార్. 26

అసాధ్యములైన కార్యములు చేయగలిగిన వారిని పెద్దలు అనీ, అల్పములైన కార్యములు తప్ప ఉన్నత కార్యములు చేయలేనివారిని చిన్నవారనీ వర్గీకరించవచ్చు.

సువై ఒళి ఊఱు ఓశై నాట్రమ్ ఎన్ను ఐన్దిన్
వగై తెరివాన్ కట్టే ఉలగు. 27

పంచేంద్రియాల స్వభావాన్ని అవగతం చేసుకొని వాటిని అణగ ద్రొక్కే సామర్ధ్యంగల ధీమంతునే ప్రపంచం ప్రశంసిస్తుంది.

నిఱైమొళి మాన్దర్ పేరుమై నిలత్తు
మఱై మొళ్ళి కాట్టి విడుం. 28

మహనీయుల గొప్పదనం ఈ లోకంలో శాశ్వతంగా ఉంటుంది. వాళ్ల సచ్ఛీలాన్ని ధర్మశాస్త్రాలే ప్రశంసిస్తాయి.

గుణమెన్నుం కున్ను ఏఱి నిన్డార్ వెగుళి
కణమేయుం కాత్తల్ అరిదు. 29

ధర్మస్వరూపులైన పెద్దలు కోపించినట్లయితే ఆ కోపం వాళ్ల హృదయంలో ఒక్క క్షణం కూడ నిలిచి ఉండదు.

అన్దణర్ ఎన్బోర్ అఱవోర్ మట్రెవ్వుయిర్కుం
సెన్దణ్మై పూణ్డు ఒళ్లుగలాన్. 30

ప్రాణులన్నింటి మీద ప్రేమాభిమానాలను కలిగి, కరుణామృతాన్ని వర్షించే మహానుభావులు ఎవరైనప్పటికీ వాళ్లు బ్రాహ్మణులుగా పరిగణింపబడుతారు.

4. అఱన్ వలియుఱుత్తల్
ధర్మం ఆవశ్యకత

సిఱప్పు ఈనుం సెల్వముం ఈనుం, అఱత్తినూ ఉంగు
ఆక్కం ఎవనో ఉయిర్కు? 31

సర్వోత్కృష్టతనూ, సంపదలనూ అందించగలిగేది ధర్మమార్గం ఒకటే. దానిని మించిన మార్గం వేరేదీ లేదు.

అఱత్తినూ ఉంగు ఆక్కముం ఇల్లై; అదనై
మఱత్తిలిన్ ఊంగు ఇల్లై కేడు. 32

సకల శుభాలనూ పండించే భూమిగా విరాజిల్లుతున్న ధర్మంలాగ వ్యక్తి జీవితాభివృద్ధికి సహకరించేది వేరొకటిలేదు. అలాంటి ధర్మాన్ని విస్మరించడం కన్న హానికరమైంది వేరొకటి లేదు.

ఒల్లుం వగైయాన్ అఱవినై ఓవాదే
సెల్లుం వాయెల్లాం సెయల్. 33

చేయదగిన కార్యములు ఏవైనప్పటికీ వాటిని అన్నిచోట్లా కచ్చితంగా ధర్మమార్గంలోనే చేయాలి.

మనత్తుక్కణ్ మాసిలన్ ఆదల్; అనైత్తు అఱన్
ఆగుల నీర పిఱ. 34

హృదయాన్ని పరిశుద్ధంగా ఉంచుకోవడమే ధర్మం. మిగిలినవి వట్టి ఆర్భాటాలే కాని వేరొకటి కావు.

అళుక్కాఱు, అవా, వెగుళి, ఇన్నాచ్చొల్ నాన్గుం
ఇళుక్కా ఇయన్రదు అఱం. 35

మాత్సర్యం, పేరాశ, ఉప్పొంగేకోపం, మనసును గాయపరిచే మాటలు – ఈ నాలుగూ ధర్మమార్గానికి విరుద్ధమైనవి.

అన్ఱు అఱివాం ఎన్నాదు అఱం చెయ్‌గ, మఱ్ఱు అదు
పొన్ఱుంగాల్ పొన్ఱాత్తుణై. 36

'తరువాత చేసుకోవచ్చులే' – అని వాయిదా వేయకుండా ధర్మమార్గంలో అప్పటికప్పుడే చేసినట్లయితే అది అతడు మరణించిన తరువాత కూడ శాశ్వతమైన కీర్తిగా నిలిచిపోతుంది.

అఱత్తాఱు ఇదువెన వేణ్డా, సివిగై
పొఱుత్తానోడు ఊర్న్దాన్ ఇడై. 37

ధర్మమార్గంలో ప్రవర్తించేవారు పల్లకిలో కూర్చుని ప్రయాణంచేసే వారివలె జీవితంలో సంతోషంగా ప్రయాణం సాగిస్తారు. చెడు మార్గాల్లో ప్రయాణం చేసేవారు పల్లకి మోసే వాళ్లలాగ మనశ్శాంతికి దూరమై సంతోషాన్ని కోల్పోయి జీవితాన్ని భారంగా సాగించవలసి వస్తుంది.

వీళ్‌నాళ్ పడా అమై నన్ఱు ఆఱ్ఱిన్ అద్దొరువన్
వాళ్‌నాళ్ వళి యడైక్కుం కల్. 38

ఉపయోగం లేనిదిగా ఒకరోజు కూడా గడిచిపోకుండా ప్రతిరోజూ తప్పకుండా మంచి పనులే చేస్తూ వచ్చిన వారికి జీవితమార్గాన్ని నునుపుచేసే రాయిలాగ ఆ మంచి పనులే జీవితంలో సహాయంచేస్తాయి.

అఱత్తాన్ వరువదే ఇన్బం; మఱ్ఱెల్లాం
పుఱత్త, పుగళుం ఇల. 39

పరిశుద్ధమైన హృదయంతో ధర్మబద్ధమైన జీవితం సాగించడం వలన కలిగే కీర్తి నిజమైన ఆనందాన్ని కలిగిస్తుంది. దానికి విరుద్ధమైన మార్గంలో వచ్చేది కీర్తికాదు, ఆనందమూ కాదు.

సెయఱ్ పాలదు ఓరుం అఱనే, ఒరువఱ్కు
ఉయఱ్ పాల దోరుం పళి. 40

అపనిందలకు కారణమయ్యే పనులు చేయక ధర్మ కార్యాలు చేయడంలో నిమగ్నమైన వ్యక్తులే ప్రశంసింపబడతారు.

5. ఇల్ వాళ్క్కై
గార్హ స్థ్యము

ఇల్ వాళ్వాన్ ఎన్బాన్ ఇయల్బుడైయ మూవర్కుం
నల్లాట్రిన్ నిన్ఱ తుణై. 41

తల్లిదండ్రులు, జీవిత సహధర్మచారిణి, పిల్లలు – ఇలా ప్రకృతి సహజసిద్ధంగా వచ్చిన ఈ ముఫ్వురికీ తోడుగా ఉండడమే గృహస్థ ధర్మం అవుతుంది.

తుఱన్దార్కుం తువ్వాద వర్కుం ఇఱన్దార్కుం
ఇల్ వాళ్వాన్ ఎన్బాన్ తుణై. 42

ఎలాంటి బంధాలు లేని సన్యాసులకు, ఆకలితో అలమటించేవాళ్లకు, దిక్కులేని అనాథలకు గృహస్థ జీవితం సాగించేవారు సహాయకారులుగా ఉండాలి.

తెన్ పులత్తార్ దెయ్వం విరున్దొక్కల్ తాన్ ఎన్ఱాంగు
ఐంబులత్తాఱు ఓంబల్ తలై. 43

మరణించినవారిని భక్తితో స్మరించుకోవడం, అతిథి అభ్యాగతులను ఆదరించడం, బంధువులమీద ప్రేమాభిమానాలు కలిగి ఉండడం, విధ్యుక్త ధర్మ నిర్మహణలో పూనిక కలిగి ఉండడం – ఇవి గృహస్థ జీవితానికి ముఖ్యమైనవి.

పళియంజి ప్పాత్తూణ్ ఉడైత్తాయిన్ వాళ్క్కై
వళియెంజల్ ఎంజాన్ఱుం ఇల్. 44

అపనిందలకు భయపడక కూడబెట్టిన ధనం అపారంగా ఉన్నప్పటికీ ప్రయోజనం లేదు. దానికన్న, అపనిందకు భయపడి కూడబెట్టిన సంపదను పదిమందిలో పంచుకొని భుజించే సంప్రదాయంలోనే జీవితం సచ్ఛీలత దాగియుంది.

అన్బుం అఱనుం ఉడైత్తాయిన్ ఇల్ వాళ్క్కై
పణ్బుం పయనుం అదు. 45

గృహస్థ జీవితం ధర్మ బద్ధంగానూ, ప్రయోజనకరంగానూ విరాజిల్లాలంటే ప్రేమతో కూడిన హృదయం, దానితోపాటు చేసే సత్కార్యాలు ఉండాలి.

అఱత్తాట్రిన్ ఇల్ వాళ్క్కై ఆట్రిన్ పుఱత్తాట్రిన్
పోఒయ్ ప్పెఱువదు ఎవన్? 46

ధర్మబద్ధమైన జీవితాన్ని ఏర్పరచుకొన్నవాళ్లు పొందిన ప్రయోజనాన్ని వేరే ఏ మార్గంలో అయినా వెళ్లి పొందడానికి వీలు అవుతుందా? వీలుకాదు.

ఇయల్బినాన్ ఇల్ వాళ్క్కై వాళ్ బవన్ ఎన్బాన్
ముయల్వారుళ్ ఎల్లాం తలై. 47

చక్కటి జీవితాన్ని సాగించాలనే ప్రయత్నం చేసేవారు గృహస్థ ధర్మాలను చక్కగా అవగతం చేసుకొని దాని ప్రకారం నడుచుకుంటారు.

ఆట్రిన్ ఒళుక్కి అఱన్ ఇళుక్కా ఇల్ వాళ్క్కై
నోఱ్బారిన్ నోన్మై ఉడైత్తు. 48

తాను స్వయంగా ధర్మమార్గంలో ప్రవర్తిస్తూ ఇతరులను కూడ ఆ ధర్మమార్గంలోనే ప్రవర్తిల్లేటట్లుగా చేసేవాళ్ల గృహస్థ జీవితం సన్యాసులు పాటిస్తున్న జపతపాలకన్న ఎంతోగొప్పది.

అఱనెన ప్పట్టదే ఇల్ వాళ్క్కై; అః దుం
పిఱన్ పళిప్పదు ఇల్లాయిన్ నన్టు. 49

పరదూషణకు చోటులేని గృహస్థ జీవితమే గార్హస్థ్యమని ప్రశంసింపబడుతుంది.

వైయత్తుళ్ వాళ్ వాంగు వాళ్ బవన్ వానుఱైయుం
దెయ్వత్తుళ్ వైక్క ప్పడుం 50

భగవంతుని అగణిత గుణగణ సంశోభితుడని ప్రస్తుతిస్తుంటారు. ప్రపంచంలో ధర్మ మార్గంలో సంచరిస్తూ గృహస్థజీవితాన్ని సాగించే వ్యక్తి ఆ దైవానికి సమానంగా గౌరవింపబడుతున్నాడు.

6. వాళ్క్కై తుణైనలం
సహధర్మచారిణి

మనైత్తక్క మాణ్బు ఉడైయళ్ ఆగిత్తట్ కొండాన్
వళత్తకాళ్ వాళ్క్కై త్తుణై. 51

గృహస్థాశ్రమానికి తగిన ధర్మాలను పాటిస్తూ, ఆదాయానికి తగినట్లుగా కుటుంబ బాధ్యతలను నిర్వహించే స్త్రీ భర్త జీవితానికి చేదోడువాదోడు అవుతుంది.

మనైమాట్చి ఇల్లాళ్ కణ్ ఇల్లాయిన్ వాళ్క్కై
ఎనై మాట్చిత్తు ఆయినుం ఇల్. 52

మంచి గుణ గణాలతో కూడిన భార్య లభించక పోయినట్లయితే గృహస్థ జీవితం ఎంత గొప్పగా ఉన్నప్పటికీ అందులో ఔన్నత్యం లేదు.

ఇల్లదెన్ ఇల్లవళ్ మాణ్బానాల్ ఉళ్లదెన్
ఇల్లవళ్ మాణా క్కడై. 53

మంచి గుణగణాలు కలిగిన భార్యతో సాగించే జీవితంలో అన్నీ ఉంటుంది. అలాంటి భార్య లభించని జీవితంలో ఏదీ ఉండదు.

పెణ్ణిట్ పెరున్దక్క యావుళ కట్పెన్నుం
తిణ్మై ఉణ్డాగ ప్పెటిన్? 54

సౌశీల్యమనే గుణం స్థిరంగా కలిగిన స్త్రీ సదాచారాలను కలిగినదైతే దానికంటే ఉన్నతమైంది వేరేది ఉంటుంది?

దెయ్వమ్ తొళా అళ్ కొళునన్ తొళుదు ఎళువాళ్
పెయ్యెన ప్పెయ్యుం మళై. 55

భర్తను భగవంతునికన్న ఉన్నతంగా భావించి, అతన్నే సేవించే భార్య 'కురియాలి' అని ఆజ్ఞాపించగానే భయపడుతూ కురిసేవానలాగ తనను తాను భర్తకు బానిసగా భావించుకుంటుంది.

తట్ కాత్తు త్తట్కొండాన్ పేణిత్తగై శాన్ఱ
సొల్ కాత్తు చ్చోర్విలాళ్ పెణ్. 56

సౌశీల్యంతో తనను తన భర్తను కాపాడుకుంటూ తన వంశానికి పేరు ప్రతిష్ఠలు తీసుకు రావడంలో స్థిరచిత్తయ్యై ఉంటుంది స్త్రీ.

సిఱై కాక్కుం కాప్పు ఎవన్ సెయ్యుం? మగళిర్
నిఱై కాక్కుం కాప్పే తలై. 57

తమను తాము కాపాడుకుంటూ సౌశీల్యంతో జీవనం సాగించే స్త్రీలను బానిసలుగా భావించి హీనంగా ప్రవర్తించడం అజ్ఞానం అవుతుంది.

పెట్రాట్ పెఱిన్ పెఱువర్ పెణ్డిర్ పెరుంజిఱప్పు
ప్పుత్తేళిర్ వాళుం ఉలగు. 58

సద్గుణాలతో కూడిన భర్త లభించినపుడు స్త్రీలకు గృహస్థజీవితమనే నూతన ప్రపంచం ఎంతో ఆనందంగా రూపొందుతుంది.

పుగళ్ పురిన్ద ఇల్ ఇలోర్కు ఇల్లై ఇగళ్ వార్ మున్
ఏఱుపోల్ పీడు నడై. 59

గృహస్థ జీవితం సరిగా లేకపోయినపుడు తమను నిందించి మాట్లాడేవారి ముందు తల వంచి నిలబడవలసి వస్తుంది.

మంగలం ఎన్బ మనై మాట్చి; మట్రు అదన్
నన్గలం నన్మక్కట్ పేఱు. 60

సౌశీల్యమనేది గృహస్థ జీవితానికి ముఖ్యమైంది. దానికి మరింత ఔన్నత్యాన్ని చేకూర్చేది సత్సంతానం.

7. మక్కట్పేఱు
సంతాన భాగ్యం

పెఱుమవత్రుళ్ యామ్ అఱివదు ఇల్లై; అఱివు అఱిన్ద
మక్క ట్పేఱు అల్ల పిఱ. 61

తెలివితేటలతో కూడిన సత్సంతానం లభించినప్పుడు దాని కంటె ఉన్నతమైంది గృహస్థ జీవితంలో వేరేదీ లేదు.

ఎళు పిఱప్పుం తీయవై తీణ్డా పళి పిఱంగా
వ్పణ్బుడై మక్కళ్ పెఱిన్. 62

కనిపెంచిన సంతానం నిష్కళంకమైన వారుగా, సదాచార పరాయణులుగా ఉన్నట్లయితే ఏడేడు తరాలకూ ఎలాంటి హానీ కలగదు.

తం పొరుళ్ ఎన్బదం మక్కళ్; అవర్ పొరుళ్
తం తం విసై యాన్ వరుం. 63

తమకున్న సిరిసంపదలు తమ సంతానమే. ఆ సంతానానికి గల సంపద అంతా వాళ్లవాళ్ల చేతలకు అనుగుణంగా సంప్రాప్తమవుతుంటుంది.

అమిళ్ దినుం ఆట్ర ఇనిదే తం మక్కళ్
సిఱుకై అళావియ కూళ్ 64

శ్రేష్ఠములైన పదార్థాలను అమృతమని చెప్పినప్పటికీ కన్నబిడ్డలు తమ చిన్నారి చేతులతో కలిపి ఇచ్చిన గంజి అమృతం కంటె మధురంగా ఉంటుంది.

మక్కళ్ మెయ్ తీణ్డల్ ఉడఱ్కిన్బం, మట్రు అవర్
చొల్ కేట్టల్ ఇన్బం చెవిక్కు. 65

తమ బిడ్డలను శరీరానికి హత్తుకోవడం వల్ల శరీరానికి ఆనందం కలుగుతుంది. ఆ పిల్లల తొక్కుడు పలుకులు వినడం వలన చెవులకు ఆనందం కలుగుతుంది.

కుళల్ ఇనిదు యాళ్ ఇనిదు ఎన్బ తం మక్కళ్
మళలై చ్చొల్ కేళాదవర్. 66

ముద్దుగారే తమ కన్నబిడ్డల తొక్కుడు పలుకులను వినని వాళ్లు మాత్రమే వేణుగానం, యాళ్‌వాయిద్య గానం – ఈ రెండు మాత్రమే మధురమైనవని చెబుతారు.

తన్దై మగఱ్కు ఆఱ్ఱుం నన్ని అవైయత్తు
మున్ది ఇరుప్ప చ్చెయల్. 67

తండ్రి తన సంతానానికి చేయవలసిన సహాయం, వాళ్లను పండితుల సభలో కీర్తి ప్రతిష్ఠతలతో విరాజిల్లేలాగ చేయడమే అవుతుంది.

తమ్మిన్ తం మక్కళ్ అఱివుడైమై మానిలత్తు
మన్నుయిర్కు ఎల్లాం ఇనిదు. 68

తల్లిదండ్రుల కన్న పిల్లలు మేధాశక్తితో విరాజిల్లితే అది తల్లిదండ్రులకే కాక అందరికీ హృదయానందాన్ని కలిగిస్తుంది.

ఈన్ఱ పొళుదిన్ పెరిదు ఉవక్కుం తన్ మగనై
చ్చాన్ఱోన్ ఎన క్కేట్ట తాయ్. 69

''గుణగణాలతో కూడిన కుమారునికన్న తల్లి!'' – అని ఊళ్లో వాళ్లు ప్రస్తుతించినపుడు అతన్ని కన్నప్పటి ఆనందం కన్న అధిక ఆనందం ఆ తల్లికి కలుగుతుంది.

మగన్ తన్దైక్కు ఆఱ్ఱుం ఉదవి, ఇవన్ తన్దై
ఎన్నోఱ్ఱాన్ కొల్ ఎనుం సొల్. 70

''ఇతన్ని కుమారుడుగా పొందిన తండ్రి ఎంతటి అదృష్టవంతుడోకదా!'' అని ఒకడు అందరిచేతా ప్రస్తుతింపబడడమే అతడు తన కన్న తండ్రికి చేయదగిన ఉపకారం అవుతుంది.

8. అన్బుడైమై
ప్రేమ

అన్బిఱ్కుం ఉణ్డో అడైక్కుం తాళ్ ఆర్వలర్
పున్ కణ్ణీర్ పూశల్ తరుం. 71

హృదయంలో ఉన్న ప్రేమానురాగాలను తాళంవేసి అణచిపెట్టడానికి వీలుకాదు. ప్రేమించినవారి కష్టాలను చూసినప్పుడు అది కన్నీటి బిందువుల రూపంలో బహిర్గతమవుతుంది.

అన్బిలార్ ఎల్లాం తమక్కురియర్; అన్బుడైయార్
ఎన్బుం ఉరియర్ పిఱర్క్కు. 72

ప్రేమానురాగాలకు దూరమైనవాళ్లు మాత్రమే చూసినవన్నీ తమవే అని భావించి వాటిమీద తమ హక్కును ప్రదర్శిస్తారు. హృదయంలో నిండైన ప్రేమ కలిగినవాళ్లు తమ ధన మాన ప్రాణాలు అన్నీ పరోపకారానికే అని భావిస్తారు.

అన్పోడు ఇయ్యైన్ద వళ క్కెన్బ ఆరుయిర్క్కు
ఎన్పోడు ఇయ్యైన్ద తొడర్బు. 73

శరీరం, ప్రాణం రెండూ ఎలా కలిసి ఉంటాయో అలా ప్రేమ, సత్కార్యం రెండూ కలిసి ఉన్నపుడే అది అత్యంత సముచితంగా ఉంటుంది.

అన్బు ఈనుం ఆర్వం ఉడైమై; అదు ఈనుం
నణ్బు ఎన్నుం నాడా చ్చిరప్పు. 74

హృదయంలో ప్రేమానురాగాలు ఉన్నప్పుడు అది ఇతరుల మీద ఆత్మీయాను బంధాలను ఏర్పరుస్తుంది. ఆత్మీయానుబంధాలు హృదయంలో కుదురుకొన్నప్పుడు ఆత్మీయత అనే ఉన్నత గుణం ఉదయిస్తుంది.

అన్బుట్రు అమర్న్ద వళ క్కెన్బ వైయగత్తు
ఇన్బుట్రార్ ఎయ్దుం సిఱప్పు. 75

ప్రేమానురాగాలతో ఈలోకంలో జీవనం సాగించేవాళ్లకు గౌరవమర్యాదలు, సుఖసంతోషాలు లభిస్తాయి. దానికి కారణం వాళ్ల హృదయంలో ప్రేమానురాగాలు నిండుగా ఉండడమే.

అఱత్తిర్కే అన్బుచ్చార్బు ఎన్బ అఱియార్;
మఱత్తిర్కుం అద్దే తుణై. 76

వీరోచిత కార్యాలకు ప్రేమ సహాయకారిగా ఉంటుందని తెలియనివారు ధర్మకార్యాలకు మాత్రమే ప్రేమ తోడుగా ఉంటుందని చెబుతారు.

ఎన్బు ఇలదనై వెయిల్ పోల క్కాయుమే
అన్బు ఇలదనై అఱం. 77

ధర్మం అంటే ఏమిటో తెలిసీ దానిని ఆచరించని వారికి వారి మనస్సాక్షియే వారిని పట్టి బాధిస్తుంది. అది ఎండవేడిమి పురుగును నాశనం చేసినట్లు.

అన్బగత్తు ఇల్లా ఉయిర్ వాళ్క్కై వన్బాఱ్కణ్
వత్రల్ మరమ్ దళిర్ త్త్రటు. 78

హృదయంలో ప్రేమానురాగాలు లోపించిన వ్యక్తి జీవితం ఎడారిలో ఎండిపోయిన చెట్టులాగ చిగురించడానికి వీలుకాదు.

పుఱత్తుఱుప్పు ఎల్లాం ఎవన్ సెయ్యుం యాక్కై
అగత్తుఱుప్పు అన్బు ఇలవర్క్కు? 79

ప్రేమానురాగాలనే లోపలి అవయవాలు లేనివారికి బాహ్య అవయవాలు ఎంత ఉన్నప్పటికీ ఏమి లాభం?

అన్బిన్ వళియదు ఉయిర్‌నిలై; అఃద్దు ఇలార్కు
ఎన్బుతోల్ పోర్త ఉడమ్బు. 80

హృదయంలో నిండైన ప్రేమానురాగాలతో కూడిన మార్గంలో చరించినపుడే అది సజీవమైన శరీరమవుతుంది. లేకపోయినట్లయితే అది అస్థిపంజరాన్ని తోలుతో కప్పిన వట్టి శరీరమవుతుంది.

9. విరుందోంబల్

అతిధి సత్కారం

ఇరున్దు ఓమ్బి ఇల్ వాళ్వదు ఎల్లాం విరున్దు ఓమ్బి
వేళాణ్మై సెయ్దల్ పొరుట్టు. 81

గృహస్థాశ్రమాన్ని ప్రస్తుతిస్తూ జీవనం సాగించడం ఎందుకంటే అతిథులను ఆహ్వానించి, వాళ్లకు కావలసిన అవసరాలను తీర్చడం కోసమే.

విరున్దు పుఱత్తదాత్తాన్ ఉణ్డల్ సావా
మరున్దు ఎనినుం వేణ్డాట్ పాఱ్ఱన్ఱు. 82

అతిథులుగా మన ఇంటికి వచ్చిన వారిని వాకిలి ముందు వదలిపెట్టి చావనిమందు అయిన అమృతమైనప్పటికీ దానిని తాను ఒక్కడు మాత్రమే తినడం అందరూ అంగీకరించే సత్సంప్రదాయం కాదు.

వరు విరున్దు వైగలుం ఓమ్బువాన్ వాళ్క్కై
పరువన్దు పాళ్ పడుదల్ ఇన్ఱు. 83

అతిథులను ప్రతిరోజూ ఆహ్వానించి, ఆదరించి, ఆనందించేవారి జీవితం దీని కారణంగా కష్టాలపాలై చెడిపోదు.

అగన్ అమర్న్దు సెయ్యాళ్ ఉఱైయుం ముగన్ అమర్న్దు
నల్‌విరున్దు ఓమ్బువాన్ ఇల్. 84

హృదయంలో పెల్లుబుకుతున్న ఆనందోత్సాహాలను ముఖ వికసనం ద్వారా చూపించి అతిథులను ఆహ్వానించే వ్యక్తి గృహంలో ఐశ్వర్యమనే లక్ష్మీదేవి నెలకొని ఉంటుంది.

విత్తుం ఇడల్ వేణ్డుం కొల్లో విరున్దు ఓమ్బి
మిచ్చిల్ మిశైవాన్ పులం? 85

అతిథులకు ముందుగా వడ్డించి, మిగిలినది తాను తిని జీవనం సాగించే నీతిమంతుడు తాను పొలంలో విత్తడం కోసం దాచిపెట్టిన విత్తనాలను సైతం అతిథులకు ఉపయోగించకుండా ఉంటాడా?

చెవ్విరున్దు ఓమ్బి వరు విరున్దు పార్తు ఇరుప్పాన్
నల్ విరున్దు వాన త్తవర్కు. 86

వచ్చిన అతిథులను గౌరవాదరాలతో సత్కరించి వారికి వీడ్కోలు చెబుతున్నప్పుడే, ఇక రాబోతున్న అతిథులకోసం ఆనందంతో ఎదురుచూస్తూ నిలుచున్న వ్యక్తిని దేవలోకంలో ఉన్నవాళ్లు ఇతడు మంచి అతిథి అని సంతోషంగా ఆహ్వానించి గౌరవిస్తారు.

ఇనై త్తుణై త్తు ఎన్బదొన్ఱు ఇల్లై; విరున్దిన్
తుణైత్తుణై వేళ్వి ప్పయన్. 87

అతిథులుగా వచ్చిన వారి ఔన్నత్యాన్ని తెలుసుకొని చేసే అతిథి సత్కారాన్ని ఒక యజ్ఞంగానే బావించవచ్చు.

పరిన్దు ఓమ్బి ప్పట్రట్రేం ఎన్బర్ విరున్దోమ్బి
వేళ్వి తలైప్పడా దార్. 88

కూడబెట్టిన ఆస్థిపాస్తులు కరిగిపోతున్న సమయంలో అతిథి సత్కారమనే యజ్ఞానికి అది ఉపయోగపడలేక పోయిందని గృహస్థులు బాధపడుతారు.

ఉడమ్మైయుళ్ ఇన్మ్మై విరున్దోమ్బల్ ఓమ్బా
మడమ్మై మడవార్కణ్ ఉణ్డు. 89

అతిథి అభ్యాగతులను ఆహ్వానించి సత్కరించడం తెలియని మూర్ఖులు ఎంతటి ఐశ్వర్య సముపేతులైనప్పటికీ దారిద్ర్యంతో బాధపడుతున్నవారుగా పరిగణింపబడుతారు.

మోప్పక్కుళైయుం అనిచ్చం, ముగమ్ తిరిన్దు
నోక్క క్కుళైయుం విరున్దు. 90

పుష్పాలలో 'అనిచ్చం' అనే పుష్పాన్ని వాసన చూస్తే అది వెంటనే వాడిపోతుంది. అదే విధంగా ముఖాన్ని వంకరగా పెట్టుకొని ఆహ్వానిస్తే అతిథులు బాధపడుతారు.

10. ఇనియవై కూఱల్
మధుర భాషణం

ఇన్ సొలాల్ ఈరం అళై ఇప్పడిఱు ఇలవాం
సెంబొరుళ్ కణ్డార్ వాయ్ చ్చొల్. 91

ఒకరు మాట్లాడే మాటలు ప్రేమానురాగాలతో కూడినదిగానూ, కల్లాకపటం లేనిదిగానూ, సత్యమైనదిగానూ ఉన్నట్లయితే దానినే మధురభాషణమని చెబుతారు.

అగన్ అమర్న్దు ఈదలిన్ నన్టేముగన్ అమర్న్దు
ఇన్సొలన్ ఆగ ప్పెఱిన్. 92

ముఖంలో ఆనందోత్సాహాలు వెల్లి విరుస్తుండగా మధురంగా మాట్లాడడం ఎలాంటి దంటే మనస్ఫూర్తిగా ఒక వస్తువును ఇతరులకు ఇవ్వడంకన్న ఉన్నతమైన సదాచారమవుతుంది.

ముగత్తాన్ అమర్న్దు ఇనిదు నోక్కి అగత్తాన్ ఆం
ఇన్ సొలినదే అఱం. 93

ముఖంలో సంతోషం జాలువారుతుండగా ఎదుటివారిని చూసి వారితో హృదయానంద కరంగా, మధురంగా మాట్లాడడమే ధర్మమార్గానికి చెందిన సదాచారమవుతుంది.

తున్బుఱూ ఉం తువ్వామై ఇల్లాగుం యార్మాట్టుం
ఇన్బుఱూ ఉం ఇన్ సొలవర్కు. 94

తీయని మాటలు మాట్లాడుతూ, అందరి దగ్గరా ప్రేమానురాగాలతో నడుచుకునే వారి జీవితంలో స్నేహ దారిద్ర్యమనే దుఃఖం ఎన్నటికీ రాదు.

పణివుడైయన్ ఇన్ సొలన్ ఆదల్ ఒరువఱ్కు
అణి; అల్లమఱ్ఱు ప్పిఱ. 95

వినయ విధేయతలతో కూడిన ప్రవర్తన, తీయగా మాట్లాడే స్వభావం – ఇవి మాత్రమే ఒకరికి మేలైన ఆభరణాలు; ఇతరములు కావు.

అల్లవై తేయ అఱం పెరుగుం నల్లవై
నాడి ఇనియ సొలిన్. 96

పాపకార్యాలను తొలగించి పుణ్యకార్యాలను వృద్ధిచేయాలంటే తీయగా మాట్లాడి ఏది ధర్మ మార్గమో తెలియజేయాలి.

నయన్ ఈన్రు నన్టి పయక్కుం పయన్ ఈన్టు
పణ్బిన్ తలై ప్పిరియా చ్చొల్. 97

ఉత్తమ ప్రయోజనాలకు హేతుభూతమైనవీ, సదాచారంతో కూడినవీ అయిన మాటలు ఎవరు మాట్లాడుతారో వారికి అవి ఆనందాన్ని, క్షేమాన్ని కలిగిస్తాయి.

సిఱుమ్మైయుళ్ నీంగియ ఇన్‌సొల్ మఱుమ్మైయుం
ఇమ్మైయుం ఇన్బం తరుం. 98

సంకుచితత్వం లేని తీయని మాటలు ఒక వ్యక్తికి అతడు జీవించి ఉన్నప్పుడుగాని, మరణించిన తరువాతగాని కీర్తి ప్రతిష్ఠలు చేకూరుస్తాయి.

ఇన్ సొల్ ఇనిదు ఈన్టల్ కాణ్బాన్ ఎవన్ కోలో
వన్ సొల్ వళంగువదు? 99

తీయని మాటలు ఆనందాన్ని కలిగిస్తాయి అనేది గ్రహించిన వాళ్లు దానికి విరుద్ధంగా ఎందుకు పరుషమైన మాటలు మాట్లాడాలి?

ఇనియ ఉళవాగ ఇన్నాద కూఱల్
కని ఇరుప్ప క్కాయ్ కవర్న్దట్రు. 100

మధురములైన మాటలు ఎన్నో ఉండగా వాటిని వదిలిపెట్టి పరుషంగా మాట్లాడడం, తీయని పండును వదలిపెట్టి పచ్చికాయలను తినడంతో సమానం.

11. సెయ్న్నన్రి అఱిదల్
కృతజ్ఞత

సెయ్యామల్ సెయ్ద ఉదవిక్కు వైయగముం
వానగముం ఆట్రల్ అరిదు. 101

మనం ఎలాంటి సహాయం చేయకపోయినప్పటికీ, ఒక వ్యక్తి మనకు సహాయం చేసినట్లయితే దానికి ప్రతిఫలంగా ఈ ఆకాశం, భూమి ఇచ్చినప్పటికీ అవి ఆ సహాయానికి సమానం కావు.

కాలత్తినాల్ సెయ్ద నన్రి సిఱిదు ఎనినుం
ఞాలత్తిన్ మాణప్పెరిదు. 102

అత్యవసరమైన పరిస్థితుల్లో చేసే సహాయం చిన్నపాటిదే అయినప్పటికీ అది ఈ ప్రపంచం కన్న పెద్దదిగా గౌరవింపబడుతుంది.

పయన్ తూక్కార్ సెయ్ద ఉదవి నయన్ తూక్కిన్
నన్మై కడలిన్ పెరిదు. 103

ఫలానా ఫలితం లభిస్తుంది అని ఎదురు చూడకుండా ప్రేమాభిమానాలతో ఒకరు చేసిన సహాయం సముద్రం కన్న పెద్దది.

తినైత్తుణై నన్రి సెయినుం పనైత్తుణై యా
క్కొళ్వర్ పయన్ తెరివార్ 104

ఒకరు చేసిన సహాయం నువ్వు గింజంత పరిమాణమే కావచ్చు; కాని దాని వలన ప్రయోజనం పొందిన కృతజ్ఞతాపూర్వక మనస్కులు దానిని బహుళ ప్రయోజనకారి అయిన తాటిచెట్టు అంత ఉన్నతమైనదిగా పరిగణిస్తారు.

ఉదవి వరైత్తన్రు ఉదవి; ఉదవి
సెయప్పట్టార్ సాల్బిన్ వరైత్తు. 105

సహాయం అనేది చేసే పరిమితిని బట్టి దాని విలువను లెక్కగట్టలేము. ఆ సహాయాన్ని ఎవరైతే పొందుతారో వారి సదాచారాన్ని బట్టి మాత్రమే దాని విలువ లెక్కించబడుతుంది.

మఱవఱ్క మా శఱ్ఱార్ కేణ్మై; తుఱవఱ్క
తున్బత్తుళ్ తుప్పాయార్ నట్పు. 106

నిష్కళంకమైన వ్యక్తుల స్నేహాన్ని మరిచిపోకూడదు. కష్టాలలో ఉన్నప్పుడు సహాయం చేసిన వారి స్నేహాన్ని ఎన్నటికీ వదులుకోవద్దు.

ఎళుమై ఎళు పిఱప్పుం ఉళ్లువర్ తంగణ్
విళుమం తుడైత్తవర్ నట్పు. 107

తమ కష్టాలను ఎవరైతే నివృత్తి చేస్తారో అటువంటి మహోన్నత వ్యక్తుల స్నేహాన్ని ఏడేడు తరాలకూ, ఏడేడు జన్మలకూ మరిచిపోకూడదు.

నన్ఱి మఱప్పదు నన్ఱన్ఱు; నన్ఱల్లదు
అన్ఱే మఱప్పదు నన్ఱు. 108

ఒకరు మనకు చేసిన సహాయాన్ని విస్మరించడం మంచిదికాదు. ఒకరు మనకు అపకారం చేసి ఉంటే దానిని ఆ క్షణమే మరిచిపోవడం మంచిది.

కొన్ఱన్న ఇన్నా సెయినుం అవర్ సెయ్ద
ఒన్ఱు నన్ఱు ఉళ్ళ క్కెడుం. 109

ఒకరు మనకు చేసిన ఘోరమైన అపకారాన్ని సైతం మన హృదయాన్ని గాయపరచకుండా తొలగించుకోవాలంటే ఆ వ్యక్తి పూర్వం మనకు చేసిన సహాయాన్ని గుర్తుంచుకుంటే చాలు.

ఎన్నన్ఱి కొన్ఱార్క్కుం ఉయ్ వుణ్డాం; ఉయ్విల్లై
సెయ్ న్నన్ఱి కొన్ఱ మగఱ్కు. 110

ఏ ధర్మాన్ని విస్మరించినప్పటికీ అతనికి జీవితం ఉంది. కాని ఒకరు చేసిన సహాయాన్ని మరిచిపోతే వాళ్లకు జీవితమే లేదు.

12. నడువు నిలైమ్మై
సమస్థితి

తగుది ఎన ఒన్ఱ నన్టే; వగుదియాల్
పాఱ్పట్టు ఒళ్ళుగ ప్పెఱిన్. 111

శత్రువులు, మిత్రులు, పరాయివారు – అనే భేద భావాన్ని వదలుకొని పక్షపాత దృష్టితో కాక అందరినీ సమదృష్టితో చూడ్డమే 'సమదృష్టి' అని చెప్పబడుతుంది.

సెప్పం పుడైయవన్ ఆక్కం సిదైవు ఇన్ఱి
ఎచ్చత్తిఱ్కు ఏమాప్పు పుడైత్తు. 112

ఎవరైతే సమదృష్టిని కలిగి జీవనం సాగిస్తారో వాళ్లకు వినాశనం లేదు. అది తరతరాలకు కూడ అతని సంతతికి ఉపయోగపడుతుంది.

నన్టే దరినుం నడు విగన్దాం ఆక్కత్తై
అన్టే ఒళ్ళియ విడల్. 113

సమదృష్టిని మీరడం వలన వచ్చేది ఎంతటి ప్రయోజనకరమైనది అయినప్పటికీ ఆ ప్రయోజనాన్ని వదలుకొని సమదృష్టితో వ్యవహరించాలి.

తక్కార్ తగవిలర్ ఎన్బదు అవరవర్
ఎచ్చత్తాల్ కాణ ప్పడుం. 114

ఒకరు సన్మార్గులా? లేక దుర్మార్గులా అనేది అతనికి వచ్చే కీర్తి అపకీర్తులను బట్టి నిర్ణయింపబడుతుంది.

కేడుం పెరుక్కముం ఇల్లల్ల; నెంజత్తు
క్కోడామై శాన్టోర్కు అణి. 115

వ్యక్తుల జీవితంలో సంభవించే నిమ్నోన్నతాలు ప్రకృతి సహజమైనవి. ఎగుడు దిగుడులతో కూడిన ఈ రెండు దశల్లోనూ సమదృష్టిని కలిగి స్థిరచిత్తులై ప్రవర్తించడమే పెద్ద వాళ్లకు అందం.

కెడువల్ యాన్ ఎన్బదు అఱిగదన్ నెంజం
నడు ఒర్ ఇ అల్ల చెయిన్. 116

''సమదృష్టికి విరుద్ధంగా ప్రవర్తించాలి'' – అనే ఆలోచన ఒక వ్యక్తికి వచ్చినట్లయితే ఆ వ్యక్తి పూర్తిగా సర్వనాశనమైపోతాడు అని అతనికే తెలిసి ఉండాలి.

కెడువాగ వైయాదు ఉలగం నడువాగ
నన్టిక్కణ్ తంగియాన్ తాళ్వు. 117

సమదృష్టిని కోల్పోక ధర్మమార్గంలో జీవనం సాగించే ఒకరికి సంపదలు లేక దారిద్ర్యమే వచ్చినప్పటికీ అతన్ని ఈ లోకం ప్రశంసిస్తుంది గాని చులకనగా చూడదు.

శమన్ సెయ్దు సీర్ తూక్కుం కోల్పోల్ అమైన్దు ఒరుపాల్
కోడామై శాన్ఱోర్కు అణి. 118

ఒకవైపుకు మాత్రమే వాలిపోకుండా నిటారుగా ఉన్న నాణ్యమైన త్రాసుముల్లులాగ న్యాయం చెప్పడమే నిజమైన సమదృష్టికి అందమవుతుంది.

సొల్కోట్టం ఇల్లదు చెప్పం; ఒరుతలైయా
ఉళ్ కోట్టం ఇన్మై పెఱిన్. 119

ఋజువర్తన, గుండెల్లో ధైర్యం ఒక వ్యక్తికి ఉన్నట్లయితే ఆ వ్యక్తి మాటల్లో నీతి, నిజాయితీ ఉంటాయి. దానిపేరే సమదృష్టి.

వాణిగం సెయ్వార్కు వాణిగం పేణి
ప్పిఱవుం తమ్పోల్ సెయిన్. 120

ఇతరుల వస్తువులను తన వస్తువులుగా పరిగణించి న్యాయ మార్గంలో వర్తకం సాగించడమే నిజమైన వర్తక నీతి అని చెప్పబడుతుంది.

13. అడక్కం ఉడైమై
అణకువ

అడక్కం అమరరుళ్ ఉయక్కుం; అడంగామై
ఆరిరుళ్ ఉయత్తు విడుం. 121

వినయం అక్షీణమైన కీర్తిని అందిస్తుంది. అహంకారం జీవితాన్ని అంధకారమయం చేస్తుంది.

కాక్క పొరుళా అడక్కత్తై, ఆక్కం
అదినినూ ఊంగు ఇల్లై ఉయిర్కు. 122

స్థిరమైన హృదయంతో పరిరక్షించు కోవలసింది వినయం. వినయం కన్న ఉన్నతమైనది వేరొకటి లేదు.

సెఱివు అఱిన్దు సీర్ మై పయక్కుం అఱివు అఱిన్దు
ఆట్రిన్ అడంగ ప్పెఱిన్. 123

గ్రహించవలసిన వాటిని అన్నింటినీ గ్రహించి దానికి అనుగుణంగా వినయంతో జీవనం సాగించే వ్యక్తి సదాచారానికి అందరూ ప్రశంసా వర్షాలు కురిపిస్తారు.

నిలైయిల్ తిరియాదు అడంగియాన్ తోట్రం
మలైయినుం మాణ ప్పెరిదు. 124

స్థిరమైన హృదయమూ, ఆర్భాటాలు లేని వినయ స్వభావమూ – కలిగిన వ్యక్తుల గొప్పదనం పర్వతం కంటె సమున్నతమైనదిగా ప్రస్తుతింపబడుతుంది.

ఎల్లార్కుం నన్ఱు ఆం పణిదల్; అవరుళ్ళుం
సెల్వర్కే సెల్వం తగైత్తు. 125

'వినయం' అనే మంచిగుణం అందరికీ శుభాలనే కలిగిస్తుంది. అంతకుముందే ధనవంతులుగా ఉన్నవాళ్లకు ఆ వినయ స్వభావం అదనంగా ఒక సంపద అవుతుంది.

ఒరుమైయుళ్ ఆమైపోల్ ఐన్దు అడక్కల్ ఆట్రిన్
ఎళుమైయుం ఏమాప్పు ఉడైత్తు. 126

అవయవాలను చిప్పలో ముడుచుకునే తాబేలువలె పంచేంద్రియాలను నిగ్రహించు కొన్నపుడు ఆ నిగ్రహమే అతన్ని రక్షించే కోట అవుతుంది.

యాగావార్ ఆయినుం నాకాక్క; కావాక్కాల్
సోగాప్పర్ సొల్లి ళుక్కు ప్పట్టు. 127

ఒకడు ఏది కాపాడుకోక పోయినప్పటికీ కనీసం నాలుకనైనా అదుపులో పెట్టుకొని కాపాడుకోవాలి. లేకపోతే అతడు చెప్పిన మాటలే అతని పతనానికి కారణమవుతాయి.

ఒన్ఱానుం తీచ్చొల్ పొరుట్ పయన్ ఉణ్డాయిన్
నన్ఱు ఆగా దాగి విడుం. 128

ఒక కడవ పాలలో ఒక చుక్క విషంలాగ మాట్లాడేమాటల్లో ఒక చిన్న మాట చెడ్డమాటగా పొరబాటుగా దొర్లితే అది దుఃఖాన్ని కలిగిస్తుంది. ఆ మాటల్లో ఉన్న మంచి అంతా చెడ్డగా మారిపోతాయి.

తీయినాల్ సుట్టపుణ్ ఉళ్ళాఱుం; ఆఱాదే
నావినాల్ సుట్ట వడు. 129

నిప్పు సోకినందువల్ల చర్మం మీద ఏర్పడిన పుండు కాలక్రమేణా కనిపించకుండా మానిపోతుంది. కాని ద్వేషంతో తిట్టిన మాటలవలన కలిగే దుఃఖము ఎన్నటికీ తీరనే తీరదు.

కదంగాత్తు క్కట్రు అడంగల్ ఆట్రువాన్ సెల్వి
అఱంపార్క్కుం ఆట్రిన్ నుళైన్దు. 130

నేర్చుకోవలసినవన్నీ నేర్చుకొని, కోపాన్ని అదుపులో పెట్టుకొని, వినయమనే సదాచారాన్ని అనుసరిస్తున్నవారిని ఆశ్రయించాలని ధర్మం ఎదురు చూస్తూ ఉంటుంది.

14. ఒళ్ళుక్కమ్ ఉడైమై
సత్ప్రవర్తన

ఒళ్ళుక్కం విళ్ళుప్పం తరలాన్ ఒళ్ళుక్కం
ఉయిరినుం ఓమ్బ ప్పడుం. 131

ఒక వ్యక్తిని సర్వోన్నతునిగా చేసేది అతని సత్ప్రవర్తన. కాబట్టి ఆ సత్ప్రవర్తన ప్రాణం కంటె అధికంగా ప్రస్తుతింప బడుతున్నది.

పరిన్దు ఓమ్బి క్కాక్క ఒళ్ళుక్కం; తెరిన్దు ఓమ్బి
తేరినుం అఃదే తుణై. 132

ఎన్ని రకాలుగా పరీక్షించినప్పటికీ జీవితానికి సత్ప్రవర్తన అనేది మంచి తోడు అని చెప్పబడుతోంది. అందువల్ల ఎన్ని కష్టాలను అనుభవించి అయినాసరే దానిని పరిరక్షించుకోవాలి.

ఒళ్ళుక్కం ఉడైమై కుడిమై; ఇళ్ళుక్కం
ఇళ్ళిన్ద పిఱప్పాయ్ విడుం. 133

సత్ప్రవర్తనతో జీవనం సాగించడమే ఉన్నత కుటుంబలో జన్మించినవారికి దృష్టాంతం. దుష్ప్రవర్తన కలిగిన వాళ్లు ఎవరైనప్పటికీ వాళ్లు నీచ కుటుంబంలో జన్మించిన వాళ్లుగానే పరిగణింపబడుతారు.

మఱప్పినుం ఓత్తు కొళలాగుం; పార్పాన్
పిఱప్పు ఒళ్ళుక్కం కున్ఱ క్కెడుం. 134

బ్రాహ్మణుడు తాను నేర్చుకున్నది మరిచిపోతే మళ్లీ చదివి తెలుసుకోవచ్చు. కాని జన్మకు సార్థకతను చేకూర్చే సత్ప్రవర్తననుండి అతను పైదొలగినట్లయితే అతడు నీచుడుగా పరిగణింపబడుతాడు.

అళ్ళుక్కాఱు ఉడైయాన్ కణ్ ఆక్కం పోన్టు ఇల్లై
ఒళ్ళుక్క మిలాన్ కణ్ ఉయర్వు. 135

అసూయాపరుడు, దుష్ప్రవర్తనతో సంచరించేవాడు – వీళ్లిరువురి జీవితం పేరు ప్రతిష్టతలతో కూడిన జీవితంగా పరిగణింపబడదు.

ఒళుక్కత్తిన్ ఒల్కార్ వురవోర్ ఇళుక్కత్తిన్
ఏతం పడుపాక్కు అఱిన్దు. 136

స్థిరచిత్తము కలిగినవారు చెడు ప్రవర్తనకు బానిసలైతే పతనం చెందుతారు. ఈ విషయం తెలిసి ఉన్నందువల్ల వాళ్లు తమ సత్ప్రవర్తనకు భంగం కలిగేవిధంగా నడుచుకోరు.

ఒళుక్కత్తిన్ ఎయ్దువర్ మేన్మై; ఇళుక్కత్తిన్
ఎయ్దువర్ ఎయ్దా వ్పళి. 137

మంచి నడత కారణంగా సమాజంలో వ్యక్తులకు ఔన్నత్యం ఏర్పడుతుంది. అది లేకపోతే అపనిందలతో అంతరించిపోతారు.

నన్టిక్కు విత్తాగుం నల్లొళుక్కం; తీయొళుక్కం
ఎన్టుం ఇడుంబై తరుం. 138

జీవితంలో మనకు సంప్రాప్తించే శుభాలన్నింటికీ సత్ప్రవర్తన అనేది విత్తు లాంటిది. చెడు నడత అంతులేని దుఃఖాన్ని కలిగిస్తుంది.

ఒళుక్క ముడైయ వర్కు ఒల్లావే తీయ
వళుక్కియుం వాయాల్ సొల్ల. 139

పొరబాటుగానైనాసరే సత్ప్రవర్తన కలిగినవాళ్లు ఇతరుల గురించి చెడ్డమాటలు చెప్పరు. అది వాళ్ల స్వభావం.

ఉలగత్తోడు ఒట్ట ఒళుగల్ పల కట్రుం
కల్లార్ అఱివిలాదార్. 140

పెద్దలు అనుసరిస్తున్న సత్ప్రవర్తన అనే సదాచారాన్ని పాటిస్తూ ఎవరు జీవనం సాగించలేకపోతారో, వాళ్లు పలు గ్రంథాలను చదివి ఉన్నప్పటికీ అజ్ఞానులుగానే భావింపబడుతారు.

15. పిఱన్ ఇల్ విళైయామై
పరసతీ వైముఖ్యం

పిఱన్ పొరుళాళ్ పెట్టొళుగుం పేదైమై జాలత్తు
అఱం పొరుళ్ కణ్డార్ కణ్ ఇల్. 141

ఇతరుల భార్యలపై వ్యామోహం ఎవరికైతే ఉంటుందో వాళ్లు అజ్ఞానులు. ధర్మశాస్త్ర గ్రంథాలను, నీతి గ్రంథాలను అధ్యయనం చేసి అవగతం చేసుకున్నవారిలో ఇది ఉండదు.

అఱన్ కడై నిన్హారుళ్ ఎల్లాం పిఱన్ కడై
నిన్హారిన్ పేదైయార్ ఇల్. 142

పరసతిని పొందడానికి ప్రయత్నించేవాడు ధర్మమార్గాన్ని వదలి చెడు మార్గంలో పయనించే వారి కంటె కూడ అధముడు.

విళిన్దారిన్ వేఱు అల్లర్ మన్త తెళిన్దారిల్
తీమై పురిన్దు ఒళుగువార్ 143

ఒకరి ఇంట్లో నమ్మకం ఏర్పరచుకొన్న తరువాత ఆ వ్యక్తి భార్యతో అశ్లీలంగా ప్రవర్తించేవాడు ప్రాణాలుండీ శవంతో సమానం.

ఎనైత్తుణైయర్ ఆయినుం ఎన్నాం, తినైత్తుణైయుం
తేరాన్ పిఱన్ ఇల్ పుగల్. 144

తప్పు చేస్తున్నామనే భావన ఆవగింజంత కూడ లేకుండా పరసతిపై వ్యామోహం పెంచుకోవడం ఎంతటి గొప్పవారినైనా అపకీర్తి పాలు చేస్తుంది.

ఎళిదు ఎన ఇల్లి ఱప్పాన్ ఎయ్దుమ్ ఎంజాౘ్రుం
విళియాదు నిఱ్కుం పళి 145

సులభంగా పొందవచ్చునని అనుకొని ఇతరుల భార్యలతో ధర్మవిరుద్ధంగా ప్రవర్తించేవాడు అక్షీణమైన అపనిందలకు గురవుతాడు.

పగై పావం అచ్చం పళియెన నాన్గుం
ఇగవావాం ఇల్ ఇఱప్పాన్ కణ్. 146

ఇతరుల భార్యలతో ధర్మవిరుద్ధంగా ప్రవర్తించే వ్యక్తుల దగ్గర గూడుకట్టుకొని ఉన్న పగ, పాపం, భయం, అపకీర్తి మొదలైనవి తొలగిపోవు.

అఱనియలాన్ ఇల్ వాళ్వాన్ ఎన్బాన్ పిఱనియలాన్
పెణ్మై నయవా దవన్. 147

ఇతరుల భార్యలపై ఎవరికి వ్యామోహం ఉండదో, వారే ధర్మమార్గంలో గృహస్థ జీవితాన్ని సాగిస్తున్నవాడు అని చెప్పబడుతాడు.

పిఱన్ మనై నోక్కాద పేరాణ్మై శాన్ఱోర్క్కు
అఱనొన్ఱో ఆన్ఱ ఒళుక్కు. 148

ఇతరుల భార్యలను కామ దృష్టితో చూడని ఉన్నత గుణం ధర్మమార్గమే కాదు; అది సత్ప్రవర్తనకు హిమాలయోత్తుంగ శృంగం వంటిది.

నలక్కు ఉరియార్ యారెనిన్ నామనీర్ వైప్పిన్
పిఱఱ్కు ఉరియాళ్ తోళ్ తోయా దార్. 149

ఇతరుల భార్యల భుజాలను తాకనివారే సముద్ర జలాలచే పరివేష్టింపబడిన ఈ లోకంలో సకల క్షేమాలను అందుకోవడానికి అర్హులు.

అఱన్ వరైయాన్ అల్ల సెయినుం పిఱన్ వరైయాళ్
పెణ్మై నయవామై నన్రు. 150

ధర్మమార్గంలో ప్రవర్తించని వ్యక్తి చేసే పాపకర్మలలో అన్నిటి కన్న హీనమైనది పరసతిని మోహించడం.

16. పొఱై ఉడైమై
సహనం

అగళ్ వారై త్తాంగుం నిలం పోల త్తమ్మై
ఇగళ్ వార్ ప్పొఱుత్తల్ తలై. 151

తనమీద గుంత తవ్విన వాళ్లనుకూడ క్షమించగల భూమిలాగ తనను అవహేళన చేసి మాట్లాడేవారి చేష్టలను సహన గుణంతో ఓర్చుకోవడమే అన్ని ధర్మాలకన్న మేలైన ధర్మం.

పొఱుత్తల్ ఇఱప్పినై ఎన్ఱుం అదనై
మఱత్తల్ అదనినుం నన్ఱు. 152

తనకు చేసిన ఘోరమైన అపకారాన్ని ఓర్చుకొని ఉండడం కన్న, ఆ అపకారాన్ని ఆ క్షణంలోనే మరిచిపోవడం ఉత్తమ గుణం.

ఇన్మైయుళ్ ఇన్మై విరున్దోరాల్; వన్మైయుళ్
వన్మై మడవార్ ప్పొఱై. 153

పేదరికంలోనే ఘోరమైన పేదరికం ఏదంటే ఇంటికి వచ్చిన అతిథులను సత్కరించలేక పోవడం. అదేవిధంగా శక్తులలో మహాశక్తివంతమైంది మూర్ఖుని చేష్టలను ఓర్చుకోవడం.

నిఱైయుడైమై నీంగామై వేణ్డిన్ పొఱై యుడైమై
పోఱ్ఱి ఒళ్ళుగ ప్పడుం. 154

సహనం మూర్తీభవించిన వాళ్లనే పరిపూర్ణమానవులని లోకం ప్రశంసిస్తుంది.

ఒఱుత్తారై ఒన్ఱాగ వైయారే, వైప్పర్
పొఱుత్తారై ప్పొన్ పోల్ పొదిన్దు. 155

తమకు సంప్రాప్తించిన కీడును ఓర్చుకున్నవారిని ఈ లోకం ఎంతగానో గౌరవించి ప్రశంసిస్తుంది. ఓర్చుకోలేక దండించేవారిని ఈలోకం ఎన్నిటికీ ప్రశంసించదు.

ఒఱుత్తార్కు ఒరునాళై యిన్బం; పొఱుత్తార్కు
పొన్రుం తుణైయుం పుగళ్. 156

తమకు కీడు చేసిన వారిని క్షమించక ప్రతీకారం తీర్చుకొన్న వాళ్లకు ఆ ఒక్కరోజు మాత్రమే ఆనందంగా ఉంటుంది. వాళ్లు చేసిన కీడును మరిచిపోయి, క్షమించి సహనంతో ఉన్నవాళ్లకు జీవితకాల పర్యంతం కీర్తి శాశ్వతంగా ఉంటుంది.

తిఱన్ అల్ల తఱ్పిఱర్ సెయ్యినుం నో నొన్దు
అఱన్ అల్ల సెయ్యామై నన్ఱు. 157

ఇతరులు తమకు చేసిన దుష్కృత్యాలకు బాధపడాలి. అంతేగాని దెబ్బకు దెబ్బ అనే విధంగా అతనిమీద ప్రతీకారం తీర్చుకోకుండా ఉండడమే ఉత్తమ గుణం.

మిగుదియాన్ మిక్కవై సెయ్దా రై తామ్ తమ్
తగుదియాన్ వెన్ఱు విడల్. 158

అహంకారంతో విర్రవీగుతూ అన్యాయంగా తమకు హాని తలపెట్టేవారిని మనం మన సహన గుణంతో జయించవచ్చు.

తుఱన్దారిన్ తూయ్మై ఉడైయర్ ఇఱన్దార్ వాయ్
ఇన్నాచ్చొల్ నోర్కి ఱ్పవర్. 159

హద్దులుమీరి ఘోరమైన మాటలు మాట్లాడినప్పటికీ వాటిని ఓర్చుకున్నవాళ్లు పవిత్రమైన ఋషులతో సమానమైన వాళ్లు.

ఉణ్ణాదు నోఱ్పార్ పెరియర్; పిఱర్ సొల్లుం
ఇన్నాచ్చొల్ నోఱ్పారిన్ పిన్. 160

ఇతరుల కఠినోక్తులను ఓర్చుకునేవారు, ఆకలి బాధను భరించి నిరాహారవ్రతం చేసే ఋషులకన్న అత్యున్నత స్థానంలో ప్రస్తుతింపబడతారు.

17. అళుక్కాఱామై
ఈర్ష్య

ఒళుక్కాఱా క్కొళ్గ ఒరువన్ తన్ నెంజత్తు
అళుక్కాఱు ఇలాద ఇయల్బు. 161

మనసులో ఈర్ష్య, అసూయభావాలు లేకుండా జీవనం సాగించే గొప్పగుణమే సచ్ఛీలానికి మార్గంగా విరాజిల్లుతుంది.

విళుప్పేట్రిన్ అః దు ఒప్పదు ఇల్లై యార్ మాట్టుం
అళుక్కాట్రిన్ అన్మై పెఱిన్. 162

ఇతరులమీది మాత్సర్యం లేని స్వభావం ఒకరికి ఉన్నట్లయితే దానికి మించిన భాగ్యం వేరొకటిలేదు.

అఱన్ ఆక్కం వేణ్డాదాన్ ఎన్బాన్ పిఱనాక్కం
పేణాదు అళుక్కఱుప్పాన్. 163

ధర్మమార్గాన్ని ఎవరైతే ప్రస్తుతించరో వాళ్లు మాత్రమే ఇతరుల క్షమాగుణాన్ని ప్రశంసించక మాత్సర్యానికి నిలయంగా ఉంటారు.

అళుక్కాట్రిన్ అల్లవై సెయ్యార్ ఇళుక్కాట్రిన్
ఏతం పడు పాక్కు అఱిన్దు. 164

చెడువార్గాల్లో ప్రయాణంచేస్తే దుఃఖం సంప్రాప్తిస్తుందని తెలిసినవాళ్లు మాత్సర్యంతోకూడిన చెడ్డపనులు చేయరు.

అళుక్కాఱు ఉడైయార్కు అదు సాలుం; ఒన్నార్
వళుక్కియుం కేడు ఈన్బదు. 165

మాత్సర్య స్వభావం కలిగినవాళ్ల పతనానికి వేరే శత్రువులు ఎందుకు? ఆ మాత్సర్య స్వభావమే వారిని నాశనం చేస్తుంది.

కొడుప్పదు అళుక్కఱుప్పాన్ సుఱ్ఱం ఉడుప్పదూ ఉం
ఉణ్బదూ ఉం ఇన్ఱి క్కెడుం. 166

సహాయంగా ఒకరికి ఇచ్చే వస్తువులను చూసి అసూయాగ్రస్తుడైతే ఆ చెడ్డగుణం అతన్ని మాత్రమే కాదు, అతనికి చెందిన వారిని కూడ తిండికి, బట్టకు లేకుండా అల్లాడే పరిస్థితిని తీసుకువస్తుంది.

అవ్విత్తు అళుక్కాఱు ఉడైయాసై చ్చెయ్యవళ్
తవ్వైయై క్కాట్టి విడుం. 167

ఐశ్వర్యాన్ని లక్ష్మీదేవి అనీ, పేదరికాన్ని ఆమె అక్క మూదేవి (జ్యేష్ఠాదేవి) అనీ వర్ణిస్తుంటారు. మాత్సర్య గుణం కలిగినవాడిని అక్కకు చూపించి చెల్లెలు అయిన లక్ష్మీదేవి అతన్ని వదలిపెట్టి దూరంగా వెళ్లిపోతుంది.

అళుక్కాఱు ఎన ఒరు పావి తిరుచ్చెఱ్ఱు
త్తీ యుళ్ఇ ఉయ్త్తు విడుం. 168

మాత్సర్యమనే గుణం ఒకరి సిరిసంపదలను నాశనం చేయడమే కాక అతన్ని చెడుమార్గాల్లో ప్రవర్తిల్లేటట్లుగా చేస్తుంది.

అవ్వియ నెంజత్తాన్ ఆక్కముం, చెవ్వియాన్
కేడుం నినైక్క ప్పడుం. 169

మాత్సర్యగుణం కలిగినవారి జీవితం సంపద్భరితంగానూ, మాత్సర్య దూరులైనవారి జీవితం వేదనాభరితంగానూ ఉండడం ఆశ్చర్యకరమైన వార్త అవుతుంది.

అళుక్కఱ్ఱు అగన్ఱారుం ఇల్లై; అఃదు ఇల్లార్
పెరుక్కత్తిల్ తీర్ న్దారుం ఇల్. 170

మాత్సర్యగుణం కలిగినవారు కీర్తి ప్రతిష్ఠతలతో విరాజిల్లినది లేదు. మాత్సర్యం లేని కారణంగా కీర్తి ప్రతిష్ఠలులేక హీనులైనవాళ్లు లేరు.

18. వెఙ్గామై
లోభం

నడువు ఇన్ఱి నన్పొరుళ్ వెగ్గిన్ కుడిపొన్ఱి
క్కుట్రముం ఆంగే తరుం 171

మనస్సాక్షిని తోసిరాజని ఇతరుల కుద్దేశింపబడిన వస్తువులను ఆక్రమించడానికి ఆశపడినట్లయితే అతని కాపురం నశిస్తుంది. అపకీర్తి వెన్నంటుతుంది.

పడు పయన్ వెగ్గి ప్పళిప్పడువ చెయ్యార్
నడువ న్మై నాణు బవర్. 172

సమదృష్టిని అతిక్రమించినందు వల్ల సిగ్గుతో తలవంచుకోవలసి వస్తుందని భావించేవాళ్లు తమకు ఏదో ఒక లాభం దొరుకుతుందనే ఆశతో అపనిందల పాలయ్యే పనులు చేయరు.

సిట్రిన్బం వెగ్గి అఱన్ అల్ల చెయ్యారే
మట్రు ఇన్బం వేణ్డుబవర్. 173

ధర్మమార్గంలో శాశ్వతమైన ప్రయోజనం పొందాలనుకునేవాళ్లు తాత్కాలికమైన ప్రయోజనాలకు ఆశించి ధర్మ మార్గానికి విరుద్ధంగా ప్రవర్తించరు.

ఇలమ్ ఎన్ఱు వెగ్గుదల్ చెయ్యార్ పులం వెన్ఱ
పున్మైయిల్ కాట్చి యవర్. 174

పంచేంద్రియాలను నిగ్రహించిన మహానుభావులు పేదరికంతో బాధపడుతున్నప్పటికీ ఇతరుల వస్తువులను అపహరించాలని అనుకోరు.

అగ్గి అగన్ఱ అఱివు ఎన్నాం యార్ మాట్టుం
వెగ్గి వెఱియ సెయిన్. 175

ఒక వ్యక్తికి సంబంధించిన వస్తువులను ధర్మమార్గానికి విరుద్ధంగా ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తే ఆ వ్యక్తి ఎంత విజ్ఞుడైనప్పటికీ ఏమి ప్రయోజనం?

అరుళ్ వెగ్గి ఆట్రిన్ కణ్ నిన్హాన్ పొరుళ్ వెఃగి
ప్పొల్లాద చూళ క్కెడుం. 176

భగవదనుగ్రహాన్ని ఆకాంక్షించి దాన్ని పొందడం కోసం ప్రయత్నించే వారు పొరబాటుగానైనా సరే ఇతరుల వస్తువులకు ఆశపడి వినాశనం కొని తెచ్చుకోరు.

వేణ్డఱ్క వెగ్గియాం ఆక్కం; విళైవయిన్
మాణ్డఱ్కుఅరిదాం పయన్. 177

ఇతరుల వస్తువులను ఆక్రమించి ఒకడు గొప్పవాడు కావాలని ప్రయత్నిస్తే ఆ గొప్పదనం శ్రేయస్సును కలిగించదు.

అగ్గామై సెల్వత్తిఱ్కు యాదెనిన్ వెగ్గామై
వేణ్డుం పిఱన్ కై ప్పొరుళ్. 178

తన సిరిసంపదలు తరిగిపోకుండా ఉండాలంటే ఇతరుల వస్తువులను ఆక్రమించాలనే ఆలోచన ఎన్నటికీ రానివ్వకూడదు.

అఱనఱిన్దు వెగ్గా అఱివుడైయార్ చ్చేరుం
తిఱన్ అఱిన్దు ఆంగే తిరు. 179

పరుల సొమ్ముకు ఆశపడకుండా ధర్మమార్గంలో నడుచుకునే మహానుభావుల గుణగణాలకు తగిన విధంగా సిరిసంపదలు చేకూరుతాయి.

ఇఱల్ ఈనుం ఎణ్ణాదు వెగ్గిన్ విఱల్ ఈనుం
వేణ్డామై ఎన్నుం సెరుక్కు. 180

జరగబోయే పరిణామాలను గురించి లెక్కచేయక ఇతరుల వస్తువులను అపహరించాలని అనుకుంటే పతనం తప్పదు. అలాంటి ఆలోచనలు లేనివారికి జీవితంలో విజయాలు సంప్రాప్తిస్తాయి.

19. పుఱం గూఱామై
చాటున నిందించడం

అఱం గూఱాన్ అల్ల చెయినుం ఒరువన్
పుఱం గూరాన్ ఎన్రల్ ఇనిదు. 181

లోకంలో కొందరు ధర్మ పద్ధతిని ప్రశంసించకపోయినా, ఆ మార్గంలో ప్రవర్తించకపోయినా ఫరవాలేదు. కాని ఇతరుల గురించి చాటుగా మాట్లాడకుండా ఉండడం వాళ్లకు చాలా మంచిది.

అఱన్ అళీ ఇ అల్లవై సెయ్‌దలిన్ తీదే
పుఱన్ అళీ ఇ ప్పొయ్‌త్తు నగై 182

ఒకరిని నేరుగా చూసినపుడు బలవంతంగా నవ్వు తెచ్చుకొని మాట్లాడి, వారు వెళ్లిపోయిన తరువాత వారి గురించి చెడ్డగా మాట్లాడడం ధర్మమార్గానికి విరుద్ధమైన పనులు చేయడంకన్న ఘోరమైంది.

పుఱం గూఱి ప్పొయ్‌త్తుయిర్ వాళ్దలిన్ సాదల్
అఱంగూఱం ఆక్కం తరుం. 183

ఒక వ్యక్తిని ఎదురుగా చూసినప్పుడు ఒకవిధంగా, ఎదురుగా లేనప్పుడు వేరొక విధంగా చెప్పుడు మాటలు చెప్పి ధర్మానికి విరుద్ధంగా జీవనం సాగించడం కన్న చావడం మంచిది.

కణ్‌నిన్ఱు కణ్ అఱ చ్చొల్లినుం చొల్లఱ్క
మున్ నిన్ఱు పిన్ నోక్కాచ్చొల్. 184

ఎదురెదురుగా ఉన్నప్పుడు ఎదుటి వ్యక్తి లోపాలను తీవ్రంగా విమర్శించినప్పటికీ ఫరవాలేదు. కాని జరగబోయే పరిణామాలను లెక్కచేయక తనముందు లేని ఒక వ్యక్తిని నిందించడం తప్పు.

అఱం జొల్లుం నెంజత్తాన్ అన్మై పుఱం జొల్లుం
పున్మైయాల్ కాణప్పడుం. 185

ఇతరులను చాటుగా విమర్శించే స్వభావాన్ని బట్టి ఆ వ్యక్తి ధర్మమార్గంలో పయనిస్తున్నాడా లేదా అనేది సులభంగా తెలుసుకోవచ్చు.

పిఱన్ పళి కూఱువాన్ తన్ పళి యుళ్లుం
తిఱన్ తెరిన్దు కూఱప్పడుం. 186

ఒకడు ఇతరులను చాటుగా నిందిస్తూ తిరుగుతున్నపుడు పరోక్షదూషణం చేసే వ్యక్తి పాపకార్యాలను అన్వేషించి ఘోరమైన వాటిని అతని మీద ఆపాదించడానికి వీలవుతుంది.

పగచ్చొల్లి క్కేళిర్ ప్పిరిప్పర్, నగచ్చొల్లి
నట్పాడల్ తేఱ్ఱాదవర్. 187

తియ్యగా మాట్లాడి స్నేహబంధాన్ని కొనసాగించలేనివాళ్లు స్నేహం చెడిపోయేంత వరకు చెప్పుడు మాటలు మాట్లాడి స్నేహితులను కోల్పోతుంటారు.

తున్నియార్ కుఱ్ఱముం తూఱ్ఱుం మరబినార్
ఎన్నైకొల్ ఏదిలార్ మాట్టు? 188

సన్నిహితంగా కలసి మెలసి ఉన్న స్నేహితుల లోపాలను చాటుగా నిందిస్తూ మాట్లాడే స్వభావం కలిగినవాళ్లు ఇతరుల గురించి ఎన్నెన్ని మాటలు మాట్లాడుతారో కదా?

అఱన్ నోక్కి ఆఱ్ఱుం గొల్ వైయంపుఱన్ నోక్కి
ప్పున్ సొల్ ఉరైప్పాన్ పొఱై? 189

ఒకరు ఎదురుగా లేనప్పుడు అతని గురించి చెప్పుడు మాటలు మాట్లాడే వ్యక్తిని చూసి 'ఇతన్ని మోయడం కూడ ధర్మమే' అని అనుకోవడం వల్లనే భూమి మోస్తున్నది.

ఏదిలార్ కుఱ్ఱం పోల్ తం కుఱ్ఱం కాణ్గిఱ్ పిన్
తీదు ఉణ్డో మన్నుం ఉయిర్కు. 190

ఇతరుల దోషాలను లెక్కించేవాళ్లు తమ దోషాలను కూడ లెక్కించి చూసినట్లయితే చాటుగా ఇతరులను నిందించే అలవాటు తొలగిపోతుంది. జీవితం కూడ ప్రశాంతంగా సాగుతుంది.

20. పయని ఇల సొల్లామై
వ్యర్థ భాషణం

వల్లార్ మునియ ప్పయన్ ఇల సొల్లువాన్
ఎల్లారుం ఎళ్లప్పడుం. 191

ప్రయోజనం లేనివీ, వ్యర్థమైనవీ అయిన మాటలు మాట్లాడుతూ అందరూ అసహ్యించుకునే విధంగా ప్రవర్తించే వ్యక్తిని ప్రతి ఒక్కరూ పరిహసిస్తారు.

పయన్ ఇల పల్లార్ మున్ సొల్లల్ నయన్ ఇల
నట్టార్ కణ్ సెయ్‌దలిన్ తీదు. 192

ప్రయోజనం లేని మాటలు అందరి ముందూ మాట్లాడడం అనేది స్నేహానికి వ్యతిరేకంగా నడుచుకోవడం కన్న హానికరమైంది.

నయన్ ఇలన్ ఎన్బదు సొల్లుం పయన్ ఇల
పారిత్తు ఉరైక్కుం ఉరై. 193

నిష్ప్రయోజనములైన వాటిని గురించి ఒకడు సుదీర్ఘంగా మాట్లాడుతున్నప్పుడే, అతడు 'నిష్ప్రయోజకుడు' అని అతని మాటలు తెలియజేస్తాయి.

నయన్‌సారా నన్మైయిన్ నీక్కుం పయన్ సారా
ప్పణ్బిల్ సొల్ పల్లా రగత్తు. 194

నిష్ప్రయోజనమైనవీ, సదాచారానికి విరుద్ధమైనవీ అయిన మాటలను అందరి ముందూ మాట్లాడ్డం వలన ఆనందానికి భంగం వాటిల్లుతుంది, మంచి కూడ జరగదు.

సీర్‌మై సిఱప్పొడు నీంగుం పయనిల
నీర్‌మై ఉడైయార్ సొలిన్. 195

సదాచార సంపన్నుడైన ఒక వ్యక్తి పనికిమాలిన మాటలు మాట్లాడ్డం వలన అతని ఔన్నత్యం, అతని గౌరవం తొలగిపోతాయి.

పయన్ ఇల్ సొల్ పారాట్టువానై మగన్ ఎనల్
మక్కట్ పదడి ఉనల్. 196

పనికిమాలిన మాటలు మాట్లాడి ఫలితాన్ని పొందాలనుకునే వ్యక్తిని మనిషి అని పిలవడం కన్న పొల్లుగింజ అని పిలవడమే సముచితమైంది.

నయన్ ఇల సొల్లినుం సొల్లుగ, శాన్ఱోర్
పయన్ ఇల సొల్లామై నన్ఱు. 197

సజ్జనులు ప్రియం కాని మాటలు కూడ మాట్లాడవచ్చు. కాని పనికిరాని మాటలు మాత్రం మాట్లాడక పోవడమే మంచిది.

అరుం పయన్ ఆయుం అఱివినార్ సొల్లార్
పెరుం పయన్ ఇల్లాద సొల్. 198

గొప్పగొప్ప ప్రయోజనాలను పరిశోధించి తెలుసుకోగల విజ్ఞులు పనికిమాలిన మాటలు ఎక్కడా మాట్లాడరు.

పొరుళ్ తీర్న్ద పొచ్చాన్దుం సొల్లార్ మరుళ్ తీర్న్ద
మాశఱు కాట్చియవర్. 199

నిష్కళంకమైన జ్ఞానంతో విరాజిల్లే మహానుభావులు పొరబాటుగానైనాసరే పనికిమాలిన మాటలు ఎక్కడా మాట్లాడరు.

సొల్లుగ సొల్లిన్ పయనుడైయ; సొల్లఱ్క
సొల్లిన్ పయనిలా చ్చొల్. 200

ప్రయోజనం లేని మాటలను పరిత్యజించి, హృదయంలో పదిలంగా హత్తుకుపోయే ఉపయోగకరమైన మాటలు మాత్రమే మాట్లాడాలి.

21. తీవినై యచ్చం
పాప భీతి

తీవినైయార్ అంజార్; విళుమియార్ అంజువర్
తీవినై ఎన్నుం సెరుక్కు. 201

దుర్మార్గులు చెడ్డపని చేయడానికి భయపడరు. కాని చెడ్డపనులు చేయడం వల్ల ఆనందం కలుగుతుందని చెప్పినప్పటికీ దుష్కృత్యాలు చేయడానికి బుద్ధిమంతులు భయపడతారు.

తీయవై తీయ పయత్తలాల్ తీయవై
తీయినుం అంజప్పడుం. 202

దుష్కృత్యాల కారణంగా దురవస్థల పాలవుతారు. అందువలన దుష్కృత్యాలు నిప్పు కంటె కూడ భయంకరమైనవి అని భావించి వాటిని చేయడానికి భయపడాలి.

అఱివినుళ్ ఎల్లాం తలైయెన్బ తీయ
సెఱువార్కుం సెయ్యా విడల్. 203

తమకు అపకారం చేసినవారికి తిరిగి అపకారం చేయకుండా ఉండడమే అన్ని జ్ఞానాలలో ఉన్నత జ్ఞానమని ప్రస్తుతింప బడుతుంది.

మఱన్దుం పిఱన్ కేడు చూళఱ్క; చూళిన్
అఱం జూళుం చూళ్ న్దవన్ కేడు. 204

పొరబాటుగానైనాసరే ఇతరులకు అపకారం చేయాలని అనుకోకూడదు. అలా అనుకుంటే ధర్మం అతన్ని సర్వనాశనం చేస్తుంది.

ఇలన్ ఎన్ఱు తీయవై సెయ్యఱ్క, సెయ్యిన్
ఇలన్ ఆగుం మఱ్ఱుం పెయర్త్తు. 205

దారిద్ర్యం కారణంగా ఒకడు చెడ్డపనులు చేయకూడదు. అలాచేస్తే అతడు ఎల్లప్పుడూ దారిద్ర్యంలోనే బాధపడవలసి వస్తుంది.

తీప్పాల తాన్ పిఱర్కణ్ సెయ్యఱ్క; నోయ్ప్పాల
తన్నై అడల్ వేణ్డాదాన్. 206

పాపకృత్యాల కారణంగా కలిగే వేదన తనకు అంటకూడదని భావించేవాడు తాను ఆ పాపకృత్యాలను ఇతరులకు చేయకుండా ఉండాలి.

ఎన్నైప్పగై ఉఱ్ఱారుం ఉయ్వర్; విన్నైప్పగై
వీయాదు పిన్సెన్ఱు అడుం. 207

ఒక వ్యక్తి ఎదుటివారి పగ నుండి తప్పించుకొని జీవనం సాగించవచ్చు. కాని అతడు చేసే చెడ్డపనులు తీవ్రమైన పగగా మారి అతన్ని వెన్నంటి బాధపెడుతూనే ఉంటుంది.

తీయవై సెయ్దార్ కెడుదల్ నిళల్ తన్నై
వీయాదు అడిఉఱై న్దఱ్ఱు. 208

ఒక వ్యక్తి నీడ ఎల్లప్పుడూ అతన్ని వెన్నంటి వస్తూనే ఉంటుంది. అదేవిధంగా చెడ్డ పనులు చేసేవాడి వెనుకనే ఉంటూ చెడు అతన్ని సర్వనాశనం చేస్తుంది.

తన్నై త్తాన్ కాదలన్ ఆయిన్ ఎనై త్తొన్ఱుం
తున్నఱ్క తీవినై ప్పాల్. 209

తన యోగక్షేమాలు భద్రంగా ఉండాలని కోరుకునేవాడు దుష్కృత్యాలు చేయాలని ఎన్నడూ అనుకోకూడదు.

అరుంగేడన్ ఎన్బదు అఱిగ మరుంగోడి
త్తీవినై సెయ్యాన్ ఎనిన్. 210

ధర్మమార్గం నుండి పైదొలగి ఇతరులకు అపకారం తలపెట్టని వారికి ఎలాంటి హాని కలగదు అనేది గ్రహించాలి.

22. ఒప్పుర వఱిదల్
ఉపకారం

కైమ్మాఱు వేణ్డా కడప్పాడు; మారిమాట్టు
ఎన్ ఆఱ్ఱుం కొల్లో ఉలగు. 211

ప్రత్యుపకారాన్ని ఆశించి వర్షం కురియడం లేదు. ఆ వర్షాన్ని పోలిన పెద్దలు ప్రత్యుపకారాన్ని ఆశించి సహాయం చేసేవాళ్లు కారు.

తాళాఱ్ఱి త్తన్ద పొరుళ్ ఎల్లాం తక్కార్క్కు
వేళాణ్మై సెయ్దఱ్ పొరుట్టు. 212

అర్హులైనవారిని ఆదుకోవడానికే కష్టపడి సంపాదించిన సంపద ఉపయోగపడాలి.

పుత్తేళ్ ఉలగత్తుం ఈణ్డుం పెఱల్ అరిదే
ఒప్పురవిన్ నల్లపిఱ. 213

పరోపకారం కంటె మించిన గొప్ప పుణ్యకార్యం ఈ లోకంలోనే కాదు ఇక రాబోయే కొత్త లోకంలోనూ చూడ్డం అరుదు.

ఒత్తదు అఱివాన్ ఉయిర్ వాళ్ వాన్; మఱ్ఱైయాన్
సెత్తారుళ్ వైక్క ప్పడుం. 214

ఇతరులకోసం తన జీవితాన్ని అర్పించినవాడే జీవించి ఉన్నవాడు అని చెప్పబడుతాడు. దానికి విరుద్ధంగా నడుచుకున్నవాడు మరణించిన వాడు అవుతాడు.

ఊరుణి నీర్ నిఱైన్దఱ్ఱే ఉలగవాం
పేరఱివాళన్ తిరు. 215

అందరూ క్షేమంగా ఉండాలనే దృక్పథంతో జీవనం సాగించే ధీమంతుని సిరిసంపదలు ప్రజలందరికీ ఉపయోగపడే జల సమృద్ధితో కూడిన చెరువు లాంటిది.

పయన్ మరం ఉళ్ళూర్ ప్పళుత్తట్రాల్ సెల్వం
నయన్ ఉడైయాన్ కణ్ పడిన్. 216

దయాగుణం కలిగినవారికి సిరిసంపదలు చేకూరినట్లయితే అది ఊరి నట్టనడుమ విరగకాసిన ఫలవృక్షంగా అందరికీ ఉపయోగపడుతుంది.

మరున్దాగి త్తప్పా మరత్తట్రాల్ సెల్వం
పెరున్దగైయాన్ కణ్ పడిన్. 217

అందరికీ ఉపకారం చేయాలనే ఉన్నతమైన ఉపకార గుణం కలిగిన వ్యక్తికి ఐశ్వర్యం చేకూరినట్లయితే అది చెట్టులోని అన్ని భాగాలు ఔషధంగా ఉపయోగపడే దానితో సమానం.

ఇడన్ ఇల్ పరువత్తుం ఒప్పురవిఱ్కు ఒల్గార్
కడన్ అఱి కాట్చి యవర్. 218

తమ దగ్గరున్న సిరిసంపదలు తొలగిపోయి, పేదరికంతో బాధపడుతున్న సమయంలోనూ ఇతరులకు సహాయం చేయాలనే పరోపకార బుద్ధి స్థిరంగా కలిగినవారు తమ ధర్మాన్ని వదలిపెట్టరు.

నయన్ ఉడైయాన్ నల్ కూర్న్దాన్ ఆదల్ సెయుుం నీర
సెయ్యాదు అమైకలా వాఱు. 219

ఇతరులకు సహాయం చేయడమే తమ బాధ్యతగా కలిగిన పెద్దలు ఇతరులకు సహాయం చేయలేని పరిస్థితుల్లో మాత్రమే తమకు పేదరికం వచ్చిందని భావిస్తారు.

ఒప్పురవి నాల్ వరుం కేడు ఎనిన్ అః దొరువన్
విట్రుక్కోళ్ తక్కదు ఉడైత్తు. 220

ఇతరులకు ఉపకారం చేయడంవల్ల కీడు కలుగుతుందని తెలిసినప్పటికీ ఆ కీడును ఒకడు తనను తాను అమ్ముకొని అయినాసరే కొనదగినంత అమూల్యమైంది.

23. ఈగై
దానగుణం

వఱియార్కు ఒన్రు ఈవదే ఈగై; మఱ్ఱెల్లాం
కుఱి యెదిర్ప్పై నీరదు ఉడైత్తు. 221

లేనివాళ్లకు ఇవ్వడం మాత్రమే దానం అని చెప్పబడుతుంది. మిగిలిన వాళ్లకు ఇవ్వడం అనేది ఏదో ఒక ఆదాయాన్ని ఎదురు చూసి ఇవ్వడం అవుతుంది.

నల్ ఆఱు ఎనినుం కొళల్ తీదు; మేలులగం
ఇల్ ఎనినుం ఈదలే నన్రు. 222

ఇతరుల దగ్గరి నుండి న్యాయమైన మార్గంలో ధనాన్ని సంపాదించినప్పటికీ అది గొప్పకాదు. దానం ఇవ్వడం వలన పరలోకం అని చెప్పబడేది లభించక పోయినప్పటికీ ఇతరులకు దానం ఇచ్చి, జీవించడమే మంచి జీవితంగా పరిగణింప బడుతుంది.

ఇలన్ ఎన్నుం ఎవ్వం ఉరైయామై ఈదల్
కులన్ ఉడైయాన్ కణ్ణే ఉళ. 223

తమ పేదరికంలోని బాధలను బయటికి తెలియనివ్వకుండా ఇతరులకు సహాయం చేయడమే ఉన్నత కుటుంబంలో జన్మించినవారి సదాచారం.

ఇన్నాదు ఇరక్క ప్పడుదల్ ఇరన్దవర్
ఇన్ముగం కాణుం అళవు. 224

పరోపకారం గుణం కలిగిన వాళ్లకు తమను వెతుక్కుంటూ వచ్చే యాచకుల ముఖాలను చూసి సంతోషించేవరకు వాళ్లకోసం జాలిపడడం కూడ బాధాకరంగానే తోస్తుంది.

ఆఱ్ఱువార్ ఆఱ్ఱల్ పసి ఆఱ్ఱల్ అప్పసియై
మాఱ్ఱువార్ ఆఱ్ఱలిన్ పిన్. 225

ఆకలిని ఓర్చుకోగల వ్రతాలు పాటించడం కన్న ఆకలితో అల్లాడుతున్న వాళ్లకు అన్నం పెట్టడమే మేలైనది.

ఆట్రార్ అళివసి తీర్తల్; అః దొరువన్
పెట్రాన్ పొరుళ్ వై ప్పుళి. 226

'అయ్యా! రెండు రోజులుగా పస్తు!' అని చెబుతూ వచ్చే వాళ్ల ఆకలి తీర్చడం వ్యర్థంగా పోదు. అది తరువాతి కాలంలో తనకు ఉపకరించడానికి కూడబెట్టిన నిధి అవుతుంది.

పాత్తూణ్ మరీ ఇ యవనై ప్పసి ఎన్నుం
తీప్పిణి తీణ్డల్ అరిదు. 227

ఇతరులతో కలసి పంచుకొని తినే అలవాటు ఉన్నవాళ్లకు 'ఆకలి' అనే భయంకరమైన వ్యాధిరాదు.

ఈత్తువక్కుం ఇన్బం అఱియార్ కొల్ తామ్ ఉడైమై
వైత్తు ఇళక్కుం వన్ కణవర్. 228

దయాదాక్షిణ్యం లేనివాళ్లు పేదవాళ్లకు ఎలాంటి ఉపకారమూ చేయక కూడబెట్టిన సిరి సంపద లన్నింటినీ పోగొట్టుకుంటారు. ఇతరులకు ఉపకారం చేయడం వలన కలిగే ఆనందం వాళ్లకు తెలియదు కాబోలు!

ఇరత్తలిన్ ఇన్నాదు మన్ఱ నిరప్పియ
తామే తమియర్ ఉణల్. 229

ఇతరులకు ఉపకారం చేయడం వల్ల తాము కూడబెట్టిన ఆస్థిపాస్తులు తగ్గిపోతాయనుకొని అంతా తామే అనుభవించాలని అనుకోవడం అనేది బిచ్చమెత్తుకోవడం కన్న ఘోరమైంది.

సాదలిన్ ఇన్నాదదు ఇల్లై ఇనిదు అదూ ఉం
ఈదల్ ఇయ్యై యాక్కడై. 230

మరణబాధ కన్నా యాచకులకు ఏదీ ఇవ్వలేకపోయామనే మనోవేదన చాలా పెద్దది.

24. పుగళ్
కీర్తి

ఈదల్ ఇశైపడ వాళ్దల్ అదువల్లదు
ఊదియం ఇల్లై ఉయిర్కు. 231

దానగుణం, తరగని కీర్తి – ఇవి తప్ప మానవ జీవితానికి ప్రయోజనవంతమైనది వేరొకటిలేదు.

ఉరైప్పార్ ఉరైప్పవై ఎల్లాం ఇరప్పార్కు ఒన్రు
ఈవార్ మేల్ నిఱ్కుం పుగళ్. 232

లోకంలో ప్రస్తుతించేవారి ప్రశంసలన్నీ లేనివారికి దాన ధర్మాలు చేసే దానకర్త కీర్తి ప్రతిష్ఠలకు సంబంధించినవిగానే ఉన్నాయి.

ఒన్రా ఉలగత్తు వుయర్న్ద పుగళల్లాల్
పొన్రాదు నిఱ్పదు ఒన్రు ఇల్. 233

సాటిలేనిదిగానూ, అక్షీణమైనదిగానూ ఈలోకంలో శాశ్వతంగా ఉండేది కీర్తి తప్ప మరొకటి కాదు.

నిలవరై నీళ్ పుగళ్ ఆఱ్ఱిన్ పులవరై
పోఱ్ఱాదు పుత్తేళ్ ఉలగు. 234

ఇక రాబోయే నూతన ప్రపంచం కూడ నేడు లోకంలో నిస్వార్థ గుణంతో పేరు ప్రతిష్ఠలు గడించిన పెద్దలను వదలి జ్ఞానులను మాత్రం కీర్తించదు.

నత్తంపోల్ కేడుం ఉళదు ఆగుం సాక్కాడుం
విత్తగ ర్కుఅల్లాల్ అరిదు. 235

కష్టాలను ఎదుర్కోవడం వల్ల తమ కీర్తి ప్రతిష్ఠలను పెంపొందించు కోవడమూ, తమ మరణంలో కూడ కీర్తి ప్రతిష్ఠలను నాటడమూ కార్యదక్షులకు మాత్రమే సాధ్యం.

తోన్ఱిన్ పుగళ్లోడు తోన్ఱుగ; అఃదిలార్
తోన్ఱలిన్ తోన్ఱామై; నన్ఱు. 236

ఏ వృత్తిలో నిమగ్నమై ఉన్నప్పటికీ అందులో పేరు ప్రతిష్ఠలు సంపాదించాలి. అలా వీలుకాని వాళ్లు ఆ వృత్తిలో ప్రవేశించకుండా ఉండడమే మంచిది.

పుగళ్పడ వాళ్గాదార్ తమ్ నోవార్; తమ్మై
ఇగళ్వారై నోవదు ఎవన్? 237

శాశ్వతమైన పేరు ప్రఖ్యాతులతో జీవనం సాగించలేనివారు తమను తాము నిందించుకోవాలి. అంతేగాని తమ చేష్టలను పరిహాసపూర్వంగా మాట్లాడేవారిని నిందించడం ఎందుకు?

వశై యెన్బ వైయత్తార్కు ఎల్లాం ఇశైయెన్నుం
ఎచ్చం పెఱా అ విడిన్. 238

తమ తరువాత కూడ నిలిచి ఉండగల పేరు ప్రఖ్యాతులు సంపాదించలేకపోతే అది ఆ జీవితానికి ఏర్పడిన అపకీర్తి అని లోకం నిందిస్తుంది.

వశైఇలా వణ్పయన్ కున్ఱుం ఇశై ఇలా
యాక్కై పొఱుత్త నిలం. 239

పేరు ప్రఖ్యాతులు అనబడే ప్రాణంలేని వట్టి మానవ శరీరాలను మాత్రమే మోసినట్లయితే ఈ భూమి మంచి పంటలు పండని సారహీనమైన భూమిగా పరిగణింపబడుతుంది.

వశై ఒళ్ళియ వాళ్వారే వాళ్వార్; ఇశై ఒళ్ళియ
వాళ్వారే వాళ్గాదవర్. 240

అపకీర్తి లేకుండా జీవనం సాగించడమే జీవితం. పేరుప్రతిష్ఠలు లేనివారు జీవించినా మరణించినా రెండూ ఒకటే.

25. అరుళుడైమై
దయ

అరుట్ చెల్వం సెల్వత్తుళ్ సెల్వం; పొరుట్ చెల్వం
పూరియార్ కణ్ణుం ఉళ. 241

క్రూరాత్ములైన దుర్మార్గులు కూడ కోట్లాది ధనాన్ని కూడబెట్టి ఉండవచ్చు. అయితే ఆ సంపద దయాసంపదకు సమానం కాదు.

నల్లాట్రాల్ నాడి అరు ళాళ్గ; వల్లాట్రాల్
తేరినుం అఃదే తుణై. 242

ఎన్ని విధాలుగా పరిశీలించి చూసినప్పటికీ దయాగుణం కలిగి ఉండడమే జీవితానికి తోడుగా నిలిచే సన్మార్గమని చెప్పబడుతుంది.

అరుళ్ సేర్న్ద నెంజినార్క్కు ఇల్లై ఇరుళ్ సేర్న్ద
ఇన్నా ఉలగం పుగల్. 243

కరుణారస భరిత హృదయాలు అజ్ఞానమనే అంధకారంతో నిండిన ఈ వేదనా ప్రపంచంలో కష్టాలను అనుభవించరు.

మన్నుయిర్ ఓమ్బి అరుళ్ ఆళ్ వార్క్కు ఇల్లెన్బ
తన్ ఉయిర్ అంజుం వినై. 244

సకల ప్రాణిలోకాన్ని కరుణా హృదయంతో సంరక్షించడమే తమ కర్తవ్యంగా భావించిన పెద్దలు తమ ప్రాణాలను గురించి ఏమాత్రమూ దిగులు పడరు.

అల్లల్ అరుళ్ ఆళ్ వార్క్కు ఇల్లై; వళి వళంగుం
మల్లల్ మా ఞాలం కరి. 245

హృదయంలో జాలువారే దయాగుణం కారణంగా కష్టాలను లెక్కచేయక కర్తవ్యాన్ని పాటించాలి అనడానికి గాలి వీచడం వలన సమర్ధవంతంగా విలసిల్లే ఈ విశాల ప్రపంచమే సాక్షి.

పొరుళ్ నీంగి ప్పొచ్చాన్దార్ ఎన్బర్ అరుళ్ నీంగి
అల్లవై సెయ్ దొళుగు వార్. 246

దయా దాక్షిణ్యాలు లేక దుష్కృత్యాలను చేస్తూ జీవనం సాగించేవారు సంపద్విహీనులుగానూ, బాధ్యతలను విస్మరించినవారుగానూ పరిగణింపబడతారు.

అరు ళిల్లార్కు అవ్వులగం ఇల్లై, పొరుళిల్లార్కు
ఇవ్వులగం ఇల్లాగి యాంగు. 247

సంపద్విహీనులకు గృహస్థ జీవితం సాఫీగా జరగదు. అదే విధంగా దయాగుణం లేనివారి ధార్మిక జీవితం కూడ సజావుగా సాగదు.

పొరు ళట్రార్ పూప్పర్ ఒరుకాల్; అరుళట్రార్
అట్రార్ మట్రాదల్ అరిదు. 248

సంపదలను కోల్పోయినవాళ్లు దానిని మళ్లీ కష్టపడి తెచ్చుకోవచ్చు. దయాగుణం ఒకసారి కోల్పోతే మళ్లీ దానిని పొందలేము.

తెరుళాదాన్ మెయ్ప్పొరుళ్ కణ్డట్రాల్ తేరిన్
అరుళాదాన్ సెయ్యుం అఱం. 249

ప్రజ్ఞాపాటవాలు లేనివాడు ఒక గ్రంథంలోని మూలతత్వాన్ని తెలుసుకోవడానికి వీలు అవుతుందా? అదేవిధంగా దయాగుణ రహితుడు చేసే ధర్మకార్యాలు నిష్ప్రయోజనాలు.

వలియార్ మున్ తన్నై నినైక్క తాన్ తన్నిన్
మెలియార్ మేల్ సెల్లుం ఇడత్తు. 250

తనకంటె బలహీనులుగా ఉన్నవాళ్లను బాధలకు గురిచేయాలని అనుకున్నప్పుడు తనకంటె బలవంతులైన వారి ముందు గడగడలాడుతూ భయంతో నిలబడే పరిస్థితి తనకు వస్తుందనేది మరిచిపోకూడదు.

26. పులాల్ మఱుత్తల్
మాంస విసర్జనం

తన్ ఊన్ పెరుక్కఱ్కు త్తాన్ పిఱిదు ఊన్ ఉణ్బాన్
ఎంగనం ఆళుం అరుళ్? 251

తన దేహాన్ని బలిష్ఠం చేసుకోవడం కోసం వేరొక జీవి శరీరాన్ని ఆహారంగా తీసుకునేవారు ఏవిధంగా కరుణారస భరితులుగా ఉండడానికి వీలవుతుంది?

పొరుళ్ ఆట్చి పోట్రా దార్క్కు ఇల్లై; అరుళాట్చి
ఆంగిల్లై ఊన్ తిన్బవర్క్కు. 252

సంపదలను కూడబెట్టి సంరక్షించలేనివారికి 'సంపద్భరితుడు' అనే ప్రశస్తిలేదు. అదేవిధంగా మాంసాహారం స్వీకరించేవాళ్లకు 'కరుణామూర్తులు' అనే ప్రశస్తి లేదు.

పడై కొణ్డార్ నెంజం పోల్ నన్రూ ఊక్కాదు ఒన్టన్
ఉడల్ సువై ఉణ్డార్ మనం. 253

ఆయుధాన్ని ప్రయోగించేవాళ్ల హృదయమూ, ఒక ప్రాణి శరీరాన్ని తినే వాళ్ల హృదయమూ కరుణారసం నిండిన హృదయాలుగా ప్రశంసింపబడవు.

అరుళల్లదు యాదెనిల్ కొల్లామై కోఱల్
పోరుళల్లదు అవ్వూన్ తినల్. 254

ప్రాణులను చంపకుండా ఉండడం దయాగుణం. చంపడం దయారహితమైన పని. అందువల్ల మాంసాహారం తీసుకోవడం 'ధర్మం' అనిపించుకోదు.

ఉణ్ణామై ఉళ్ళదు ఉయిర్నిలై ఊన్ ఉణ్ణ
అణ్ణాత్తల్ సెయ్యాదు అళఱు. 255

ప్రాణులను ఆహారంగా తీసుకోవడానికై మురికి గుంట కూడ నోరు తెరవదు. మాంసాహారం తిననివాళ్లు ఉన్నందువలన ఎన్నో జంతువులు చావకుండా జీవిస్తున్నాయి.

తినల్ పొరుట్టాల్ కొల్లాదు ఉలగు ఎనిన్ యారుం
విలై ప్పొరుట్టాల్ ఊన్ తరువార్ ఇల్. 256

లోకంలో ప్రజలు మాంసం తినడం కోసమే ప్రాణులను చంపుతున్నారు. ఆవిధంగా ప్రాణులను చంపకుండా ఉంటే మాంసం అమ్మే వృత్తిని ఎవరూ స్వీకరించరు.

ఉణ్ణామై వేణ్డుం పులా అల్ పిఱిదు ఒన్రన్
పుణ్ అదు ఉణర్వార్ ప్పెఱిన్. 257

మాంసం అనేది వేరొక ప్రాణి శరీరం మీది పుండు అని గ్రహించినవాళ్లు దాన్ని తినకుండా ఉంటారు.

సెయిరిన్ తలైప్పిరిన్ద కాట్చియార్ ఉణ్ణార్
ఉయిరిన్ తలై ప్పిరిన్ద ఊన్. 258

నిర్మల హృదయంగల బుద్ధిమంతులు ఒక జీవి ప్రాణాలు తీసి దాని మాంసం తినాలని అనుకోరు.

అవి సొరిన్దు ఆయిరం వేట్టలిన్ ఒన్టన్
ఉయిర్ సెగుత్తుఉణ్ణామై నన్ఱు. 259

నెయ్యి మొదలైన హోమ ద్రవ్యములను అగ్ని గుండంలో వేసి ఆహుతి గావించి యజ్ఞాలు చేయడం కన్న తినడం కోసం ఒక ప్రాణిని చంపకుండా ఉండడం మంచిది.

కొల్లాన్ పులాలై మఱుత్తానై క్కై కూప్పి
ఎల్లా ఉయిరుం తొళుం. 260

మాంసం తినని వాళ్లను మాంసం కోసం ప్రాణులను చంపకుండా ఉన్నవాళ్లను ఈ లోకంలో ఉన్న సమస్త జీవరాశులు నమస్కరించి ఆశీర్వదిస్తాయి.

27. తవం
తపస్సు

ఉట్రనోయ్ నోన్ఱల్ ఉయిర్క్కు ఉఱుకణ్ సెయ్యామై
అట్రే తవత్తిఱ్కు ఉరు. 261

దేనినైనా ఎదుర్కొని భరించే హృదయం కలిగి ఉండడమూ, ఏ ప్రాణినీ హింసించకుండా ఉండడమూ 'తపస్సు' అని చెప్పబడుతుంది.

తవముం తవముడై యార్క్కు ఆగుం, అవం అదనై
అఃదిలార్ మేఱ్కొళ్వదు. 262

పట్టుదలా, మనోనిగ్రహమూ కలిగిన వాళ్లకే తపోఫలం లభ్యమవుతుంది. కాబట్టి నియమ నిష్ఠలతో కూడిన జీవన విధానం సాగించలేని వాళ్లు తపస్సు చేయడం నిష్ప్రయోజనం.

తుఱన్దార్క్కు త్తుప్పురవు వేణ్డి మఱన్దార్ కొల్
మట్రై యవర్ గళ్ తవం? 263

సన్యాసులకు సహాయంగా ఉండాలనే ఆకాంక్ష కారణంగా తాము అనుష్ఠింపవలసిన తపోధర్మాలను మిగిలిన వాళ్లు విస్మరించకూడదు.

ఒన్నార్ త్తెఱలుం ఉవన్దారై ఆక్కలుం
ఎణ్ణిన్ తవత్తాన్ వరుం. 264

మనోధైర్యంతో, సంయమనంతో, తపస్సును దృఢంగా సాగించినప్పుడే అనుకొన్నమాత్రం చేత శత్రువులను శిక్షించడం మిత్రులను రక్షించడం వీలవుతుంది.

వేణ్డియ వేణ్డియాంగు ఎయ్దలాల్ సెయ్ తవం
ఈణ్డు ముయల ప్పడుం. 265

స్థిరచిత్తముతో తపస్సు కొనసాగించినట్లయితే తాము కోరుకున్నది కోరుకున్నట్లు పొందడానికి వీలు అవుతుంది. కాబట్టి తపస్సును ఒక దీక్షగా కొనసాగించాలి.

తవం సెయ్‌వార్ తంకరుమం సెయ్‌వార్, మఱ్ఱు అల్లార్
అవం సెయ్‌వార్ ఆశైయుళ్ పట్టు. 266

వినయం, దయాగుణం, కష్టాలను సహించగల ఓర్మి, తపోనిష్ఠ – ఇవి గలిగినవాళ్లు మాత్రమే తమ కర్తవ్యాలను నిర్వహించగలరు. అది లేనివాళ్లు ఆశాపాశ మోహంలో తగులుకొని వ్యర్థకార్యకలాపాల్లో లీనమవుతారు.

సుడ చ్చుడరం పొన్‌పోల్ ఒళివిడుం, తున్బం
సుడ చ్చుడ నోట్‌క్కిఱ్ పవర్కు. 267

తమను తాము కృశింప జేసుకొని ఒక లక్ష్యం కోసం తపస్సు కొనసాగించేవాళ్లు ఎలాంటి కష్టాలు ఎదురైనప్పటికీ పుటంలో పెట్టిన బంగారంలాగ దశదిశలా కీర్తితో విరాజిల్లగలరు.

తన్నుయిర్ తాన్ అఱ ప్పెఱ్ఱానై ఏనైయ
మన్నుయిర్ ఎల్లాం తొళుం. 268

'నాప్రాణం' అనే మమకారం, 'నేను' అనే అహంకారమూ లేనివాళ్లను ఈలోకం ప్రస్తుతిస్తుంది.

కూఱ్ఱం గుదిత్తలుం కైకూడుం నోఱ్ఱలిన్
ఆఱ్ఱల్ తలై ప్పట్ట వర్కు. 269

ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ వాటిని ఎదురొడ్డి లక్ష్యాన్ని అందుకోవడం కోసం దృఢంగా నిలబడినవారు మరణాన్నికూడ ఎదిరించి జీవనం సాగించగలరు.

ఇలర్ పలర్ ఆగియ కారణం నోఱ్పార్
సిలర్ పలర్ నోలాదవర్. 270

మనోధైర్యం కలిగిన వాళ్లు కొద్దిగాను, మనోధైర్యం లేనివాళ్లు అధికంగాను ఉండడం వలన కార్యోత్సాహం లేనివాళ్లు అధికంగా ఉండడానికి కారణమవుతున్నది.

28. కూడా ఒళ్ళుక్కం
దుష్ప్రవర్తన

వంజ మన త్తాన్ పడిట్రొళ్ళుక్కం బూతంగళ్
ఐన్దుం అగత్తే నగుం. 271

సత్ప్రవర్తన కలిగినవాడిలాగ లోకాన్ని మోసగించే వంచకులను చూసి పంచభూతాత్మకమైన అతని దేహంలోని భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం అనే పంచభూతాలు తమలో తామే నవ్వుకుంటాయి.

వానుయర్ తోట్రం ఎవన్ సెయ్యుం తన్నెంజం
తాన్ అఱి కుట్ర ప్పడిన్? 272

తమ హృదయానికి ఇది నేరమని తెలిసినప్పటికీ దానిని చేసేవారు కాషాయ వస్త్రాలతో కూడిన సన్యాసి వేషం వేసుకున్నప్పటికీ ఎలాంటి ప్రయోజనమూ లేదు.

వలియిల్ నిలైమైయాన్ వల్లురువం పెట్రం
పులియన్ తోల్ పోర్తుమేయ్న్ దట్రు. 273

మనసును నిగ్రహించలేనివాళ్లు తపోవేషం వేసుకోవడం ఎలాంటిది అంటే ఆవు పులితోలు కప్పుకొని పంటపొలం మేయడంతో సమానం.

తవమ్ మఱైన్దు అల్లవై సెయ్దల్ పుదల్ మఱైన్దు
వేట్టు వన్ పుళ్ సిమిళ్త్తట్రు. 274

పొదల్లో దాక్కుని వేటగాడు పక్షులను వలపన్ని పట్టుకోవడానికీ, తపోవేషంలో ఉన్నవాళ్లు పాపకార్యాలు చేయడానికీ ఎలాంటి వ్యత్యాసమూ లేదు.

పట్రు అట్రేం ఎన్బార్ పడిట్రొళుక్కం ఎట్రు ఎట్రు ఎన్ఱు
ఏదం పలవుం తరుం. 275

'అయ్యో ఎంతటి పనిచేశాము?' అని తమకు తామే బాధపడవలసిన పరిస్థితి, అన్ని బంధాలను తెంచుకున్నాము అని అబద్ధాలు చెబుతూ లోకాన్ని మోసగించేవాళ్లకు కలుగుతుంది.

నెంజిల్ తుఱవార్ తుఱన్దార్ పోల్ వంజిత్తు
వాళ్ వారిన్ వన్ కణార్ ఇల్. 276

నిజంగానే ఐహిక బంధాలను ఛేదించుకోకుండా పైపైకి సన్యాసుల లాగ జీవనం సాగించే వంచకులకన్న క్రూరాత్ములు వేరొకరు లేరు.

పుఱం కున్టి కణ్డనైయ రేనుం అగం కున్టి
మూక్కిల్ కరియార్ ఉడ్డైత్తు. 277

గురివింద గింజ పైకి చూడ్డానికి ఎర్రగా ఉన్నప్పటికీ గింజ అడుగు భాగంలో కనిపిస్తున్న నలుపులాగ, పైన చూడ్డానికి మనోహరంగా కనిపించినప్పటికీ అంత రంగంలో మలిన హృదయం కలిగినవారు లోకంలో ఉన్నారు.

మనత్తదు మాశు ఆగ మాణ్డార్ నీరాడి
మఱైన్దు ఒళుగు మాన్దర్ పలర్. 278

నీటిలో మునిగినవాళ్లు తమను తాము మరుగుపరచుకొన్నట్లు పెద్దలు అనే పేరుతో తమను తాము మరుగుపరచుకొనిన కళంక హృదయులు తిరుగుతుంటారు.

కణైకొడిదు యాళ్కోడు సెవ్విదు; ఆంగన్న
వినైపడు పాలాల్ కొళల్. 279

నేరుగా ఉన్న బాణం ప్రాణులను వధిస్తుంది. వంపు తిరిగిన యాళ్ వాయిద్యం మధురమైన సంగీతాన్ని వర్షిస్తుంది. అదే విధంగానే ప్రజల గుణగణాలను వాళ్ల చేష్టలద్వారా తెలుసుకోగలము.

మళిత్తలుం నీట్టలుం వేణ్డా; ఉలగం
పళిత్తదు ఒళిత్తు విడిన్. 280

దుశ్చర్యలను వదలిపెట్టక ఒక సన్యాసి తలను బోడిచేసుకొని జడలను పెంచుకొని బాహ్యవేషాన్ని మార్చుకుంటే అది ప్రపంచాన్ని మోసగించడం అవుతుంది.

29. కళ్లామై
దొంగతనం

ఎళ్లామై వేణ్డువాన్ ఎన్బాన్ ఎనైత్తు ఒన్ఱుం
కళ్లామై కాక్కదన్ నెంజు. 281

ఇతరుల వస్తువులను దొంగిలిద్దామనే ఆలోచన తన హృదయంలోనికి రాకుండా చూసు (రక్షించు)కునే వాడే పరిహాసానికి గురికాకుండా జీవనం సాగించగలడు.

ఉళ్లత్తాల్ ఉళ్లలుం తీదే, పిఱన్ పొరుళై
క్కళ్లత్తాల్ కళ్వేం ఎనల్. 282

ఇతరుల సొత్తును మోసంతో అపహరిద్దామని ఆలోచించడమే దోషంగా పరిగణింపబడుతుంది.

కళవినాల్ ఆగియ ఆక్కం అళవు ఇఱన్దు
ఆవదు పోల క్కెడుం. 283

దొంగతనం చేసి డబ్బులు కూడబెట్టడం మొదట గొప్పగా తోచినప్పటికీ, ఆ చేష్టల కారణంగా పూర్వమున్న సంపదలు కూడ హరించుకొని పోతాయి.

కళవిన్ కణ్ కన్ఱియ కాదల్ విళైవిన్ కణ్
వీయా విళుమన్ తరుం 284

దొంగలించడమనే తీరని ఆకాంక్ష కారణంగా జరిగేపరిణామాలు ఆ వ్యక్తికి తీరని దుఃఖాన్ని కలిగిస్తుంది.

అరుళ్ కరుది అన్బుడైయ రాదల్ పొరుళ్ కరుది
ప్పొచ్చాప్పు ప్పార్పార్ కణ్ ఇల్. 285

మరుగునదాగి ఉండి, సమయం చూసి ఇతరుల వస్తువులను దొంగలిద్దాము అని అనుకునేవారి దగ్గర దయగా, ప్రేమగా నడుచుకునే సదాచారం ఉండదు.

అళవిన్ కణ్ నిన్ఱు ఒళ్ళుగల్ ఆట్రార్ కళవిన్ కణ్
కన్ఱియ కాదలవర్. 286

తమ జీవితాన్ని సక్రమంగా ఏర్పరచుకోలేనివాళ్ళు ఇతరుల సొమ్మును అపహరిద్దామనే చింతనలో ఉంటారు.

కళవు ఎన్నుం కారఱి వాణ్మై అళవు ఎన్నుం
ఆట్రల్ పురిన్దార్ కణ్ ఇల్. 287

పరిమితి తెలుసుకొని జీవనం సాగించేవారి దగ్గర దొంగలిద్దామనే దుష్టచింతన ఉండదు.

అళవు అఱిన్దార్ నెంజతు అఱం పోల నిఱ్కుం
కళవు అఱిన్దార్ నెంజిల్ కరవు. 288

ఋజుప్రవర్తన గల వారి హృదయం ధర్మమార్గంలో ప్రవర్తిల్లుతుంది. అపహరిద్దామనే వారి హృదయం అడ్డదిడ్డమైన వంచనా మార్గంలో వెళ్తుంది.

అళవల్ల సెయ్దాంగే వీవర్ కళవల్ల
మట్రైయ తేట్రాదవర్. 289

దొంగతనం చేయడం తప్ప, ఇతరములైన సన్మార్గ పద్ధతుల్లో ప్రవర్తించనివారు మితిమీరిన చేష్టల కారణంగా తమ జీవనాన్ని కోల్పోతారు.

కళ్వార్కు త్తళ్ళుం ఉయిర్‌నిలై; కళ్వార్కు
త్తళ్ళాదు పుత్తే ళులగు. 290

దొంగతనం చేసేవారు ప్రాణాలతో జీవించడం కూడ కష్టమే. దొంగతనం గురించి ఏమాత్రమూ ఆలోచంచని వారికి ప్రశంసలతో కూడిన నూతన ప్రాపంచిక జీవితం తప్పకుండా లభిస్తుంది.

30. వాయ్మై
సత్యం

వాయ్మై ఎనప్పడువదు యాదు ఎనిన్ యాదు ఒన్రుం
తీమై ఇలాద సొలల్. 291

ఇతరులకు నువ్వుగింజ మొన అంత కీడు కూడా కలిగించని మాటలు మాట్లాడ్డమే సత్యమని చెప్పబడుతుంది.

పొయ్మైయుం వాయ్మై ఇడత్త పురై తీర్న్ద
నన్మై పయక్కుం ఎనిన్. 292

నిర్దోషమైన శుభాలను కలిగించేదైతే అసత్యమైన మాటలు కూడ సత్యమని చెప్పదగిన స్థాయిని పొందగలుగుతాయి.

తన్ నెంజు అఱివదు పొయ్యఱ్క; పొయ్త్తపిన్
తన్ నెంజే తన్నై చ్చుడుం. 293

మనస్సాక్షికి వ్యతిరేకంగా అబద్ధం చెప్పకూడదు. అలా చెబితే చెప్పినవారి మనసే అతన్ని ఈసడిస్తుంది.

ఉళ్లత్తాల్ పొయ్యాదు ఒళుగిన్ ఉలగత్తార్
ఉళ్లత్తుళ్ ఎల్లాం ఉళన్. 294

హృదయంలో ఎన్నడూ అసత్యం గురించి తలుచుకోకుండా జీవనం సాగించేవాళ్లు ప్రజల హృదయాలలో స్థిరమైన స్థానాన్ని సంపాదించుకుంటారు.

మనత్తొడు వాయ్మై మొళియిన్ తవత్తొడు
దానం సెయ్వారిన్ తలై. 295

పెదవి నుండి వచ్చే పైపై మాటలు కాక మనస్ఫూర్తిగా సత్యమే మాట్లాడేవాళ్లు తపోధనుల కన్న, దానగుణం కలిగిన వాళ్ల కన్న ఉన్నతులుగా పరిగణింపబడుతారు.

పొయ్యామై అన్న పుగళ్ ఇల్లై; ఎయ్యామై
ఎల్లా అఱముం తరుం. 296

అబద్ధాలు చెప్పకుండా జీవనం సాగించడమే ఉత్కృష్టమైన జీవితం అవుతుంది. ధర్మమార్గంలో సకల శుభాలను కలిగించే జీవితం అదొక్కటే.

పొయ్యామై పొయ్యామై ఆఱ్ఱిన్ అఱం పిఱ
సెయ్యామై సెయ్యామై నన్ఱు. 297

చేయకూడనిది చేయడం వలన కలిగే మంచికన్న అబద్ధాలు చెప్పకుండా ధర్మమార్గంలో ప్రవర్తించిన మంచి సకల శుభాలను కలిగిస్తుంది.

పుఱమ్ తూయ్మై నీరాన్ అమైయుం; అగం తూయ్మై
వాయ్మై యాల్ కాణప్పడుం. 298

స్నానం చేయడం వలన శరీరంపైన నున్న మురికి మాత్రమే తొలగిపోతుంది. మనసు మలినం కాకుండా పరిశుద్ధంగా ఉండాలంటే మాటల్లో, చేతల్లో సత్యం ఉండాలి.

ఎల్లా విళక్కుం విళక్కల్ల, శాన్ఱోర్కు
ప్పొయ్యా విళక్కే విళక్కు. 299

బయటి చీకటిని పారద్రోలే దీపంకన్న హృదయంలోపల ఉన్న చీకటిని తొలగించే సత్యమనే దీపం ఒక్కటే ఒకరిని సర్వోన్నతుడని నిరూపించే సముద్భాసిత దీపం అవుతుంది.

యామ్ మెయ్యా క్కణ్డ వట్రుళ్ ఇల్లై ఎనైత్తొన్ఱుం
వాయ్మైయిన్ నల్లపిఱ. 300

సత్యానికి మించిన ధర్మం వేరేదీ లేదన్నది పరిశోధించి తెలుసుకొన్న సత్యం.

31. వెగుళామ్మై
కోపం

సెల్ ఇడత్తు క్కాప్పాన్ సినం కాప్పాన్; అల్ ఇడత్తు
కాక్కిన్ ఎన్ కావాక్కాల్ ఎన్? 301

ఎవడు తనకోపాన్ని చెల్లుబాటు అయ్యేచోట బహిర్గతం చేయకుండా అణచుకొని ఉంటాడో వాడే కోపాన్ని నిగ్రహించినవాడు. చెల్లుబడి కానిచోట కోపాన్ని నిగ్రహిస్తే ఏమి? నిగ్రహించకపోతే ఏమి?

సెల్లా ఇడత్తు చ్చినం తీదు; సెల్లిడత్తుం
ఇల్ అదనిన్ తీయ పిఱ. 302

బలవంతులపై కోపాన్ని ప్రదర్శించకూడదు. అలా చేస్తే కీడు కలుగుతుంది. బలహీనులపై కోపం చూపిస్తే దాని కంటె మించిన కీడు కలుగుతుంది.

మఱత్తల్ వెగుళియ్యై యార్ మాట్టుం తీయ
పిఱత్తల్ అదనాన్ వరుం. 303

ఎవరిమీద కోపం తెచ్చుకున్నప్పటికీ మరుక్షణమే దానిని మరిచిపోవాలి. లేకపోతే ఆ కోపమే తీవ్రమైన చెడు పరిణామాలకు కారణమవుతుంది.

నగైయుం ఉవగైయుం కొల్లుం సినత్తిన్
పగైయుం ఉళవో పిఱ? 304

కోపగించుకున్న వాళ్లకు ముఖ వికసనం మాత్రమేకాదు. మానసికానందం కూడ దూరమవుతుంది.

తన్నై త్కాన్ కాక్కిన్ సినం గాక్క; కావాక్కాల్
తన్నైయే కొల్లుం సినం. 305

ఒకడు తనను తాను కాపాడుకోవాలంటే కోపాన్ని పూర్తిగా విడిచిపెట్టాలి. లేకపోయినట్లయితే ఆ కోపమే అతన్ని సర్వనాశనం చేస్తుంది.

సినమ్ ఎన్నుం సేర్న్దారై క్కొల్లి ఇనమ్ ఎన్నుం
ఏమ ప్పుణైయై చ్చుడుం. **306**

కోపమనే అగ్ని కోపగించుకున్నవారిని మాత్రమేకాక అతని బంధువులను సహితం నాశనం చేస్తుంది.

సినత్తై ప్పొరుళ్ ఎన్ఱు కొణ్డవన్ కేడు
నిల త్తఱైన్దాన్ కై పిళైయాదట్రు. **307**

ఎవరైతే నేలను గట్టిగా చరుస్తారో వారి చేతికి మాత్రమే బాధ కలుగుతుంది. కోపాన్ని సదాచారంగా కలిగిన వ్యక్తి పరిస్థితి కూడ అంతే.

ఇణర్ ఎరి తోయ్వు అన్న ఇన్నా సెయినుం
పుణరిన్ వెగుళామై నన్ఱు. **308**

ఒకడు తనను మంటల్లో కాల్చడం లాంటి కష్టాలకు గురిచేసినప్పటికీ వాడు పశ్చాత్తాపంతో తిరిగివచ్చినపుడు అతనిపై కోపగించకుండా ఉండడమే మంచిది.

ఉళ్లియదు ఎల్లాం ఉడన్ ఎయ్దుం ఉళ్లత్తాల్
ఉళ్లాన్ వెగుళి ఎనిన్. **309**

హృదయంలో ఎన్నటికీ కోపం దరిచేరనివ్వకుండా చూసుకోవాలి. అలా కోపాన్ని దగ్గరికి రానివ్వకుండా చూసుకున్నట్లయితే అతను కోరుకున్న వన్నీ సిద్ధిస్తాయి.

ఇఱన్దార్ ఇఱన్దార్ అనైయర్; సినత్తై
త్తుఱన్దార్ తుఱన్దార్ తుణై. **310**

ఎల్లలు లేని కోపంతో మండిపడేవాళ్లు చనిపోయిన వాళ్లతో సమానం. కోపాన్ని సమూలంగా నిర్మూలించిన వాళ్లు తాపసులతో సమానం.

32. ఇన్నా సెయ్యామై
అపకారం

సిఱప్పు ఈనుం సెల్వం పెఱినుం పిఱర్క్కు ఇన్నా
సెయ్యామై మాశు అట్రార్ కోళ్. 311

అంతులేని ఐశ్వర్యం లభిస్తుందని చెప్పినప్పటికీ దానికోసం ఇతరులకు కీడు చేయకుండా ఉండడంలో నిర్మల హృదయులు పూనిక కలిగి ఉంటారు.

కఱుత్తు ఇన్నా సెయ్దవ క్కణ్ణుం మఱుత్తు ఇన్నా
సెయ్యామై మాశు అట్రార్ కోళ్. 312

కోపంలో ఒకరు మాటల ద్వారాగాని, చేష్టలద్వారా గాని తనను కష్టాల పాలు చేస్తున్నప్పుడు ఆ కష్టాలను తిరిగి అతనికి కలిగించకుండా సహనంతో ఓర్చుకోవడమే ఉత్తమ వ్యక్తుల సిద్ధాంతం.

సెయ్యామల్ సెట్రార్క్కుం ఇన్నాద సెయ్ద పిన్
ఉయ్యా విళుమం తరుం. 313

ఎవరికీ ఎలాంటి కీడు కలిగించకుండా ఉన్న వ్యక్తికి ఒక శత్రువు హాని కలిగిస్తే, దానికి బదులుగా కలిగే కీడు ఆ శత్రువును తీవ్రమైన వేదనకు గురిచేస్తుంది.

ఇన్నాసెయ్దార్రై ఒఱుత్తల్ అవర్ నాణ
నన్నయం సెయ్దు విడల్. 314

ఒక వ్యక్తి తనకు కీడు చేసినట్లయితే ఆ వ్యక్తిని దండించడం సరియైన పద్ధతి కాదు. ఆ వ్యక్తి సిగ్గుతో తలవంచుకునేలా అతనికి మేలు చేయడమే సరైనది.

అఱివినాన్ ఆగువదు ఉణ్డో పిఱిదిన్ నోయ్
తమ్ నోయ్ పోల్ పోట్రాక్కడై. 315

ఎదుటివారికి వచ్చే కష్టాలను తన కష్టాలుగా భావించి వాళ్లను ఆదుకోవడానికి ముందుకు రానివాళ్లు ప్రజ్ఞావంతులైతే మాత్రం ఏం ప్రయోజనం?

ఇన్నా ఎనత్తాన్ ఉణర్న్దవై తున్నామై
వేణ్డుం పిఱన్ కణ్ సెయల్. 316

తన జీవితంలో తాను అనుభవించిన కష్టాలను ఇతరులకు కలిగించకుండా జాగ్రత్త వహించాలి.

ఎనైత్తానుం ఎం జ్ఞాన్డుం యార్క్కుం మనత్తాన్ ఆం
మాణా సెయ్యామై తలై. 317

ఎప్పుడూ, ఎవరికీ, ఏవిధమైన హాని కలిగించే పనులు చేయాలని మనసులో సైతం అనుకోకుండా ఉండడమే ధర్మాలలో ఉత్తమ ధర్మమవుతుంది.

తన్ ఉయిర్కు ఇన్నామై తానఱివాన్ ఎన్కోలో
మన్నుయిర్కు ఇన్నా సెయల్? 318

ఇతరులు కలిగించే కష్టాలవలన తనకేర్పడే దుఃఖాన్ని తెలిసినవాడు తాను ఆ కష్టాలను ఇతరులకు కలిగించకూడదు కదా?

పిఱర్క్కు ఇన్నా ముఱ్పగల్ సెయ్యిన్ తమక్కు ఇన్నా
పిఱ్పగల్ తామే వరుం. 319

'ఇతరులకు హాని కలిగించాము' – అని ఒకడు సంతోషిస్తున్నపుడే అదే హాని అతన్ని పట్టుకొని పీడిస్తుంది.

నోయ్ ఎల్లాం నోయ్ సెయ్‌దార్ మేల వాం; నోయ్ సెయ్యార్
నోయిన్మై వేణ్డుబవర్. 320

కీడు చేయాలని ఎవరైతే అనుకుంటారో వాళ్లకే కీడుకలుగుతుంది. కాబట్టి కీడులేని జీవితాన్ని కోరుకునేవాళ్లు ఇతరులకు ఎలాంటి పరిస్థితుల్లోనూ హాని తలపెట్టకూడదు.

33. కొల్లామై
అహింస

అఱవినై యాదెనిల్ కొల్లామై కోఱల్
పిఱవినై ఎల్లాం తరుం. 321
ఏ ప్రాణినీ చంపకుండా ఉండడమే ఉత్తమ ధర్మం. హింస దుష్కర్మలకు కారణ మవుతుంది.

పగుత్తు ఉణ్డు పల్లుయిర్ ఓమ్బుదల్ నూలోర్
తొగుత్తవట్రుళ్ ఎల్లాం తలై. 322
ఉన్నవారు లేనివారు అనే భేదభావం లేకుండా కలిగినదానిని అందరితో కలసి పంచుకొని, జీవనం సాగించాలి అనే సమదృష్టికి సాటి అయినది వేరొకటి లేదు.

ఒన్ఱాగ నల్లదు కొల్లామై; మట్రు అదన్
పిన్‌సార ప్పొయ్యామై నన్ఱు. 323
ముఖ్యమైన ధర్మాలలో మొట్టమొదటిదిగా చెప్పబడేది అహింస. దాని తరువాత చెప్పదగింది సత్యం.

నల్లాఱు ఎనప్పడువదు యాదెనిన్ యాదొన్ఱుం
కొల్లామై సూళుం నెఱి. 324
'ఏ ప్రాణినీ చంపకూడదు' అనే సదాచారాన్ని పరిరక్షించడమే ధర్మమార్గమని చెప్పబడుతోంది.

నిలై అంజి నీత్తారుళ్ ఎల్లాం కొలై అంజి
క్కొల్లామై సూళ్‌వాన్ తలై. 325
ప్రాపంచిక జీవితంపై విరక్తి చెంది సన్యాసం తీసుకునే వాళ్ళకన్న హింసను అసహ్యించు కొని, అహింస పద్ధతిని అనుసరిస్తున్నవాడే సర్వోన్నతుడు.

కొల్లామై మేఱ్కొణ్డు ఒళుగువాన్ వాళ్ నాళ్ మేల్
సెల్లాదు ఉయిరుణ్ణుం కూట్రు. 326

తన జీవితంలో 'ఏ ప్రాణినీ చంపకూడదు' అనే పూనికతో ధర్మమార్గాన్ని అనుసరిస్తున్న వ్యక్తి గొప్పదం చూసి మరణం కూడ అతని ప్రాణాలను తీసుకోవడానికి భయపడుతుంది.

తన్ ఉయిర్ నీప్పినుం సెయ్యఱ్క, తాన్ పిఱిదు
ఇన్నుయిర్ నీక్కుం వినై. 327

తన ప్రాణాలు పోయేటట్లుగా ఉన్నప్పటికీ దానిని కాపాడుకోవడం కోసం ఇంకొకరి ప్రాణాలను హరించేపని చేయకూడదు.

నన్రాగుం ఆక్కం పెరిదెనినుం శాన్రోర్క్కు
క్కొన్రాగుం ఆక్కం కడై. 328

చంపడంవల్ల ఎంతో లాభం చేకూరుతుందని చెప్పినప్పటికీ సదాచార పరాయణులు ఆ లాభాన్ని హీనంగానే భావిస్తారు.

కొలై వినైయర్ ఆగియ మాక్కళ్ పులై వినైయార్
పున్ మై తెరివా రగత్తు. 329

విచక్షణా జ్ఞానం లేకుండా ప్రవర్తించే హంతకులను పెద్దలు నీచమైన జన్మలుగా భావిస్తారు.

ఉయిర్ ఉడంబిన్ నీక్కియార్ ఎన్బ; సెయిర్ ఉడంబిన్
సెల్లాత్తీ వాళ్క్కై యవర్. 330

పేదరికంతో, రోగంతో, మిక్కిలి హీనమైన జీవితం గడుపుతున్న వాళ్లు పూర్వం ఎన్నో హత్యలు చేసి ఉంటారని మన పూర్వీకులు చెబుతారు.

34. నిలైయామై
అస్థిరత

నిల్లాద వట్రై నిలై యిన ఎన్ను ఉణరుం
పుల్లటి వాణ్ మై కడై. 331
అశాశ్వతమైన వాటిని శాశ్వతమని నమ్మడం అజ్ఞానం అవుతుంది.

కూత్తాట్టు అవైక్కుళా త్త్రటే పెరుం జెల్వం
పోక్కుం అది విళిన్దట్రు. 332
కూడబెట్టిన సిరిసంపదలు ఒకరిని వదలి పోవడం, నాటకం ముగిసిన వెంటనే ప్రజలు నాటక రంగాన్ని వదలిపోవడం వంటిది.

అఱ్కా ఇయల్ పిట్రు చ్చెల్వం; అదు పెట్రాల్
అఱ్కువ ఆంగే సెయల్. 333
మనం సంపాదిస్తున్న సంపద అశాశ్వతమని గ్రహించి, ఆ సంపదను అప్పుడే శాశ్వతమైన సత్కార్యాలకు వినియోగించాలి.

నాళ్ ఎన ఒన్నుపోల్ కాట్టి ఉయిర్ ఈరుం
వాళ్ అదు ఉణర్వార్ ప్పెటిన్. 334
జీవితం అంటే ఏమిటో అవగతం చేసుకున్న వాళ్లకు 'రోజు' అనేది ఒక వ్యక్తి ఆయుస్సును కోసివేస్తున్న 'కత్తి' అనేది తెలుసు.

నాచ్చెట్రు విక్కుళ్ మేల్ వారాముస్ నల్వినై
మేఱ్ చెన్ను సెయ్యప్పడుం. 335
జీవితం అశాశ్వతమని తెలుసుకొని ప్రాణాలున్నపుడే మంచి పనులు చేయడానికి పూనుకోవాలి.

నెరునల్ ఉళన్ ఒరువన్ ఇన్రిల్లై ఎన్నుం
పెరుమై ఉడ్డైత్తు ఇవ్వులగు. 336

'నిన్న ప్రాణాలతో ఉన్న వ్యక్తిని నేడు లేకుండా చేశాము' అనే అహంకారాన్ని ఒక ప్రశస్తిగా కలిగి ఉంది ఈలోకం.

ఒరు పొళుదుం వాళ్వదు అఱియార్ కరుదుబ
కోటియుం అల్ల పల. 337

ఒక్క క్షణమైనా జీవితసత్యాన్ని గురించి ఆలోచించనివారే అపరిమితమైన కోరికలతో మనసులో కోటలు కట్టుతుంటారు.

కుడంబై తనిత్తు ఒళియ ప్పుళ్ పఱన్దట్రే
ఉడంబోడు ఉయిరిడ్డై నట్పు. 338

శరీరానికి ప్రాణానికి ఉన్న సంబంధం గుడ్డుకు పక్షికూనకు ఉన్న సంబంధం వంటిది.

ఉఱంగువదు పోలుం శాక్కాడు; ఉఱంగి
విళిప్పదు పోలుం పిఱప్పు. 339

శాశ్వతం కాని ఈ జీవితంలో నిద్ర తరువాత మేలుకోవడం లాంటిది పుట్టుక, తిరిగి మేలుకోవడానికి వీలుకాకుండా నిద్రపోవడమే చావు.

పుక్కిల్ అమ్మైన్దిన్డు కొల్లో ఉడంబినుళ్
తుచ్చిల్ ఇరున్ద ఉయిర్క్కు? 340

ఈ దేహంలో నివాసమున్న ప్రాణం అక్కడి నుండి విడిపోతే అది ప్రవేశించడానికి వేరే చోటులేదు.

35. తుఱవు

త్యాగం

యాదనిన్ యాదనిన్ నీంగియాన్ నోదల్

అదనిన్ అదనిన్ ఇలన్. 341

ఒకరి కున్న ఎన్నో వ్యామోహాలలో ఏ ఒక్క వ్యామోహాన్ని వదలుకొన్నప్పటికీ పేర్కొనబడిన ఆ వ్యామోహం కారణంగా వచ్చే దుఃఖం అతన్ని సమీపించదు.

వేణ్డిన్ ఉణ్డాగ త్తుఱక్క; తుఱన్ద పిన్

ఈణ్డు ఇయత్ పాల పల. 342

ఒకరిని కష్టాలు పట్టి పీడించకుండా ఉండాలంటే అన్నీ ఉన్న సమయంలో వాటినన్నింటినీ వదులుకున్నట్లయితే, అతడు ఈలోకంలో పొందగలిగే సుఖాలు ఎన్నో ఉంటాయి.

అడల్ వేణ్డుం ఐన్దన్ పులత్తై, విడల్ వేణ్డుం

వేణ్డియ ఎల్లాం ఒరుంగు. 343

పంచేంద్రియాలను నిగ్రహించడం, పంచేంద్రియాలు అభిలషించేవాటిని పరిత్యజించడం సన్యాసలక్షణం.

ఇయల్బాగుం నోన్బిఱ్కు ఒన్ఱు ఇన్మై ఉడైమై

మయలాగుం మఱ్ఱుం పెయర్త్తు. 344

సర్వసంగ పరిత్యాగమే సన్యాసానికి ముఖ్యమైంది. ఒకదానిమీద మమకారం పెంచుకుంటే అది మెల్ల మెల్లగా పెరుగుతూ మనిషిని మైమరపింప జేస్తుంది.

మఱ్ఱుం తొడర్ప్పాడు ఎవన్ కొల్ పిఱప్పు అఱుక్కల్

ఉఱ్ఱార్క్కు ఉడంబు మిగై? 345

'పుట్టుక' వలన కలిగే కష్టాలను పోగొట్టుకోవడానికి ప్రయత్నించే సన్యాసులకు వాళ్ల శరీరమే వాళ్లకు భారంగా ఉన్నప్పుడు వేరే బంధాలు ఎందుకు?

యాన్ ఎనదు ఎన్నుం సెరుక్కు అఱుప్పాన్ వానోర్క్కు
ఉయర్న్ద ఉలగం పుగుం. 346

నేను, నాది అనే అహంకారాన్ని పూర్తిగా వదలుకొన్నవాడు ప్రపంచమంతటా ప్రశంసింపబడుతాడు.

పట్రి విడా అ ఇడుంబైగళ్ పట్రినై
ప్పట్రి విడా అ దవర్క్కు. 347

కోరికలపై వ్యామోహం పెంచుకున్నట్లయితే తీరని దుఃఖం వదలకుండా పట్టి పీడిస్తుంది.

తలై ప్పట్టార్ తీర త్తుఱన్దార్; మయంగి
వలై ప్పట్టార్ మట్రై యవర్. 348

అరకొరగా కాక పూర్తిగా సర్వసంగ పరిత్యాగం చేసినవారే అత్యున్నత స్థానం అందుకుంటారు. ఆవిధంగా చేయనివాళ్లు అజ్ఞానమనే వలలో చిక్కుకుంటారు.

పట్రట్ర కణ్ణే పిఱప్పు అఱుక్కుం; మట్రు
నిలైయామై కాణప్పడుం. 349

బంధాలను త్యజించినట్లయితే, పుట్టుక కారణంగా సంక్రమించే సుఖదుఃఖాలు తొలగిపోతాయి. లేకపోతే ఆ సుఖదుఃఖాలు మళ్లీమళ్లీ రాగల పరిస్థితులు సంప్రాప్తిస్తాయి.

పట్రుగ పట్రట్రాన్ పట్రినై; అప్పట్రై
ప్పట్రుగ పట్రు విడఱ్కు. 350

వ్యామోహ రహితునిపై మాత్రమే భక్తి శ్రద్ధలు కలిగి ఉండాలి. సన్యాసులు తమ బంధాలను తెంచుకోవడానికి అటువంటి వారిపై పెట్టుకొన్న అభిమానం సహాయం చేస్తుంది.

36. మెయ్యుణర్తల్
నిజతత్త్వం

పొరుళ్ అల్ల వట్రై ప్పొరుళ్ ఎన్ను ఉణరుం
మరుళాన్ ఆం మాణా ప్పిఱప్పు. 351

అసత్యమైన వాటిని సత్యమైనవిగా నమ్మిన వ్యక్తి జీవితం సజావుగా సాగదు.

ఇరుళ్ నీంగి ఇన్బం పయక్కుం మరుళ్నీంగి
మాసు అఱు కాట్చియవర్కు. 352

మత్తు నుండి బయటపడి నిర్మలమైన సత్యాన్ని అవగతం చేసుకున్నప్పుడు మన అజ్ఞానం బయట పడుతుంది. మంచి జరుగుతుంది.

ఐయత్తిన్ నీంగి త్తెళిన్దార్కు వైయత్తిన్
వానం నణియదు ఉడైత్తు. 353

సందేహాలను సక్రమ పరిశోధనల ద్వారా తొలగించుకున్నవాళ్లకు భూమికన్న ఆకాశం చాలా దగ్గరగా ఉన్నదనే భావన కలుగుతుంది.

ఐయుణర్వు ఎయ్దియ క్కణ్ణుం బయమ్ ఇన్టే
మెయ్యుణర్వు ఇల్లాదవర్కు. 354

నిజతత్త్వాన్ని అన్వేషించి అవగతం చేసుకోలేనివాళ్లు జితేంద్రియులైనప్పటికీ దానివలన వారికి ఎలాంటి ప్రయోజనము లేదు.

ఎప్పొరుళ్ ఎత్తన్మైత్తు ఆయినుం అప్పొరుళ్
మెయ్ ప్పొరుళ్ కాణ్బదు అఱివు. 355

బాహ్యస్వరూపాన్ని చూసి మోసపోకుండా దాని నిజస్థితిని తెలుసుకోవడమే నిజతత్త్వం. దీనినే జ్ఞానం అంటారు.

కట్రు ఈణ్డు మెయ్ ప్పొరుళ్ కణ్డార్ తలైప్పడువర్
మట్రు ఈణ్డు వారా నెఱి. 356

తాపస జీవితానికి కావలసిన అన్ని అర్హతలు సంపాదించి నిజతత్త్వాన్ని తెలుసుకొని జీవనం సాగించేవారు మళ్లీసంసార జీవితాన్ని అభిలషించరు.

ఓర్త్తు ఉళ్లం ఉళ్లదు ఉణరిన్ ఒరుతలైయా
ప్పేర్త్తు ఉళ్ల వేణ్డా పిఱప్పు. 357

నిజతత్వాన్ని పరిశోధించి కచ్చితంగా అవగాహన చేసుకున్నవాళ్లు మళ్లీ పుట్టుక ఉంటుందని అనుకోరు.

పిఱప్పు ఎన్నుం పేదైమై నీంగ చ్చిఱప్పు ఎన్నుం
సెంబొరుళ్ కాణ్బదు అఱివు. 358

మరుజన్మ అని పిలువబడే అజ్ఞానాన్ని తొలగించి నిర్మలమైన సత్యాన్ని స్థాపించడమే నిజతత్త్వం.

సార్బు ఉణర్న్దు సార్బు కెడ ఒళ్ళుగిన్ మట్రళిత్తు
చ్చార్ తరా సార్తరుం నోయ్. 359

కష్టాలు మనల్ని సమీపించకుండా ఉండాలంటే ఆ కష్టాలకు కారణమైన వాటిని తెలుసుకొని వాటిమీదున్న వ్యామోహాన్ని తొలగించుకోవాలి.

కామం వెగుళి మయక్కం ఇవై మూన్టన్
నామం కెడ క్కెడుం నోయ్. 360

ఇష్టాయిష్టాలు, అజ్ఞానం వీటికి అవకాశం ఇవ్వని వాళ్లను పీడించాలని వచ్చే కష్టాలు నశించిపోతాయి.

37. అవా అఱుత్తల్
కోరికలు

అవా ఎన్బఎల్లా ఉయిర్క్కుం ఎంజాన్ఱుం
తవా అప్పిఱప్పు ఈనుం విత్తు. 361

కోరికను అన్ని ప్రాణుల్లోనూ, అన్ని కాలాల్లోనూ తప్పకుండా కనిపించి మొలకెత్తే విత్తు అని చెప్పవచ్చు.

వేణ్డుంగాల్ వేణ్డుం పిఱవామై; మఱ్ఱు అదు
వేణ్డామై వేణ్డవరుం. 362

కోరికల కారణంగా 'జన్మించకనే ఉండవలసింది' అని ఒకడు పరితపించే స్థితికి చుట్టుముట్టిన కష్టాలు, కోరికలను చంపుకోలేనపుడు కలుగుతుంది.

వేణ్డామై అన్న విళు చ్చెల్వం ఈణ్డిల్లై
యాణ్డుం అద్దు ఒవదు ఇల్. 363

కష్టాలకు హేతువైన కోరికలను వద్దు అని చెప్పి తిరస్కరించడం లాంటి గొప్ప సంపద వేరేదీ లేదు. దానికి సాటివచ్చే సంపద మరెక్కడా లేదనే చెప్పాలి.

తూ ఉయ్మై ఎన్బదు అవా విన్మై; మఱ్ఱు అదు
వా అయ్మై వేణ్డవరుం. 364

మనో నిర్మలత్వము అంటే పేరాశలు లేకపోవడమే. అలాంటి నిర్మలత్వము, సత్యనిష్ఠ కలిగిన వారికే లభిస్తుంది.

అఱ్ఱవర్ ఎన్బార్ అవా అఱ్ఱార్; మఱ్ఱైయార్
అఱ్ఱాగ అఱ్ఱదు ఇలర్. 365

ఆశాపాశములను ఛేదించుకున్నవారే సన్యాసులు. ఆశలను పూర్తిగా వదలుకోని వారు పవిత్రమైన తాపసులు కాలేరు.

అంజువదు ఓరుం అఱనే ఒరువనై
వంజిప్పదు ఓరుం అవా. 366

ఒకరిని వంచనతో నాశనం చేయడానికి కోరిక కారణంగా ఉంటోంది. అందువలన కోరికలకు బానిస కాకూడదనే భయంతో జీవనం సాగించాలి.

అవావినై ఆట్ర అఱుప్పిన్ తవావినై
తాన్ వేణ్డుమ్ ఆట్రాన్ వరుం. 367

జీవితం సజావుగా సాగాలంటే తనలోని పేరాశను పూర్తిగా వదలిపెట్టాలి.

అవా ఇల్లార్కు ఇల్లాగుం తున్బం; అద్దు ఉణ్డేల్
తవా అదు మేన్మేల్ వరుం. 368

కోరికలను పూర్తిగా తొలగించుకొన్న వాళ్లకు కష్టాలు రావు. కోరికలు ఉన్నవాళ్లకు వరుసగా కష్టాలు సంప్రాప్తిస్తుంటాయి.

ఇన్బం ఇడైయఱాదు ఈణ్డుం అవా వెన్నుం
తున్బత్తుళ్ తున్బం కెడిన్. 369

తీవ్రమైన సంతాపాన్ని కలిగించే పేరాశను పారదోలినపుడే జీవితం సంతోషంగా సాగుతుంది.

ఆరాఇయట్కై అవా నీప్పిన్ అన్నిలై యే
పేరా ఇయట్కై తరుం. 370

పేరాశను తొలగించుకొని జీవనం సాగిస్తే సహజంగానే అంతులేని సుఖం సమకూరుతుంది.

38. ఊళ్

ప్రాకృతిక స్థితి

ఆగు ఊళ్గాల్ తోన్రుం అశైవిన్మై క్కైప్పొరుళ్
పోగు ఊళ్గాల్ తోన్రుం మడి. 371

ప్రాకృతిక స్థితి అనుకూలంగా ఉంటే సోమరితనం లేని కార్యదీక్ష అలవడుతుంది. ప్రతికూలంగా ఉంటే వినాశానికి దారితీసే అలసతను కలిగిస్తుంది.

పేదై ప్పడుక్కుం ఇళవు ఊళి; అఱివగఱ్ఱుం
ఆగల్ ఊళ్ ఉఱ్ఱక్కడై. 372

వినాశాన్ని కలిగించే ప్రాకృతిక స్థితి వలన అవివేకం, సానుకూలమైన ప్రాకృతిక స్థితి వలన వివేకం సంప్రాప్తిస్తాయి.

నుణ్ణియ నూల్ పల కఱ్పినుం మఱ్ఱుం తన్
ఉణ్మై అఱివే మిగుం. 373

జ్ఞానాన్ని పెంపొందించే గ్రంథాలు ఎన్ని చదివినప్పటికీ అతనికి ప్రకృతి సహజంగా అబ్బిన జ్ఞానమే అధిగమించి నిలుస్తుంది.

ఇరువేఱు ఉలగత్తు ఇయఱ్కై; తిరు వేఱు
తెళ్ళియర్ ఆదలుం వేఱు. 374

లోకంలో ప్రాకృతిక ధర్మం రెండు విభిన్న రూపాలలో ఉన్నాయి. ఒకరు ధనవంతులుగానూ, వేరొకరు బుద్ధిమంతులుగానూ ఉండడమే ఆ విభేదం.

నల్లవై ఎల్లా అమ్తీయ వాం తీయవుం
నల్లవాం సెల్వం సెయఱ్కు. 375

మంచి చేయాలని ప్రయత్నించినపుడు అది చెడ్డగానూ, చెడ్డ చేయాలని ప్రయత్నించినపుడు అది మంచిగానూ ముగుస్తుంది. దీనినే ప్రాకృతిక ధర్మం అంటారు.

పరియినుం ఆగావాం పాలల్ల; ఉయ్త్తు
చ్చొరియినుం పోగాదమ. 376

తనకు స్వంతం కానివాటిని ఎంతగా రక్షించినప్పటికీ అవి దక్కకుండా పోతుంటాయి. తమకు స్వంతమైనవి ఎక్కడ పడవేసినప్పటికీ అవి ఎక్కడికీ వెళ్లవు.

వగుత్తాన్ వగుత్త వగై యల్లాల్ కోడి
తొగుత్తార్క్కుం తుయ్ త్తల్ అరిదు. 377

ప్రాకృతిక ధర్మం నిర్ణయించిన ప్రకారం జీవితం సాగించక పోయినట్లయితే కోట్ల కొలది ధనం కూడబెట్టినప్పటికీ దాన్ని అనుభవించడం అసాధ్యమే.

తుఱప్పార్ మన్ తుప్పుర విల్లార్ ఉఱ్రపాల
ఊట్టా కళియుం ఎనిన్. 378

ఇక అనుభవించడానికి ఏదీ లేదు అనే స్థిరచిత్తం కలిగినవాళ్లకు తమను పట్టి పీడించగల భావావేశాలు తొలగిపోయినట్లయితే సన్యాసం స్వీకరిస్తారు.

నన్టు ఆంగాల్ నల్లవా క్కాణ్బవర్ అన్టు ఆంగాల్
అల్లల్ పడువదు ఎవన్? 379

మంచి చెడు జీవితంలో మారిమారి వస్తుంటాయి. మంచిని చూసి సంతోషించేవారు చెడుకలిగినపుడు మాత్రం ఎందుకు హృదయావేదన చెందాలి?

ఊళిన్ పెరువలి యావుళ? మఱ్రొన్రు
సూళినుం తాన్ మున్దుఱుం. 380

ప్రాకృతిక ధర్మాన్ని మార్చి వేరొక పరిస్థితిని ఏర్పరచాలని ప్రయత్నించినప్పటికీ ప్రాకృతిక ధర్మం ముందుగా వచ్చి నిలుస్తుండడం వలన ప్రాకృతిక ధర్మం కంటె బలీయమైంది వేరేది ఉంది?

II

పొరుళ్

అర్థం

39. ఇఱైమాట్చి
రాజార్హత

పడైకుడి కూళ్ అమైచ్చు నట్పు అరణ్ ఆఱుం
ఉడైయాన్ అరశరుళ్ ఏఱు. 381

సమరోత్సాహంతో కూడిన సైన్యం, బుద్ధిమంతులైన ప్రజలు, అంతులేని ఐశ్వర్యము, ఎలాంటి లోపాలు లేని మంత్రులు, నిర్మలమైన స్నేహం, దుర్భేద్యమైన దుర్గం – ఈ ఆరు అంశాలు కలిగినవాడే రాజు పురుషులలో సింహం లాంటివాడు.

అంజామై ఈగై అఱివు ఊక్కం ఇన్నాన్గుం
ఎంజామై వేన్దఱ్కు ఇయల్బు. 382

సాహసం, దయాగుణం, మేధాశక్తి, సమున్నత లక్ష్యాలను అందుకోవడానికి చేస్తున్న ప్రయత్నం – ఈ నాలుగు గుణాలు రాజుకు ఉండవలసిన అర్హతలు.

తూంగామై కల్వి తుణివుడైమై ఇమ్మూన్ఱుం
నీంగా నిలన్ ఆళ్బవఱ్కు. 383

కాలయాపన చేయక వెంటనే పని ప్రారంభించడం, జ్ఞానం, సాహసం, ఈ మూడు గుణాలు దేశాన్ని పరిపాలించే రాజుకు అత్యావశ్యకములైన, శాశ్వతంగా ఉండవలసిన గుణాలు.

అఱన్ ఇళుక్కాదు అల్లవై నీక్కి మఱన్ ఇళుక్కా
మానం ఉడైయదు అరను. 384

ధర్మ మార్గం నుండి వైదొలగక, ఎలాంటి దోష కృత్యాలు చేయక శౌర్య పరాక్రమాలతో, సౌశీల్యాది గుణాలతో పరిపాలన సాగించిన వారే సర్వోత్తములు.

ఇయఱ్ఱలుం ఈట్టలుం కాత్తలుం కాత్త
వగుత్తలుం వల్లదు అరను. 385

న్యాయమైన పద్ధతులలో నిధిని సమకూర్చుకోవడం, ప్రభుత్వ ఆదాయాన్ని వృద్ధి చేయడం, కూడబెట్టిన ధనాన్ని పరిరక్షించడం, ప్రణాళికల ద్వారా దానిని సక్రమ పద్ధతులలో వ్యయం చేయడం ఒక సమర్ధవంతమైన మంచి ప్రభుత్వ లక్షణం.

కాట్చిక్కు ఎళియన్ కడుం జొల్లన్ అల్లనేల్
మీక్కూఱుం మన్నన్ నిలం. 386

తనను దర్శించడానికి వచ్చే వాళ్లకు సులభంగా దర్శనమిస్తూ, కఠినమైన మాటలు మాట్లాడక, సదాచార వర్తనముతో కూడిన రాజును మాత్రమే ఈ లోకం ప్రశంసిస్తుంది.

ఇన్ సొలాల్ ఈత్తు అళిక్క వల్లార్కు త్తన్ సొలాల్
తాన్ కణ్డనైత్తు ఇవ్వులగు. 387

మాటల్లో తీయదనం, ఇతరులకు సహాయం చేసి ఆదుకోవాలనే స్వభావం కలిగిన వాళ్లకు ఈలోకమే తమ వశమవుతుంది.

ముఱైసెయ్దు కాప్పాట్రుం మన్నవన్ మక్కట్కు
ఇఱై ఎన్రు వైక్కప్పడుం. 388

నీతి నియమాలతో ప్రభుత్వాన్ని నడుపుతూ, ప్రజలను సంరక్షించే పాలకుడు మాత్రమే ప్రజానాయకుడని ప్రస్తుతింపబడతాడు.

సెవికైప్ప చ్చొల్ పొఱుక్కుం పణ్బుడై వేన్దన్
కవిగై క్కీళ్ త్తంగుం ఉలగు. 389

చెవులను బద్దలు చేయగల కఠినమైన మాటలను ఓర్చుకోగలిగిన సత్ప్రవర్తన కలిగిన వ్యక్తి పరిపాలించే ప్రభుత్వాన్ని ప్రజలు గౌరవిస్తారు.

కొడై అళి సెంగోల్ కుడి ఓంబల్ నాన్గుం
ఉడైయాన్ ఆం వేన్దర్కు ఒళి. 390

సుఖజీవనానికి కావలసిన వన్నీ సమకూర్చి దయా హృదయంతో ధర్మమార్గంలో రాజ్య పరిపాలన సాగించి ప్రజలను సంరక్షించిన రాజే స్తుతి పాత్రుడు.

40. కల్వి
విద్య

కఱ్క కశడఱ క్కఱ్పవై; కఱ్రపిన్
నిఱ్క అదఱ్కు త్తగ. 391

దోషరహితమైన వాటిని లోపాలు తొలగేంతవరకు అభ్యసించాలి. నేర్చుకోవలసిన వాటిని క్షణ్ణంగా నేర్చుకోవాలి అని అర్థం. నేర్చుకొన్న తరువాత దాని ప్రకారం నడచుకోవాలి.

ఎణ్ ఎన్బ ఏనై ఎళుత్తెన్బ ఇవ్విరణ్డుం
కణ్ ఎన్బ వాళుం ఉయిర్కు. 392

అంకెలు, అక్షరాలు అనే జ్ఞాన నేత్రాలు కలిగినవారే ప్రాణాలతో ఉన్నవాళ్లుగా పరిగణింపబడుతారు.

కణ్ ఉడైయర్ ఎన్బవర్ కఱ్రోర్; ముగత్తు ఇరణ్డు
పుణ్ ఉడైయర్ కల్లాదవర్. 393

కళ్లు లేకున్నప్పటికీ విద్యావంతులైనట్లయితే కళ్లున్న వారిగానే పరిగణింపబడుతారు. విద్యావిహీనుడికి కళ్లున్నప్పటికీ అవి పుళ్లుగానే భావింప బడుతాయి.

ఉవప్పత్తలై క్కూడి ఉళ్లప్పిరిదల్
అనైత్తే పులవర్ తొళిల్. 394

సంతోషం పొంగులు వారు తుండగా స్నేహంతో సంచరించడం, విడిపోతున్నపుడు హృదయావేదన చెందడం పండితుల స్వభావం.

ఉడైయార్ మున్ ఇల్లార్ పోల్ ఏక్కఱ్రుం కఱ్రార్
కడైయరే కల్లాదవర్. 395

పండితులముందు జ్ఞాన శూన్యుల వలె వినమ్రులై నిలుచుండి ఇంకా నేర్చుకోవాలనే ఆసక్తి లేనివాళ్లు నీచమానవులుగా పరిగణింపబడుతారు.

తొట్టనైత్తు ఊఱుం మణఱ్కేణి మాన్దర్కు
కట్రనైత్తు ఊఱుం అఱివు. 396

తవ్వగా తవ్వగా ఊటనీరు లభిస్తున్న విధంగా చదవగా చదవగా జ్ఞానం పెరుగుతూనే ఉంటుంది.

యాదానుం నాడామాల్ ఊరామాల్ ఎన్నొరువన్
శాన్దుణైయుం కల్లాద వాఱు. 397

విద్యావంతులకు అన్ని దేశాల్లోనూ, అన్ని గ్రామాలలోనూ, గౌరవ మర్యాదలు ఉండగా, ఒకడు చనిపోయేంత వరకు చదవకుండా కాలం వ్యర్థం చేయడం ఎందుకో కదా?

ఒరుమైక్కణ్ తాన్ కట్ర కల్వి ఒరువఱ్కు
ఎళుమైయుం ఏమాప్పు ఉడైత్తు. 398

ఒక తరంలో నేర్చుకున్నవిద్య ఏడేడు తరాలకూ సురక్షితంగా ఉంటుంది.

తామ్ ఇన్పుఱువదు ఉలగు ఇన్ పుఱక్కణ్డు
కాముఱువర్ కట్రఱిన్దార్. 399

తమకు ఆనందం కలిగించే విద్యాజ్ఞానం ప్రపంచాని కంతా ఆనందమివ్వడం చూసి జ్ఞానులు మళ్లీ మళ్లీ పెక్కువిద్యలు నేర్చుకోవాలని అభిలషిస్తారు.

కేడు ఇల్ విళుచ్చెల్వం కల్వి ఒరువఱ్కు
మాడు అల్ల మట్రై యవై. 400

విద్య ఒక్కటే నశించిపోని సంపద. దానికి సరిసమానమైన సంపద వేరొకటి లేదు.

41. కల్లామై
విద్యా విహీనత

అరంగు ఇన్ట్రి వట్టు ఆడి యఱ్ఱే నిరంబియ
నూల్ ఇన్ట్రి క్కోట్టి కొళల్. 401

పరిపూర్ణమైన జ్ఞానాన్ని సంపాదించకుండా సభలో మాట్లాడ్డం గడులు గీయని చదరంగం బల్లమీద పావులు జరపడానికి ప్రయత్నించడం వంటిది.

కల్లాదాన్ సొల్కాము ఱుదల్ ములైయిరణ్డుం
ఇల్లాదాళ్ పెణ్ కాముఱ్ఱఱ్ఱు. 402

చదువురాని వ్యక్తి మాట్లాడుతున్న మాటలు వినాలని కోరుకోవడం వక్షోజాలు లేని యువతిని మోహించడంతో ఉపమించవచ్చు.

కల్లాదవరుం నని నల్లర్ కఱ్ఱార్ మున్
సొల్లాదు ఇరుక్క ప్పెఱిన్. 403

చదువుకొన్న వాళ్ల ముందు ఏదీ మాట్లాడకుండా ఉండడం అలవాటు చేసుకున్నట్లయితే చదువు రానివాళ్లు కూడ మంచివాళ్లుగానే పరిగణింప బడుతారు.

కల్లాదాన్ ఒట్పం కళియ నన్ఱు ఆయినుం
కొళ్లార్ అఱివుడైయార్. 404

చదువురాని వ్యక్తికి సహజ సిద్ధంగానే తెలివితేటలు ఉన్నప్పటికీ ఆ వ్యక్తిని విద్యలో సమున్నతమైన వాడిగా జ్ఞాన సంపన్నులు అంగీకరించరు.

కల్లా ఒరువన్ తగైమై తలైప్పెయ్దు
సొల్లాడ చ్చోర్వు పడుం. 405

విద్యాగంధం బొత్తిగా లేనివాళ్లు తమను తాము మేధావంతులుగా చూపించు కోవడానికి వేసుకొన్న దొంగవేషం, బాగా చదువుకొన్న పండితుల ముందు వాళ్లు మాట్లాడుతున్నప్పుడు చెదరి పోతుంది.

ఉళర్ ఎన్నుం మాత్తిరైయర్ అల్లాల్ పయవా
క్కళర్ అనైయర్ కల్లాదవర్. 406

చదువురాని వాళ్లను ఎందుకూ పనికిరాని చవిటి నేలతో పోల్చడం సముచితంగా ఉంది. ఎందుకంటె వాళ్లు వట్టి నడపీనుగులుగా పరిగణింపబడుతున్నారు కాబట్టి.

నుణ్మాణ్ నుళైపులం ఇల్లాన్ ఎళిల్ నలం
మణ్మాణ్ పునై పావై యఱ్ఱు. 407

మనోహరమైన ఆకారం మాత్రమే కలిగి, గాఢమైన పాండిత్యం లేనివాళ్లు వట్టి కళ్లను మాత్రమే ఆకర్షించే మట్టి బొమ్మలను పోలిన వాళ్లుగా పరిగణింపబడుతారు గాని గౌరవింపబడరు.

నల్లార్ కణ్ పట్ట వఱుమైయిన్ ఇన్నాదే
కల్లార్ కణ్ పట్ట తిరు. 408

మూర్ఖుల దగ్గర పోగు పడిన సంపద మంచివాళ్లను పట్టి పీడించే లేమి కన్న అధిక దుఃఖాన్ని కలిగిస్తుంది.

మేల్ పిఱన్దార్ ఆయినుం కల్లాదార్ కీళ్ ప్పిఱన్దుం
కఱ్ఱార్ అనైత్తిలర్ పాడు. 409

చదువుకొన్నవాళ్లు అనే గౌరవం సమాజంలో నెలకొని ఉన్న నిమ్నోన్నతాలను తొలగిస్తుంది.

విలంగొడు మక్కళ్ అనైయర్ ఇలంగు నూల్
కఱ్ఱారోడు ఏనైయవర్. 410

మానవులకు జంతువులకు మధ్య ఏమి భేదం ఉందో అదే భేదం విజ్ఞాన దాయకములైన గ్రంథాలను చదివిన వాళ్లకు, ఆ గ్రంథాలను చదవని వాళ్లకు మధ్య ఉంది.

42. కేళ్వి
శ్రుతజ్ఞానం

సెల్వత్తుళ్ సెల్వం సెవిచ్చెల్వం; అచ్చెల్వం
సెల్వత్తుళ్ ఎల్లాం తలై. 411
మంచి భావాలతో కూడిన విషయాలను చెవులద్వారా వినడం వల్ల కలిగిన జ్ఞాన సంపదే అన్ని సంపదలకన్న మేలైన సంపద అవుతుంది.

సెవిక్కుణవు ఇల్లాద పోళ్దు సిఱిదు
వయిఱ్ఱుక్కుం ఈయ ప్పడుం. 412
చెవులద్వారా సంతోషం కలిగించే ఆహారం దొరకనప్పుడు కడుపుకు కూడ కొద్ది ఆహారమే లభించే పరిస్థితి ఎదురవుతుంది.

సెవి ఉణవిఱ్ కేళ్వియుడైయార్ అవి ఉణవిన్
ఆన్ఱారోడు ఒప్పర్ నిలత్తు. 413
మితాహారులై జ్ఞానసంపన్నులుగా ప్రసిద్ధిచెందిన పెద్దలకు ఉపమానంగా జ్ఞానమనే శ్రుత ఆహారాన్ని స్వీకరించే వారిని పేర్కొనవచ్చు.

కఱ్ఱిలన్ ఆయినుం కేట్క, అః దొరువఱ్కు
ఒఱ్కత్తిన్ ఊఱ్ఱాం తుణై. 414
గ్రంథాలను చదవక పోయినప్పటికీ, చదివినవాళ్ల దగ్గర విని తెలుసుకున్నట్లయితే అది నడవలేని వారికి సహాయపడే ఊత కర్ర లాగ తోడుగా ఉంటుంది.

ఇళుక్కల్ ఉడైయుళి ఊఱ్ఱుక్కోల్ అఱ్ఱే
ఒళుక్కమ్ ఉడైయార్ వాయ్ చ్చొల్. 415
జారుడు నేలపై జాగ్రత్తగా నడవడానికి ఉపయోగపడే ఊతగర్రలాగ నీతి మంతుల ఉపదేశం ఉపయోగపడుతుంది.

ఎనైత్తానుం నల్లవై కేట్క; అనైత్తానుం
ఆన్ఱ పెరుమై తరుం. 416

మంచి విషయాలను ఎంత మేరకు వింటామో అంతమేరకు మనకు సమాజంలో గౌరవం లభిస్తుంది అనే నమ్మకంతో ఉండాలి.

పిళైత్తు ఉణర్న్దుం పేదైమై సొల్లార్ ఇళైత్తుణర్న్దు
ఈణ్డియ కేళ్వి యవర్. 417

వినికిడి జ్ఞానం కలిగిన పెద్దలు ప్రతీదీ నిశితంగా పరిశీలించడంతో బాటు కొన్ని విషయాలను తప్పుగా అర్థం చేసుకున్నప్పటికీ అర్థరహితంగా మాట్లాడరు.

కేట్పినుం కేళా త్తగైయవే కేళ్వియాల్
తోట్కప్పడాద సెవి. 418

సహజంగానే వినికిడి శక్తి కలిగిన చెవులు ఉన్నప్పటికీ, అవి సజ్జనుల ఉపన్యాసాలను వినడానికి నిరాకరిస్తే చెవుడు ఉన్న చెవులనే చెబుతారు.

నుణంగియ కేళ్వియర్ అల్లార్ వణంగియ
వాయినర్ ఆదల్ అరిదు. 419

వినికిడి జ్ఞానం లేనివాళ్లు వినయంగా మాట్లాడే సత్సంప్రదాయం కలిగిన వాళ్లుగా ఉండరు.

సెవియిన్ సువైయుణరా వాయుణర్విన్ మాక్కళ్
అవియినుం వాళినుం ఎన్? 420

వినికిడి జ్ఞానం రుచి తెలియకుండా జిహ్వా చాపల్యం కోసం మాత్రమే జీవించే ప్రజలు ప్రాణాలతో ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే.

43. అఱివు ఉడైమై

జ్ఞానం

అఱివఱ్ఱం కాక్కుం కరువి; సెఱువార్కుం
ఉళ్ళళిక్కల్ ఆగా అరణ్. 421

శత్రుత్వం కారణంగా వినాశనం జరగకుండా పరిరక్షించే కోట జ్ఞానం ఒక్కటే.

సెన్ఱ ఇడత్తాల్ సెలవిడా తీదు ఒరీ ఇ
నన్ఱిన్ పాల్ ఉయ్‌ప్పదు అఱివు. 422

మనసును దానికి ఇష్టమైనట్లు తిరిగేలా గాలికి వదలి పెట్టకుండా చెడు మార్గాలను పరిహరించి, మంచి మార్గాలలో ప్రవర్తింపజేసేదే జ్ఞానం.

ఎప్పొరుళ్ యార్ యార్ వాయ్ క్కేట్పినుం అప్పొరుళ్
మెయ్‌ప్పొరుళ్ కాణ్బదు అఱివు. 423

ఏ విషయం గురించి అయినా ఎవరు ఏది చెప్పినప్పటికీ, దానిని అలాగే గుడ్డిగా నమ్మకుండా నిజతత్త్వం ఏదో పరిశోధించి తెలుసుకోవడమే జ్ఞానం.

ఎణ్ పొరుళ వాగచ్చెల చ్చొల్లి త్తాన్ పిఱర్ వాయ్
నుణ్ పొరుళ్ కాణ్బదు అఱివు. 424

చెప్పదలచుకొన్న విషయాలను సులభమైన పద్ధతిలో, వినేవాళ్ల హృదయంలో పదిలమయ్యే విధంగా చెప్పాలి. ఇతరులు చెప్పే సూక్ష్మ విషయాలను కూడ పరిశోధించి తెలుసుకోవాలి. ఇదే జ్ఞానం.

ఉలగం తళీ ఇయదొట్పం; మలర్‌దలుం
కూమ్బలుం ఇల్లదఱివు. 425

సజ్జనులతో మైత్రీభావాన్ని పెంపొందించుకొని సుఖదుఃఖాలు రెండింటిలోనూ సమస్థితిలో ప్రవర్తించడమే జ్ఞానం.

ఎవ్వ దుఱైవదు ఉలగం, ఉలగత్తోడు
అవ్వ దుఱైవదు అఱివు. 426

ఉన్నతులైన వారి మార్గంలో ప్రపంచం ఏవిధంగా నడుస్తూ ఉందో దానికి తగినట్లుగా నడుచుకోవడమే జ్ఞానం.

అఱివుడైయార్ ఆవదు అఱివార్, అఱివిలార్
అద్దు అఱి కల్లాదవర్. 427

ఒక క్రియకు ప్రతిక్రియ ఎలా ఉంటుందో జ్ఞానం కలిగినవారు మాత్రమే ఆలోచించగలరు. జ్ఞానవిహీనులు ఆలోచించరు.

అంజువదు అంజామై పేదైమై; అంజువదు
అంజల్ అఱివార్ తొళిల్. 428

జ్ఞానం లేనివాడు భయపడవలసిన వాటికి భయపడడు. జ్ఞానులు మాత్రమే భయపడవలసిన వాటికి భయపడతారు.

ఎదిరదా క్కాక్కుం అఱివి నార్కు ఇల్లై
అదిర వరువదోర్ నోయ్. 429

ఏదైనా రావడానికి ముందే తెలుసుకొని దాని నుండి రక్షించుకునే సామర్థ్యం కలిగిన వారికి భయభ్రాంతులు కలిగించే కష్టాలు రావు.

అఱివుడైయార్ ఎల్లాం ఉడైయార్; అఱివిలార్
ఎన్నుడైయ రేనుం ఇలర్. 430

జ్ఞాన హీనులకు ఏది ఉన్నప్పటికీ గౌరవం లేదు. జ్ఞానంగలవారికి ఏదీ లేకపోయినప్పటికీ లోపం లేదు.

44. కుఱ్ఱం కడిదల్
దోష నివారణ

సెరుక్కుం సినముం సిఱుమైయుం ఇల్లార్
పెరుక్కం పెరుమిద నీర్తు. 431

అహంకారం, కోపం, నీచప్రవర్తన, ఇవి లేనివారి నాయకత్వం గౌరవింపబడుతుంది.

ఇవఱలుం మాణ్బు ఇఱన్ద మానముం మాణా
ఉవగైయుం ఏతం ఇఱైక్కు. 432

మనసులో పేరాశ, ఆత్మాభిమానంలో న్యూనత, కళంకం తెచ్చే పనులు చేయడంలో సంతోషం – ఇవి నాయకునికుండవలసిన అర్హతకే ముప్పుతీసుకువస్తాయి.

తినైత్తుణై యాం కుఱ్ఱం వరినుం పనైత్తుణై యా
క్కొళ్వర్ పళి నాణువార్. 433

అపనిందలకు భయపడేవాళ్లు నువ్వుగింజంత దోషాన్ని కూడ తాటికాయంత పెద్దదిగా భావించి, ఎలాంటి తప్పులూ చేయక తమను తాము రక్షించుకుంటారు.

కుఱ్ఱమే కాక్క పొరుళాగ; క్కుఱ్ఱమే
అఱ్ఱం తరుం ఉం పగై. 434

తప్పుచేయడం అనేది సర్వనాశనానికి కారణమయ్యే పగగా మారుతుండడం వల్ల తప్పులు చేయకుండా ఉండడం అనేది ఒక లక్ష్యంగా కలిగి ఉండాలి.

వరుమున్నర్ క్కావాదాన్ వాళ్క్కై ఎరిమున్నర్
వైత్తూఱు పోల క్కెడుం. 435

ప్రారంభంలోనే జాగ్రత్తగా ఉండి తప్పుడుపనులు చేయకుండా జాగ్రత్త వహించని వ్యక్తి జీవితం నిప్పు సమీపంలో ఉన్న ఎండుగడ్డిలాగ కాలి బూడిద అవుతుంది.

తన్ కుట్రం నీక్కి ప్పిఱర్ కుట్రం కాణ్బిణ్ పిన్
ఎన్ కుట్ర మాగుం ఇఱైక్కు? 436

మొదట తనలో ఉన్న దోషాలను తొలగించుకొని, దాని తరువాత ఇతరుల దోషాలను ఎత్తి చూపే నాయకుడికి ఏ కొరతా రాదు.

సెయ్‌ఱ్ పాల సెయ్యాదు ఇవఱియాన్ సెల్వం
ఉయఱ్ పాలదు అన్ఱి క్కెడుం. 437

సత్కార్యాలకు వినియోగించకుండా పిసినారి చేర్చిపెట్టిన సంపద ఎలాంటి ప్రయోజనమూ లేక నశించిపోతుంది.

పఱ్ఱుళ్లం ఎన్నుం ఇవఱన్మై ఎఱ్ఱుళ్లుం
ఎణ్ణప్పడు వదొన్ఱు అన్ఱు. 438

అన్ని దోషాలకన్న పెద్ద దోషంగా పరిగణింపబడేది ఏదంటే సంపదను కూడబెట్టడంలో అధిక శ్రద్ధ వహించి ఎవరికీ ఏదీ ఇవ్వకుండా జీవనం సాగించడమే.

వియవఱ్క ఎంజాన్ఱుం తన్నై; నయవఱ్క
నన్ఱి పయవా వినై. 439

ఎలాంటి పరిస్థితుల్లోనూ తనను తాను గొప్పవాడిగా భావించుకొని దురభిమానంతో చెడ్డపనులు ఏవీ చేయకూడదు.

కాదల కాదల్ అఱియామై ఉయ్క్కిఱ్పిన్
ఏదిల ఏదిలార్ నూల్. 440

శత్రువులు పసిగట్టలేని విధంగా తాము అనుకొన్న పనులు సాధించగలవారి దగ్గర ఆ శత్రువులు చేసే కుట్రలు ఫలించకుండా పోతాయి.

45. పెరియార్రై తుణైక్కోడల్
పెద్దలతో మైత్రి

అఱన్ అఱిన్దు మూత్త అఱివుడైయార్ కేణ్మై
తిఱన్ అఱిన్దు తేర్న్దు కొళల్. 441

ధర్మజ్ఞులైన పెద్దల స్నేహం సంపాదించుకునే పద్ధతులను తెలుసుకొని వాళ్లను ఎంపిక చేసుకోవాలి.

ఉట్రనోయ్ నీక్కి ఉఱా అమై మున్ కాక్కుం
పెట్రియార్ ప్పేణి క్కొళల్. 442

వచ్చిన కష్టాలను నివృత్తి చేసి, ఇక మీద కష్టాలు ఏవీ రాకుండా కాపాడ గలిగిన పెద్దలను తోడుగా కలిగి ఉండాలి.

అరియవట్రుళ్ ఎల్లాం అరిదే పెరియార్రై
ప్పేణి త్తమరా క్కొళల్. 443

పెద్దలను గౌరవంతో ప్రస్తుతించి వాళ్లతో స్నేహ బంధాన్ని ఏర్పరచుకోవడం అన్ని భాగ్యాలకన్నా పెద్ద భాగ్యమవుతుంది.

తమ్మిన్ పెరియార్ తమరా ఒళ్గుగుదల్
వన్మైయుళ్ ఎల్లాం తలై. 444

జ్ఞాన సంపన్నులూ, కార్యదీక్షాపరులూ, తమకంటె ఉన్నతమైన వారూ అయిన పెద్దలతో మైత్రిని పెంపొందించుకొని వారి మార్గంలో నడవడం బలాలన్నింటికంటె బలమైంది.

సూళ్వార్ కణ్ణాగ ఒళ్గుగలాన్ మన్నవన్
సూళ్వార్రై చ్చూళ్న్దు కొళల్. 445

కన్నుగా ఉండి దేనినైనా తెలుసుకొని చెప్పగల జ్ఞానులైన పెద్దలతో మైత్రి కలిగి ఉండడమే పరిపాలనలో ఉన్నవారికి మేలు కలిగిస్తుంది.

తక్కార్ ఇనత్తనాయ్ త్తాన్ ఒళుగ వల్లానై
చ్చెట్రార్ సెయక్కిడన్దదు ఇల్. 446

జ్ఞానం, కార్యదీక్ష కలిగిన ఒక వ్యక్తి తన చుట్టూ అలాంటి గుణగణాలున్న వ్యక్తులనే మైత్రిగా కలిగి ఉంటే శత్రువులు అతనికి ఎలాంటి అపకారము చేయలేరు.

ఇడిక్కుం తుణైయార్ఐ ఆళ్వారై యారే
కెడుక్కుం తగైమై యవర్ 447

నీవు గుడ్డి అయినా సరే మంచి మార్గాన్ని చూపించేవారి మైత్రిని సంపాదించుకొని నడిచేవారికి హానికలిగించే ధైర్యం ఎవరికుంది?

ఇడిప్పారై ఇల్లాద ఏమరా మన్నన్.
కెడుప్పార్ ఇలానుం కెడుం. 448

దోషాలను ఎత్తి చూపేవారు లేని రాజ్యం తనంతట తానే నశించి పోతుంది.

ముదల్ ఇలార్క్కు ఊదియం ఇల్లై మదలైయాం
సార్బు ఇలార్క్కు ఇల్లై నిలై. 449

భవనాన్ని మోసే స్థంభం వలె తమకు సహాయంగా ఎవరూ లేని పరిస్థితి పెట్టుబడిలేని వ్యాపారంలో ఆదాయంలేని పరిస్థితితో సమానం.

వల్లార్ వగై కొళలిన్ వత్తడుత్త తీమైత్తే
నల్లార్ తొడర్ కై విడల్. 450

మంచివాళ్ల స్నేహం వదులుకోవడం అనేది పెక్కు మంది విరోధులతో శత్రుత్వం పెంచుకునే దానికన్నా అధికమైన కీడు కలిగిస్తుంది.

46. సిఱ్ఱినమ్ సేరామై
దుష్టులకు దూరం

సిఱ్ఱినం అంజుం పెరుమై; సిఱుమైదాన్
చుఱ్ఱమా చ్చూళ్న్దు విడుం. 451

గొప్పవారు అల్పుల సమూహంలో కలవరు. అయితే పిల్లలు తమతోటి పిల్లలతో కలిసి పోయినట్లు అల్పులు తమ సమూహంలో కలిసిపోతారు.

నిలత్తు ఇయల్బాల్ నీర్ తిరిన్దు అఱ్ఱాగుం; మాన్దర్కు
ఇనత్తు ఇయల్బదు ఆగుం అఱివు. 452

నేలల స్వభావానికి తగినట్లు నీళ్లు మార్పుచెంది ఆ యా నేలల స్వభావాన్ని పొందుతాయి. అంటే ఆ యా నేలల రంగుకు తగినట్లుగా మారిపోతుంది. అదేవిధంగా ప్రజల బుద్ధి జ్ఞానాలు తాము చేరి ఉన్న సమాజ గతిని అనుసరించి ఉంటుంది.

మన త్తాన్ ఆం మాన్దర్కు ఉణర్చి; ఇన త్తానాం
ఇన్నాన్ ఎనప్పడుం సొల్. 453

ఒక వ్యక్తి భావావేశాలు అతని మనసును బట్టి రూపొందుతుంది. అదేవిధంగా ఒక వ్యక్తి ఇలాంటి వాడు అని అతను నివసిస్తున్న సమాజాన్ని బట్టి అంచనా వేయవచ్చు.

మనత్తు ఉళదు పోల క్కాట్టి ఒరువఱ్కు
ఇనత్తు ఉళ దాగుం అఱివు. 454

ఒక వ్యక్తి తెలివితేటలు ఆ వ్యక్తి మానసిక స్వభావం అని పైకి తోచినప్పటికీ, అది ఆ వ్యక్తి నివసిస్తున్న సమాజ సంబంధం కారణంగా ఏర్పడినట్లు భావించవచ్చు.

మనమ్ తూయ్మై సెయ్వినై తూయ్మై ఇరణ్డుం
ఇనమ్ తూయ్మై తూవా వరుం. 455

వ్యక్తి సమూహంతో ఏర్పరచుకొన్న సంబంధం పవిత్రంగా ఉంటే అతని మనసు, కార్యాచరణ రెండూ పవిత్రంగానే ఉంటాయి.

మనమ్ తూయార్కు ఎచ్చం నన్ఱాగుం; ఇనమ్ తూయార్కు
ఇల్లై నన్టు ఆగావినై. 456
హృదయం నిర్మలంగా ఉన్నందువల్ల కీర్తి ప్రతిష్ఠలు చేకూరుతాయి. తాను చేరి ఉన్న నిష్కళంకమైన సమాజం కారణంగా మంచిపనులే జరుగుతాయి.

మన నలం మన్నుయిర్కు ఆక్కం; ఇననలం
ఎల్లా ప్పుగళుం తరుం. 457
మనసు నిర్మలంగా ఉంటే ప్రాణం ఉత్సాహంగా ఉంటుంది. సమాజం క్షేమంగా ఉంటే కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

మన నలం నన్గు ఉడైయరాయినుం శాన్ఱోర్కు
ఇన నలం ఏమాప్పు ఉడైత్తు. 458
హృదయ దారుఢ్యం కలిగిన పెద్దలుగా ఉన్నప్పటికీ వారు చేరి ఉన్న సమాజంలోని వ్యక్తులను అనుసరించే శక్తి సామర్థ్యాలు చేకూరుతాయి.

మన నలత్తిన్ ఆగుం మఱుమై మఱ్ఱు; అఃదుం
ఇన నలత్తిన్ ఏమా ప్పుడైత్తు. 459
హృదయ దారుఢ్యం కలిగిన పెద్దలుగా ఉన్నప్పటికీ వారు చేరి ఉన్న సమాజం యొక్క ధైర్య స్థైర్యాలు అతనికి బలమైన తోడుగా ఉంటాయి.

నల్లినత్తిన్ ఊంగుం తుణై ఇల్లై; తీ ఇనత్తిన్
అల్లల్ పడుప్పదూ ఉం ఇల్. 460
సజ్జన సాంగత్యం కన్న తోడుగా ఉండేదీ, దుర్జన సాంగత్యం కన్న కీడు కలిగించేదీ ఏదీ లేదు.

47. తెరిందు సెయల్‌వగై
తెలుసుకొని చేయడం

అళివదూం ఆవదూం ఆగి వళి పయక్కుం
ఊదియముం సూళ్‌న్దు సెయల్. 461

ఏ మేరకు మంచి జరుగుతుంది, లేక కీడు జరుగుతుంది అనేది తెలుసుకొని అంచనా వేసుకొన్న తరువాతనే పనిలో ప్రవేశించాలి.

తెరిన్ద ఇనత్తొడు తేర్‌న్దు ఎణ్ణి చ్చెయ్‌వార్కు
అరుం పొరుళ్ యాదొన్టుం ఇల్. 462

తెలివితేటలు కలిగినవారూ, సమర్థులూ అయిన మిత్రులతో చేరి, చేయవలసిన పనిని చక్కగా పరిశోధించి, తాను కూడ దాని గురించి కూలంకషంగా ఆలోచించి చేస్తే చేయలేనిది ఏదీ లేదు.

ఆక్కం కరుది ముదల్ ఇళక్కుం సెయ్‌వినై
ఊక్కార్ అటివుడైయార్. 463

ఆదాయం అధికంగా లభిస్తుందనే పేరాశతో పెట్టిన పెట్టుబడి కూడ పోగొట్టుకునే పని బుద్ధిమంతులు చేయరు.

తెళివు ఇలదనై త్తొడంగార్ ఇళివు ఎన్నుం
ఏతప్పాడు అంజుబవర్. 464

తమ గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలుగుతుందని భయపడే వాళ్లు జరగబోయే, పరిణామాలను అంచనావేసి, కళంకం కలిగించే పనులకు పూనుకోరు.

వగైయఱ చ్చూళాదు ఎళుదల్ వగైవరై
ప్పాత్తి ప్పడుప్పదోర్ ఆఱు. 465

పూర్వాపరాలు చూడకుండా, ముందు జాగ్రత్తలను పర్యాలోచించకుండా శత్రువులపై దాడికి ప్రయత్నించడం ఆ శత్రువుల బలాన్ని పెంచే మార్గమవుతుంది.

సెయ్తక్క అల్ల సెయక్కెడుం; సెయ్తక్క
సెయ్యామై యానుం కెడుం. 466
చేయకూడనిది చేసినా హానికలుగుతుంది. చేయవలసింది చేయకుండా ఉన్నప్పటికీ హాని కలుగుతుంది.

ఎణ్ణిత్తుణిగ కరుమం; తుణిన్ద పిన్
ఎణ్ణువం ఎన్బదు ఇళుక్కు. 467
చక్కగా ఆలోచించిన తరువాతనే కార్యాచరణలోకి దిగాలి. దిగిన తరువాత ఆలోచిద్దాములే అని అనుకోవడం తప్పు.

ఆట్రిన్ వరున్దా వరుత్తం పలర్ నిన్రు
పోట్రినుం పొత్తు ప్పడుం. 468
ఎంతమంది సహాయంగా ఉన్నప్పటికీ పద్ధతి ప్రకారం చేయనిపని అర్థాంతరంగా ముగుస్తుంది.

నన్రు ఆట్ర లుళ్లుం తవఱుఉణ్డు అవరవర్
పణ్బఱిన్దు ఆట్రాక్కడై. 469
ఒక వ్యక్తి గుణగణాలను తెలుసుకొని సహాయం చేయాలి. లేకపోతే అదే మనకు హానిగా తిప్పికొడుతుంది.

ఎళ్లాద ఎణ్ణి చ్చెయల్ వేణ్డుం, తమ్మొడు
కొళ్లాద కొళ్లాదు ఉలగు. 470
తాము ఉన్న పరిస్థితులకు విరుద్ధములైన పనులను గొప్పవారు ప్రశంసించరు. అందువలన వాళ్లు ఇతరులు నిందించే పనులు చేయరు.

48. వలియఱిదల్

స్వశక్తి

వినైవలియుం తన్ వలియుం మా(ట్రాన్ వలియుం
తుణైవలియుం తూక్కిచ్చెయల్. 471

ఒక పని ప్రారంభించడానికి ముందు ఆ పనికి కావలసిన శక్తి, తన శక్తి సామర్థ్యాలు, విరోధుల బలం, ఇరువురికీ సహాయంగా ఉండేవాళ్ల బలోత్సాహాలు – మొదలైన వాటిని బేరీజు వేసుకొన్న తరువాతనే ఆపని ప్రారంభించాలి.

ఒల్వదఱివదు అఱిన్దదన్ కణ్ తంగి
సెల్వార్కు చ్చెల్లాదదు ఇల్. 472

ఒక పనిలో నిమగ్నం కావడానికి ముందు ఆ పనికి సంబంధించిన అన్ని అంశాలను ఆమూలాగ్రం పరిశోధించి తెలుసుకొన్న తరువాత ప్రయత్నం ప్రారంభిస్తే సాధ్యంకానిది ఏదీ లేదు.

ఉడైత్తం వలిఅఱియార్ ఊక్కత్తిన్ ఊక్కి
ఇడైక్కణ్ మురిన్దార్ పలర్. 473

తన శక్తి సామర్థ్యాల పరిమితి ఎంతో తెలుసుకోకుండా అత్యుత్సాహానికి లోనై పని ప్రారంభించి అర్థాంతరంగా వదలిపెట్టిన వాళ్లు చాలామంది ఉన్నారు.

అమైన్దాంగు ఒళ్గుగాన్ అళవు అఱియాన్ తన్నై
వియన్దాన్ విరైన్దు కెడుం. 474

ఇతరులకు గౌరవ మర్యాదలు ఇవ్వకుండా, తమ శక్తి సామర్థ్యాలు ఏమిటో తెలుసుకోకుండా, తమకు తామే గొప్పవాళ్లమని చెప్పుకొంటున్న వాళ్లు త్వరలోనే చెడిపోతారు.

పీలిపెయ్ సాకాడుం అచ్చు ఇఱుం అప్పణ్డం
సాల మిగుత్తు ప్పెయిన్. 475

తేలిక అయిన నెమలి రెక్కలే అయినప్పటికీ వాటిని బండిలో అధికంగా ఎక్కిస్తే బండి ఇరుసు విరిగిపోయేంత స్థాయికి దానికి బలం చేకూరుతుంది.

నుని క్కొంబర్ ఏఱినార్ అద్దు ఇఱన్దు ఊక్కిన్
ఉయిర్క్కు ఇఱుది యాగివిడుం. 476

తన గురించి తాను గొప్పగా భావించుకుంటూ హద్దులు మీరి ప్రవర్తిస్తున్న వాడు చిటారుకొమ్మపైకి ఎక్కిన తరువాత మళ్లీ పైకి ఎక్కాలని ప్రయత్నించేవాడు ఏవిధంగా పతనమైపోతాడో ఆవిధంగా పతనమైపోతాడు.

ఆఱ్ఱిన్ అళవఱిన్దు ఈగ; అదు పొరుళ్
పోఱ్ఱి వళంగుం నెఱి. 477

తన రాబడి ఎంతో తెలుసుకొని, దానిని చక్కగా లెక్కబెట్టి, పరిమితి తెలుసుకొని ఇచ్చినపుడే ఆస్థిపాస్తులను రక్షించుకొని హాయిగా జీవనం సాగించగలరు.

ఆగు ఆఱు అళవు ఇట్టిదు ఆయినుం కేడు ఇల్లై
పోగు ఆఱు అగలా క్కడై. 478

ఆదాయానికి మించి అధికంగా ఖర్చు చేయకుండా జాగ్రత్త వహించినట్లయితే, ఆదాయం తక్కువే అయినప్పటికీ దానివలన హాని కలగదు.

అళవఱిన్దు వాళాదాన్ వాళ్క్కై ఉళపోల
ఇల్లాగి తోన్ఱా క్కెడుం. 479

ఉన్నది ఎంత? సంపాదిస్తున్నది ఎంత? ఇక మీద సంపాదించబోయేది ఎంత? మొదలైన వాటి పరిమితి తెలుసుకొని కార్యాచరణ రూపొందించుకోకపోతే పైకి అంతా సుభిక్షంగా కనిపించినప్పటికీ కనిపించకుండా మాయమైపోతుంది.

ఉళవరై తూక్కాద ఒప్పుర వాణ్మై
వళవరై వల్లై క్కెడుం. 480

తన దగ్గర ఎంత సంపద ఉందో తెలుసుకోకుండా పరిమితికి మించి ఇస్తూ ఉంటే అతని ఆస్తి కర్పూర హారతిలాగ కరిగిపోతుంది.

49. కాలమఱిదల్

కాలం విలువ

పగల్ వెల్లుం కూగైయై క్కాక్కై; ఇగల్ వెల్లుం
వేన్దర్కు వేణ్డుం పొళ్లుదు. 481

పగటివేళ గుడ్లగూబను సైతం కాకి జయిస్తుంది. కాబట్టి శత్రువును జయించడానికి తగిన సమయాన్ని ఎన్నిక చేసుకోవాలి.

పరువత్తోడు ఒట్ట ఒళుగల్ తిరువిన్నై
త్తీరామై ఆర్క్కుం కయిఱు. 482

కాలం విలువ తెలుసుకొని దానికి తగినట్లుగా పనిచేస్తే దాని ఫలితంగా చేసిన మంచి కార్యం గెలుపును జారిపోనివ్వకుండా గట్టిగా పట్టుకునే తాడు అవుతుంది.

అరువిన్నై ఎన్న ఉళవో కరువియాన్
కాలం అఱిన్దు సెయిన్. 483

కావలసిన సాధనాలను సమకూర్చుకొని, యుక్తమైన వయసులో కార్యాచరణ ప్రారంభించినట్లయితే సాధ్యంకానిది ఏదీ లేదు.

ఞాలం కరుదినుం కైకూడుం, కాలం
కరుది ఇడత్తాల్ సెయిన్. 484

తగిన సమయాన్ని, తగిన స్థలాన్ని చక్కగా పరిశోధించి తెలుసుకొని కార్యాచరణలో దిగితే ప్రపంచమే తన హస్తగతమవుతుంది.

కాలం కరుది ఇరుప్పర్, కలంగాదు
ఞాలం కరుదుబవర్. 485

మనసులో ఎలాంటి కలత లేకుండా తగిన సమయం కోసం ఎదురుచూస్తూ ఓపికతో ఉన్నవాళ్లు ఈలోకాన్నే జయించగలరు.

ఊక్కమ్‌డైయాన్ ఒడుక్కం పొరుదగర్
తాక్కఱ్కు ప్పేరుం తగైత్తు. 486

దుర్మార్గులను చూస్తూ కూడ శాంతంగా ఉండడం భయంవలన కాదు. అది పొటేలు తన శత్రువును తాకడానికి ముందు తన కాళ్లను వెనక్కి లాక్కున్నట్లు.

పొళ్లెన ఆంగే పుఱం వేరార్; కాలం పార్త్తు
ఉళ్ వేర్పర్ ఒళ్ళియవర్. 487

శత్రువులను నిర్జించాలనే తీవ్రమైన కోపం మనసులో ఉన్నప్పటికీ బయటకు దానిని చూపించకూడదు. తగిన సమయం తగిన కాలం – ఈ రెండింటి కోసం బుద్ధిమంతులు కాచుకొని ఉంటారు.

సెఱునరై క్కాణిన్ సుమక్క ఇఱువరై
కాణిన్ కిళక్కాం తలై. 488

శత్రువులకు అంత్యకాలం సమీపించి తామే తలకిందులుగా నాశనమయ్యేవరకు తమ పగను ఓర్మితో సహించి ఉండాలి.

ఎయ్‌దఱ్కరియదు ఇయైన్దక్కాల్ అన్నిలైయే
సెయ్‌ద ఱ్కరియ సెయల్. 489

సరియైన కాలం సమీపించినప్పుడు దానిని ఉపయోగించుకొని, చేయదగిన పని అప్పుడే పూర్తి చేయాలి.

కొక్కొక్క కూంబుం పరువత్తు; మట్రదన్
కుత్తొక్క సీర్త ఇడత్తు. 490

కాలం మనకు అనుకూలంగా మారేంత వరకు కొంగలాగ కాచుకొని ఉండాలి. సరియైన కాలం ఆసన్నం కాగానే కొంగ గురి తప్పకుండా పొడిచి నోట కరుచుకున్నట్లు పని ముగించాలి.

50. ఇడనఱిదల్
స్థాన బలం

తొడంగఱ్క ఎవ్విసైయుం ఎళ్లఱ్క ముట్రుం
ఇడం గండ పిన్ అల్లదు. 491

పని ఏమంత పెద్దది కాదని తేలిగ్గా తీసుకోకుండా సరియైన స్థలాన్ని ఎన్నిక చేసుకొని పనిలో దిగాలి.

మురణ్ సేర్న్ద మొయ్మ్బి నవర్క్కుం అరణ్ సేర్న్దు ఆం
ఆక్కం పలవుం తరుం 492

రాబోయే శత్రువులను ఎదుర్కొనే బలం ఉన్నప్పటికీ కోటలో ఉంటూ పోరాడే అవకాశం దొరికితే తప్పకుండా విజయం సిద్ధిస్తుంది.

ఆట్రారుం ఆట్రి అడువ ఇడన్ అఱిన్దు
పోట్రార్కణ్ పోట్రి చ్చెయిన్ 493

శత్రువులపై దాడి చేయడానికి తగిన స్థలాన్ని ఎంపిక చేసుకొని, తమను తాము రక్షించుకుంటూ విరోధులను ఎదుర్కొన్నట్లయితే బలం లేని వాళ్లు కూడ బలం పుంజుకొని విజయం సాధిస్తారు.

ఎణ్ణియార్ ఎణ్ణం ఇళప్పర్ ఇడన్ అఱిన్దు
తున్నియార్ తున్ని చ్చెయిన్. 494

తగిన స్థలాన్ని ఎంపిక చేసుకొని వరుసగా దాడిచేస్తే శత్రువులు గెలుపును కలలో కూడ చూడలేరు.

నెడుం బునలుళ్ వెల్లుం ముదలై; అడుం బునలిన్
నీంగిన్ అదనై ప్పిఱ. 495

మొసలికి నీళ్లలో ఉన్నంతవరకే బలం. అది నీళ్లను వదిలిపెట్టి బయటికి వస్తే ఒక సాధారణ ప్రాణి కూడ దాన్ని తరిమివేయ గలుగుతుంది.

కడల్ ఓడా కాల్వల్ నెడుస్దేర్; కడల్ ఓడుం
నావాయుం ఓడా నిలత్తు. 496

ఒక పని ప్రారంభించడానికి ముందు స్థలాన్ని ఎంపిక చేసే వ్యక్తికి 'రథం సముద్రంలో పరిగెత్తదు', 'ఓడ నేలమీద ప్రయాణం చేయదు' అనేది తెలిసిన వాడుగా ఉండాలి.

అంజామై అల్లాల్ తుణై వేణ్డా ఎంజామై
ఎణ్ణి ఇడత్తాల్ సెయిన్. 497

ఎలాంటి తప్పులు లేకుండా పద్ధతి ప్రకారం ఆలోచించి తగిన స్థలాన్ని ఎన్నుకొని పని ప్రారంభిస్తే నిర్భయత్వం తప్ప వేరే తోడు అవసరం లేదు.

సిఱుపడైయాన్ సెల్లిడం సేరిన్ ఉఱుపడై యాన్
ఊక్కం అళిన్దు విడుం. 498

సైనిక దళం చిన్నదిగా ఉన్నప్పటికీ యుక్తమైన ప్రదేశాలలో ఉండి పోరాడితే పెద్ద సైనిక దళాన్ని సైతం సులభంగా జయించ గలుగుతుంది.

సిఱైనలనుం సీరుం ఇలర్ ఎనినుం మాన్దర్
ఉఱై నిలత్తోడు ఒట్టల్ అరిదు. 499

శత్రువులకు దుర్భేద్యమైన కోట, బలమైన సైన్యం లేకపోయినప్పటికీ వాళ్ల ఆవాసమున్న ప్రదేశానికే దండెత్తి వెళ్లి ముట్టడించడం అంత తేలికైన పనికాదు.

కాల్ ఆళ్ కళరిన్ నరిఅడుం కణ్ అంజా
వేలాళ్ ముగత్త కళిఱు. 500

బల్లెములను ధరించిన వీరులను కూడ తుద ముట్టించే బలమైన ఏనుగు బురదలో చిక్కుకొన్నట్లయితే దానిని నక్కలు సైతం చంపివేస్తాయి.

51. తెరిందు తెళిదల్
ఎంపికలో విజ్ఞత

అఱం పొరుళ్ ఇన్బం ఉయిరచ్చం నాన్గిన్
తిఱం తెరిన్దు తేఱప్పడుం. 501
ఒక వ్యక్తిని పనిలో పెట్టుకోవడానికి ముందు ఆ వ్యక్తి ధర్మమార్గంలో స్థిరంగా ఉన్నవాడేనా? డబ్బు విషయంలో నిజాయితీగా ప్రవర్తిస్తున్నాడా? అందమైన వాటిని చూచి సమ్మోహితుడై పరవశం చెందుతాడా? ప్రాణాలకు భయపడని ధైర్యవంతుడేనా? – మొదలైన అంశాలను పరిశీలించి పనిలో పెట్టుకోవాలి.

కుడిప్పిఱన్దు కుట్రత్తిన్ నీంగి వడుప్పరియుం
నాణ్ ఉడైయాన్ కట్టే తెళివు. 502
దోషరహితమైన వాడుగా, అపకీర్తికి భయపడేవాడుగా ఉన్న వ్యక్తినే ఉన్నత వంశంలో జన్మించిన వాడుగా భావించాలి.

అరియగట్రు ఆశు అట్రార్ కణ్ణుం తెరియుం గాల్
ఇన్మై అరిదే వెళిఱు. 503
అపూర్వమైన గ్రంథాలను చదివినవాడుగా, నిర్దోషమైనవాడుగా, ఈలోకంలో ప్రస్తుతింప బడుతున్న వారిని లోతుగా పరిశీలించి చూసినపుడు అతని దగ్గర ఆజ్ఞానం లేదని కచ్చితంగా చెప్పడం సరికాదు.

గుణం నాడి కుట్రముం నాడి అవట్రుళ్
మిగై నాడి మిక్క కొళల్. 504
ఒక వ్యక్తి మంచి చెడ్డలను పరిశీలించి చూసి వాటిలో ఏవి అధికంగా ఉన్నాయో తెలుసుకొని ఆ తరువాత ఆ వ్యక్తిని గురించి ఒక స్పష్టమైన నిర్ణయానికి రావాలి.

పెరుమైక్కుం ఏనై చ్చిఱుమైక్కుం తమ్ తమ్
కరుమమే కట్టళైక్కల్. 505
ఒకరు చేసే పనులను ఒరగల్లుగా గ్రహించి వారు మంచివారా చెడ్డవారా అనేది అర్థం చేసుకోవాలి.

అఱ్ఱారై త్తేఱుదల్ ఓంబుగ; మఱ్ఱు అవర్
పఱ్ఱిలర్ నాణార్ పళి. 506

నీతిమార్గం తప్పినవాళ్లను పనికి ఎంపిక చేయకూడదు. వాళ్లు లోకం గురించి బాధపడక అపనిందకు జంకక ప్రవర్తిస్తారు.

కాదన్మై కన్దా అఱివు అఱియార్ త్తేఱుదల్
పేదైమై ఎల్లాం తరుం. 507

తెలివితేటలు లేని ఒక వ్యక్తిపై ఉన్న అభిమానం కారణంగా ఆ వ్యక్తిని ఎంపిక చేయడం అజ్ఞానం మాత్రమే కాదు. దానివల్ల ఎలాంటి ప్రయోజనమూ లేదు.

తేరాన్ పిఱనై త్తెళిన్దాన్ వళిముఱై
తీరా ఇడుంబై తరుం. 508

పూర్వాపరాలు చూడకుండా ఒక వ్యక్తిని సహాయకుడిగా ఎంపికచేసి నియమించుకున్నట్లయితే అతనివల్ల ఇక రాబోయే తరాలవారికి కూడ తీరని కష్టాలు సంప్రాప్తిస్తాయి.

తేఱఱ్క యార్రైయుం తేరాదు; తేర్న్దపిన్
తేఱుగ తేఱుం పొరుళ్. 509

క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత ఒకరి మీద నమ్మకాన్ని ఏర్పరచుకోవాలి. పరిశీలించకుండా ఎవరినీ నమ్మకూడదు.

తేరాన్ తెళివుం తెళిన్దాన్ కణ్ ఐయుఱవుం
తీరా ఇడుంబై తరుం. 510

ముందు వెనుకలు చూడకుండా ఒక వ్యక్తిని ఎంపిక చేసుకోవడమూ, ఎంపిక చేసి నియమించుకున్న తరువాత ఆ వ్యక్తిని సందేహించడమూ తీరని దుఃఖాన్ని కలిగిస్తుంది.

52. తెరిందు విన్నైయాడల్
కార్యనిర్దేశం

నన్మైయుం తీమ్మైయుం నాడి నలంపురిన్ద
తన్మైయాన్ ఆళప్పడుం. 511

మంచి ఏదో చెడు ఏదో పరీక్షించి తెలుసుకొని, మంచి పనుల్లో ఆసక్తిగల వారిని మాత్రమే ఎంపికచేసుకోవాలి. ఎందుకంటే వారు ఏ పని చేయడానికైనా అర్హులు.

వారి పెరుక్కి వళం పడుత్తు ఉఱ్ఱవై
ఆరాయ్‌వాన్ సెయ్‌గ విన్నై. 512

ఆదాయం రాగల మార్గాలను విస్తరింపజేసి, సంపదను వృద్ధిచేసి అవరోధాలను నివృత్తి చేయగల సామర్థ్యం కలిగినవాడే కార్యనిర్వాహక దక్షుడుగా పరిగణింపబడుతాడు.

అన్బు అఱివు తేఱ్ఱం అవావిన్మై ఇన్నాన్గుం
నన్గుడైయాన్ కట్టే తెళివు. 513

ప్రేమ, జ్ఞానం, కార్యదక్షత, పేరాశ లేమి, ఈ నాలుగు గుణాలు స్థిరంగా కలిగిన వ్యక్తినే ఎంపిక చేసుకోవాలి.

ఎన్నైవగైయాన్ తేఱియ క్కణ్ణుం విన్నై వగైయాన్
వేఱు ఆగుం మాన్దర్ పలర్. 514

ఎన్నో పద్ధతుల ద్వారా అన్వేషించి, ఎంపిక చేసుకున్నప్పటికీ కార్యనిర్వహణలో సామర్థ్యం చూపించలేని వాళ్లు ఎందరో ఉన్నారు.

అఱిన్దు ఆఱ్ఱి చ్చెయ్‌గిఱ్ పాఱ్కు అల్లాల్ విన్నైతాన్
సిఱన్దాన్ ఎన్ఱు ఏవఱ్ పాఱ్ఱాన్ఱు. 515

లోతుగా పరిశీలించి పనిపూర్తి చేయగల సామర్థ్యం ఉన్నవాళ్లను కాకుండా వేరొకరు సమర్థులని అనుకొని వారిని పనిలో పెట్టకూడదు.

సెయ్‌వానై నాడి వినైనాడి క్కాలత్తోడు
ఎయ్‌ద ఉణర్‌న్దు సెయల్. 516

పనిచేయగల సమర్థుని ఎంపికచేసి, చేయవలసిన పనిని చక్కగా పరిశీలించి, సమయాన్ని దృష్టిలో పెట్టుకొని కార్యాచరణలో ప్రవేశించాలి.

ఇదనై ఇదనాల్ ఇవన్ ముడిక్కుం ఎన్ఱు ఆయ్‌న్దు
అదనై అవన్ కణ్ విడల్. 517

ఒక పనిని ఒక వ్యక్తి ఎలాచేసి ముగిస్తాడు అనేది పరిశీలించి చూసిన తరువాత, ఆ పనిని ఆ వ్యక్తికి అప్పగించాలి.

వినైక్కు ఉరిమై నాడియ పిన్నై, అవనై
అదఱ్కు ఉరియనాగ చ్చెయల్. 518

ఒక వ్యక్తిని పనిలో పెట్టుకోవడానికి ముందు, ఆ పనిచేయగల సామర్థ్యం ఆ వ్యక్తికి ఉన్నదా లేదా అనేది తెలుసుకున్న తరువాతనే అతన్ని పనిలో పెట్టుకోవాలి.

వినైక్కణ్ వినైయుడైయాన్ కేణ్మై వేఱు ఆగ
నినైప్పానై నీంగుం తిరు. 519

అనుకొన్న పని పూర్తి చేయడంలో శ్రద్ధాసక్తులు గల వ్యక్తిని ఎవరైతే సందేహిస్తారో వాళ్లగౌరవ ప్రతిష్ఠలు త్వరలో నశించి పోతాయి.

నాళ్ దోఱుం నాడుగ మన్నన్ వినై సెయ్వాన్
కోడామై కోడాదు ఉలగు. 520

కష్టపడి పనిచేసేవాళ్ల మనసు కష్టపడకుండా ఉన్నంత వరకు లోకం సంపద్భరితంగానూ, సుఖసంతోషాలతోనూ ఉంటుంది. కాబట్టి శ్రమించేవారి పరిస్థితులను ప్రతిరోజూ పరిశీలించి ప్రభుత్వం సరియైన నిర్ణయాలు తీసుకోవాలి.

53. సుట్రం దళాల్
బంధుప్రీతి

పట్రట్ర కణ్ణుం పళైమై పారాట్టుదల్
సుట్రత్తార్ కణ్ణే యుళ. 521

ఒక వ్యక్తి పేదరికంతో బాధపడుతున్న సమయంలోనూ పాత బంధుత్వాన్ని గుర్తుకు తెచ్చుకొని ఆ వ్యక్తిని ఆదరించే సంస్కారవంతులే బంధువులు.

విరుప్పు అఱా చ్చుట్రం ఇయ్యైయిన్, అరుప్పు అఱా
ఆక్కం పలవుం తరుం. 522

ఏ పరిస్థితుల్లోనూ ప్రేమాభిమానాలు లోపించని బంధువు ఒక వ్యక్తికి లభించినట్లయితే అది అతనికి బలోత్సాహాలను కలిగించి అతన్ని ఉన్నతుని చేస్తుంది.

అళవళావు ఇల్లాదాన్ వాళ్క్కై కుళవళా
క్కోడు ఇన్రి నీర్ నిఱైన్దట్రు. 523

బంధువులతో, ఆత్మీయులతో ప్రేమాభిమానాలు ఉప్పొంగుతుండగా కలిసిమెలిసి ఆనందంగా కాలం గడపలేని వ్యక్తి జీవితం జల సమృద్ధితో కూడిన తటాకానికి గట్లు తెగిపోతే ఎలా పనికిరాదో అలా నిష్ప్రయోజన మవుతుంది.

సుట్రత్తాల్ సుట్రప్పడ ఒళ్గుగల్ సెల్వన్దాన్
పెట్రత్తాల్ పెట్ర పయన్. 524

బంధుజనాలు తన చుట్టూ ప్రేమాభిమానాలు వర్షిస్తుండగా ఒక వ్యక్తి గడుపుతున్న జీవితమే అతడు ఇన్ని రోజులూ కష్టపడి సంపాదించిన సంపదకు లభించిన ప్రయోజనం.

కొడుత్తలుం ఇన్సొలుం ఆట్రిన్ అడుక్కియ
సుట్రత్తాల్ సుట్ర ప్పడుం. 525

దానగుణము, ప్రేమాభిమానాలతో మాట్లాడే స్వభావము – కలిగిన వ్యక్తిని బంధువులందరూ పరివేష్టించి ఉంటారు.

పెరుం గొడైయాన్ పేణాన్ వెగుళి అవనిన్
మరుంగు ఉడైయార్ మానిలత్తు ఇల్. 526

లేదనకుండా ఇచ్చే దానగుణం కలిగినవాడూ, ఉప్పొంగి లేచే కోపావేశాలను అణచుకొన్నవాడూ అయిన ఒక వ్యక్తి ఉంటే బంధువులందరూ ఆ వ్యక్తిని అభిమానించి అతనినే ఆశ్రయించి ఉంటారు. అటువంటి వ్యక్తులు లోకంలో అరుదు.

కాక్కై కరవా కరైన్దు ఉణ్ణుం; ఆక్కముం
అన్న నీరార్కే ఉళ. 527

తనకు లభించిన దానిని మరిచిపోకుండా తనవారిని కూడా పిలిచి తినే కాకి స్వభావం గలవారికి మాత్రమే ఈ లోకంలో ఔన్నత్యం ఉంది.

పొదునోక్కాన్ వేన్దన్ వరిసైయా నోక్కిన్
అదునోక్కి వాళ్వార్ పలర్. 528

ప్రజలందరూ పైకి ఒకేలాగ కనిపించినప్పటికీ వాళ్ల వాళ్ల శక్తి సామర్థ్యాలకు తగినట్లుగా భిన్నంగా ఉంటారు. ఆవిధంగా సమర్థులైన వారిని ఉపయోగించుకుంటే ఆ ప్రభుత్వాన్ని అందరూ పెట్టని కోటగా భావిస్తారు.

తమరాగి త్తన్ తుఱన్దార్ సుఱ్ఱం అమరామై
క్కారణం ఇన్ఱి వరుం. 529

బంధువులుగా ఉండి ఏదో కారణం చెప్పి విడిపోయినవాళ్లు ఆ కారణం సముచితంగా లేదని గ్రహించి మళ్లీ చుట్టరికం కలుపుకోవడానికి వస్తారు.

ఉళైప్పిరిన్దు కారణత్తిన్ వన్దానై వేన్దన్
ఇళైత్తు ఇరున్దు ఎణ్ణిక్కొళల్. 530

ఏదో ఒక కారణం కల్పించి విడిపోయి మళ్లీ నాయకుని వెతుక్కుంటూ వచ్చినవారిని క్షుణ్ణంగా పరిశీలించి చేర్చుకోవాలి.

54. పొచ్చావామ్మై
విస్మృతి

ఇఱన్ద వెగుళియిన్ తీదే సిఱన్ద
ఉవగై మగిళ్చ్చియిన్ సోర్వు 531

మితిమించిన కోపం హానికరమ్మైంది. కాని అపరిమితమ్మైన సంతోషం కారణంగా ముఖ్యమైన బాధ్యతలను మరిచిపోవడం దానికంటె హానికరమ్మైంది.

పొచ్చాప్పు క్కొల్లుం పుగళై అఱివినై
నిచ్చ నిరప్పు కొన్ఱాంగు. 532

పట్టిపీడించే దారిద్ర్యం ఏవిధంగా వ్యక్తి జ్ఞానాన్ని నాశనం చేస్తుందో ఆవిధంగా విస్మృతి (మరపు) అనేది కీర్తి ప్రతిష్ఠలను నాశనం చేస్తుంది.

పొచ్చా ప్పార్క్కు ఇల్లై పుగళ్మ్మై; అదు ఉలగత్తు
ఎప్పా నూలోర్క్కుం తుణివు. 533

విస్మృతి ఉన్నవాళ్లకు మంచి పేరు ప్రతిష్ఠలు లేదు అనేది అన్నీ తెలిసిన పెద్దల నిశ్చితాభిప్రాయం.

అచ్చ ముడైయార్క్కు అరణిల్లై; ఆంగిల్లై
పొచ్చాప్పు ఉడైయార్క్కు నన్గు. 534

భయంతో గడగడ వణికేవాళ్లు సురక్షితమ్మైన కోటలో ఉన్నప్పటికీ ఎలాంటి ప్రయోజనమూ లేదు. అదేవిధంగా ఉన్నత స్థితిలో ఉన్నప్పటికీ విస్మృతి ఉన్నవాళ్లకు ఆ ఔన్నత్యం వలన ఎలాంటి ప్రయోజనమూ లేదు.

మున్నుఱ క్కావాదు ఇళుక్కియాన్ తన్ పిళై
పిన్ ఊఱు ఇరంగి విడుం. 535

ముందుగానే ఆలోచించి తమను తాము రక్షించుకోవడం మరిచిపోయినవారు, కష్టాలు వచ్చిన తరువాత తమ తప్పులను తెలుసుకొని దిగులు పడతారు.

ఇళుక్కామై యార్ మాట్టుం ఎన్టుం వళుక్కామై
వాయిన్ అదు వొప్పదు ఇల్. 536

ఒక వ్యక్తి దగ్గర 'విస్మృతి లేమి' అనే మంచి గుణం ఉన్నట్లయితే, దానికంటె అతనికి క్షేమాన్ని కలిగించేది వేరేదీ ఉండదు.

అరియ వెన్టు ఆగాద ఇల్లై పొచ్చావా
క్కరువియాల్ పోట్రి చ్చెయిన్. 537

విస్మృతి లేకుండా జాగరూకతతో కార్యాచరణలో దిగితే సాధ్యంకానిది ఏదీలేదు.

పుగళ్న్దవై పోట్రి చ్చెయల్ వేండుం సెయ్యాదు
ఇగళ్న్దార్కు ఎళుమ్మైయుం ఇల్. 538

కీర్తి ప్రతిష్ఠలు తీసుకురాగల బాధ్యతలను ప్రీతిపూర్వకంగా చేయాలి. విస్మృతి కారణంగా ఆ పనులను నిర్లక్ష్యం చేసినట్లయితే ఆ వ్యక్తులకు జీవితంలో ఔన్నత్యం లేదు.

ఇగళ్చ్చియిన్ కెట్టారై ఉళ్ళుగ తామ్ తమ్
మగిళ్చ్చియిన్ మైన్దురుం పోళ్దు. 539

ప్రేమాభిమానాలతో ఉప్పొంగిపోయి బాధ్యతలను విస్మరించిన వాళ్లు విస్మృతి కారణంగా తమకు ముందున్న వారు నశించిపోయారనే విషయం గుర్తుకు తెచ్చుకొని తమను తాము చక్కదిద్దుకోవాలి.

ఉళ్లియ ఎయ్దల్ ఎళిదుమన్ మట్రుమ్ తాన్
ఉళ్లియదు ఉళ్లప్పెఱిన్. 540

అనుకొన్న లక్ష్యాన్ని సాధించాలనే పూనికతో కృషిచేసి అందులో విజయం పొందాలనుకునే దృఢచిత్తులకు మాత్రమే ఆ లక్ష్యం అందుకోవడం తేలిక అవుతుంది.

55. సెంగోన్మై
మంచి ప్రభుత్వం

ఓర్న్దు కణ్ణోడాదు ఇఱై పురిన్దు యార్ మాట్టుం
తేర్న్దు సెయ్వఃదే ముఱై. 541
నేరం ఇదీ అని పరిశోధించి పక్షపాతం లేకుండా సమదృష్టితో ఇచ్చినదే నీతి.

వాన్ నోక్కి వాழుం ఉలగెల్లాం; మన్నవన్
కోల్ నోక్కి వాழుం కుడి. 542
లోకంలో ప్రాణులు జీవించడానికి వాన అవసరమైనట్లు ఒక దేశంలోని ప్రజలు సుఖంగా జీవనం సాగించడానికి మంచి ప్రభుత్వం అవసరమవుతుంది.

అన్దణర్ నూఱ్కుం అఱత్తిఱ్కుం ఆదియాయ్
నిన్ఱదు మన్నవన్ కోల్. 543
రాజు చేతిలో ఉన్న రాజ దండం మాత్రమే ధర్మశాస్త్ర గ్రంథాలకు, ధర్మానికి సంబంధించిన కార్యాలకు ఆధారభూతంగా ఉంటుంది.

కుడితழీ ఇక్కోల్ ఒచ్చుమ్ మానిల మన్నన్
అడితழీ ఇనిఱ్కుం ఉలగు. 544
దేశంలోని ప్రజలపై ప్రేమాదరాలను కురిపిస్తూ పరిపాలన సాగించే సద్గుణోపేతుడైన రాజు అడుగు జాడలను ఈ లోకం ప్రశంసిస్తుంది.

ఇయల్బుళి కోలోచ్చు మన్నవన్ నాట్ట
పెయలుం విళైయుళుం దొక్కు. 545
నీతి నియమాలు అతిక్రమించకుండా ఒకరాజు దేశాన్ని పరిపాలించినట్లైతే అది సకాలంలో పడిన వర్షం కారణంగా పండిన పంట అవుతుంది.

వేల్ అన్ఱు వెన్ఱి తరువదు; మన్నవన్
కోల్ అదూ ఉం కోడాదు ఎనిన్. 546

ఒక రాజుకు విజయాన్ని చేకూర్చేది విరోధులను నిర్మూలించే వేలాయుధం కాదు. దేశ ప్రజలకు సుఖజీవనాన్ని సమకూరుస్తున్న మొక్కవోని రాజదండం.

ఇఱైకాక్కుం వైయగ మెల్లాం; అవనై
ముఱై కాక్కుం ముట్టా చ్చెయిన్. 547

నీతి తప్పక ఒక రాజు రాజ్యపరిపాలన సాగిస్తే ఆ రాజును ఆ నీతే కాపాడుతుంది.

ఎణ్ పదత్తాన్ ఓరా ముఱై సెయ్యా మన్నవన్
తణ్ పదత్తాన్ తానే కెడుం. 548

న్యాయవిచారణ చేయకుండా తీర్పులు చెబుతూ, ఆడంబరంగా సాగే ప్రభుత్వం తనకు తానే కుప్పకూలి నశించిపోతుంది.

కుడిపుఱం కాత్తు ఓంబి క్కుట్రం కడిదల్
వడు అన్ను వేన్దన్ తొళిల్. 549

ప్రజలను సంరక్షించి వాళ్లకు తోడుగా ఉండడం, నేరం చేసిన వాళ్లు ఎవరైనప్పటికీ తనకు హానికలుగుతుందని భయపడకుండా దండించడం ప్రభుత్వధర్మం.

కొలైయిట్ కొడియారై వేన్దు ఒఱుత్తల్ పైంగూళ్
కళై కట్టదనోడు నేర్. 550

హత్య మొదలైన ఘోర నేరాలు చేసిన వారిని ప్రభుత్వం దండించడం ఎలాంటిదంటే పంట బాగా పండడానికి కలుపు మొక్కలను ఏరివేసినట్లు.

56. కొడుం గోణ్మై
దుష్ట ప్రభుత్వం

కొల్లై మేట్కొణ్డారిట్ కొడిదే అల్లై మేట్కొణ్డు
అల్లవై సెయ్దు ఒళ్ళుగుం వేన్దు. 551

న్యాయమార్గాన్ని అతిక్రమించి ప్రజలను హింసించే ప్రభుత్వం హత్యచేయడం వృత్తిగాగల వారికన్న క్రూరమైంది.

వేలొడు నిన్టాన్ ఇడు ఎన్రదు పోలుం
కోలొడు నిన్టాన్ ఇరవు. 552

రాజదండాన్ని ధరించినవాళ్లు తమ అధికారాలను దేశ ప్రజలపై చలాయించి, వాళ్ల సంపదలను హరించడం ఎలాంటి దంటే బల్లెములు ధరించిన దోపిడీ దొంగలు బాటసారులను కొల్లగొట్టడం లాంటిది.

నాళ్ దొఱుంనాడి ముఱై సెయ్యా మన్నవన్
నాళ్ దొఱుం నాడు కెడుం. 553

ప్రభుత్వ పరిపాలనలో జరిగే మంచి చెడ్డలను ప్రతిరోజూ పరిశీలించి దానికి తగినట్లుగా నడుచుకోని ప్రభుత్వం గల దేశం నశించిపోతుంది.

కూళ్ళుం కుడియుం ఒరుంగు ఇళక్కుం కోల్ కోడి
చ్చూళాదు సెయ్యుం అరసు. 554

దేశంలో నెలకొని ఉన్న పరిస్థితులను పరిశీలించకుండా క్రూరంగా నడుచుకునే ప్రభుత్వం తన ఆదాయాన్ని, ప్రజల ఆదరాభిమానాలను ఏకకాలంలో పోగొట్టుకుంటుంది.

అల్లఱ్పట్టు ఆట్రాదు అళుద కణ్ణీర్ అన్డ్రే
సెల్వత్తై త్తేయ్క్కుం పడై. 555

దుర్మార్గాలను సహించలేక ప్రజలు చిందే కన్నీరు ప్రభుత్వాన్ని నాశనం చేసే సైనిక దళం అవుతుంది.

మన్నర్కు మన్నుదల్ సెంగోన్మై; అఃదు ఇన్రేల్
మన్నావాం మన్నర్కు ఒళి. 556

న్యాయమార్గాన్ని అతిక్రమించని రాజదండమే ప్రభుత్వానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకువస్తుంది. లేకపోయినట్లయితే ఆ ప్రభుత్వం కీర్తి ప్రతిష్ఠలు అడుగంటిపోతుంది.

తుళియిన్మై జాలత్తిఱ్కు ఎట్రు అట్రే వేన్దన్
అళియిన్మై వాళ్లుం ఉయిర్కు. 557

వర్షాలు కురవకపోతే కష్టాలకు లోనయ్యే లోకంలాగ దయా దాక్షిణ్యాలు లేని ప్రభుత్వం కారణంగా ప్రజలు నానా కష్టాల పాలవుతారు.

ఇన్మైయిన్ ఇన్నాదు ఉడైమై ముఱైసెయ్యా
మన్నవన్ కోల్ కీళ్ ప్పడిన్. 558

పేదరికం లేకుండా జీవనం సాగించినప్పటికీ ఆ జీవితం క్రూరమైన ప్రభుత్వం కింద ఉన్నట్లయితే పేదరికంలో పడే కష్టాలకన్న అధిక కష్టాలను కలిగిస్తుంది.

ముఱైకోడి మన్నవన్ సెయ్యిన్ ఉఱైకోడి
ఒల్లాదు వానం పెయల్. 559

న్యాయమార్గం తప్పి పరిపాలన సాగించే ప్రభుత్వంలో ఆనకట్టలు పాడైపోయి ఉంటాయి. కాబట్టి వర్షపునీటిని నిలవచేసి సుభిక్షంగా ఉండడం సాధ్యంకాదు.

ఆవయన్ కున్ఱుం అఱుతొళిలోర్ నూల్ మఱప్పర్
కావలన్ కావాన్ ఎనిన్. 560

ఒకరాజు తన రాజ్యాన్ని కాపాడుకోవడం సాధ్యంకాకపోతే రాజ్యంలో సజావుగా జరిగేపనులు ఏవీ జరగవు. ప్రధానమైన వృత్తులు నశిస్తాయి.

57. వెరువంద సెయ్యామై
క్రూరంగా ప్రవర్తించడం

తక్కాంగు నాడి త్తలై చ్చెల్లా వణ్ణత్తాల్
ఒత్తాంగు ఒఱుప్పదు వేన్దు. 561

పక్షపాతం లేకుండా సమ దృష్టితో జరిగిన నేరాలను పరిశోధించి, వాస్తవాలు తెలుసుకొని మళ్లీ అలాంటి నేరాలు జరగని విధంగా ఆ నేరాలకు కఠినమైన శిక్ష విధించడం ప్రభుత్వం యొక్క బాధ్యత.

కడిదు ఓచ్చి మెల్ల ఎఱిగ నెడిదు ఆక్కం
నీంగామై వెణ్డు బవర్. 562

నేరాలు జరగకుండా ఉండడానికి నిందించేటప్పుడు కఠినంగా నిందించి దండించేటప్పుడు మెత్తదనం చూపించే ప్రభుత్వం అపజయం లేకుండా సాగుతుంది.

వెరువన్ద సెయ్దు ఒళ్ళుగుం వెంగోలన్ ఆయిన్
ఒరువన్దం ఒల్లై క్కెడుం. 563

దేశ ప్రజలు భయభ్రాంతులయ్యేవిధంగా క్రూరమైన పాలన సాగించే ప్రభుత్వం కచ్చితంగా త్వరలోనే నశిస్తుంది.

ఇఱైకడియన్ ఎన్ఱు ఉరైక్కుం ఇన్నాచ్చొల్ వేన్దన్
ఉఱైకడుగి ఒల్లై క్కెడుం. 564

పరుషంగా మాట్లాడే క్రూరమైన పరిపాలన ఇది అని ప్రజలచే నిందింపబడిన ప్రభుత్వం తన ఔన్నత్యాన్ని త్వరలోనే కోల్పోతుంది.

అరుం జెవ్వి ఇన్నా ముగత్తాన్ పెరుంజెల్వం
పేఎయ్ కణ్డన్నదు ఉడైత్తు. 565

ఎవరూ సులభంగా దర్శనం చేసుకోవడానికి వీలుకానివాడునూ, చిట్లించిన ముఖంతో ఉన్నవాడునూ అయిన ఒక వ్యక్తి దగ్గర పోగుపడిన సంపద ప్రజలను భయభ్రాంతులను గావించే దయ్యం ఆకారంగా భావింపబడుతుంది.

కడుం జొల్లన్ కణ్ణిలన్ ఆయిన్ నెడుం జెల్వం
నీడు ఇన్ఱి ఆంగే కెడుం. 566

కఠినోక్తులు మాట్లాడేవాడునూ దయాదాక్షిణ్యాలు లేని హృదయం గలవాడునూ అయిన వ్యక్తి సిరిసంపదలు త్వరలోనే నశించిపోతాయి.

కడు మొళియుం కైయిగన్ద దండముం వేన్దన్
అడు మురణ్ తేయ్క్కుం అరం. 567

కఠినంగా మాట్లాడడమూ, న్యాయానికి విరుద్ధమైన దండనలు విధించడమూ – ఇవి ప్రభుత్వం యొక్క బలాన్ని తగ్గించే ధర్మమనే పనిముట్టుగా రూపొందుతుంది.

ఇనత్తు ఆఱ్ఱి ఎణ్ణాద వేన్దన్ సినత్తు ఆఱ్ఱి
చ్చీఱ్ఱిన్ సిఱుగుం తిరు. 568

మంత్రులతో సంప్రతింపులు చేయకుండా కోపంతో మండిపడుతూ వక్రంగా ప్రవర్తించే ప్రభుత్వం తనకు తానుగా నశించిపోతుంది.

సెరువన్ద పోళ్ దిల్ సిఱైసెయ్యా వేన్దన్
వెరువన్దు వెయ్దు కెడుం. 569

ముందుగానే తగిన భద్రతా ఏర్పాట్లు చేసుకోకుండా ఉన్న రాజు, యుద్ధం వచ్చినట్లయితే దానికి భయపడి త్వరలోనే పతనమైపోతాడు.

కల్లార్ ప్పిణిక్కుం కడుంగోల్ అదువల్లదు
ఇల్లై నిలక్కు ప్పొఱై. 570

క్రూరంగా నడుచుకునే ప్రభుత్వం చదువురాని మూర్ఖులను తన పక్కబలంగా చేసుకుంటుంది. దీనికి మించిన భారం భూమికి వేరేదీ లేదు.

58. కణ్ణోట్టం
దయ

కణ్ణోట్టం ఎన్నుం కళిపెరుం గారికై
ఉణ్మైయాన్ ఉణ్డు ఇవ్వులగు. 571

ప్రేమ, దయ – ఈ రెంటినీ చూపులుగా కలిగిన అందమైన వారితో నిండి ఉండడం వల్లనే ఈ లోకం ప్రసిద్ధి చెందింది.

కణ్ణోట్టత్తు ఉళ్లదు ఉలగియల్; అద్దిలార్
ఉణ్మై నిలక్కు ప్పొఱై. 572

ప్రేమతో ఆదరించి కరుణామృతాన్ని వర్షించేవారు ఈ లోకంలో ఉన్నారు. దీనికి విరుద్ధంగా ప్రవర్తించేవారు భూమికి భారమైన వారు.

పణ్ ఎన్నాం పాడఱ్కు ఇయై పిన్రేల్; కణ్ ఎన్నాం
కణ్ణోట్టం ఇల్లాద కణ్? 573

పాటతో అన్వయించని సంగీతమూ, ప్రేమ దయ వర్షించని చూపులు గల కండ్లూ నిష్ప్రయోజనం

ఉళపోల్ ముగత్తు ఎవన్ సెయ్యుం అళవినాల్
కణ్ణోట్టం ఇల్లాద కణ్. 574

హృదయంలో గూడుకట్టుకొని ఉన్న ప్రేమాభిమానాలను, దయాదాక్షిణ్యాలను వర్షించలేని కళ్లు ముఖంలో ఉండడం వలన ఎలాంటి ప్రయోజనమూ లేదు.

కణ్ణిఱ్కు అణిగలం కణ్ణోట్టం; అఃదిన్రేల్
పుణ్ణెన్రు ఉణర ప్పడుం. 575

దయా దాక్షిణ్యాలు కలిగినవారి కళ్లే కళ్లు. దయా దాక్షిణ్యాలు లేని వారి కళ్లు, కళ్లుకావు; అవి పుళ్లు.

మణ్ణోడు ఇయ్యైన్ద మరత్తనైయర్ కణ్ణోడు
ఇయ్యైన్దు కణ్ణోడా దవర్. 576

ఒకరికి కళ్లు ఉన్నప్పటికీ ఆ కళ్లలో ఉండవలసిన దయా దాక్షిణ్యాలు లేకపోయి నట్లయితే ఆ వ్యక్తి ఎండిపోయిన చెట్టుతో సమానం.

కణ్ణోట్టం ఇల్లవర్ కణ్ణిలర్; కణ్ణుడైయార్
కణ్ణోట్టం ఇన్మైయుం ఇల్. 577

దయా దాక్షిణ్యాలతో కూడిన హృదయం కలిగిన వారివి మాత్రమే కళ్లు. దయా దాక్షిణ్యాలు లేనివారు కళ్లు లేనివారుగానే పరిగణింపబడుతారు.

కరుమం సిదైయామల్ కణ్ణోడ వల్లార్కు
ఉరిమై ఉడైత్తు ఇవ్వులగు. 578

తమ బాధ్యతలను నిర్వర్తించడంలోనూ, దయా దాక్షిణ్యాలు కురిపించడం లోనూ మొదటి పంక్తిలో ఉన్నవారికి ఈ లోకమే కైవశమవుతుంది.

ఒఱుత్తు ఆట్రుం పణ్బినార్ కణ్ణుం కణ్ణోడి
ప్పొఱుత్తు ఆట్రుం పణ్బే తలై. 579

సర్వనాశనం చేయాలనే స్వభావమున్న వాళ్ల దగ్గర కూడ సహనం చూపించడం సర్వోన్నతమైన గుణంగా పరిగణింపబడుతుంది.

పెయక్కణ్డుం నంజు ఉండు అమైవర్ నయత్తక్క
నాగరికం వేణ్డుబవర్. 580

సంస్కార భావాలతో కూడిన దయా హృదయులు తమతో కలసి మెలసి ఉన్నవాళ్లు విషం ఇచ్చినప్పటికీ సంతోషంగా స్వీకరిస్తారు.

59. ఒ(ట్రాడల్
గూఢచారులు

ఒ(ట్రుం ఉర్రై శాస్త్ర నూలుం ఇవై ఇరణ్డుం
తె(ట్రెన్గ మన్నవన్ కణ్. 581

చిత్తశుద్ధిగలవాడూ, సమర్థుడూ అయిన గూఢచారి, నీతులను ఉద్బోధించే ధర్మ గ్రంథం – ఇవి రెండూ ప్రభుత్వం యొక్క రెండు కళ్లుగా భావించాలి.

ఎల్లార్క్కుం ఎల్లాం నిగళ్బవై ఎంజా(న్డుం
వల్లఱిదల్ వేన్దన్ తొళిల్ 582

మిత్రులు, శత్రువులు, తటస్థులు – ఇలా అందరి దగ్గరా అన్ని కాలాల్లోనూ, జరుగుతున్న సంఘటనలను గూఢచారుల ద్వారా వెంట వెంటనే తెలుసుకోవడం ప్రభుత్వం యొక్క బాధ్యత.

ఒ(ట్రినాన్ ఒ(ట్రి ప్పొరుళ్ తెరియా మన్నవన్
కొ(ట్రం గొళ క్కిడన్దదు ఇల్. 583

గూఢచారులద్వారా దేశంలోని పరిస్థితులను తెలుసుకొని వాటి పరిణామాలను గురించి ఆలోచించి నడుచుకోని ప్రభుత్వం విజయవంతంగా ముందుకు సాగడానికి మార్గమేలేదు.

విన్రై సెయ్వార్, తం సు(ట్రం; వేణ్డాదార్ ఎన్ఱాంగు
అనైవరైయుం ఆరాయ్వదు ఒ(ట్రు. 584

ప్రభుత్వంలో గూఢచారిగా పనిచేసే ఒక వ్యక్తి తనకు కావలసిన వాళ్లు, కానివాళ్లు, బంధువులు అనే పక్షపాతం చూపించకుండా పనిచేయాలి. అప్పుడే అతను విశ్వసనీయుడైన గూఢచారి అని చెప్పబడుతాడు.

కడాఅ ఉరువొడు కణం అజాదుయాణ్డుం
ఉకా అమ్మై వల్లదే ఒ(ట్రు. 585

అనుమానం ఏదీ కలిగించని వేషధారణతో, అలా సందేహించి చూసినవాళ్లకు భయడకుండా ప్రవర్తిస్తూ, ఏమి జరిగినా మనసులో ఉన్న విషయాలను వెలుపలికి తెలియనివ్వక ఉన్నవాడే గూఢచారిగా పనిచేయడానికి వీలవుతుంది.

తుఱన్దార్ పడివత్తర్ ఆగి ఇఱన్దు ఆరాయ్న్దు
ఎన్సెయినుం సోర్వు ఇలదు ఒఱ్ఱు. 586

సంఘటనాస్థలంలో సంబంధం లేనివ్యక్తిగా మెలగి, దానిని ఆ మూలాగ్రం పరిశీలించి ఎన్నికష్టాలు వచ్చినప్పటికీ సహించి, తన్ను తాను బహిర్గతం కానివ్వక ఉన్నవాడే సమర్థుడైన గూఢచారి.

మఱైన్దవై కేట్క వఱ్ఱు ఆగి అఱిన్దవై
ఐయప్పాడు ఇల్లదే ఒఱ్ఱు. 587

ఇతరులు రహస్యంగా చేసే పనులను వాళ్ల ద్వారానే తెలుసుకొని వాటిలోని నిజాన్ని పరీక్షించి తెలుసుకోవడమే గూఢచారి సామర్థ్యం.

ఒఱ్ఱు ఒఱ్ఱి త్తన్ద పొరుళైయుం మఱ్ఱుమోర్
ఒఱ్ఱినాల్ ఒఱ్ఱి క్కొళల్. 588

ఒక గూఢచారి తన శక్తి సామర్థ్యాలచే తెలుసుకున్న విషయాలను, మరొక గూఢచారి ద్వారా తెలుసుకొని రమ్మని చెప్పి – ఈ రెండు విషయాలను పోల్చి చూసిన తరువాతనే అది నిజమా కాదా అనే అభిప్రాయానికి రావాలి.

ఒఱ్ఱు ఒఱ్ఱు ఉణరామై ఆళ్గ; ఉడన్ మూవర్
సొల్తొక్క తేఱ ప్పడుం. 589

ఒక గూఢచారి చెప్పిన విషయాలను ఒకరి కొకరు తెలుసుకోలేని విధంగా మరో ముగ్గురు గూఢచారులను నియమించి వాళ్లద్వారా ఆ గూఢచారి చెప్పిన విషయాలు సరిపోతుంటే అది వాస్తవమని గ్రహించాలి.

సిఱప్పు అఱియ ఒఱ్ఱిన్ కణ్ సెయ్యఱ్క; సెయ్యిన్
పుఱప్పడుత్తాన్ ఆగుం మఱై. 590

ఒక గూఢచారి పనితనాన్ని ఆశ్చర్యంతో ఇతరులు చూసే విధంగా ప్రశంసిస్తే రహస్యంగా ఉండవలసిన సమాచారాన్ని బహిర్గతం చేసినట్లు అవుతుంది.

60. ఊక్కం ఉడైమై
ఉత్సాహం

ఉడైయర్ ఎనప్పడువదు ఊక్కం; అద్దు ఇల్లార్
ఉడైయదు ఉడైయరో మఱ్ఱు. 591

ఉత్సాహం కలిగినవారే సంపన్నులుగా పరిగణింపబడుతారు. ఉత్సాహం లేని వాళ్లు ఎన్ని కలిగి ఉన్నప్పటికీ వాళ్లు సంపన్నులుగా పిలువబడరు.

ఉళ్లం ఉడైమై ఉడైమై; పొరుళ్ ఉడైమై
నిల్లాదు నీంగి విడుం. 592

ఉత్సాహం అనే వస్తువును తప్ప వేరే దేనినీ శాశ్వతమైన సంపద అని చెప్పడానికి వీలుకాదు.

ఆక్కం ఇళన్దేమ్ ఎన్ఱు అల్లావార్ ఊక్కం
ఒరు వన్తం కైత్తు ఉడై యార్. 593

ఉత్సాహం స్థిరంగా కలిగిన వ్యక్తులు సంపద కోల్పోతున్న సమయంలోనూ, ఉత్సాహం కోల్పోయి బాధపడరు.

ఆక్కం అదర్ వినాయ్ చ్చెల్లుం అశై విలా
ఊక్కమ్ ఉడైయా నుళై. 594

స్థిరమైన ఉత్సాహం కలిగిన వ్యక్తులను వెతుక్కుంటూ వెళ్లి వాళ్ల దగ్గర చేరుతుంది ఔన్నత్యం.

వెళ్లత్తు అనైయ మలర్ నీట్టం మాన్దర్ తం
ఉళ్లత్తు అనైయదు ఉయర్వు. 595

నీళ్లు ఎంత లోతు ఉందో అందులో పూసిన తామర తూడుకూడ అంతలోతు ఉంటుంది. అదేవిధంగా ఒక వ్యక్తి మనసులో ఉత్సాహం ఎంత ఉంటుందో అంత ఆ వ్యక్తి జీవితంలో ఔన్నత్యం ఉంటుంది.

ఉళ్లువదు ఎల్లాం ఉయర్వు ఉళ్లల్; మట్రు అదు
తళ్లినుం తళ్లామై నీర్తు. 596

మన భావాలన్నీ ఉన్నత స్థాయిలో ఉండాలి. మనం అనుకున్నవి నెరవేరలేదని చెప్పి మన మనసులోని ఉన్నత భావాలను వదులుకోకూడదు.

సిదైవు ఇడత్తు ఒల్కార్ ఉరవోర్ పుదైయంబిన్
పట్టు ప్పాడు ఊన్టుం కళిఱు. 597

దేహమంతటా బాణాలచే రంధ్రాలు వేయబడినప్పటికీ ఏనుగు సంచలించకుండా స్థిరంగా ఉంటుంది. అదేవిధంగా ఉత్సాహం మెండుగా కలిగినవారు వినాశనమే ఎదురైనప్పటికీ దానికోసం బాధపడరు.

ఉళ్లం ఇలాదవర్ ఎయ్దార్ ఉలగత్తు
వళ్లియం ఎన్నుం సెరుక్కు. 598

రెండు చేతులా దానం చేయలేని వ్యక్తులు తమను తాము గొప్పదాతలమని చెప్పుకోవడం ఎందుకు?

పరియదు కూంర్గోట్టదు ఆయినుం యానై
వెరూ ఉం పులితా క్కుఱిన్. 599

ఆకారం కన్న ఉత్సాహం బలీయమైంది అనడానికి కొవ్వెక్కిన శరీరం, వాడియైన దంతాలు కలిగిన ఏనుగు తనను తాకడానికి వచ్చి పులిని చూసి భయపడ్డమే.

ఉర మొరువఱ్కు ఉళ్ల వెఱుక్కై, అఃదిల్లార్
మర మక్కళాదలే వేఱు. 600

మనసులో స్థిరమైన ఉత్సాహం లేని వాళ్లు పైకి ఆకారంలో మనుషులుగా కనిపించినప్పటికీ చెట్లకూ వాళ్లకూ వ్యత్యాసం లేదు.

61. మడి ఇన్మై
సోమరితనం

కుడి యెన్నుం కున్ఱా విళక్కం మడి యెన్నుం
మాసు ఊర మాయ్న్దు కెడుం 601

తాను పుట్టిన కుటుంబ గౌరవం ఎంత దేదీప్యమానంగా విరాజిల్లుతున్నప్పటికీ సోమరితనం చోటు చేసుకుంటే అది కాంతి విహీనమై అంధకారంలో మునిగిపోతుంది.

మడియై మడియా ఒళ్ళుగల్ కుడియై
క్కుడియాగ వేణ్డుబవర్. 602

తన వంశం ప్రసిద్ధి చెందాలంటే సోమరితనాన్ని నశింపజేసి ఉత్సాహంతో పని ప్రారంభించాలి.

మడి మడి క్కొణ్డు ఒళ్ళుగుం పేదై పిఱన్ద
కుడి మడియుం తన్నినుం మున్దు. 603

తెలివితేటలుగాని, ఉత్సాహం గాని లేని సోమరి ఏ కుటుంబంలో జన్మించాడో ఆ కుటుంబం అతనికంటె ముందే నశించిపోతుంది.

కుడి మడిన్దు కుఱ్ఱం పెరుగుం మడి మడిన్దు
మాణ్డ ఉఱ్ఱుట్రి లవర్కు. 604

ఎవరైతే సోమరితనంతో కాలం గడుపుతుంటారో వాళ్ల జీవితంలో నేరాలుకూడ అధికమవుతూ ఉంటాయి. కుటుంబ పరువు ప్రతిష్ఠలు నాశనమవుతాయి.

నెడునీర్ మఱవి మడి తుయిల్ నాన్గుం
కెడు నీరార్ కామక్కలన్. 605

కాలయాపన, మతిమరుపు, సోమరితనం, మితిమించిన నిద్ర – ఈ నాలుగు గుణాలు చెడిపోదలచుకొన్న వ్యక్తి ప్రీతి పూర్వకంగా ఎక్కే పడవలు.

పడియుడై యార్ పట్రమైన్ద క్కణ్ణుం మడియుడై యార్
మాణ్బయన్ ఎయ్దల్ అరిదు. 606

అర్హులైన గొప్పవారి ప్రేమాభిమానాలకు పాత్రుడుగా ఉన్నప్పటికీ, సోమరితనం కలిగిన వాళ్లు గొప్పవాళ్లమనే ప్రశస్తి అందుకోవడం అసాధ్యం.

ఇడిపురిన్దు ఎళ్లుం చొల్ కేట్పర్ మడి పురిన్దు
మాణ్డ ఉఞ్జట్రిలవర్. 607

ప్రయత్నం చేయడంలో ఎలాంటి ఆసక్తిగాని, ఉత్సాహం గాని లేక సోమరిపోతులుగా జీవనం సాగించేవాళ్లు పరిహాసాలకు గురవుతారు.

మడిమై కుడిమై క్కణ్ తంగిట్రన్ నెన్నారుక్కు
అడిమై పుగుత్తి విడుం. 608

ఎంత పెద్ద కుటుంబంలో జన్మించిన వాళ్లైనప్పటికీ, వాళ్ల దగ్గర సోమరితనం గూడుకట్టుకొని ఉంటే, అదే వాళ్లను శత్రువులకు బానిసలుగా చేస్తుంది.

కుడియాణ్ మై యుళ్ వన్ద కుట్రం ఒరువన్
మడియాణ్ మై మాట్ర క్కెడుం. 609

తనలో చోటుచేసుకొని ఉన్న సోమరితనాన్ని ఒకరు తొలగించుకున్నట్లయితే అతని కుటుంబానికి, అతని పౌరుషానికి ప్రశస్తి తనకు తానుగా వచ్చి చేరుతుంది.

మడి యిలా మన్నవన్ ఎయ్దుం అడి యళన్దాన్
తా అయదు ఎల్లాం ఒరుంగు. 610

సోమరితనం లేని వాడు పొందే ప్రయోజనం ఎలాంటిదంటే ఒక రాజు అనాయాసంగా తాను అడుగుపెట్టిన ప్రాంతాన్నంతా తన రాజ్యంలోనికి వశపరచుకొన్నట్లు.

62. ఆళ్వినై ఉడైమై
పురుష ప్రయత్నం

అరుమై ఉడైత్తు ఎన్రు అసావామై వేణ్డుం
పెరుమై ముయట్చి తరుం. 611

'ఇది చేయడానికి మన వలన వీలవుతుందా?' అని మనసులో సందేహించకుండా 'మన వలన చేయడానికి వీలవుతుంది' అనే నమ్మకంతో ప్రయత్నం చేస్తే అదే పెద్ద శక్తిగా మారుతుంది.

వినైక్కణ్ వినై కెడల్ ఓమ్బల్; వినైక్కుఱై
తీర్న్దారిన్ తీర్న్దన్రు ఉలగు. 612

ఏ పనిలో నిమగ్నమై ఉన్నామో ఆ పని పూర్తిగా చేసి ముగించాలి. లేకపోతే బావి సగం తవ్వి నీళ్లు పడలేదని ఆ పనిని అర్థాంతరంగా వదలిపెట్టిన కథ అవుతుంది.

తాళాణ్ మై ఎన్నుం తగైమైక్కణ్ తంగిట్రే
వేళాణ్ మై ఎన్నుం సెరుక్కు. 613

పరులకు సహాయం చేయాలనే దయా స్వభావం, పట్టువదలకుండా కృషిచేసి ఒకపని సాధించాలనే ఉన్నతగుణం కలిగిన వాళ్లదగ్గర స్థిరంగా ఉంటుంది.

తాళాణ్ మై ఇల్లాదాన్ వేళాణ్మై పేడిగై
వాళ్ ఆణ్ మై పోల క్కెడుం. 614

శక్తి, ఉత్సాహాలు లేనివాడు సహాయకుడుగా ఉండడానికి, ఒక నపుంసకుడు కత్తిని ఝుళిపించడానికి భేదం లేదు.

ఇన్బం విళైయాన్ వినై విళైవాన్ తన్ కేళిర్
తున్బం తుడైత్తు ఊన్రుం తూణ్. 615

తన లాభం తాను చూసుకోకుండా మొదలుపెట్టిన పని పూర్తి చేయాలని అనుకునే వాళ్లు తనను ఆశ్రయించి ఉన్న బంధువుల, మిత్రుల, దేశప్రజల కష్టాలను పోగొట్టి వాళ్లకు తోడుగా ఉండి ఆదుకుంటారు.

ముయఱ్చి తిరువినై ఆక్కుం; ముయఱ్ఱిన్మై
ఇన్మై పుగుత్తివిడుం. 616

ప్రయత్నం లేకుండా ఏ పనీ జరగదు. ప్రయత్నమే ప్రయోజనకరములైన పనులన్నిటికీ మూల కారణం.

మడియుళాళ్ మాముగడి ఎన్బ; మడియిలాన్
తాళ్ ఉళాళ్ తామరై యినాళ్. 617

శ్రీదేవి, జ్యేష్ఠాదేవి అనేపేర్లు ప్రయత్నంలో ఉత్సాహం ఉన్నవాళ్లను, ప్రయత్నంలో ఉత్సాహం లేని సోమరిపోతులను పేర్కొనడానికి ప్రయోగించే పదాలు.

పొఱియిన్మై యార్క్కుం పళి అన్ఱు; అఱివు అఱిన్దు
ఆళ్ వినై ఇన్మై పళి. 618

విధి కారణంగా అపనింద ఏర్పడిందని చెప్పడం తప్పు. తెలుసుకొనవలసిన వాటిని తెలుసుకొని దాని ప్రకారం ప్రయత్నం చేయకుండా ఉండడమే పెద్ద అపనింద అవుతుంది.

దెయ్వత్తాన్ ఆగాదు ఎనినుం ముయఱ్చి తన్
మెయ్ వరుత్త క్కూలి తరుం. 619

'ఓ భగవంతుడా!' అని పిలవడం వలన జరగనిపని ఒకరు ప్రయత్నించి శ్రమిస్తున్నపుడు ఆ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది.

ఊళైయుం ఉప్పక్కం కాణ్బర్ ఉలైవు ఇన్ఱి
త్తాళాదు ఉఙ్ఞఱ్ఱు బవర్. 620

విధిని జయించడానికి అసాధ్యమని చెబుతారు. కాని సోమరితనం లేకుండా ప్రయత్నం చేసేవాళ్లు ఆ విధిని కూడ ఓడించగలరని చెబుతారు.

63. ఇడుక్కణ్ అళియామై
ఆపదలలో ధైర్యం

ఇడుక్కణ్ వరుంగాల్ నగుగ; అదనై
అడుత్తు ఊర్వదు అద్దు ఒప్పదు ఇల్. 621

కష్టాలను ఎదిరించగలిగేది, ఆ కష్టాలను చూసి భయపడకుండా సంతోషంతో ఉండే మనసు మాత్రమే.

వెళ్లత్తు అనైయ ఇడుంబై అఱివు ఉడైయాన్
ఉళ్లత్తిన్ ఉళ్ల క్కెడుం. 622

ప్రవాహం వెల్లువలాగ కష్టాలు ముంచెత్తినప్పటికీ వాటిని ఎలా అధిగమించేది అని తెలివితేటలు కలిగినవాళ్లు తలచినంత మాత్రంలోనే ఆ కష్టాలు తొలగిపోతాయి.

ఇడుంబైక్కు ఇడుంబై పడుప్పర్ ఇడుంబైక్కు
ఇడుంబై పడా అదవర్. 623

కష్టాలు కమ్ముకున్నప్పుడు కలత చెందని వాళ్లు ఆ కష్టాలనే కష్టాలపాలు చేసి వాటిని పారదోలుతారు.

మడుత్త వాయ్ ఎల్లాం పగడు అన్నాన్ ఉఱ్ఱ
ఇడుక్కణ్ ఇడర్ప్పాడు ఉడైత్తు. 624

అడ్డంకులతో కూడిన, రాళ్లతో గుంతలతో నిండిన మార్గంలో బరువైన బండిని లాక్కుంటూ వెళ్లే ఎద్దులాగ, ఎడతెగకుండా ప్రయత్నం చేస్తే కష్టాలు తొలగిపోతాయి. విజయం లభిస్తుంది.

అడుక్కి వరినుం అళివు ఇలాన్ ఉఱ్ఱ
ఇడుక్కణ్ ఇడుక్కణ్ పడుం. 625

కష్టాలను చూసి కలత చెందని వాళ్లను వదలకుండా వెన్నంటి వచ్చే కష్టాలు, కష్టాలపాలై నశించిపోతాయి.

అట్రేమ్ ఎన్ఱు అల్లల్ పడుబవో పెట్రేమ్ ఎన్ఱు
ఓంబుదల్ తేట్రాదవర్. 626

'ఇంతటి సిరి సంపదలు మనం కలిగి ఉన్నాము కదా' అని సంతోషించి దానిని కాపాడుకోవాలని అనుకోని వాళ్లు ఆ సంపదను కోల్పోయినప్పుడు మాత్రం బాధపడతారా?

ఇలక్కం ఉడంబు ఇడుంబైక్కు ఎన్ఱు కలక్కత్తై
క్కైయాఱా క్కొళ్ళాదాం మేల్. 627

కష్టాలనేవి ప్రాణానికీ, శరీరానికీ సహజమేనని భావించి పెద్దలు, కష్టాలు వచ్చినప్పుడు వాటిని కష్టాలుగానే భావించరు.

ఇన్బం విళైయాన్ ఇడుంబై ఇయల్బు ఎన్బాన్
తున్బం ఉఱుదల్ ఇలన్. 628

సుఖాలను అన్వేషిస్తూ అల్లాడకుండా, కష్టాలు వచ్చినప్పటికీ వాటిని ప్రకృతి సహజమని భావించిన వ్యక్తి ఆ కష్టాలను చూసి కలత చెందడు.

ఇన్బత్తుళ్ ఇన్బం విళైయాదాన్ తున్బత్తుళ్
తున్బం ఉఱుదల్ ఇలన్. 629

ఆనందం కలిగినప్పుడు పొంగిపోని వాళ్లు, కష్టాలు వచ్చినప్పుడు దానికోసం బాధపడరు. కష్టసుఖాలను రెంటినీ సమానంగా చూసేవాడు 'స్థిత ప్రజ్ఞుడు' అని చెప్పబడుతాడు.

ఇన్నామై ఇన్బం ఎనక్కొళిన్ ఆగుం తన్
ఒన్నార్ విళైయుం జిఱప్పు. 630

తమకు ఎదురైన కష్టాలను సుఖాలుగా భావించే మనోధైర్యం కలిగిన పెద్దలను చూసి, వాళ్ల విరోధులు సైతం ప్రశంసా వర్షాలు కురిపిస్తారు.

64. అమైచ్చు
మంత్రి

కరువియుం కాలముం సెయ్‌గైయుం సెయ్యుం
అరువినై యుం మాణ్డదు అమైచ్చు. 631

తగిన సాధనం, సరియైన సమయం, కార్యనిర్వహణా పద్ధతి, నిర్వహిస్తున్న కార్యం మొదలైన వాటిని ఆమూలాగ్రం పరిశీలించిన తరువాత కార్యాచరణకు పూను కొన్నవాడే మంత్రులలో శ్రేష్ఠుడు.

వన్ కణ్ కుడి కాత్తల్ కట్రటిదల్ ఆళ్ వినై యోడు
ఐన్దుడన్ మాణ్డదు అమైచ్చు. 632

ధైర్యసాహసాలు, దేశ ప్రజలను సంరక్షించే సామర్థ్యం, శాస్త్ర గ్రంథాల అధ్యయనం కారణంగా కలిగిన మేధాసంపత్తి, పట్టువదలని కార్యనిర్వహణా దీక్ష, ఈ అయిదు గుణాలు కలిగినవాడే మంత్రి.

పిరిత్తలుం పేణిక్కొళలుం పిరిన్దార్
ప్పొరుత్తలుం వల్లదు అమైచ్చు. 633

తమ విరోధులకు సహాయం చేస్తున్న వాళ్లను విడదీయడం, దేశానికి సహాయంగా ఉన్నవాళ్ల యోగ క్షేమాలను పరిరక్షించడం, విడిపోయిన వాళ్లు తమ తప్పులను తెలుసు కొన్నట్లయితే వాళ్లను తిరిగి చేర్చుకోవడం మొదలైన అంశాలలో మంత్రి కార్యనిర్వహణా సామర్థ్యం తెలియవస్తుంది.

తెరిదలుం తేర్న్దు సెయలుం ఒరు తలైయా
చ్చొల్లలుం వల్లదు అమైచ్చు. 634

చెయవలసిన పనిని ఎంపిక చేసుకోవడం, ఆపని పూర్తికావడానికి కావలసిన మార్గాలను అన్వేషించి వాటిని కార్యరూపంలో అమలు పరచడం, ఫలితాలు ఎలా ఉన్నప్పటికీ వాటిని నిర్భయంగా చెప్పే సాహసం కలిగి ఉండడం – ఇవి మంత్రికి ఉండవలసిన లక్షణాలు.

అఱన్ అఱిన్దు ఆన్ఱు అమైన్ద సొల్లాన్ ఎంజ్ఞాన్ఱుం
తిఱన్ అఱిన్దాన్ తేర్చి త్తుణై. 635

ధర్మశాస్త్ర గ్రంథాలను అధ్యయనం చేసిన వాడుగా, వాక్పటిమ కలగిన వాడుగా, కార్య నిర్వహణా దక్షుడుగా ఉన్నవాడే ఆలోచనలు చెప్పడానికి సహాయకుడిగా ఉండగలడు.

మది నుట్పం నూలోడు ఉడైయార్క్కు అతినుట్పం
యా ఉళ మున్నిఱ్పవై. 636

గ్రంథాలను పఠించడం వలన కలిగిన జ్ఞానంతో పాటు బుద్ధి సూక్ష్మత కలిగిన పెద్దలపై ఎన్ని కుట్రలు చేసినప్పటికీ అవి ఫలించవు.

సెయఱ్కై అఱిన్ద క్కడైత్తుం ఉలగత్తు
ఇయఱ్కై అఱిన్దు సెయల్. 637

కార్యాచరణకు సంబంధించిన గ్రంథ జ్ఞానం పుష్కలంగా ఉన్నప్పటికీ, ప్రాపంచిక విషయాలను అర్థం చేసుకొని దానికి తగిన రీతిలో తలపెట్టిన పని పూర్తిచేయాలి.

అఱికొన్ఱు అఱియాన్ ఎనినుం ఉఱుది
ఉళై యిరున్దాన్ కూఱల్ కడన్. 638

చెప్పినమాటలు వినని, సొంత తెలివితేటలు లేని వాళ్లకు, మంత్రులే ధైర్యంగా మంచి ఆలోచనలు చెబుతుండాలి.

పళుదు ఎణ్ణుం మన్దిరియిన్ పక్కత్తుళ్ తెవ్వోర్
ఎళుబదు కోడి ఉఱుం. 639

కీడుకలిగించే తప్పుడు ఆలోచనలు చెబుతున్న మంత్రి ఒకరు పక్కన ఉండడం కన్న డెబ్భైకోట్ల శత్రువులు పక్కన ఉండడం ఎంతో మంచిది.

ముఱైప్పడ చూళ్న్దు ముడివిలవే సెయ్వర్
తిఱప్పాడు ఇలా అ దవర్. 640

కార్య నిర్వహణా సామర్థ్యం లేని వాళ్లకు సక్రమమైన ప్రణాళిక ప్రకారం రూపొందించిన పథకాలు అప్పగిస్తే అవి ఎన్నటికీ పూర్తికావు.

65. సొల్‌వన్మై

వాగ్విలాసం

నానలం ఎన్నుం నలన్ ఉడైమై అన్నలం
యానలత్తు ఉళ్ళదూం అన్టు. 641

వాక్చాతుర్యానికి మించిన విశిష్టత మరి దేనికీ లేదు. కాబట్టి వాక్చాతుర్యం సంపదలన్నింటి కంటె విశిష్టమైన సంపదగా పరిగణింప బడుతుంది.

ఆక్కముం కేడుం అదనాల్ వరుదలాల్
కాత్తు ఓంబల్ సొల్లిన్ కణ్ సోర్వు. 642

కార్యసిద్ధి, కార్యవినాశనము రెండూ మాట కారణంగా ఏర్పడతాయి. కాబట్టి వెలువడే ప్రతిమాటలోనూ దొసగులు లేకుండా జాగ్రత్త వహించాలి.

కేట్టార్ ప్పిణిక్కుం తగై అవాయ్ క్కేళారుం
వేట్ప మొళి పదాం సొల్. 643

వినేవాళ్లను ఆకర్షించేలా, విననివాళ్లను కూడ ప్రీతితో వినేలాగ చేస్తూ మాట్లాడ్డమే వాగ్విలాసం.

తిఱన్ అఱిన్దు సొల్లుగ సొల్లై; అఱనుం
పొరుళుం అదనినూ ఉంగుఇల్. 644

కారణం స్పష్టంగా తెలుసుకొని మాట్లాడాలి. అటువంటి వాక్పటిమకు మించిన ధర్మంగానీ, సత్యంగానీ లేదు.

సొల్లుగ సొల్లై ప్పిఱిదు ఓర్ సొల్ అచ్చొల్లై
వెల్లుం చొల్ ఇన్మై అఱిన్దు. 645

'ఈమాటను వేరొక మాట జయించదు' అని గ్రహించిన తరువాతనే ఆ మాటను ప్రయోగించాలి.

వేట్పుత్తాం సొల్లి ప్పిఱర్ సొల్ పయన్ కోడల్
మాట్చియిన్ మాసు అట్రార్ కోళ్. 646

ఇతరులకు ఆసక్తి కలిగించేలా ప్రయోజనకరములైన అంశాలను చెప్పడమూ, ఇతరులు చెప్పే మాటలలోని విశేషాంశాలను పరిశీలించి వాటిని స్వీకరించడమూ జ్ఞానుల లక్షణం.

సొల్లవల్లన్ సోర్వు ఇలన్ అంజాన్ అవనై
ఇగల్ వెల్లల్ యార్క్కుం అరిదు. 647

వచోవిలాసం కలిగినవాడుగా, సోమరితనం లేనివాడుగా, జంకు గొంకులు లేనివాడుగా ఉన్న వ్యక్తిని ఎవరూ జయించలేరు.

విరైన్దు తొళ్ళిల్ కేట్కుం ఞాలం నిరన్దు ఇనిదు
సొల్లుదల్ వల్లార్ ప్పెఱిన్. 648

చెప్పవలసిన అంశాలను ఒకదాని తరువాత ఒకటి పొందికగా చెప్పగల నేర్పు, మృదు మధురంగా మాట్లాడే సామర్థ్యమూ కలిగినవాళ్లు చెప్పే విషయాలను నెరవేర్చడానికి ప్రజలు స్థిరంగా ఉంటారు.

పలసొల్ల క్కాముఱువర్ మన్ఱ మాసు అట్ర
సిల సొల్లల్ తేట్రాదవర్. 649

కొద్ది మాటలలోనే చెప్పదలచుకొన్న విషయాలను తప్పులు లేకుండా స్పష్టంగా వివరించలేని వాళ్లు చెప్పిన మాటలనే తిరిగి తిరిగి చెబుతుంటారు.

ఇణర్ ఊళ్త్తుం నాఱామలర్ అనైయర్ కట్రదు
ఉణర విరిత్తు ఉరై యా దార్. 650

నేర్చుకున్న అంశాలను ఇతరులు అర్థం చేసుకునే విధంగా వివరించలేని వాళ్లు గుత్తులు గుత్తులుగా విరగబూసి ఉన్నప్పటికీ వాసనలేని పూలతో సమానం.

66. విన్నై త్తూయ్మై
మంచి పనులు

తుణ్ణైనలం ఆక్కం తరూం; విన్నైనలం
వేణ్డియ ఎల్లాం తరుం. 651

ఒకరికి ఎవరు తోడుంటారో వారివలనే బలం పెరుగుతుంది. వారితో కలసి చేసే మంచి పనుల వలన మంచే జరుగుతుంది.

ఎన్నుం ఒరువుదల్ వేణ్డుం పుగళ్లొడు
నన్ది పయవా విన్నై. 652

పరువు ప్రతిష్ఠలకు, యోగక్షేమాలకు భంగం కలిగించే నీచమైన చెడుకార్యాలను ఎలాంటి పరిస్థితుల్లోనూ చేయకుండా దూరంగా ఉండాలి.

ఓ ఒదల్ వేణ్డుం ఒళిమాళ్కుం సెయ్విన్నై
ఆ అదుం ఎన్ను మవర్. 653

ఉన్నతంగా పైపైకి ఎదగాలని కోరుకునే వాళ్లు తాము చేసే పనుల కారణంగా తమ పరువు ప్రతిష్ఠలకు భంగం రాకుండా జాగ్రత్త వహించాలి.

ఇడుక్కణ్ పడినుం ఇళివన్ద సెయ్యార్
నడుక్కట్రు కాట్చి యవర్. 654

సూక్ష్మమైన బుద్ధి, దృఢమైన మనోధైర్యం కలిగిన వాళ్లు కష్టాలనుండి బయట పడడానికి సైతం నీచమైన పనులు చేయరు.

ఎట్రు ఎన్ను ఇరంగువ సెయ్యఱ్క; సెయ్ వానేల్
మట్రు అన్న సెయ్యామై నన్ను. 655

'ఎంత తప్పు చేశాము'? అని తలుచుకొని బాధపడతగిన పనులను ఎన్నటికీ చేయకూడదు. ఒకవేళ అలా చేసినప్పటికీ ఆ పనులు మళ్లీ చేయకుండా ఉండడమే మంచిది.

ఈన్టాళ్ పసి కాణ్బాన్ ఆయినుం సెయ్యఱ్క
శాన్టోర్ పఴిక్కుం విన్తై. 656

ఆకలితో అలమటిస్తున్న తన కన్నతల్లి వేదనను పోగొట్టడానికి సైతం నీచమైన పనులు చేయకూడదు.

పఴిమలైన్దు ఎయ్దియ ఆక్కత్తిన్ శాన్టోర్
కళినల్ కురవే తలై. 657

అపనిందలకు భయపడకుండా నీచమైన పనులు చేసి ధనవంతుడుగా జీవనం సాగించడం కన్నా, భయంకరమైన పేదరికం చుట్టు ముట్టినప్పటికీ దిగులు పడకుండా ధర్మబద్ధంగా జీవించడమే మంచిది.

కడిన్ద కడిన్దు ఓరార్ సెయ్దార్కు అవై తాం
ముడిన్దాలుం పీళై తరుం. 658

చేయకూడనివి అని నిషేధింపబడిన పనులను తలమీదికి ఎత్తుకొని చేసేవాళ్లు ఆ పనుల కారణంగా కష్టాల పాలవుతారు.

అఴక్కొణ్డ ఎల్లాం అఴప్పోం; ఇళప్పినుం
పిఱ్ పయక్కుం నఱ్పాలవై. 659

ఇతరులను బాధపెట్టి వాళ్లు ఏడుస్తుండగా సంపాదించిన సంపద తాము వెక్కి వెక్కి ఏడుస్తుండగా మాయమైపోతుంది. ధర్మమార్గంలో సంపాదించిన సంపదను ఒకవేళ కోల్పోయినప్పటికీ అది మళ్లీ వచ్చి చేరుతుంది.

చలత్తాల్ పొరుళ్ సెయ్దు ఏమార్తల్ వసుమణ్
కలత్తుళ్ నీర్ పెయ్దు ఇరీ ఇయఱ్ఱు 660

నీచమైన పనులు చేసి డబ్బుకూడబెట్టాలని అనుకోవడం పచ్చిమట్టితో చేయబడిన కుండలో నీళ్లుపోసి, దానిని భద్రపరచాలని అనుకోవడం.

67. విసై త్తిట్పమ్
కార్యస్థైర్యం

విసైత్తిట్పం ఎన్బదు ఒరువన్ మనత్తిట్పం
మట్రైయ ఎల్లాం పిఱ. 661

మిగిలినవన్నీ ఉన్నప్పటికీ ఒకరి మనసులో స్థైర్యం మాత్రం లేకపోయినట్లయితే అతని పనిలోనూ స్థైర్యం ఉండదు.

ఊఱు ఒరాల్ ఉఱ్ఱపిన్ ఒల్కామై ఇవ్విరణ్డిన్
ఆఱు ఎన్బర్ ఆయ్న్దవర్ కోళ్. 662

అవరోధాలు రావడానికి ముందే వాటిని తొలగించడానికి ప్రయత్నించడం, మీరివచ్చినప్పటికీ ధైర్యం కోల్పోకుండా ఉండడం – ఈ రెండు అంశాలను బుద్ధిమంతులు లక్ష్యంగా కలిగి ఉంటారు.

కడైక్కొట్క చ్చెయ్ తక్కదు ఆణ్మై; ఇడైక్కొట్కిన్
ఎట్రా విఴుమం తరుం. 663

చేసి ముగించే వరకు ఒక పని గురించిన వివరాలు ఇతరులకు తెలియనీయకుండా ఉంచడమే కార్యనిర్వహణ దక్షత అని అంటారు. మధ్యలో ఇతరులకు తెలిసినట్లయితే ఆ పని పూర్తిచేయలేని విధంగా ఎన్నో ఆటంకాలు ఎదురవుతాయి.

సొల్లుదల్ యార్క్కుం ఎళియ; అరియ వాం
సొల్లియ వణ్ణం సెయల్. 664

చెప్పడం అందరికీ సులభం, చెప్పిన దానిని చేయడమే కష్టం.

వీఱు ఎయ్ది మాణ్డార్ విసైత్తిట్పం వేన్దన్ కణ్
ఊఱు ఎయ్ది ఉళ్ల ప్పడుం. 665

పనిపూర్తిచేసి ముగించడంలో నేర్పు కలగిన వ్యక్తి 'కార్యనిష్ఠ' మిక్కిలి దృఢమైంది. అది అధికారులను కూడ ఆకర్షించి గౌరవంగా ప్రశంసింప బడుతుంది.

ఎణ్ణియ ఎణ్ణియాంగు ఎయ్‌దువ ఎణ్ణియార్
తిణ్ణియర్ ఆగ ప్పెఱిన్. 666

తాము అనుకున్న పని చేసి ముగించాలనే దృఢసంకల్పం కలిగిన వాళ్లు తాము అనుకున్న విధంగానే పనిపూర్తిచేసి విజయం సాధిస్తారు.

ఉరువు కణ్డు ఎళ్లామై వేణ్డుం, ఉరుళ్ పెరున్దేర్కు
అచ్చు ఆణి అన్నార్ ఉడైత్తు. 667

రూపంలో చిన్నవారని చెప్పి ఎవరినీ గేలిచేయకూడదు. పెద్ద రథం ముందుకు సాగడానికి కారణమైన ఇరుసు ఆకారంలో చిన్నదని గ్రహించాలి.

కలంగాదు కణ్డ వినైక్కణ్ తుళంగాదు
తూక్కం కడిన్దు సెయల్. 668

ఒక పని చేయాలని గట్టిగా నిర్ణయించుకొన్న తరువాత మనసులో ఎలాంటి సంకోచాలు లేక, అలసత్వం లేక, కాలయాపన చేయక త్వరగా పూర్తిచేయాలి.

తున్బం ఉఱవరినుం సెయ్గ తుణివు ఆఱ్రి
ఇన్బం పయక్కుం వినై. 669

ఆనందం కలిగించే పని ఏదంటే కష్టాలు వచ్చినప్పటికీ వాటిని లక్ష్యం చేయక ధైర్యంతో దానిని ముగించడమే.

ఎనైత్తిట్పం ఎయ్‌దియ క్కణ్ణుం వినై త్పిట్పం
వేణ్డారై వేణ్డాదు ఉలగు. 670

ఎంతటి బలవంతులుగా ఉన్నప్పటికీ వాళ్లు చేసే పనుల్లో నిష్ఠలేకపోయినట్లయితే వాళ్లను లోకం గౌరవించదు.

68. విన్సైసెయల్ వగై
కార్యాచరణ విధానం

సూళ్చ్చి ముడివు తుణివు ఎయ్దల్; అత్తుణివు
తాళ్చ్చియుళ్ తంగుదల్ తీదు. 671

ఒకపని చేయాలని అనుకున్నప్పుడు ఆపని చేయడం వలన ఏర్పడే సాధక బాధకాలను గురించిన పరిశోధన కూడ జరిగి ఉండాలి. నిర్ణయం తీసుకొన్న తరువాత కాలయాపన చేయడం మంచిదికాదు.

తూంగుగ తూంగి చ్చెయత్ పాల; తూంగఱ్క
తూంగాదు సెయ్యుం విన్సై. 672

నిదానంగా చేయవలసిన పని ఆలస్యంగా చేయవచ్చు. కాని తొందరగా చేయవలసిన పనులలో కాలయాపన ఏ మాత్రమూ చేయకూడదు.

ఒల్లుం వాయెల్లాం విన్సై నన్ఱే; ఒల్లాక్కాల్
సెల్లుం వాయ్ నోక్కి చ్చెయల్. 673

పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడు చేయవలసిన పనులన్నీ చేసి ముగించడం మంచిది. సాధ్యంకాని పరిస్థితులు ఎదురైనప్పుడు దానికి తగిన మార్గాలను అన్వేషించి ఆపని పూర్తిచేయాలి.

విన్సైపగై ఎన్ఱు ఇరణ్డిన్ ఎచ్చం నిన్సైయుం గాల్
తీ యెచ్చం పోల త్తెఱుం. 674

చేయదలచుకొన్న పనినిగాని, ఎదురైన పగనుగాని పూర్తిగా ముగించకుండా వదలిపెట్టకూడదు. అలా వదలిపెడితే అది నిప్పును అరకొరగా ఆర్పినట్లు హాని కలిగిస్తుంది.

పొరుళ్ కరువి కాలం విన్సైయిడనొడు ఐన్దుం
ఇరుళ్ తీర ఎణ్ణి చ్చెయల్. 675

ఒకపని ప్రారంభించడానికి ముందు దానికి కావలసిన పెట్టుబడి, తగిన సాధన సంపత్తి, అనువైన కాలం, కార్యప్రణాళిక, తగిన స్థలం – ఈ అయిదు అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలి.

ముడివుం ఇడ్డై యూఱుం ముట్రియాంగు ఎయ్దుం
పడు పయనుం పార్తు చ్చెయల్. 676

ఒకపని చేయడం వల్ల ఎదురయ్యే లాభం, పనిచేయడంలో ఎదురయ్యే అడ్డంకులు, కార్య ప్రణాళిక మొదలైన వన్నింటినీ మొట్టమొదట పరిశోధించి తెలుసుకోవాలి.

సెయ్‌వినై సెయ్‌వాన్ సెయల్ ముఱై అవ్వినై
ఉళ్లఱివాన్ ఉళ్లం కొళల్. 677

ఒక పని ప్రారంభించేవాడు ఆ పనికి సంబంధించి పూర్వాపరాలను తెలిసిన వ్యక్తి అభిప్రాయాన్ని మొదట తెలుసుకోవాలి.

వినైయాల్ వినైయాక్కి క్కోడల్ ననైకవుళ్
యానై యాల్ యానై యాత్త్రట్టు. 678

ఒకపని చేస్తున్నప్పుడే ఆపనికి సంబంధించిన మరొక పనినికూడ పూర్తిచేయాలి. అది ఒక ఏనుగును ఉపయోగించి మరొక ఏనుగును పట్టుకోవడం లాంటిది.

నట్టార్కు నల్ల సెయలిన్ విరైన్దదే
ఒట్టారై ఒట్టి క్కొళల్. 679

స్నేహితులకు సహాయంచేయడంకన్న శత్రువులుగా ఉన్నవాళ్లను తమలో కలుపుకోవడానికి త్వరపడడం మంచిది.

ఉఱై చిఱియార్ ఉళ్ నడుంగల్ అంజిక్కుఱై పెఱిన్
కొళ్వర్ పెరియార్ ప్పణిన్దు. 680

మనకంటె బలవంతులైన వారిని ఎదిరించడానికి మనతో ఉన్నవాళ్ల భయపడుతున్నప్పుడు, తాము ఎదురుచూసే లాభం దొరికేటట్లు అయితే వాళ్లు బలవంతులకు దాసోహం చెబుతారు.

69. తూదు

దూత

అన్బుడైమై ఆన్ఱ కుడిప్పిఱత్తల్ వేన్దు అవాం
పణ్బుడైమై తూదు ఉరైప్పాన్ పణ్బు. 681

ప్రేమాభిమానాలతోకూడిన స్వభావం, పరువు ప్రతిష్ఠలు కలిగిన కుటుంబం, రాజూగారు ప్రశంసించదగిన మంచి సంస్కారం – ఇవి కలిగి ఉండడమే దూతకు గల అర్హతలు.

అన్బు అఱివు ఆరాయ్న్ద సొల్ వన్మై తూదు ఉరైప్పార్కు
ఇన్ఱి యమైయాద మూన్ఱు. 682

ప్రేమాభిమానాలు, తెలివితేటలు, చక్కగా పరిశీలించి మాట్లాడగల వాక్పటిమ – ఇవి దూతగా వెళ్లవలసిన వ్యక్తికి ఉండవలసిన మూడు ముఖ్యమైన లక్షణాలు.

నూలారుళ్ నూల్ వల్లన్ ఆగుదల్ వేలారుళ్
వెన్ఱి వినై యురైప్పాన్ పణ్బు. 683

పరాయిదేశపు రాజూగారి దగ్గర తనదేశానికి విజయం చేకూర్చే విధంగా మంచిమాటలు మాట్లాడేదూత ఎన్నో గ్రంథాలను అధ్యయనం చేసిన పండితులలో మేటియై ఉండాలి.

అఱివురు ఆరాయ్న్ద కల్వి ఇమ్మూన్ఱన్
చెఱివు ఉడైయాన్ సెల్గ వినైక్కు. 684

దౌత్యం నిర్వహించే వ్యక్తికి తెలివితేటలు, ఆకర్షణీయమైన రూపం, లోతైన పాండిత్యం – ఈ మూడు గుణాలు పరిపూర్ణంగా ఉండాలి.

తొగ చ్చొల్లి తూవాద నీక్కి నగచ్చొల్లి
నన్ఱి పయప్పదాం తూదు. 685

కోపాన్ని రేకెత్తించక ఆహ్లాదాన్ని కలిగించే విషయాలను చెబుతూ, అవసరం లేని విషయాలను తొలగిస్తూ ప్రయోజనాన్ని కలిగించే విధంగా మాట్లాడ్డమే మంచి దూత లక్షణం.

కఱ్ఱుక్కణ్ అంజాన్ చెల చ్చొల్లి క్కాలత్తాల్
తక్కదు అఱివదాం తూదు. 686

చదువుకొన్నవాడుగానూ, బుద్ధిసూక్ష్మత కలిగిన వాడుగానూ నిప్పులుకక్కే శత్రువుల చూపులకు భయపడనివాడుగానూ, హృదయంలో నాటుకునే విధంగా మాట్లాడే నేర్పుకలిగిన వాడుగానూ, తగిన సమయంలో గ్రహించవలసిన వాటిని గ్రహించగల వాడుగానూ – ఉన్నవాడే మంచి దూత.

కడన్ అఱిన్దు కాలం కరుది ఇడన్ అఱిన్దు
ఎణ్ణి ఉరైప్పాన్ తలై. 687

తనపై మోపబడిన బాధ్యతలను తెలుసుకొని దానికి తగిన కాలాన్ని, స్థలాన్ని ఎంపిక చేసుకొని,చెప్పవలసిన వాటిని స్పష్టంగా ఆలోచించి చెప్పగలిగినవాడే దూతలలో మేటి.

తూయ్మై తుణైమై తుణి వుడైమై ఇమ్మూన్ఱిన్
వాయ్మై వళియురైప్పాన్ పణ్బు. 688

గుండెల్లో ధైర్యసాహసాలు, సహాయంగా చేర్చుకునే నేర్పు, సచ్ఛీలత – ఈ మూడూ దూతకు అత్యావశ్యకములైన లక్షణాలు.

విడుమాట్రం వేన్దర్క్కు ఉరైప్పాన్ వడుమాట్రం
వాయ్ సోరావన్ కణవన్. 689

ఒకరాజుగారి అభిప్రాయాలను మరొక రాజుకు వివరించే దూత నోరుజారి అయినా సరే దోషపూరితములైన మాటలు మాట్లాడని దృఢచిత్తుడై ఉండాలి.

ఇఱుది పయప్పినుం ఎంజాదు ఇఱైవఱ్కు
ఉఱుది పయప్పదాం తూదు. 690

తనకు మరణమే తథ్యమైనప్పటికీ దానిగురించి భయపడక ధైర్యసాహసాలతో తన బాధ్యతలను నిర్వర్తించేవాడే తన నాయకుని నమ్మకానికి పాత్రుడైన దూత.

70. మన్నరై సేర్న్దు ఒళుగల్
రాజసేవ

అగలాదు అణుగాదు తీక్కాయ్ వార్ పోల్క
ఇగల్ వేన్దర్ చ్చేర్న్దు ఒళుగు వార్. 691

రాజుగారి దగ్గర మెలగేవాళ్లు నిప్పు ముందు చలికాచుకున్నట్లు మరీ దగ్గరికి వెళ్లకుండా, మరీ దూరంగా తొలగిపోకుండా ఉంటారు.

మన్నర్ విళైబ విళై యామై మన్నరాల్
మన్నియ ఆక్కం తరుం. 692

రాజుగారు అభిలషించే వాటిని తనకు కావాలని అభిలషించకుండా ఉండడం వల్ల ఆరాజు ద్వారా అతనికి శాశ్వతమైన సంపద లభిస్తుంది.

పోట్రిన్ అరియవై పోట్రల్; కడుత్తపిన్
తేట్రుదల్ యార్క్కుం అరిదు. 693

తమకు పైనున్న వారి నుండి తమను కాపాడుకోదలచిన వాళ్లు తప్పులు చేయకుండా జాగ్రత్త వహించాలి. అలా చేసినట్లయితే తన మీద ఏర్పడిన సందేహాన్ని తొలగించుకోవడం సులభమవుతుంది.

సెవి చ్చొల్లుం సేర్న్ద నగైయుం అవిత్తు ఒళుగల్
ఆన్ర పెరియా రగత్తు. 694

జ్ఞానులైన పెద్దల సమక్షంలో పక్కనున్నవారి చెవుల్లో గుసగుస లాడ్డమూ – వాళ్లతో చేరి నవ్వడమూ చేయకూడదు. వినయ విధేయతలనే సదాచారాన్ని పాటించాలి.

ఎప్పొరుళుం ఓరార్ తొడరార్ మట్రు అప్పొరుళై
విట్టక్కాల్ కేట్క మఱై. 695

ఇతరులు రహస్యంగా మాట్లాడుకుంటున్నపుడు చాటుగా వినరాదు. అదేమిటని తరచి తరచి ప్రశ్నించరాదు. వారు దాని గురించి చెప్పినపుడు మాత్రమే వినాలి.

కుఱిప్పు అఱిన్దు కాలం కరుది వెఱుప్ప ఇల
వేణ్డుబ వేట్ప చ్చొలల్. 696

ఒకరి మనోభావం ఎలా ఉందనేది తెలుసుకొని, సమయం చూసుకొని, ఇష్టంలేని విషయాలను పరిహరించి, ఇష్టమైన వాటిని మాత్రమే ఆసక్తికరంగా చెప్పాలి.

వేట్పన సొల్లి వినైయిల ఎంజాన్ఱుం
కేట్పినుం సొల్లా విడల్. 697

తనమాటలు ఇష్టపడి విన్నప్పటికీ కూడ ప్రయోజనకరములైన విషయాలను చెప్పి ప్రయోజన రహితములైన వాటిని చెప్పకనే వదిలేయాలి.

ఇళైయర్ ఇనముఱైయర్ ఎన్ఱు ఇగళ్ఱార్ నిన్ఱ
ఒళియోడు ఒళ్ళుగ ప్పడుం. 698

ఇతను నాకంటె చిన్నవాడు అనీ, ఇతను నా బంధువు అనీ అధికారంలో ఉన్నవాళ్లను చులకనగా మాట్లాడకుండా వాళ్లు వహిస్తున్న అధికార పదవులను దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా ప్రవర్తించాలి.

కొళప్పట్టేం ఎన్ఱెణ్ణి క్కొళ్లాద సెయ్యార్
తుళక్కఱ్ఱ కాట్చి యవర్. 699

అధికారుల అండ మనకు లభించిందికదా అనే ధైర్యంతో చేయరాని పనులు బుద్ధిమంతులు చేయరు.

పళైయం ఎన క్కరుది ప్పణ్బు అల్ల సెయ్యుం
కెళ్ళుదగైమై కేడు తరుం. 700

చిరకాలంగా సన్నిహిత పరిచయం కలదనే కారణంతో చేయదగని పనులు చేయడం హాని కలిగిస్తుంది.

71. కుఱిప్పఱిదల్
భావ గ్రహణం

కూఱామై నోక్కి క్కుఱిప్పఱివాన్ ఎంజ్ఞాన్రుం
మాఱానీర్ వైయక్కు అణి. 701

ఒక వ్యక్తి ఏదీ మాట్లాడకుండా ఉన్న సమయంలో ఆ వ్యక్తి ఏమి ఆలోచిస్తున్నాడు అనేది అతని ముఖ కవళికలను బట్టి తెలుసుకోగలిగిన వ్యక్తి లోకానికే ఒక ఆభరణం లాంటివాడు.

ఐయప్పడా అదు అగత్తదు ఉణర్వానై
దెయ్వత్తోడు ఒప్ప కొళల్. 702

ఒకరి మనసులో ఉన్నదానిని చక్కగా అర్థం చేసుకోగల శక్తి ఆ ఒక్క దైవానికి మాత్రమే ఉంది అని చెబుతారు. ఆ శక్తి కలిగిన వ్యక్తిని కూడ దైవంతో ఉపమించవచ్చు.

కుఱిప్పిన్ కుఱిప్పు ఉణర్వారై ఉఱుప్పినుళ్
యాదు కొడుత్తుం కొళల్. 703

ఒకరి ముఖ కవళికలను బట్టి అతని మనసులో ఉన్న విషయాలను తెలుసుకొనే నేర్పు కలిగిన వ్యక్తికి ఎంతటి పదవీ బాధ్యతలను ఇచ్చి అయినా సరే తోడుగా పెట్టుకోవాలి.

కుఱిత్తదు కూఱామై క్కొళ్వారోడు ఏనై
ఉరుప్పు ఓర్ అరనైయరాల్ వేఱు. 704

ఇద్దరు వ్యక్తులు ఒకేలాగ ఉన్నప్పటికీ ఒకరికేమో ఎదుటి వ్యక్తి మనసులో ఉన్నది అతను చెప్పకనే తెలుసుకోగల నేర్పు ఉంది. మరొకరికి అలాంటి నేర్పులేదు. దీనికి కారణం వీళ్లిరువురూ జ్ఞానంలో భిన్నులు కావడమే.

కుఱిప్పిన్ కుఱిప్పు ఉణరా ఆయిన్ ఉఱుప్పినుళ్
ఎన్న పయత్తవో కణ్? 705

ఒకరి ముఖ కవళికలు అతని హృదయంలో ఉన్నది బహిర్గతం కావిస్తుంది. ఆ ముఖ కవళికలను అర్థం చేసుకోలేనివాళ్లు కళ్లు ఉండి మాత్రం ఏం ప్రయోజనం?

అడుత్తదు కాట్టుం పళింగు పోల్ నెంజం
కడుత్తదు కాట్టుం ముగం. 706

అద్దం తనకు ఎదురుగా ఉన్నవాటిని చూపించినట్లు ఒకరి మనసులోని భావాలను అతని ముఖం బహిర్గతం చేస్తుంది.

ముగత్తిన్ ముదుక్కు ఱైన్దదు ఉణ్డో ఉవప్పినుం
కాయినుం తాన్ మున్దుఱుం. 707

ఒక వ్యక్తి ఇష్టాయిష్టాలను అన్ని అవయవాలకన్నా ముందుగా ఆ వ్యక్తి ముఖం బహిర్గతం చేస్తుంది. దానికంటె మించిన జ్ఞానం మరి దేనికుంది?

ముగం నోక్కి నిఱ్క అమైయుం అగం నోక్కి
ఉఱ్ఱదు ఉణర్వార్ ప్పెఱిన్. 708

మనసులో ఉన్నది తెలుసుకునే శక్తి ఉన్నట్లయితే వారు ఒక వ్యక్తి ముఖానికి ఎదురుగా నిలబడితేనే చాలు.

పగైమైయుం కేణ్మైయుం కణ్ ఉరైక్కుం కణ్ణిన్
వగైమై ఉణర్వార్ ప్పెఱిన్. 709

కంటి చూపులోని భేదాలను అర్థం చేసుకోగలగిన వాళ్లు ఒకవ్యక్తి కళ్లను చూసి అతని మనసులో ఉన్నది ప్రేమాభిమానాలా లేక ప్రతీకారంతో కూడిన ద్వేషమా అనేది చెప్పగలరు.

నుణ్ణియం ఎన్బార్ అళక్కుంగోల్ కాణుంగాల్
కణ్ అల్లదు ఇల్లై పిఱ. 710

సూక్ష్మ పరిజ్ఞానం కలగిన వాళ్లకు ఇతరుల మనసులో ఉన్న భావాలను తెలుసుకోవడానికి ఉపయోగపడేది అతని కళ్లు తప్ప మరేదీలేదు.

72. అవై అఱిదల్
సభా మర్యాద

అవై అఱిన్దు ఆరాయ్‌న్దు సొల్లుగ సొల్లిన్
తొగైయఱిన్ద తూయ్‌మై యవర్. 711

మాటల అంతరార్థాలను అవగతం చేసుకొన్న జ్ఞానులు సభాసదుల స్వభావాన్ని అర్థం చేసుకొని దానికి తగిన విధంగా మాట్లాడతారు.

ఇడై తెరిన్దు నన్గు ఉణర్‌న్దు సొల్లుగ సొల్లిన్
నడై తెరిన్ద నన్మైయవర్. 712

మాటల పోకడలను గ్రహించిన బుద్ధిమంతులు సభకు నిర్దేశింపబడిన సమయాన్ని, అక్కడి పరిస్థితులను అర్థంచేసుకొని ఉపన్యసించాలి.

అవైయఱియార్ సొల్లల్ మేఱ్ కొళ్బవర్ సొల్లిన్
వగైయఱియార్ వల్లదూం ఇల్. 713

సభాసదుల మనోభావాలు అర్థం చేసుకోకుండా మాట్లాడేవ్యక్తికి తాను మాట్లాడే మాటలలోని భేదం తెలియదు. మాట్లాడేనేర్పు లేదు.

ఒళియార్ మున్ ఒళ్ళియర్ ఆదల్ వెళియార్ మున్
వాన్‌సుదై వణ్ణం కొళల్. 714

జ్ఞానులైన పెద్దలతో కలసి ఉన్నప్పుడు వాళ్లలాగ మాట్లాడే బుద్ధిమంతులు మూర్ఖులతో ఉన్నప్పుడు తెల్లని సున్నంలాగ తమను తాము జ్ఞాన విహీనులుగా చూపించుకోవాలి.

నన్ఱు ఎన్ఱ వఱ్ఱుళ్ళుం నన్ఱే ముదువరుళ్
మున్దు కిళవా చ్చెఱివు. 715

జ్ఞానులు ఆసీనులై ఉన్న సభలో ఎగిరెగిరిపడకుండా, మాట్లాడకుండా వినయ విధేయతలతో ఉండడం శుభాలన్నింటిలోను మేలైన శుభం.

ఆట్రిన్ నిలై తళర్న్దట్రే వియన్ పులం
ఏట్రు ఉణర్వార్ మున్నర్ ఇళుక్కు. 716

జ్ఞాన వృద్ధుల ముందు మాట్లాడేమాటల్లో తప్పుదొర్లినట్లయితే అది నీతి పథం నుండి పైదొలగిన దానితో సమానం.

కట్రటిన్దార్ కల్వి విళంగుం కశడఱ
చ్చొల్ తెరిదల్ వల్లార్ అగత్తు. 717

నిర్దోషమైన మాటలను ఎంపికచేసుకొని మాట్లాడే జ్ఞానుల విద్యాబుద్ధులు సర్వోన్నతంగా విరాజిల్లుతాయి.

ఉణర్వదు ఉడైయార్ మున్ సొల్లల్ వళర్వదన్
పాత్తియుళ్ నీర్ సొరిన్దట్రు. 718

చెబుతున్న విషయాలను అర్థం చేసుకోగల పండితుల సమక్షంలో మాట్లాడ్డం, ఏపుగా పెరుగుతున్న పంటపొలానికి నీళ్లు పెట్టినట్లు ప్రయోజనకరంగా ఉంటుంది.

పుల్లవైయుళ్ పొచ్చాన్దుం సొల్లఱ్క నల్లవైయుళ్
నన్గు సెల చ్చొల్లువార్. 719

పెద్దలతో నిండి ఉన్న సభలో హృదయానికి హత్తుకునే విధంగా మాట్లాడే నేర్పు కలిగినవాళ్లు మూర్ఖులతో నిండిన సభలో మాట్లాడకుండా ఉండడమే మంచిది.

అంగణత్తుళ్ ఉక్క అమిళ్ దట్రాల్ తంగణత్తర్
అల్లార్ మున్ కోట్టి కొళల్. 720

మూర్ఖులు గుమికూడి ఉన్న సభలో బుద్ధిమంతులు మాట్లాడ్డం, మురికిగా ఉన్న ముంగిట్లో చిందిన అమృతంపలె నిష్ప్రయోజనమవుతుంది.

73. అవై అంజామై
సభా కంపం

వగై అఱిన్దు వల్లవై వాయ్ సోరార్ సొల్లిన్
తొగైయఱిన్ద తూయ్మై యవర్. 721

మాటల పరిమితిని తెలుసుకొని మాట్లాడగల బుద్ధిమంతులు సభాసదుల మనోభావాలను తెలిసిన వారలైతే దొసగులు దొర్లేలా మాట్లాడరు.

కఱ్ఱారుళ్ కఱ్ఱార్ ఎన ప్పడువర్ కఱ్ఱార్ మున్
కఱ్ఱసెల చ్చొల్లువార్. 722

విద్యావంతుల ముందు తాను చదువుకొన్న విషయాలను వాళ్ల హృదయాలలో పదిలమయ్యే విధంగా మాట్లాడగలిగిన వాళ్లు విద్యావంతులలో మేటిగా ప్రశంసింపబడుతారు.

వగైయగత్తు చ్చావార్ ఎళియర్; అరియర్
అవైయగత్తు అంజాదవర్. 723

యుద్ధరంగంలో చావుకు భయపడకుండా యుద్ధంచేయడం చాలా మందికి తేలికైనపని. జ్ఞానులతో నిండిన పెద్దల సభలో భయపడకుండా మాట్లాడగలిగేవాళ్లు కొద్దిమంది మాత్రమే.

కఱ్ఱార్ మున్ కఱ్ఱసెల చ్చొల్లి త్తాం కఱ్ఱ
మిక్కారుళ్ మిక్క కొళల్. 724

విద్యావంతులున్న సభలో మనం చదువుకొన్న విషయాలను వాళ్ల మనసుకు ఎక్కేవిధంగా చెప్పాలి. మనకంటె అధికంగా చదువుకొన్న వాళ్లదగ్గర ఇంకా ఎన్నో విషయాలు నేర్చుకోవాలి.

ఆఱ్ఱిన్ అళవు అఱిన్దుకఱ్క అవై అంజా
మాఱ్ఱం కొడుత్తల్ పొరుట్టు. 725

సభలో మాట్లాడేటప్పుడు ఎదురయ్యే ప్రశ్నలకు భయపడకుండా సమాధానాలు చెప్పాలంటే వ్యాకరణము, తర్కము క్షుణ్ణంగా చదువుకోనుండాలి.

వాళొడు ఎన్ వన్ కణ్ణర్ అల్లార్కు నూలొడు ఎన్
నుణ్ణవై అంజుబవర్కు. 726

పిరికి వారి చేతిలో ఖడ్గముండీ ప్రయోజనం లేదు. సభాకంపం లేకుండా మాట్లాడలేని వాళ్లు బహుగ్రంథ పఠనం చేసీ ప్రయోజనం లేదు.

పగైయగత్తు ప్పేడిగై ఒళ్వాల్ అవైయగత్తు
అంజుమ్ అవన్ కత్ర నూల్. 727

సభలో లేచి మాట్లాడడానికి భయపడేవ్యక్తి ఎన్నో అపూర్వములైన గ్రంథాలను చదివి ఉన్నప్పటికీ అవన్నీ యుద్ధరంగంలో ఒక నపుంసకుని చేతిలో ఉన్న పదునైన కత్తిలాగ ప్రయోజనం లేకుండా పోతాయి.

పల్లవై కత్రుం పయమిలరే నల్లవైయుళ్
నన్గు చెల చ్చొల్లాదార్. 728

విద్యావంతులతో నిండిన సభలో వాళ్ల హృదయాలకు నాటుకుపోయే విధంగా విషయాలను చెప్పలేకపోతే ఆ వ్యక్తి ఎన్ని గ్రంథాలు చదివినప్పటికీ ప్రయోజనం లేదు.

కల్లాదవరిన్ కడై యెన్బ కత్రు అఱిన్దుం
నల్లార్ అవై యంజువార్. 729

విద్యావంతులున్న సభలో మాట్లాడడానికి భయపడేవాళ్లు ఎన్ని గ్రంథాలు చదివి ఉన్నప్పటికీ వాళ్లు విద్యావిహీనుల కన్న హీనమైన వారుగా పరిగణింప బడుతారు.

ఉళర్ ఎనినుం ఇల్లారొడు ఒప్పర్ కళన్ అంజి
క్కత్ర చెల చ్చొల్లాదార్. 730

తాము నేర్చుకున్న విషయాలను విద్యావంతులను ఆకర్షించేలాగ చెప్పలేక సభకు భయపడేవాళ్లు ప్రాణాలతో ఉన్నప్పటికీ మరణించిన వాళ్లతో సమానంగా పరిగణింప బడుతారు.

74. నాడు
దేశం

తళ్ళా విళైయుళుం తక్కారుం తాళ్వు ఇలా
చ్చెల్వరుం సేర్వదు నాడు. 731

ఎలాంటి కొరతాలేని అపారమైన సిరిసంపదలు, నీతి మార్గంలో నడుచుకునే పెద్దలు, సంపదను చెడుమార్గాల్లో వ్యయం చేయని సజ్జనులు – వీళ్లతో కూడిన దేశమే దేశం.

పెరుం పొరుళాల్ పెట్టక్క దాగి అరుంగేట్టాల్
ఆట్ర విళైవదు నాడు. 732

సకల సంపదలతో నిండినదిగా, ఇతరులచే ప్రస్తుతింపబడుతున్నదిగా, చెడులేనిదిగా, పాడిపంటలతో సుభిక్షంగా విరాజిల్లుతున్న దేశమే మంచిదేశం.

పొఱై యొరుంగు మేల్ వరుంగాల్ తాంగి ఇఱైవఱ్కు
ఇఱై యొరుంగు నేర్వదు నాడు. 733

కొత్తసమస్యలు ఒక్కుమ్మడిగా పైబడినపుడు వాటిని భరించి, ప్రభుత్వానికి కట్టవలసిన పన్నులను సక్రమంగా చెల్లించ గలిగిన దేశమే మంచి దేశం.

ఉఱు పసియుం, ఓవాప్పిణియుం, సెఱు తగైయుం
సేరాదు ఇయల్వదు నాడు. 734

ఆకలి, రోగం, శత్రువులభయం లేని దేశమే ఉన్నతమైన దేశంగా ప్రశంసింప బడుతుంది.

పల్ కుళువుం పాళ్ సెయ్యుం ఉట్ పగైయుం వేన్దు అలైక్కుం
కొల్ కుఱుంబుం ఇల్లదు నాడు. 735

గుంపులుగా ఏర్పడి దేశాన్ని విచ్ఛిన్నంచేసే అంతఃశత్రువులు, ప్రభుత్వంలో ఆధిక్యాన్ని సంపాదించాలని హంతకులు చేసే దుర్మార్గులు లేని దేశమే మంచి దేశం.

కేడు అఱియా క్కెట్ట ఇడత్తుం వళం గున్రా
నాడు ఎన్బ నాట్టిన్ తలై. 736

కీడు అనేది ఏ మాత్రమూ తెలియనిదీ, ఒకవేళ ఏదైనా కీడు ఏర్పడినప్పటికీ దానిని సరిచేసుకో గలిగినట్టి సిరి సంపదలతో నిండిన దేశమే దేశాలన్నింటిలోనూ మంచిదేశం.

ఇరు పునలుం వాయ్న్ద మలైయుం వరు పునలుం
వల్లరణుం నాట్టిఱ్కు ఉఱుప్పు. 737

నది, సముద్రం అనే రెండు రకాలైన జలసమృద్ధి, సమున్నతంగా వ్యాపించిన కొండలు, జలపాతాలు, ప్రకృతి సహజమైన దుర్గాలు – ఒకదేశానికి ముఖ్యమైన అంశాలు.

పిణి యిన్మై సెల్వం, విళైవు ఇన్బం ఏమం
అణియెన్బ నాట్టిఱ్కు ఇవ్వైన్దు. 738

రోగాలు లేని జీవితం, అధికంగా పండే పంటలు, సిరిసంపదల సమృద్ధి, సుఖశాంతులు, బలమైన రక్షణ – ఈ అయిదు అంశాలు ఒక దేశానికి అలంకారాలు.

నాడు ఎన్బ నాడా వళత్తన; నాడు అల్ల
నాడ వళమ్ తరు నాడు. 739

ఎడతెగకుండా కృషి చేయడం వలన అభివృద్ధి చెందిన దేశాలకన్నా ప్రకృతి సహజమైన వనరులతో నిండిన దేశమే మంచి దేశం.

ఆంగు అమైవు ఎయ్దియ క్కణ్ణుం పయమిన్ఱే
వేన్దు అమై విల్లాద నాడు. 740

దేశంలో ఎన్ని వనరులున్నప్పటికీ మంచి ప్రభుత్వం లేకపోయినట్లయితే ప్రయోజనం లేదు.

75. అరణ్
దుర్గం

అఱ్ఱుబవర్క్కుం అరణ్ పొరుళ్; అంజిత్తన్
పోఱ్ఱు బవర్క్కుం పొరుళ్. 741

శత్రువులపై దండెత్తి వెళ్లేవారికి కోట ఉపయోగపడుతుంది. శత్రువులకు భయపడి తమను తాము రక్షించుకోదలచిన వాళ్లకు కూడ కోట ఉపయోగపడుతుంది.

మణినీరుం మణ్ణుం మలైయుం అణినిళల్
కాడుం ఉడైయదు అరణ్. 742

లోతుగా, విశాలంగా ఉన్న అగడ్త, విస్తారమైన భూమి, సమున్నతంగా నిలబడిన కొండల వరుస, దట్టమైన అడవి మొదలైనవి కలిగినదే కోట.

ఉయర్వు అగలం తిణ్మై అరుమై ఇన్నాన్గిన్
అమైవరణ్ ఎన్ను ఉరైక్కుం నూల్. 743

ఎత్తు, వెడల్పు, దార్ఢ్యము, శత్రువులచేత నాశనం చేయడానికి వీలుకాని విధంగా ఉన్న నిర్మాణం – ఈ నాలుగు అంశాలు కోటకు ఉండవలసిన లక్షణాలుగా చెబుతారు.

సిఱుకాప్పిన్ పేరిడిత్త దాగి ఉఱు పగై
ఊక్కం అళిప్పదు అరణ్. 744

లోపలి భాగం విస్తారంగా ఉండాలి. రక్షింపబడవలసిన భాగం చిన్నదిగా ఉండాలి. అలా ఉన్నప్పుడే దానిని భయంకరమైన శత్రువుల బలపరాక్రమాలను నశింపజేసే కోట అంటారు.

కొళఱ్కు అరిదాయ్ క్కొణ్డ కూళ్ త్తాగి అగత్తార్
నిలైక్కు ఎళిదాం నీరదు అరణ్. 745

శత్రువులు ముట్టడించినప్పుడు ఆక్రమించడానికి అసాధ్యంగానూ, లోపల ఉన్న సైన్యానికి, ప్రజలకు కావలసినంత ఆహారం నిలవ ఉంచుకొని శత్రువులతో యుద్ధం చేయడానికి అనుకూలంగానూ నిర్మింపబడినదే కోట.

ఎల్లా ప్పొరుళుం ఉడైత్తాయ్ ఇడత్తు ఉదవుం
నల్లాళ్ ఉడైయదు అరణ్. 746

యుద్ధానికి కావలసిన సకల సామగ్రిని, యుద్ధరంగంలో ధైర్యసాహసాలతో పోరాడే బలమైన సైన్యాన్ని కలిగినదే కోట.

ముట్రియుం ముట్రాదు ఎఱిన్దుం అఱైప్పడుత్తుం
పట్రఱ్కు అరియదు అరణ్. 747

శత్రువులచే ముట్టడింపబడిగాని, ముట్టడి లేకుండాగాని, వంచనతోగాని ఆక్రమించడానికి వీలుకాని విధంగా దృఢంగా, దుర్భేద్యంగా నిర్మింపబడినదే కోట.

ముట్రు ఆట్రి ముట్రి యవరైయుం పట్రు ఆట్రి
ప్పట్రియార్ వెల్వదు అరణ్. 748

బలమైన శత్రువులు ముట్టడించినప్పుడు వారిని ఎదిరించి, లోపలే ఉంటూ యుద్ధం చేసి విజయలక్ష్మిని వరించడానికి అనుకూలంగా నిర్మింపబడినదే కోట.

మునై ముగత్తు మాట్రలర్ శాయ వినై ముగత్తు
వీఱు ఎయ్ది మాణ్డదు అరణ్. 749

యుద్ధరంగంలో శత్రువులు నిహతులయ్యేవిధంగా లోపలే ఉంటూవాళ్లపై దాడి చేయడానికి అనుకూలంగా నిర్మింపబడినదే కోట.

ఎనైమాట్చిత్తు ఆగియ క్కణ్ణుం వినైమాట్చి
ఇల్లార్ కణ్ ఇల్లదు అరణ్. 750

కోటకు కావలసిన అన్ని అంశాలు పుష్కలంగా ఉన్నప్పటికీ లోపల ఉన్న సైనికులు బలోత్సాహాలు లేనివారైతే ఎలాంటి ప్రయోజనమూ లేదు.

76. పొరుళ్ సెయల్ వగై
ధన సంపాదన

పొరుళ్ అల్లవరై ప్పొరుళాగ చ్చెయ్యుం
పొరుళ్ అల్లదు ఇల్లై పొరుళ్. 751

గౌరవ మర్యాదలు లేనివారిని సైతం గౌరవించే స్థాయికి పెంచ గలిగినది వాళ్ల దగ్గరున్న ధనం తప్ప వేరేదీ కాదు.

ఇల్లారై ఎల్లారుం ఎళ్లువర్; సెల్వరై
ఎల్లారుం సెయ్ వర్ సిఱప్పు. 752

ధనవంతులను ప్రశంసిస్తూ కీర్తించడం, ధన విహీనులను హీనంగా చూసి నిందించడం లోక నీతి.

పొరుళెన్నుం పొయ్యా విళక్కం ఇరుళ్ అఱుక్కుం
ఎణ్ణియ తేయత్తు చ్చెన్ఱు. 753

సంపద అనే ఆరని దీపం ఒకటి చేతిలో ఉన్నట్లయితే అనుకొన్న చోటుకు వెళ్లి చీకటి అనే కష్టాలను తరిమివేయవచ్చు.

అఱన్ ఈనుం ఇన్బముం ఈనుం తిఱళ్ అఱిన్దు
తీదు ఇన్ఱి వన్ద పొరుళ్. 754

చెడుమార్గాల్లో సంపాదించని ధనమే ఒకరికి ధర్మాన్ని బోధిస్తుంది. సుఖసంతోషాలను కూడ అందిస్తుంది.

అరుళొడుం అన్బొడుం వారా ప్పొరుళ్ ఆక్కం
పుల్లార్ పురళ విడల్. 755

అపారమైన సిరిసంపదలు ఉన్నప్పటికీ అది ధర్మమార్గాల్లోగాని, ప్రేమాభిమానాలతో గాని రానపుడు దానిని తిరస్కరించాలి.

ఉఱు పొరుళుం ఉల్కు పొరుళుం తన్ ఒన్నార్
తెఱు పొరుళుం వేన్దన్ పొరుళ్. 756

పన్నులు, సుంకం, గెలిచిన తరువాత శత్రుదేశాలు చెల్లించే కప్పం – ఇవి ప్రభుత్వానికి చెందిన ధనం అవుతుంది.

అరుళ్ ఎన్నుం అన్బు ఈన్ కుళవి పొరుళ్ ఎన్నుం
సెల్వ చ్చెవిలియాల్ ఉణ్డు. 757

ప్రేమ అనే తల్లి కనిన దయ అనే శిశువు, సంపద అనే పెంపుడు తల్లిచే పెరగదగినది.

కున్ఱు ఏఱి యానైప్పోర్ కణ్డట్రాల్ తన్కైత్తు ఒన్ఱు
ఉణ్డాగ చ్చెయ్‌వాన్ వినై. 758

తన దగ్గరున్న ధనాన్ని పెట్టుబడిగా పెట్టి వ్యాపారం చేయడం అనేది ఏనుగులు పరస్పరం కలహించుకుంటున్నప్పుడు మధ్యలో తగులుకోకుండా ఆ కలహాన్ని ఒక కొండమీద నిలబడి చూడడంలాగ తేలికైనది.

సెయ్‌గ పొరుళై; చ్చెఱునర్ సెరుక్క ఱుక్కుం
ఎఃగ్గు అదనిన్ కూరియదు ఇల్. 759

శత్రువుల గర్వాన్ని అణచడానికి తగిన సాధనం ధనం తప్ప వేరేదీ లేదు కాబట్టి దానిని జాగ్రత్తగా కాపాడుకోవాలి.

ఒణ్ పొరుళ్ కాళ్ప్ప ఇయఱ్ఱియార్కు ఎణ్ పొరుళ్
ఏనై ఇరణ్డుం ఒరుంగు. 760

ధర్మ, అర్థం, కామం – ఈ మూడింటిలో ధనం అధికంగా సంపాదించిన వ్యక్తికి మిగిలిన రెండూ తేలికగా వచ్చి చేరుతాయి.

77. పడై మాట్చి
సైన్యం

ఉఱుప్పు అమైన్దు ఊఱు అంజా వెల్పడై వేన్దన్
వెఱుక్కైయుళ్ ఎల్లాం తలై. 761

సాధన సంపత్తులు సమగ్రంగా కలిగిన, అవరోధాలకు భయపడకుండా పోరాడగలిగిన సైన్యమే రాజుకున్న సంపదలలో మేటి అయిన సంపద.

ఉలైవు ఇడత్తు ఊరు అంజా వన్కణ్ తొలైవు ఇడత్తు
త్తొల్ పడైక్కు అల్లాల్ అరిదు. 762

యుద్ధరంగంలో గాయపడి బలోత్సాహాలు తగ్గినప్పటికీ ఎలాంటి అడ్డంకులకూ భయపడని గుండె ధైర్యం ప్రాచీనకాలం నుండి పేరు ప్రఖ్యాతులు గాంచిన సైన్యానికి కాకుండా వేరే ఏ సైన్యానికి ఉంటుంది?

ఒలిత్తకాల్ ఎన్నాం ఉవరి ఎలిప్పగై?
నాగం ఉయిర్ప క్కెడుం. 763

ఎలుకలన్నీ చేరి కడలి వలె పై బడినప్పటికీ నాగుబాము హుంకారానికి ముందు నిలబడగలవా? వీరుడు శౌర్యంతో విజృంభించినపుడు సైన్యం చెల్లా చెదురుకాదా?

అళివు ఇన్ఱు అఱై పోగాదు ఆగి వళివన్ద
వన్ కణదువే పడై. 764

ఏ పరిస్థితుల్లోనూ, నశించనిదీ, కుట్రలకు ఎరకానిదీ, తరతరాలుగా ధైర్యసాహసాలతో పేరుగాంచినదీ అయిన సైన్యమే నిజమైనసైన్యం.

కూఱ్ఱు ఉడన్ను మేల్వరినుం కూడి ఎదిర్ నిఱ్కుం
ఆఱ్ఱ లదువే పడై. 765

ప్రాణాలను బలిగొనే మరణం ఎదురైనప్పటికీ భయపడకుండా ఏకమై ఎదుర్కొనే ధైర్యం దేనికుందో దానినే సైన్యం అంటారు.

మఱమానం మాణ్ణ వళి చ్చెలవు తేట్రం
ఎన నాన్గే ఏమం పడైక్కు. 766

వీరోచిత గుణం, మానాభిమానాలు, పెద్దలు ప్రయాణించిన మార్గంలో నడవడం, నాయకుని విశ్వాసాన్ని చూరగొనడం – ఈ నాలుగు సైన్యాన్ని కాపాడే గుణాలు.

తార్ తాంగి చ్చెల్వదు తానై తలైవన్ద
పోర్ తాంగుం తన్మై అఱిన్దు. 767

యుద్ధరంగంలో మొట్టమొదటగా దండెత్తివచ్చే సైన్యాన్ని నిలువరించగల సాహసమున్న సైన్యమే విజయలక్ష్మిని వరించగల శౌర్యోపేత సైన్యం.

అడల్ తగైయుం ఆట్రలుం ఇల్ ఎనినుం తానై
పడైత్తగై యాల్ పాడు పెఱుం. 768

యుద్ధం చేయగల ధైర్య సాహసాలు, శత్రువులను ఎదిరించి నిలబడే బలపరాక్రమాలు – ఈ రెండింటికన్న సైనిక వ్యూహ రచన చాలా ముఖ్యమైంది.

సిఱుమైయుం సెల్లా త్తుణియుం వఱుమైయుం
ఇల్లాయిన్ వెల్లుం పడై. 769

సంఖ్యాబలం తగ్గకుండా, నాయకుని అసహ్యించుకోకుండా, ఉపయోగపడే స్థితిని కోల్పోకుండా ఉన్న సైన్యమే విజయం సాధించ గలుగుతుంది.

నిలై మక్కళ్ సాల ఉడైత్తెనినుం తానై
తలై మక్కళ్ ఇల్వళి ఇల్. 770

ధైర్య స్థైర్యాలు కలిగిన వీరులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ సైన్యానికి నాయకత్వం వహించే నాయకుడు లేకపోయినట్లయితే ఆ సైన్యం యుద్ధరంగంలో నిలబడలేదు.

78. పడై సెరుక్కు
సేనా పరాక్రమం

ఎన్ ఐమున్ నిల్లన్ మిన్ తెల్వీర్ పలర్ ఎన్ ఐ
మున్నిన్రు కల్ నిన్రవర్. 771

యుద్ధరంగంలో వీరుడొకడు నిలబడి 'ఓ శత్రువులారా! మా నాయకుని ఎదిరించి నిలబడకండి! అతన్ని ఎదిరించి 'వీరగల్లు' లైనవాళ్లు ఎందరో ఉన్నారు!' అని ఘోషించాడు. (శత్రువులతో వీరోచితంగా పోరాడి మరణించిన సైనికులకు 'వీరగల్లు' అనే శిలా స్తంభాన్ని గుర్తుగా ప్రతిష్ఠించడం ప్రాచీన కాలంలో ఉండేది)

కాన ముయల్ ఎయ్ద అంబినిల్ యానై
పిళైత్త వేల్ ఏన్దల్ ఇనిదు. 772

బలోపేతోమైన ఏనుగును గురిచూసి వేసిన బాణం గురితప్పినప్పటికీ, అది అల్పమైన కుందేలును గురివేసి చంపిన బాణం కన్న మేలైనది.

పేరాణ్మై ఎన్బదఱుకణ్ ఒన్రు ఉట్రు క్కాల్
ఊరాణ్మై మట్రదన్ ఎఃకు. 773

విరోధులకు జంకని ధైర్య సాహసాలే మగతనమని ప్రస్తుతింపబడుతుంది. ఆ శత్రువులకు ఒక కష్టం వచ్చినపుడు వాళ్లకు సహాయం చేయడం మగతనంలో ఉన్నతమని ప్రశంసింపబడుతుంది.

కై వేల్ కళిట్రోడు పోక్కి వరుబవన్
మెయ్‌వేల్ పఱియా నగుం. 774

చేతిలో ఉన్న బల్లెమును ఏనుగుమీదికి విసిరివేయడం వలన యుద్ధరంగంలో పోరాడడానికి వేరొక ఆయుధం కోసం వెతుకుతున్న వీరుడు తన వక్షస్థలంలో గుచ్చుకొని ఉన్న బల్లెమును చూసి సంతోషించి వెంటనే దానిని పెకలించి చేతికి తీసుకొని శత్రువు మీదికి లంఘిస్తాడు.

విళిత్తకణ్ వేల్ కొణ్డు ఎటియ అళిత్తు ఇమైప్పిన్
ఓట్టన్రో వన్ కణవర్కు. 775

యుద్ధరంగంలో శత్రువు విసిరిన శూలం గుచ్చుకున్నపుడు కంటి రెప్పలను మూసినప్పటికీ అది వెన్ను చూపించి పరిగెత్తడంతో సమానం.

విళుప్పుణ్ పడాదనాళ్ ఎల్లాం వళుక్కినళ్
వైక్కుందన్ నాళై ఎడుత్తు. 776

ఒక వీరుడు తాను జీవించిన రోజులు లెక్కపెట్టి చూసి తన శరీరం మీద గాయాలు తగలని రోజులన్నీ వ్యర్థమైన రోజులుగా భావిస్తాడు.

సుళలుం ఇశై వేణ్డి వేణ్డా ఉయిరార్
కళల్ యాప్పు క్కారిగై నీర్తు. 777

కీర్తి ప్రతిష్ఠలను మాత్రమే ఆశించి ప్రాణాలను గురించి దిగులు పడని వీరుల కాళ్లకు తొడగబడిన వీర గండపెండేరాలు ప్రత్యేక గౌరవ మర్యాదలు కలిగిస్తున్నాయి.

ఉటిన్ ఉయిర్ అంజా మఱవర్ ఇటైవన్
సెటినుం సీర్ కున్టల్ ఇలర్. 778

నాయకుడు కోపగించుకున్నప్పటికీ, అకుంఠిత పరాక్రమంతో తమ బాధ్యతలను నెరవేర్చే వీరులు మాత్రమే యుద్ధరంగంలో తమ ప్రాణాలను లెక్కచేయని వీరులుగా ప్రస్తుతింపబడుతారు.

ఇళైత్తదు ఇగవామై చ్చావారై యారే
పిళైత్తదు ఒఱుక్కిఱ్పవర్? 779

శపథం చేసి యుద్ధరంగంలో చావడానికి సాహసించిన వీరుని ఎవరైనా చులకన చేసి మాట్లాడగలరా? మాట్లాడరు.

పురన్దార్ కణ్ నీర్ మల్గ చ్చాగిట్ పిన్ సాక్కాడు
ఇరన్దుకోళ్ తక్కదు ఉడైత్తు. 780

తనను రక్షించే నాయకుని కళ్లల్లో నీళ్లు స్రవిస్తుండగా వీర మరణం చెందగలిగితే, అలాంటి మరణాన్ని యాచించి అయినాసరే పొందడంలో గొప్పదనం ఉంది.

79. నట్పు

స్నేహం

సెయఱ్ కరియ యావుళ నట్పిన్? అదుపోల్
వినైక్కరియ యావుళ కాప్పు. 781

స్నేహం సంపాదించుకోవడం కన్న మించిన అపూర్వమైన కార్యం వేరొకటి లేదు. అదేవిధంగా ఒకపనిని పూర్తి చేయడంలో తోడూనీడగా ఉండడంకన్నా మించింది వేరేదీ లేదు.

నిఱైనీర నీరవర్ కేణ్మై పిఱైమది
ప్పిన్నీర పేదైయార్ నట్పు. 782

బుద్ధిమంతులతో చేసిన స్నేహం శుక్లపక్ష చంద్రునిలాగ క్రమక్రమంగా వృద్ధి చెందుతుంది. బుద్ధి హీనులతో చేసిన స్నేహం పూర్ణచంద్రునితో ప్రారంభమై కృష్ణ పక్షంలాగ తగ్గుతూ మాయమై పోతుంది.

నవిల్ దొఱుం నూల్ నయం పోలుం పయిల్ దొఱుం
పణ్బుడై యాళర్ తొడర్బు. 783

చదవగా చదవగా ఆనందం కలిగించే మంచి గ్రంథంలాగ పరిచయం వృద్ధి చెందగా చెందగా సంతోషం కలిగించేది మంచివాళ్లతోడి స్నేహం.

నగుదల్ పొరుట్టన్ఱు నట్టల్; మిగుదిక్కణ్
మేఱ్సెన్ఱు ఇడిత్తల్ పొరుట్టు 784

స్నేహం అనేది నవ్వుతూ ఆనందంగా కాలం గడపడానికి కాదు. స్నేహితుడు చెడుమార్గంలో ప్రవర్తిస్తున్నపుడు గట్టిగా బుద్ధిచెప్పి వాళ్లను మంచి మార్గంలో పెట్టడానికి.

పుణర్చ్చి పழగుదల్ వేణ్డా ఉణర్చ్చితాన్
నట్పాం కిళమై తరుం. 785

ఇరువురి మధ్య స్నేహం మొలకెత్తడానికి పూర్వ పరిచయం ఉండాలని లేదు; ఇరువురి మధ్య భావావేశాలలో ఏక మనస్కత ఉంటే చాలు.

ముగనగ నట్పదు నట్పన్టు; నెంజత్తు
అగనగ నట్పదు నట్పు. 786

చిరునవ్వులు వెదజల్లే ముఖం మాత్రమే స్నేహానికి గుర్తుకాదు; హృదయపూర్వకంగా అభిమానించడమే నిజమైన స్నేహం.

అళివిన్ అవై నీక్కి ఆఱు ఉయ్‌త్తు అళివిన్ కణ్
అల్లల్ ఉళైప్పదాం నట్పు. 787

చెడుమార్గంలో ప్రవర్తించే స్నేహితుని చెడిపోకుండా కాపాడి, అతనిని మంచి మార్గంలో ప్రవర్తిల్లేలా చేసి, అతనికి కష్టాలు ఎదురైనపుడు తొలగించి, అతని సుఖదుఃఖాలలో పాలు పంచుకోవడమే నిజమైన స్నేహం.

ఉడుక్కై ఇళన్దవన్ కైపోల ఆంగే
ఇడుక్కణ్ కళైవదు ఆం నట్పు. 788

మనం ధరించిన వస్త్రాభరణాలు జారిపోతున్నపుడు జారిపోనీయకుండా మన చేతులు ఏవిధంగా వెంటనే పైకి లేస్తాయో ఆవిధంగా స్నేహితుని కష్టాలను పోగొట్టడానికి ముందుకు రావడమే స్నేహానికి లక్షణం.

నట్పిఱ్కు వీట్రిరుక్కై యాదెనిల్ కొట్పిన్ఱి
ఒల్లుంవాయ్ ఊన్రుం నిలై. 789

మనసులో ఎలాంటి భేదభావం చూపించక, తనకు వీలైనంత వరకు తోడుగా నిలబడిన స్నేహితుని ఆదుకోవడమే స్నేహధర్మం.

ఇనైయర్ ఇవర్ ఎమక్కు ఇన్నం యాం ఎన్టు
పునైయినుం పుల్ ఎన్నుం నట్పు. 790

స్నేహితులు ఒకరికొకరు 'మీరు మాకు ఇలాంటివారు, మేము వీరికి ఇలాంటి వాళ్లం' అని పొగడుతూ మాట్లాడినప్పటికీ ఆ స్నేహంలోని ఔన్నత్యం నశిస్తుంది.

80. నట్పురాయ్‌దల్
స్నేహ పరిశీలన

నాడాదు నట్టలిన్ కేడిల్లై; నట్టపిన్
వీడు ఇల్లై నట్పాళ్ బవర్కు. 791

క్షుణ్ణంగా పరిశీలించక చేసిన చెడ్డ స్నేహం, ఆ స్నేహం నుండి బయట పడలేనంత హానిని కలిగిస్తుంది.

ఆయ్‌న్దు ఆయ్‌న్దు కొళ్ళాదాన్ కేణ్మై కడై ముఱై
తాన్ సాం తుయరం తరుం. 792

ఒకటి రెండు సార్లు పరిశోధించి చూడకుండా ఏర్పరచుకొన్న స్నేహం ఆఖరున ఒకరి చావుకు కారణమయ్యే తీరని దుఃఖాన్ని కలిగిస్తుంది.

గుణనుం కుడిమైయుం కుట్రముం కున్ఱా
ఇననుం అఱిన్దియాక్క నట్పు. 793

అతని గుణగణాలు ఏమిటి? ఎలాంటి కుటుంబంలో జన్మించాడు? ఏవైనా దోషాలున్నాయా? అతనిలో ఉన్న లోటుపాట్లు ఏమిటి? మొదలైనవన్నీ క్షుణ్ణంగా పరిశీలించి తెలుసుకొన్న తరువాతనే ఒకరితో స్నేహం పెంచుకోవాలి.

కుడిప్పిఱన్దు తన్ కణ్ పళినాణు వానై
క్కొడుత్తుం కొళల్ వేణ్డుం నట్పు. 794

అపనిందలు రాకూడదు అనే భయంతో సన్మార్గంలో జీవనం సాగిస్తున్న మంచి కుటుంబంలో పుట్టిన వ్యక్తితో ఏవిధంగానైనా స్నేహం ఏర్పరచుకోవడం శ్రేయోదాయక మవుతుంది.

అళచ్చొల్లి అల్లదు ఇడిన్దు వళక్కు అఱియ
వల్లార్ నట్పు ఆయ్‌న్దు కొళల్. 795

చెడుమార్గంలో పయనిస్తున్నప్పుడు కన్నీరు చిందేలాగ కఠినంగా మందలించి బుద్ధి చెప్పగలవారి స్నేహమే మంచి స్నేహంగా భావించాలి.

కేట్టినుం ఉణ్డు ఓర్ ఉఱుది కిళైంజరై
నీట్టి అళప్పదోర్ కోల్. 796

కష్టాలు రావడం కూడ ఒకందుకు మంచిదే. అప్పుడే మనకు నిజమైన స్నేహితులు ఎవరనేది తెలియవస్తుంది.

ఊదియం ఎన్బదు ఒరువఱ్కు పేదైయార్
కేణ్మై ఒరీ ఇ విడల్. 797

మూర్ఖులతో చేసిన స్నేహం నుండి బయటపడడమే ఒకరికి లభించిన నిజమైన లాభం.

ఉళ్ళర్క ఉళ్లం సిఱుగువ; కొళ్లఱ్క
అల్లఱ్కణ్ ఆఱ్ఱుప్పార్ నట్పు. 798

మన ఉత్సాహానికి భంగం కలిగించే పనులను, కష్టాలు సంప్రాప్తించినపుడు మనలను విడిచిపెట్టి వెళ్లే స్నేహితులను తలుచుకోకుండా ఉండాలి.

కెడుంగాలై క్కైవిడువార్ కేణ్మై అడుంగాలై
ఉళ్లినుం ఉళ్లం సుడుం 799

ఒకడు హత్యకు గురవుతున్న సమయంలోనూ,తనను కష్టాలు చుట్టిముట్టినప్పుడు సహాయం చేయని స్నేహితులను తలుచుకుంటే ఆ జ్ఞాపకాలు అతని హృదయాన్ని తీవ్రంగా గాయపరుస్తుంది.

మరువుగ మాశఱ్ఱార్ కేణ్మై; ఒన్ఱు ఈత్తుం
ఒరువుగ ఒప్పిలార్ నట్పు. 800

నిష్కళంక హృదయులను మాత్రమే స్నేహితులుగా స్వీకరించాలి. హృదయంలో కళంకమున్నవారి స్నేహాన్ని డబ్బు ఇచ్చి అయినాసరే వదులుకోవడం మంచిది.

81. పళైమై
చనవు

పళైమై ఎనప్పడువదు యాదు ఎనిన్ యాదుం
కిళమైయై క్కీళ్ న్దిడా నట్పు. 801

చనవును ప్రశంసించడం ఎందుకంటె కలసి మెలసినస్నేహితులు తమ పరిచయాన్ని చెదరిపోనీక రక్షిస్తున్నందులకే.

నట్పిర్కు ఉఱుప్పు కెళుదగైమై; మత్రు అదఱ్కు
ఉప్పు ఆదల్ శాన్ట్రోర్ కడన్. 802

చనవుగల స్నేహితులు చేసే చేతలను ప్రశంసించే పెద్దల ధర్మమే నిజమైన స్నేహానికి గుర్తు.

పళగియ నట్పు ఎవన్ సెయ్యుం కెళుదగైమై
సెయ్ తాంగు అమైయా క్కడై. 803

పాత స్నేహితులు చనవు కొద్దీ చేసిన పనులను తామే చేసినట్లు అంగీకరించకుండ ఉన్నట్లయితే అది వరకు చేసిన స్నేహం నిష్ప్రయోజనం.

విళై తగైయాన్ వేణ్డి యిరుప్పర్ కెళుదగైయాల్
కేళాదు నట్టార్ చెయిన్. 804

చనవును పురస్కరించుకొని స్నేహితుడు తనను అడగ కుండానే ఒకపని చేసినప్పటికీ మంచి స్నేహితుడైనవాడు దానిని ఆదరిస్తాడు.

పేదైమై ఒన్రో పెరుంగిళమై ఎన్రు ఉణర్క
నోదక్క నట్టార్ చెయిన్. 805

మనసుకు బాధకలిగించే ఒక పనిని మిత్రుడు చేశాడంటే అది తెలియని కారణంగానో లేక చనువు కారణంగానో చేయబడిందని అనుకోవాలి.

ఎల్లై క్కణ్ నిన్టార్ తుఱవార్ తొలై విడత్తుం
తోల్లై క్కణ్ నిన్టార్ తొడర్బు. 806

చాలాకాలంగా కలసి మెలసి ఉన్న స్నేహితులు తమకు కీడు కలిగించాలని అనుకున్నప్పటికీ స్నేహ ధర్మం తెలిసిన వాళ్లు వాళ్ల స్నేహాన్ని వదులుకోరు.

అళివన్ద సెయ్యినుం అన్బు అఱార్ అన్బిన్
వళివన్ద కేణ్మై యవర్. 807

తమతో ఎంతో కాలంగా స్నేహంగా ఉన్నవాళ్లు తమకే ఎదురు తిరిగి తమకు హాని కలిగించే పనులు చేసినప్పటికీ స్నేహ ధర్మం తెలిసిన విజ్ఞులు ఆ స్నేహాన్ని వదులుకోరు.

కేళ్ ఇళుక్కం కేళా క్కేళుదగైమ్మై వల్లార్క్కు
నాళ్ ఇళుక్కం నట్టార్ సెయిన్. 808

స్నేహితులు చేసే తప్పులను ఇతరులు చెప్పినప్పటికీ దానిని విశ్వసించనంతటి నమ్మకమైన స్నేహాన్ని కలిగిన వారి దగ్గరే ఆ స్నేహితులు తప్పుగా ప్రవర్తించినట్లయితే వారితో స్నేహంగా ఉన్న రోజులన్నీ నిష్ప్రయోజనమైన రోజులే.

కెడా అ వళివన్ద కేణ్మైయార్ కేణ్మై
విడా అర్ విళైయుం ఉలగు. 809

ఎంతోకాలంగా పరస్పరం చనువుతో కలిసిమెలసి ఉన్న స్నేహ బంధాన్ని జారిపోనీయక కాపాడుకుంటున్న వాళ్లనే లోకం ప్రశంసిస్తుంది.

విళైయార్ విళైయప్పడువ పళైయార్ కణ్
పణ్బిన్ తలై ప్పిరియా దార్. 810

చిరకాలం మిత్రులుగా ఉన్నవాళ్లు తప్పు చేసినప్పటికీ, వాళ్లమీద తమకున్న స్నేహాభిమానాలను జారిపోనీయకుండా కాపాడుకుంటూ వస్తున్నవాళ్లను చూసి శత్రువులు సైతం ప్రశంసిస్తారు.

82. తీ నట్పు
చెడు స్నేహం

పరుగు వార్ పోలినుం పణ్బిలార్ కేణ్మై
పెరుగలిన్ కున్రల్ ఇనిదు. 811

సంస్కార హీనులు తమ ప్రేమాభిమానాల ప్రవాహంలో మనల్ని ముంచెత్తినట్లు పైకి తోచినప్పటికీ వాళ్ల స్నేహాన్ని పెంచుకోకుండా తగ్గించుకోవడం మంచిది.

ఉఱి నట్టు అఱిన్ ఒరూం ఉం ఒప్పిలార్ కేణ్మై
పెఱినుం ఇళప్పినుం ఎన్? 812

తమకు లాభం వస్తుందని అనుకున్నప్పుడు స్నేహితులుగా ఉండి, లాభంలేదని అనుకున్నప్పుడు విడిపోతున్న స్నేహితులు ఉంటే ఏమి? లేకపోతే ఏమి?

ఉఱువదు సీర్‌తూక్కుం నట్పుం పెఱువదు
కొళ్వారుం కళ్వరుం నేర్. 813

లాభం ఎదురు చూసి దానికోసమే స్నేహం చేసేవాళ్లు, వేశ్యలు, దొంగలు – ఈ ముప్వురూ ఒక కోవకు చెందినవాళ్లు.

అమరగత్తు ఆట్రు అఱుక్కుం కల్లామా అన్నార్
తమరిన్ తనిమై తలై. 814

యుద్ధరంగంలో కిందపడదోసి తప్పించుకొని పారిపోయే గుర్రాన్ని పోలినవాళ్లతో స్నేహంగా ఉండడం కన్న ఒంటరిగా ఉండడమే ఎంతో మేలు.

సెయ్దు ఏమం సారా చ్చిఱియవర్ పున్ కేణ్మై
ఎయ్దలిన్ ఎయ్దామై నన్టు. 815

దుర్మార్గుల స్నేహం చెడ్డ గుణాలను కలిగింది. అందులో భద్రతకూడ లేదు. కాబట్టి వాళ్లతో స్నేహం ఏర్పడడం కన్న ఏర్పడకపోవడమే మంచిది.

పేదై పెరుంగెళి ఇ నట్పిన్ అఱివు ఉడైయార్
ఏదిన్మై కోడి ఉఱుం. 816

మూర్ఖునితో సన్నిహిత పరిచయం ఏర్పరచుకోవడం కన్న బుద్ధిమంతుడైన ఒకరితో శత్రుత్వం కలిగి ఉండడం కోటిరెట్లు మేలు.

నగై వగై యర్ ఆగియ నట్పిన్ పగైవరాల్
పత్తు అడుత్త కోడి ఉఱుం. 817

మనతో నవ్వుతూ మాట్లాడి నటించేవాళ్ల స్నేహం కన్న విరోధుల వలన ఏర్పడే కష్టాలు పదికోట్ల రెట్లు మేలుగా భావింప బడుతుంది.

ఒల్లుం కరుమం ఉడట్రు పవర్ కేణ్మై
సొల్ ఆడార్ సోర విడల్. 818

పూర్తిచేయగల ఒక పనిని పూర్తిచేయలేక దానిని చెడగొట్టే వారి స్నేహబంధాన్ని అతనికి తెలియకనే మెల్లమెల్లగా వదులుకోవడం మంచిది.

కనవినుం ఇన్నాదు మన్నో వినై వేఱు
సొల్ వేఱు పట్టార్ తొడర్పు. 819

మాటలకు చేతలకు సంబంధంలేని వ్యక్తులస్నేహం కలలో కూడ కష్టాలనే తీసుకు వస్తుంది.

ఎనైత్తుం కుఱుగుదల్ ఓంబల్ మనైక్కెళి ఇ
మన్రిల్ పళిప్పార్ తొడర్పు. 820

ఒంటరిగా కలుసుకున్నప్పుడు మృదుమధురంగా మాట్లాడి సభలో అందరి ముందూ నిందించేవిధంగా మాట్లాడేవాళ్ల స్నేహాన్ని వెంటనే వదులుకోవాలి.

83. కూడా నట్పు
కపట స్నేహం

సీరిడం కాణిన్ ఎఱిదఱ్కు ప్పట్టడై
నేరా నిరందవర్ నట్పు. 821

మనసారా కాకుండా బయట ప్రపంచానికి స్నేహితులలాగ నటించే వాళ్ల స్నేహం, కీడుకలిగించడానికి సరియైన సందర్భం లభించినపుడు ఇనుమును ముక్కలుగా చేయడానికి ఉపకరించే కొలిమిలో ఉన్న రాతి దిమ్మెతో పోల్చవచ్చు.

ఇనంపోన్ఱు ఇనమ్ అల్లార్ కేణ్మై మగళిర్
మనంపోల వేఱు పడుం. 822

పైకి స్నేహితులుగా నటించేవారి స్నేహం, సౌశీల్యం కలిగిన స్త్రీల మంచి స్నేహం లాగ కాకుండా ఆ గుణగణాలు ఉన్నట్లు నటించే వేశ్యలలాగ మనసులోపల ఒకవిధంగా, మనసు వెలుపల వేరొక విధంగా ఉంటుంది.

పలనల్ల కఱ్ఱ క్కడైత్తుం మన నల్లర్
ఆగుదల్ మాణార్కు అరిదు. 823

ఎన్నో గ్రంథాలు చదివి ఉన్నప్పటికీ శత్రుభావం కలిగినవాళ్ల మనసు మారడం అసాధ్యం.

ముగత్తిన్ ఇనియ నగా అ అగత్తిన్నా
వంజరై అంజప్పడుం. 824

నవ్వుతూ మాట్లాడి మనల్ని నాశనం చేయాలనుకునే నయవంచకుల స్నేహానికి భయపడి దూరంగా ఉండాలి.

మనత్తిన్ అమ్మైయా దవరై ఎన్నై త్తొన్ఱుం
సొల్లినాల్ తేఱఱ్ పాఱ్ఱు అన్ఱు. 825

హృదయంలో ఉన్నది ఒకటి, చేస్తున్నది మరొకటిగా ఉన్నవాళ్ల మాటలను నమ్మి కచ్చితంగా ఏపనీ చేయలేము.

నట్టార్ పోల్ నల్లవై సొల్లినుం ఒట్టార్ సొల్
ఒల్లై ఉణర ప్పడుం. 826

మృదు మధురంగా మాట్లాడుతూ శత్రువులు మిత్రులలాగ ప్రవర్తించినప్పటికీ ఆ మాటలలోని అల్పత్వం బయటపడే తీరుతుంది.

సొల్ వణక్కం ఒన్నార్ కణ్ కొళ్లఱ్క విల్ వణక్కం
తీంగు కుఱిత్తమై యాన్. 827

శత్రువులు చేసే నమ్రభాషణ అనేది వింటి వంపువలె హాని కలిగించేది కాబట్టి దానిని నమ్మకూడదు.

తొళుదగై యుళ్లుం పడైయొడుంగుం ఒన్నార్
అళుద కణ్ణీరుం అనైత్తు. 828

శత్రువులు మనకు గౌరవంగా నమస్కరిస్తున్నట్లు కనిపిస్తున్నప్పటికీ వాళ్ల చేతుల మరుగున హత్యాయుధం ఉంటుంది. అదేవిధంగా వాళ్లు కన్నీళ్లు కారుస్తూ ఏడుస్తున్నప్పుడు కూడా కుట్రపూరితమైన ఆలోచనలు వాళ్ల హృదయాలలో నిండి ఉంటుంది.

మిగచ్చెయ్దు తం ఎళ్లువారై నగచ్చెయ్దు
నట్పినుళ్ సాప్పుల్లల్ పాట్రు. 829

నవ్వులు కురిపిస్తూ పైకి స్నేహితునిలాగ నటించి, లోలోపల శత్రుభావాన్ని పెంచుకొని పరిహాసం చేసేవ్యక్తి తోడి స్నేహం క్షీణించి పోవాలంటే మనం కూడ అదే పద్ధతి పాటించాలి.

పగై నట్పాం కాలం వరుంగాల్ ముగమ్ నట్టు
అగనట్పు ఒరీ ఇ విడల్. 830

శత్రువులతో కలసి ఉండవలసిన పరిస్థితి వచ్చినప్పుడు హృదయంలో కాక ముఖంలో మాత్రం స్నేహం చూపించి ఆ తరువాత ఆ స్నేహాన్ని వదలుకోవాలి.

84. పేదైమై
అవివేకం

పేదైమై ఎన్బదు ఒన్టు యాదెనిన్ ఏతంగొండు
ఊదియం పోగ విడల్. 831

మనకు ఏది కీడు కలిగిస్తుంది, ఏది మంచిని కలిగిస్తుంది అని తెలుసుకోలేక మంచిని వదలి చెడుమార్గంలో పయనించడమే అవివేకానికి చక్కని ఉదాహరణ.

పేదైమైయుళ్ ఎల్లాం పేదైమై కాదన్మై
కైయల్ల తన్ కణ్ చెయల్. 832

తాను చేయలేని పనులను చేయాలనుకొని ఆ పనిలో తలదూర్చడం అనేది అవివేకాలన్నింటికంటె పెద్ద అవివేకం.

నాణామై నాడామై నారిన్మై యాదొన్టుం
పేణామై పెదై తొళ్ళిల్. 833

సిగ్గుపడవలసిన వాటికి సిగ్గు పడకుండా, వెతక వలసిన వాటిని వెతకకుండా, ప్రేమ చూపించవలసిన చోట చూపించకుండా, జాగ్రత్తగా కాపాడుకోవలసిన వాటిని కాపాడుకోకుండా ఉండడమే అవివేకుల స్వభావం.

ఓది ఉణర్న్దుం పిఱర్క్కు ఉరైత్తుం తాన్ అడంగా
ప్పేదైయిన్ పేదైయార్ ఇల్. 834

చదివి, చదివిన వాటిని అవగతం చేసుకొని, అవగతం చేసుకొన్నవాటిని పదిమందికి బోధించ గలిగిన వాళ్లు తాము మాత్రం ఆవిధంగా ప్రవర్తించకుండా ఉన్నట్లయితే వాళ్లకన్న మించిన అవివేకులు ఎవరూ ఉండరు.

ఒరుమై చ్చెయల్ ఆట్రుం పేదై ఎళుమైయుం
తాన్ పుక్కు అళున్దుం అళఱు. 835

తన ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించే అవివేకి సదా దుఃఖమనే బురదలో చిక్కుకొని అవస్థ పడుతుంటాడు.

పొయ్‌పడుం ఒన్హో పునై పూణుం కైయటియా
ప్పేదై వినై మేల్ కొళిన్. 836

ధర్మమార్గం తెలియని మూర్ఖులు ప్రారంభించిన పని ఏదీ పూర్తికాదు. తలపెట్టిన పనిని కొనసాగించలేకపోతారు. అందువల్ల తాము చెడిపోవడమే కాక దండింప బడతారు కూడ.

ఏదిలార్ ఆరత్తమర్ పసిప్పర్ పేదై
పెరుంజెల్వం ఉఱ్ఱ క్కడై. 837

మూర్ఖుల దగ్గర అధికమైన సంపద చేరినట్లయితే అది ఇతరులు తస్కరించడానికి ఉపయోగపడుతుంది. అంతేగాని ఆకలితో బాధపడుతున్న ఆత్మీయులైన బంధువులకు అది ఉపయోగపడదు.

మైయల్ ఒరువన్ కళిత్తఱ్ఱాల్ పేదైతన్
కై యొన్రు ఉడైమై పెఱిన్. 838

ఏది మంచో ఏది చెడో తెలియనివాడు మూర్ఖుడు. ఆ మూర్ఖుని చేతికి ఒక వస్తువు లభిస్తే అది పిచ్చిపట్టిన వాళ్లు కల్లు కూడ తాగిన పరిస్థితి అవుతుంది.

పెరిదు ఇనిదు పేదైయార్ కేణ్మై; పిరివిన్ కణ్
పీళై తరువదు ఒన్రు ఇల్. 839

మూర్ఖునితో ఏర్పరచుకొన్న స్నేహం ఎంతో తీయనైంది. ఎందుకంటె వాళ్ల దగ్గరి నుండి విడిపోయేటప్పుడు ఎలాంటి బాధ కలగదు.

కళా అక్కాల్ పళ్లియుళ్ వైత్తఱ్ఱాల్ శాన్ఱోర్
కుళా అత్తు ప్పేదై పుగల్. 840

జ్ఞానులైన పెద్దలు ఉన్న సభలో ఒక మూర్ఖుడు ప్రవేశించడం అనేది అశుద్ధాన్ని తొక్కిన కాలును కడగకుండా పరుపుపై పెట్టడం లాంటిది.

85. పుల్లఱివాణ్మై
అల్పజ్ఞానం

అఱివిన్మై ఇన్మైయుళ్ ఇన్మై పిఱిదు ఇన్మై
ఇన్మైయా వైయాదు ఉలగు. 841

తెలివితేటలు లేకపోవడమే భయంకరమైన పేదరికం. మిగిలిన పేదరికాలను లోకం అంతగా లెక్కచేయదు.

అఱివిలాన్ నెంజు ఉవన్దు ఈదల్ పిఱిది యాదుం
ఇల్లై పెఱువాన్ తవం. 842

మూర్ఖుడు తాను ఒక పెద్ద దాతలాగ ఒక వస్తువును సంతోషంగా ఇవ్వడానికి కారణం వేరేమీ లేదు. అది ఆ వస్తువును తీసుకునే వాడి అదృష్టంగా భావించాలి.

అఱివిలార్ తామ్ తమ్మై ప్పీలిక్కుం పీళై
సెఱువార్క్కుం సెయ్దల్ అరిదు. 843

శత్రువులు కూడ కలిగించలేని బాధలు మూర్ఖులు తమకు తామే ఇచ్చుకుంటారు.

వెణ్మై ఎనప్పడువదు యాదు ఎనిన్ ఒణ్మై
ఉడైయం యాం ఎన్నుం సెరుక్కు. 844

తనను తాను తెలివైన వాడిగా భావించుకుంటాడు ఒకడు. ఈ అహంకారాన్నే మూర్ఖత్వం అంటారు.

కల్లాద మేఱ్కొణ్డు ఒళ్ళుగల్ కసడు అఱ
వల్లదూ ఉం ఐయం తరుం. 845

అర్థం చేసుకోలేని వాటిని అర్థం చేసుకొన్న వాడిలాగ ఒకడు అందరి ముందు చెబుతున్నప్పుడు అతడు అంతకు ముందు ఏ శాఖలో సామర్థ్యం కలిగిన వాడుగా ఉన్నాడో దాని గురించిన సందేహం కలుగుతుంది.

అఱ్ఱం మఱైత్తలో పుల్లఱివు తం వయిన్
కుఱ్ఱం మఱైయా వళి. 846

తమ దోషాన్ని గ్రహించి దానిని తొలగించుకోక శరీరాన్ని మరుగు పరచడానికి మాత్రం దుస్తులు ధరించడం అవివేకం.

అరుమఱై సోరుం అఱివు ఇలాన్ సెయ్యుం
పెరుమిఱై తానే తనక్కు. 847

మంచి మార్గంలో నడవడానికి కావలసిన తెలివి తేటలు ఉండి ఆ మార్గంలో నడవని వాడు తనకు తానే దుఃఖాన్ని కొని తెచ్చి పెట్టుకుంటాడు.

ఏవవుం సెయ్‌కలాన్ తాన్ తేఱాన్ అవ్వుయిర్
పోఓం అళవుమ్ ఓర్ నోయ్. 848

తనకు తాను సొంతంగా తెలుసుకోలేని, ఇతరులమాట కూడా వినని మూర్ఖునికి ఆజన్మాంతం అదే రోగంగా పట్టి పీడిస్తూ ఉంటుంది.

కాణాదాన్ కాట్టువాన్ తాన్ కాణాన్; కాణాదాన్
కణ్డానాం తాన్ కణ్ణ వాఱు. 849

తెలివిలేని ఒకడు, తనకు తెలిసిన వాటిని మాత్రం పెట్టుకుని తనను తెలివైన వాడుగా చూపించుకుంటాడు. అతన్ని నిజంగానే తెలివైనవాడుగా చెప్పడానికి ప్రయత్నించేవాడు తనకు తానే అజ్ఞాన దశకు చేరుకున్న మూర్ఖుడు.

ఉలగత్తార్ ఉణ్డు ఎన్బదు ఇల్లెన్బాన్ వైయత్తు
అలకైయా వైక్కప్పడుం. 850

సాక్ష్యాధారాలు చూపించి వాస్తవమని స్పష్టంగా చెప్పినప్పటికీ మొండిగా 'కాదు' అని వాదించే వాళ్లను దయ్యాల పట్టికలో చేర్చాలి.

86. ఇగల్
పగ

ఇగల్ ఎన్బ ఎల్లా ఉయిర్కుం పగల్ ఎన్నుం
పణ్బిన్మై పారిక్కుం నోయ్. 851

మనోవిభేదం కారణంగా ఏర్పడే పగ అనే భావం ప్రజలను ఒకటిగా కలసి జీవించకుండా చేసే చెడ్డగుణంగా పరిగణింపబడుతుంది.

పగల్ కరుది ప్పత్రూ సెయినుం ఇగల్ కరుది
ఇన్నా సెయ్యామై తలై. 852

ద్వేషం కారణంగా ఒకడు హానికరములైన పనులు చేస్తున్నప్పటికీ అతనిపై ఉన్న వ్యతిరేక భావం కారణంగా అతనికి ఎలాంటి కష్టమూ కలిగించకుండా ఉండడమే మంచి పద్ధతి.

ఇగలెన్నుం ఎవ్వనోయ్ నీక్కిన్ తవ విల్లా
త్తావిల్ విళక్కం తరుం. 853

ద్వేషమనే వ్యాధిని ఎవరు తమ హృదయం నుండి తొలగించుకుంటారో వాళ్లకు శాశ్వతమూ, నిర్మలమూ అయిన కీర్తి లభిస్తుంది.

ఇన్బత్తుళ్ ఇన్బం పయక్కుం ఇగల్ ఎన్నుం
తున్బత్తుళ్ తున్బం కెడిన్. 854

కష్టాలలో పెద్ద కష్టం ద్వేష భావం కలిగి ఉండడం. ఆ భావాన్ని ఒకరు తొలగించు కున్నట్లయితే అదే సుఖాలలో పెద్ద సుఖం.

ఇగల్ ఎదిర్ సాయ్ న్దొళుగ వల్లారై యారే
మిగలూక్కుం తన్మై యవర్. 855

మనసులో ద్వేష భావానికి చోటివ్వక ఎవరు నడచుకుంటారో వారిని ఎవరూ జయించలేరు.

ఇగలిన్ మిగల్ ఇనిదు ఎన్బవన్ వాళ్క్కై
తనలుం కెడలుం నణిత్తు. 856

మనసులో భేద భావాన్ని పెంచుకొని, ఎదిరించి విజయం సాధించాలనుకునే వాళ్ల జీవితం త్వరలోనే చెల్లా చెదురై నశించిపోతుంది.

మిగల్ మేవల్ మెయ్ ప్పొరుళ్ కాణార్ ఇగల్ మేవల్
ఇన్నా అఱివినవర్. 857

ద్వేషభావం కలిగిన మూర్ఖులు విజయానికి కారణమైన వాస్తవాన్ని తెలుసుకోలేరు.

ఇగవిఱ్కు ఎదిర్ సాయ్దల్ ఆక్కం; అదనై
మిగలూక్కిన్ ఊక్కుమాం కేడు. 858

హృదయంలో ఎగసిపడే అసూయాద్వేషాలను తొలగించుకున్నట్లయితే మంచి జరుగుతుంది. దానికి విరుద్ధంగా అసూయాద్వేషాలను పెంచుకుంటే హాని కలుగుతుంది.

ఇగల్ కాణాన్ ఆక్కం వరుంగాల్; అదనై
మిగల్ కాణుం కేడు తరఱ్కు. 859

ఒకడు తనకు అంతా మంచే జరుగుతున్నప్పుడు అసూయాద్వేషాలను లెక్కచేయకుండా ఉంటాడు. కాని తనకు కీడు కలుగుతున్నప్పుడు అసూయా ద్వేషాలను కొండంత చేస్తాడు.

ఇగలానాం ఇన్నాద ఎల్లాం; నగలానాం
నల్ నయం ఎన్నుం సెరుక్కు. 860

అసూయాద్వేషాలు పెంచుకొని ఇతరులను శత్రుభావంతో చూసేవారిని కష్టాలు వెన్నంటుతాయి. స్నేహభావంతో ప్రవర్తిస్తే అది వాళ్లకు ఎంతో ఆనందాన్నీ, సంపదనూ అందిస్తుంది.

87. పగై మాట్చి
విరోధుల స్వభావం

వలియార్కు మాఱు ఎట్రల్ ఓంబుగ; ఓంబా
మెలియార్ మేల్ మేగ పగై. 861

బలహీనులను వదలి బలవంతులను ఎదరించి పోరాడాలని కోరుకోవడమే విరోధుల స్వభావం.

అన్బిలన్, ఆన్ర తుణైయిలన్, తాన్ తువ్వాన్
ఎన్బరియుం ఏదిలాన్ తుప్పు? 862

ఆత్మీయుల ప్రేమాభిమానాలు లేక, బలవంతుల తోడులేక, తానుకూడా బలాన్ని కోల్పోయినప్పుడు విరోధులను ఏవిధంగా జయించవచ్చు?

అంజుం, అఱియాన్, అమైవిలన్, ఈగలాన్
తంజం ఎళియన్ పగైక్కు. 863

భయస్థుడు, పిరికితనం కలిగినవాడు, అందరూ కలసిమెలసి ఉండాలనే స్వభావం లేనివాడు – ఇలాంటి గుణాలు కలిగినవాడు ఒకడు ఉన్నట్లయితే అతన్ని విరోధులు సులభంగా జయిస్తారు.

నీంగాన్ వెగుళి నిఱైయిలన్ ఎంజాన్రుం
యాంగణుం యార్క్కుం ఎళిదు. 864

కోపావేశాలను మనసులో నియంత్రించుకోలేని వాళ్లను ఎవరైనా, ఎప్పుడు కావాలన్నా, ఎక్కడ కావాలన్నా సులభంగా జయించవచ్చు.

వళినోక్కాన్, వాయ్ప్పన సెయ్యాన్, వళినోక్కాన్
పణ్బిలన్ పట్రార్కు ఇనిదు. 865

సన్మార్గంలో ప్రవర్తించక, సముచితమైన పనులు చేయక, అపనిందలకు భయపడక, సంస్కారం కూడ లేకుండా ఒకడు ఉన్నట్లయితే అతడు శత్రువులచే సులభంగా జయింపబడుతాడు.

కాణా చ్చినత్తాన్, కళిపెరుం కామత్తాన్
పేణామై పేణప్పడుం. 866

ముందు, వెనక ఆలోచించకుండా కోపం తెచ్చుకునే వాడుగా, పేరాశ కలిగినవాడుగా ఉన్న వ్యక్తి యొక్క పగను సులభంగా ఎదుర్కొనవచ్చు.

కొడుత్తుం కొళల్ వేణ్డుం మన్ఱ అడుత్తు ఇరున్దు
మాణాద సెయ్వాన్ పగై. 867

తనతో కలసి మెలసి తిరుగుతూ తనకే వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్నవాడికి డబ్బు ఇచ్చి అయినాసరే విరోధిగా చేసుకోవాలి.

గుణన్ ఇలనాయ్ క్కుట్రం పల ఆయిన్ మాట్రార్కు
ఇనన్ ఇలనాం ఏ మాప్పు ఉడైత్తు. 868

గుణగణాలు లేనివాడుగానూ, నేరాలు చేసేవాడుగానూ ఒకడు ఉన్నట్లయితే అతడు తన మిత్రులను కోల్పోయి శత్రువులచే సులభంగా జయింపబడుతాడు.

సెఱువార్కు చ్చేణ్ ఇగ వా ఇన్బం అఱివు ఇలా
అంజుం పగైవర్ ప్పెఱిన్. 869

భయపడే పిరికి స్వభావం కలిగిన వారుగానూ, బుద్ధిహీనులుగానూ శత్రువులు ఉన్నట్లయితే వాళ్లను ఎదిరించేవారికి విజయమనే ఆనందం శాశ్వతంగా ఉంటుంది.

కల్లాన్ వెగుళుం సిఱుపొరుళ్ ఎంజాన్రుం
ఒల్లానై ఒల్లాదు ఒళి. 870

'యుద్ధరంగానికి సంబంధించిన విషయాలు బొత్తిగా తెలియని వాళ్లను కూడ ఎదుర్కోవడానికి భయపడేవారు నిజమైన వీరులను ఎలా ఎదుర్కొంటారు' అని పరిహాసం చేసి కీర్తి ప్రతిష్ఠలు వాళ్ల దగ్గరికి రాకుండా దూరంగా వెళ్లి పోతుంది.

88. పగైత్తిఱమ్ తెరిదల్
శత్రు సామర్ధ్యం

పగై ఎన్నుం పణ్బు ఇలదనై ఒరువన్
నగై యేయుం వేణ్డఱ్ పాఱ్టు అన్రు. 871
పగ అనే ద్వేష భావం కలిగి ఉండడం ధర్మానికి విరుద్ధమైంది. కాబట్టి పరిహాసానికైనా ఒకడు దానిని కలిగి ఉండకూడదు.

విల్లేర్ ఉళవర్ పగైకొళినుం కొళ్ళఱ్క
సొల్లేర్ ఉళవర్ పగై. 872
ఆయుధాలు ధరించిన వీరులతో అయినాసరే పగతో యుద్ధం చేయవచ్చు. కాని వాక్పటిమ కలిగినట్టి జ్ఞానులైన పెద్దలతో మాత్రం పగ పెట్టుకోకూడదు.

ఏముట్ర వరినుం ఏళై తమియనాయ్
ప్పల్లార్ పగై కొళ్బవన్. 873
ఒంటరిగా నిలబడి పదిమందితో పగ పెంచుకునే వ్యక్తిని అహంభావి అని పిలవడం కన్న బుద్ధిహీనుడని చెప్పడమే సరియైనది.

పగై నట్పా క్కొణ్డు ఒగుం పణ్బుడై యాళన్
తగై మైక్కణ్ తంగిట్రు ఉలగు. 874
తనను ఎదుర్కొన్న విరోధులను సైతం స్నేహితులుగా భావించి వాళ్లతో కలసిమెలసి ప్రవర్తించే వ్యక్తి సంస్కారాన్ని ఈలోకమే ప్రశంసిస్తుంది.

తన్ తుణై ఇన్రాల్ పగై ఇరణ్డాల్ తాన్ ఒరువన్
ఇన్ తుణై యాక్కొళ్గ వట్రిన్ ఒన్టు. 875
తనకు విరోధంగా ఉన్నవాళ్లు రెండు వర్గాలుగా విడిపోయి తనమీద దాడి చేసిన సందర్భంలో తనకు సహాయంగా ఎవరూ లేక ఒంటరిగా ఉన్నప్పుడు ఆ శత్రువర్గాలలో ఒకదానిని తనకు సహాయంగా చేసుకోవాలి.

తేఱినుం తేఱావిడినుం అళివిన్ కణ్
తేఱాన్ పగా అన్ విడల్. 876

శత్రువుల గురించి ఆమూలాగ్రం తెలిసి ఉన్నప్పటికీ, తెలియక పోయినప్పటికీ వాళ్లకు ఏదైనా కీడు సంభవించినప్పుడు ఆ శత్రువులతో మరీ సన్నిహితంగా మెలగక స్నేహం చూపించి, దూరంగానూ ఉండక వైరభావాన్ని కలిగి ఉండడమే మంచిది.

నోవఱ్క నొన్దదు అఱియార్కు మేవఱ్క
మెన్మై పగైవర్ అగత్తు. 877

తన కష్టాలను గురించి తెలుసుకోకుండా ఉన్న మిత్రుల దగ్గర దానిని చెప్పకూడదు. తన బలహీనతను శత్రువుల దగ్గర బహిర్గతం చేయకూడదు.

వగై యఱిన్దు తఱ్ చెయ్దు తఱ్కాప్ప మాయుం
పగైవర్ కణ్ పట్ట సెరుక్కు. 878

మార్గాలను తెలుసుకొని,తనను బలోపేతునిగా చేసుకొని, తనను తాను రక్షించుకోగలిగిన వ్యక్తి ముందు విరోధుల అహంకారం అణగారిపోతుంది.

ఇళైదాగ ముళ్ మరం కొల్ల; కళైయునర్
కైకొల్లుం కాళ్త్త విడత్తు. 879

ముళ్లచెట్టును అది లేతగా ఉన్నప్పుడే గిల్లివేయాలి. అదేవిధంగా శత్రుత్వాన్ని కూడ అది ముదరడానికి ముందే నశింపజేయాలి.

ఉయిర్ప ఉళరల్లర్ మన్ఱ సెయిర్పవర్
సెమ్మల్ సిదైక్కలాదార్. 880

శత్రువుల అహంకారాన్ని నాశనం చేయలేని వాళ్లు ఊపిరి పీల్చుకుంటున్న కారణంగా ప్రాణాలతో ఉన్నట్లు కచ్చితంగా చెప్పలేము.

89. ఉట్పగై
ఆంతరంగిక వైరం

నిళల్ నీరుం ఇన్నాద ఇన్నా; తమర్ నీరుం
ఇన్నావాం ఇన్నా సెయిన్. 881

మధురంగా తోచే నీడ, నీరు ఇవిరెండూ కూడ కీడు కలిగిస్తే వాటిని హానికరాలుగానే భావించాలి. అదే విధంగానే బంధువుల ఆంతరంగిక వైరం కూడ హాని కలిగిస్తుంది.

వాళ్పోల్ పగైవరై అంజఱ్క; అంజుగ
కేళ్పోల్ పగైవర్ తొడర్బు. 882

బహిరంగంగా దాడిచేయడానికి వచ్చే శత్రువులకన్నా మంచి మాటలు మాట్లాడి కీడు చేయాలనుకునేవాళ్ల దగ్గర హెచ్చరికగా ఉండాలి.

ఉట్ పగై అంజిత్తట్ కాక్క; ఉలైవు ఇడత్తు
మట్ పగైయిన్ మాణ త్తెఱుం. 883

ఆంతరంగిక శత్రుత్వానికి భయపడి ఒకడు తనను తాను రక్షించుకోవాలి. లేకపోతే విపత్కర పరిస్థితిలో పచ్చి మట్టి కుండను కోసే కత్తిలాగ ఆ ఆంతరంగిక వైరం నాశనం చేస్తుంది.

మనమ్మాణా ఉట్పగై తోన్ఱిన్ ఇన మ్మాణా
ఏదం పలవుం తరుం. 884

మనసు మార్చుకోలేనంత ఆంతరంగిక వైరం కారణంగా కలిగే భావావేశాలు ఒకనిలో ఏర్పడితే అది అతనికి చెందిన వాళ్లనే శత్రువులుగా మార్చి కీడు కలిగిస్తుంది.

ఉఱల్ ముఱైయాన్ ఉట్పగై తోన్ఱిన్ ఇఱల్ ముఱైయాన్
ఏదం పలవుం తరుం. 885

దగ్గరి బంధువుల మధ్య మొలకెత్తిన ఆంతరంగిక వైరం వాళ్లకు హాని కలిగించగల పెక్కు కష్టాలను తీసుకువస్తుంది.

ఒన్ఱామై ఒన్ఱియార్ కణ్ పడిన్ ఎంజాన్ఱుం
పొన్ఱామై ఒన్ఱల్ అరిదు. 886

సన్నిహితంగా ఉన్న స్నేహితుల మధ్య ఆంతరంగిక వైరం ఏర్పడితే దానివలన జరిగే వినాశాన్ని అడ్డగించడం ఏ కాలంలోనూ సాధ్యం కాదు.

సెప్పిన్ పుణర్చిపోల్ కూడినుం కూడాదే
ఉట్ పగై ఉఱ్ఱ కుడి. 887

జాడీపై ఉన్న మూత దానితో చేరి ఉన్నట్లుగా కనిపిస్తుంది. ఆవిధంగానే ఆంతరంగిక వైరం కలిగినవాళ్లు మనసారా కలసిమెలసి ఉండరు.

అరం పోరుద పొన్ పోల త్తేయుం ఉరం పొరుదు
ఉట్ పగై ఉఱ్ఱ కుడి. 888

ఆకురాయితో రుద్దడం వల్ల ఇనుము ఆకారమూ, బలమూ తగ్గిపోతుంది. అదేవిధంగా ఆంతరంగిక వైరం ఉన్నప్పుడు కులం యొక్క బలం కూడ క్షీణించి పోతుంది.

ఎళ్ పగవు అన్న సిఱుమైత్తే ఆయినుం
ఉట్పగై ఉళ్లదాం కేడు. 889

ఆంతరంగికమైన పగ నువ్వుగింజ మొన అంత చిన్నదిగా ఉన్నప్పటికీ దాని వలన పెద్ద కీడు సంభవిస్తుంది.

ఉడం బాడు ఇలాదవర్ వాళ్క్కై కుడంగరుళ్
పాంబోడు ఉడన్ ఉఱైన్దఱ్ఱు. 890

మనసులో ఏకీభావం లేనివాళ్లు కలసి జీవించడం అనేది ఒక చిన్న గుడిసె లోపల పాముతో కలసి ఉన్నట్లు ప్రతిక్షణమూ భయంతో వణికిస్తూ ఉంటుంది.

90. పెరియార్రై పిళ్ళైయామ్మై
పెద్దలను నిందించమి

ఆట్రువార్ ఆట్రల్ ఇగళ్లామ్మై పోట్రువార్
పోట్రలుళ్ ఎల్లాం తలై. 891

కార్యశూరత్వమున్నవారికి కార్యదీక్ష తరగకుండా ఉన్నట్లయితే అదే తమను రక్షించే కావలి కన్న మేలైన కావలి అవుతుంది.

పెరియార్రై ప్పేణాదు ఒళుగిన్ పెరియారాల్
పేరా ఇడుంబై తరుం. 892

పెద్దలపట్ల గౌరవ మర్యాదలు చూపించక నిర్లక్ష్యంగా ప్రవర్తించినట్లయితే తీరని కష్టాలు సంప్రాప్తిస్తాయి.

కెడల్ వేణ్డిన్ కేళాదు సెయ్‌గ, అడల్ వేణ్డిన్
ఆట్రుబవర్ కణ్ ఇళుక్కు. 893

ఒక వ్యక్తి తనను తాను సర్వనాశనం చేసుకోవాలని కోరుకున్నట్లయితే తలచుకొన్న మాత్రం చేతనే పగను నాశనం చేయగల సమర్థులైన వాళ్ల మాటలను తిరస్కరిస్తూ హేళనగా మాట్లాడితేచాలు.

కూట్రత్తై కైయాల్ విళిత్తట్రాల్ ఆట్రువార్క్కు
ఆట్రదార్ ఇన్నాసెయల్. 894

ఎంతటి కష్టాన్నైనా భరించే సామర్థ్యం కలిగినవాళ్లతో చిన్న కష్టాన్ని కూడ తట్టుకోలేని వాళ్లు మోదినట్లయితే వాళ్లు తమ అంతిమకాలాన్ని తామే పిలుస్తున్నారని అర్థం.

యాణ్డు చ్చెన్డు యాణ్డుం ఉళరాగార్ వెమ్ తుప్పిన్
వేన్దు చ్చెఱ ప్పట్టవర్. 895

మిక్కిలి బలపరాక్రమాలు కలిగిన రాజు యొక్క కోపానికి గురయినవాళ్లు తప్పించుకొని ఎక్కడికి వెళ్లినా అక్కడ వాళ్లు ప్రాణాలతో జీవనం సాగించలేరు.

ఎరియాల్ సుడ ప్పడినుం ఉయ్ వుణ్డాం; ఉయ్యార్
పెరియార్ ప్పిళైత్తు ఒళుగువార్. 896

అగ్ని జ్వాలలు చుట్టుముట్టినప్పటికీ ఒక వ్యక్తి ప్రాణాలతో బయటపడవచ్చు. కాని బలవంతులైన పెద్దలకు కీడు తలపెట్టినట్లయితే ప్రాణాలతో తప్పించుకొని బయట పడడం కష్టం.

వగైమాణ్డ వాళ్క్కై యుం వాన్పొరుళుం ఎన్నాం
తగై మాణ్డ తక్కార్ సెఱిన్. 897

అపారమైన సిరిసంపదలు చేర్చిపెట్టుకొని భోగభాగ్యాలతో జీవనం సాగించినప్పటికీ అర్హులైన పెద్దల కోపం ముందు అవన్నీ నిష్ప్రయోజనాలు.

కున్ఱు అన్నార్ కున్ఱ మదిప్పిన్ కుడియొడు
నిన్ఱన్నార్ మాయ్వర్ నిలత్తు. 898

మేరు సమాన ధీరులైన పెద్దలకు హాని చేయాలనుకునే వాళ్లు అపారమైన సిరిసంపదలు కలిగిన వాళ్లుగా ఉన్నప్పటికీ సమూలంగా నశించి పోతారు.

ఏన్ఱియ కొళ్గైయార్ సీఱిన్ ఇడైమురిన్దు
వేన్దనుం వేన్దు కెడుం. 899

స్థిరమైన ఉన్నత భావాలను కలిగిన వాళ్లు కోపగించుకున్నట్లయితే నియంత్రుత్వ ప్రభుత్వ పాలన నశించిపోతుంది.

ఇఱన్దు అమైన్ద సార్బుడైయర్ ఆయినుం ఉయ్యార్
సిఱన్దు అమైన్ద సీరార్ సెఱిన్. 900

అపారమైన ఆస్థిపాస్తులు, బలవంతులైన వారి సహాయం ఉన్నప్పటికీ అర్హులైన గొప్పవాళ్ల కోపాన్ని ఎదిరించి ప్రాణాలతో జీవించడం అసాధ్యం.

91. పెణ్‌వళిచ్చేఱల్
భార్యా విధేయత

మనైవిళైవార్ మాణ్‌పయన్ ఎయ్‌దార్; వినై విళైవార్
వేణ్డా ప్పొరుళుం అదు. 901

బాధ్యతాయుతంగా పనిచేయాలని అభిలషించేవాళ్లు సంసార సుఖాన్ని ప్రధానంగా భావిస్తే సత్కీర్తిని పొందలేరు.

పేణాదు పెణ్ విళైవాన్ ఆక్కం పెరియదోర్
నాణాగ నాణుత్తరుం. 902

విధ్యుక్త ధర్మాన్ని వదలి స్త్రీలను వెన్నంటి తిరిగేవారు సిగ్గుతో తలవంచుకోవలసిన పరిస్థితి వస్తుంది.

ఇల్లాళ్ కణ్ తాళ్‌న్ద ఇయల్బిన్మై ఎంజాన్రుం
నల్లారుళ్ నాణు త్తరుం. 903

గుణగణాలు లేని భార్యను తీర్చిదిద్దలేక ఆమె ముందు వినయ విధేయతలతో నడుచుకునే భర్తకు పెద్దవాళ్ల ముందు సిగ్గుతో తలవంచుకునే పరిస్థితి వస్తుంది.

మనైయాళై అంజుం మఱుమై యిలాళన్
వినైయాణ్మై వీఱెయ్‌దల్ ఇన్రు. 904

పెళ్లి చేసుకొని కొత్తకాపురం సుఖసంతోషాలు అనుభవించలేక కాపురం చేయడానికి భయపడే వ్యక్తి చేతలు ఉన్నతమైనవిగా పరిగణింపబడవు.

ఇల్లాళై అంజువాన్ అంజు మఱ్రు ఎంజాన్రుం
నల్లార్కు నల్లసెయల్. 905

సజ్జనులకు మంచి చేయడంలో ఎలాంటి పొరబాటు జరగకూడదని భయపడేవాడు తప్పులు జరగకుండా పర్యవేక్షించే భార్యకు భయపడతాడు.

ఇమ్మైయారిన్ వాళ్లినుం పాడు ఇలరే ఇల్లాళ్
అమ్మై ఆర్ తోళ్ అంజుబవర్. 906

తెలివితేటలు, మర్యాద లేని భార్య అందంగా ఉన్నదనే కారణంతో ఆమెకు విధేయుడై ప్రవర్తించేవాడు తమను తాము దైవాంశ సంభూతులుగా చెప్పుకొన్నప్పటికీ వాళ్లకు ఎలాంటి గౌరవమూ లేదు.

పెణ్ ఏవల్ సెయ్దు ఒళ్లుగుం ఆణ్మైయిన్ నాణుడై
ప్పెణ్ణే పెరుమ్మై ఉడైత్తు. 907

ఒక స్త్రీ కాలి అడుగుల చుట్టూ తిరుగుతూ పడి ఉన్న వ్యక్తి మగతనం కన్న మానాభిమానాలు గల ఒక స్త్రీ స్త్రీత్వమే మేలైనది.

నట్టార్ కుఱై ముడియార్ నన్ఱు ఆఱ్ఱార్ నన్నుదలాళ్
పెట్టాంగు ఒళుగు బవర్. 908

ఒక స్త్రీ అందం కోసమే ఆమెకు వశమై బుద్ధిహీనుడై ప్రవర్తించే వారు స్నేహితుల గురించి బాధపడరు. మంచి పనులు చేయరు.

అఱవినైయుం ఆన్ఱ పొరుళుం పిఱ వినైయుం
పెణ్ ఏవల్ సెయ్వార్ కణ్ ఇల్. 909

గర్వంతో మిడిసి పడే స్త్రీల ఆజ్ఞలకు తలవంచి పనిచేసే స్త్రీ వ్యామోహ పీడితులైన భార్యావిధేయుల దగ్గర ధర్మకార్యాలమీద ఆసక్తిగాని, జ్ఞానం పెంపొందించుకోవాలనే ఆకాంక్షగాని ఎదురుచూడలేము.

ఎణ్ సేర్న్ద నెంజత్తిడ నుడైయార్క్కు ఎంఞాన్ఱుం
పెణ్ సేర్న్దాం పేదైమై ఇల్. 910

చింతనా సామర్థ్యము, మనోధైర్యము కలిగినవాళ్లు కామాంధకారులై ఎటువంటి పరిస్థితుల్లోనూ స్త్రీల వెన్నంటి తిరుగుతూ ఉండరు.

92. వరైవిన్ మగళిర్
వేశ్యలు

అన్బిన్ విళైయార్ పొరుళ్ విళైయుం ఆయ్‌దొడియార్
ఇన్‌సొల్ ఇళుక్కు త్తరుం. 911

ప్రేమాభిమానాలు ఏమాత్రమూ లేక డబ్బు సంపాదించుకోవడమే ప్రధాన లక్ష్యంగా కలిగిన వేశ్యల మధురోక్తులను నమ్మి మోసపోయిన వాళ్లకు చివరకు దుఃఖమే సంప్రాప్తిస్తుంది.

వయన్ తూక్కి ప్పుణ్బు ఉరైక్కుం పణ్బిన్ మగళిర్
నయన్ తూక్కి నళ్ళా విడల్. 912

ఆదాయానికి తగినట్లుగా తీయని మాటలు మాట్లాడే వేశ్యలతోడి సాంగత్యం ఎన్నటికీ మంచిదికాదు.

పొరుట్ పెణ్డిర్ పొయ్‌మ్మై ముయక్కం ఇరుట్టు అఱైయిల్
ఏదిల్ పిణన్దళీ ఇ యఱ్ఱు 913

డబ్బుకోసమే వేశ్యలు ఒకరిని కౌగలించుకొని లేనిపోని ప్రేమ కురిపిస్తుంటారు. అది చీకటి గదిలో ఉన్న ఒక శవాన్ని కౌగలించుకోవడంతో సమానం.

పొరుట్‌పొరుళార్ పున్నలం తోయార్ అరుట్ పొరుళ్
ఆయుం అఱివినవర్. 914

భగవదనుగ్రహం ఎదురుచూసే జ్ఞానులైన పెద్దలు మాత్రమే వేశ్యల పొందును హీనంగా భావిస్తారు.

పొదునలత్తార్ పున్నలం తోయార్ మదినలత్తిన్
మాణ్డ అఱివినవర్. 915

సహజసిద్ధంగా అబ్బిన జ్ఞానం, చదివి నేర్చుకున్న జ్ఞానం – ఈ రెండూ కలిగిన బుద్ధిమంతులు వేశ్యల తీయని మాటలకు మోసపోరు.

తన్నలం పారిప్పార్ తోయార్ తగై చెరుక్కి
ప్పున్నలం పారిప్పార్ తోళ్. 916

పరువు ప్రతిష్ఠలను ప్రాణంగా భావించే సజ్జనులు నీచమైన వార వనితల బాహువులలో చిక్కుకొనరు.

నిఱై నెంజం ఇల్లవర్ తోయ్వర్ పిఱ నెంజిన్
పేణి ప్పుణర్బవర్ తోళ్. 917

హృదయంలో ప్రేమ లేకుండా ధనం కోసమే శరీర సంబంధాన్ని కోరే వార వనితల కౌగిలిని బలహీన మనస్కులు మాత్రమే ఆశిస్తారు.

ఆయుం అఱివినర్ అల్లార్కు అణంగు ఎన్బ
మాయ మగళిర్ ముయక్కు. 918

తెలివితేటలు లేని వ్యక్తికి వంచించే గుణం కలిగిన వేశ్యపై విపరీతమైన వ్యామోహం కలిగి ఉన్నట్లయితే దానిని చూసినవారు ఆ వ్యక్తికి 'మోహినీ పిశాచం' పట్టుకుందని చెబుతారు.

వరైవిలా మాణిళైయార్ మెన్ తోళ్పురైయిలా
ప్పూరియర్గళ్ ఆళ్లుం అళఱు. 919

వారవనితలను ఆశించి వాళ్లను వెన్నంటి వెళ్లడానికి, 'నరకం' అనే బురదలో పడడానికి భేదం లేదు.

ఇరు మనప్పెణ్డిరుం కళ్లుం కవఱుం
తిరునీక్క ప్పట్టార్ తొడర్బు. 920

రెండు మనసులుగల వారవనితలతో, మద్యంతో, జూదంతో, సంబంధం పెట్టుకున్నట్లయితే జీవితంలో రాదగిన ప్రశస్తి తొలగిపోతుంది.

93. కళ్ ఉణ్ణామై
మద్యపానం

ఉట్కప్పడా అర్ ఒళియిఴప్పర్ ఎంజ్ఞాన్రుం
కళ్ కాదల్ కొణ్డు ఒఴుగు వార్. 921

మద్యపానానికి అలవాటు పడినవాళ్లు సమాజంలో తమ గౌరవ మర్యాదలను పోగొట్టుకుంటారు. శత్రువులు కూడ వాళ్లను లెక్కచేయరు.

ఉణ్ణఱ్క కళ్లై; ఉణిల్ ఉణ్గ శాన్ఱోరాల్
ఎణ్ణప్పడ వేణ్డాదార్. 922

మద్యపానం చేయకుండా ఉండడం మంచిది. పెద్దల మెప్పు వద్దు అని అనుకునే వాళ్లు కావాలంటే చేయవచ్చు.

ఈన్ఱాళ్ ముగత్తేయుం ఇన్నాదాళ్ ఎన్మట్రు
చ్చాన్ఱోర్ ముగత్తుక్కళి? 923

కొడుకు తప్పుచేస్తే తల్లి క్షమిస్తుంది. కాని అతడు మద్యపానం చేసి స్పృహలేక పడిపోతే క్షమించదు. ఆవిధంగా ఉన్నప్పుడు పెద్దలు అతన్ని ఎలా సహిస్తారు?

నాణ్ ఎన్నుం నల్లాళ్ పుఱం గొడుక్కుం కళ్లెన్నుం
పేణా పెరుం గుట్రు త్తార్క్కు. 924

మహాపాతకంగా పరిగణింపబడుతున్న మద్యపానమనే దురలవాటుకు బానిస అయిన వ్యక్తి ముందు సిగ్గు బిడియాలు అనే మంచిగుణాలు నిలబడలేక పారిపోతాయి.

కైయఱి యామై ఉడైత్తే పొరుళ్ కొడుత్తు
మెయ్యఱియామై కొళల్. 925

ఒక వ్యక్తి తనను తాను మరిచి స్పృహలేకుండా పడి ఉండడం కోసం, మత్తు కలిగించే వస్తువులను డబ్బులు ఇచ్చి కొనడం చెప్పలేని మూర్ఖత్వం అవుతుంది.

తుంజినార్ సెత్తారిన్ వేఱు అల్లర్; ఎంజ్ఞాన్రుం
నంజు ఉణ్బార్ కళ్ ఉణ్బవర్. 926

మద్యపానం చేసిన వాళ్లకు, విషం తాగిన వాళ్లకు వ్యత్యాసం ఏమీలేదు. మద్యంతాగి మత్తులో పడి ఉన్నప్పటికీ, చచ్చిపోయి పడి ఉన్నప్పటికీ భేదం ఏదీలేదు.

ఉళ్ ఒట్రి ఉళ్ళూర్ నగప్పడువర్ ఎంజాన్ఱుం
కళ్ ఒట్రి కణ్ శాయ్‌బవర్. 927

దొంగచాటుగా మద్యపానం చేసినప్పటికీ తాగిన వాళ్ల కళ్లల్లో మత్తు కనిపిస్తూ ఉంటుంది. దానిని చూసి ఊళ్లోవాళ్లు నవ్వుతారు.

కళిత్తు అఱియేన్ ఎన్బదు కైవిడుగ; నెంజత్తు
ఒళిత్తదూ ఉం ఆంగే మిగుం. 928

'మద్యపానం నేను చేయడం లేదు' అని ఒకడు అబద్ధం చెప్పడు. ఎందుకంటే అతడు మద్యపానం మత్తులో ఉన్నప్పుడు నిజాన్ని చెప్పివేస్తాడు.

కళిత్తానై క్కారణం కాట్టుదల్ కీళ్‌నీర్
క్కుళిత్తానై త్తీత్తురీ ఇయట్రు. 929

మద్యపానానికి అలవాటుపడిన వ్యక్తికి మంచిమాటలు చెప్పి బుద్ధిచెప్పడం, నీటిలో మునిగిపోయిన వ్యక్తిని వెదకడానికై కాగడా వెలిగించి తీసుకు వెళ్లడం రెండూ ఒకటే.

కళ్ళుణ్ణా ప్పోళ్‌దిల్ కళిత్తానై క్కాణుంగాల్
ఉళ్లాన్ కొల్ ఉణ్డదన్ సోర్వు. 930

ఒక తాగుబోతు మత్తులో జోగుతుండడం చూసిన తరువాత అయినా ఒక తాగుబోతు తాగకుండా ఉండడం మంచిది.

94. సూదు
జూదం

వేణ్డఱ్క వెన్రిడినుం సూదిసై; వెన్దదూ ఉం
తూణ్డిల్ పొన్ మీన్ విళుంగి యత్రు. 931

వరుసగా గెలుపు లభిస్తున్నప్పటికీ జూదమాడే ప్రదేశానికి వెళ్లకూడదు. ఆ గెలుపు, గాలం లోని ఇనుప ముల్లుకు గుచ్చిన ఎరను మాత్రం మింగుతున్నట్లు భావించి చేపలు గాలం ముల్లుకు తగులుకున్నట్లు అవుతుంది.

ఒన్రు ఎయ్ది నూఱు ఇళక్కుం సూదర్కుం ఉణ్డాం గొల్
నన్రు ఎయ్ది వాళ్వదోర్ ఆఱు. 932

ఒక పర్యాయం గెలిచిన ఆనందంలో వరుసగా నూరుసార్లు ఆడి ఓడిపోయినటువంటి జూదగాళ్ల జీవితంలో మంచి ఎలా జరుగుతుంది?

ఉరుళ్ ఆయం ఓవాదు కూఱిన్ పొరుళాయాం
పోఒయ్ ప్పుఱమే పడుం. 933

పణంగా పెట్టి ఎడతెగకుండా జూదమాడ్డం అలవాటు అయినట్లయితే అతని సంపద, ఆ సంపాదన వచ్చే మార్గాలు అన్నీ అతన్ని వదిలిపెట్టి వెళ్లిపోతాయి.

సిఱుమై పలసెయ్దు సీరళిక్కుం సూదిన్
వఱుమై తరువదు ఒన్రు ఇల్. 934

పలుబాధలకు గురిచేసి, గౌరవ మర్యాదలను నశింపజేసి పేదరికంలో ముంచెత్తి బాధపెట్టే జూదంలాంటి హానికరమైనది వేరొకటి లేదు.

కవఱుం కళగముం కైయుం తరుక్కి
ఇవఱియార్ ఇల్లాగియార్. 935

జూదం జరుగుతున్న ప్రదేశం, దానికి కావలసిన సాధనం, దానికి కావలసిన ప్రయత్నం మొదలైన వాటిని వదులుకోవడానికి ఇష్టంలేనివాళ్లు చివరకు ఏమీ లేనివాళ్లుగా మిగిలిపోతారు.

అగడు ఆరార్ అల్లల్ ఉళప్పర్ సూదు ఎన్నుం
ముగడియాల్ మూడప్పట్టార్. 936

జూద మనబడే చెడ్డవలలో తగులు కొన్నవాడు కడుపార అన్నం తినడానికి కూడ ఇష్టపడక దుఃఖంలో మునిగి తేలుతుంటాడు.

పళగియ సెల్వముం పణ్బుం కెడుక్కుం
కళగత్తు క్కాలై పుగిన్. 937

ఒకడు జూదమాడే ప్రదేశంలోనే తన కాలాన్ని గడుపుతున్నట్లయితే అది అతని తాత ముత్తాతలు చేర్చిపెట్టిన ఆస్తి పాస్తులను, గౌరవ మర్యాదలను నాశనం చేస్తుంది.

పొరుళ్ కెడుత్తు ప్పొయ్ మేఱ్కొళీ ఇ అరుళ్ కెడుత్తు
అల్లల్ ఉళప్పిక్కుం సూదు. 938

కూడబెట్టిన సిరిసంపదలను అపహరించి, బికారిగా, దయాదాక్షిణ్యాలు లేనివాడిగా చేసి కష్టాల కడలిలో ఒకరిని ముంచెత్తుతుంది జూదం.

ఉడై సెల్వం ఊణ్ ఒళి కల్వి ఎన్రు ఐన్దుం
అడైయావాం ఆయం కొళిన్. 939

జూదానికి ఎవరు బానిసలవుతారో వాళ్లను గౌరవ మర్యాదలు, చదువు, సంపద, తిండి, బట్టలు అన్నీ వదలిపెట్టి వెళ్లిపోతాయి.

ఇళత్తొఱూఉం కాదలిక్కుం సూదేపోల్ తున్బం
ఉళత్తొఱూఉం కాదఱ్రు ఉయిర్. 940

జూదంలో డబ్బులు పోతున్నకొద్దీ జూదంమీద ఆశ పెరుగుతూనే ఉంటుంది. శరీరానికి రోగాలు వచ్చినప్పుడు ప్రాణాలమీద ఆశ పెరుగుతుండడం సహజమేకదా?

95. మరుందు
మందు

మిగినుం కుఱైయినుం నోయ్ సెయ్యుం నూలోర్
వళి ముదలా ఎణ్ణియ మూన్ఱు. 941

వాతం, పిత్తం, శ్లేష్మం, అని వైద్య శాస్త్ర గ్రంథాలు చెబుతున్న మూడింటిలో ఏ ఒక్కటి పరిమితికి మించినా, లేక తగ్గినా వ్యాధిగ్రస్తులవుతారు.

మరున్దు ఎన వేణ్డావాం యాక్కైక్కు అరున్దియదు
అఱ్ఱదు పోఱ్ఱి ఉణిన్. 942

తిన్న ఆహారం జీర్ణం కావడానికి కాలవ్యవధి ఇచ్చి ఆహారాన్ని స్వీకరించేవాళ్లకు వేరే మందు అవసరం లేదు.

అఱ్ఱాల్ అళవు అఱిన్దు ఉణ్గ; అఃదుడంబు
పెఱ్ఱాన్ నెడిదు ఉయ్క్కుమ్ ఆఱు. 943

తిన్న ఆహారం జీర్ణమైనదా అని తెలుసుకోవాలి. తినే ఆహారం పరిమితిని తెలుసుకొని తినాలి. ఇవి రెండూ దీర్ఘకాలం జీవించడానికి ముఖ్యమైన అంశాలు.

అఱ్ఱదు అఱిన్దు కడైప్పిడిత్తు మాఱల్ల
తుయ్క్క తువర ప్పసిత్తు. 944

తిన్న ఆహారం జీర్ణమైనదా అని తెలుసుకోవాలి. బాగా ఆకలైన తరువాత శరీరానికి అనుకూలమైన ఆహారం తీసుకోవాలి.

మాఱుపాడు ఇల్లాద ఉణ్డి మఱుత్తు ఉణ్ణిన్
ఊఱుపాడు ఇల్లై ఉయిర్క్కు. 945

శరీరానికి అనుకూలమైన ఆహారమే అయినప్పటికీ ఎక్కువ వడ్డిస్తే వద్దని చెప్పి పరిమితంగా తినాలి. అలా చేసినట్లయితే జీవితంలో ఎలాంటి సమస్యలూ రావు.

ఇళివు అఱిన్దు ఉణ్బాన్ కణ్ ఇన్బం పోల్ నిఱ్కుం
కళి పేరిరై యాన్ కణ్ నోయ్. 946

పరిమితంగా ఆహారం తీసుకునే వాడు శరీర ఆరోగ్యంతో సంతోషంగా జీవనం సాగించడమూ, మితిమీరి తినేవాడు వేదనలను అనుభవిస్తూ రోగ గ్రస్తుడు కావడం ప్రకృతి సహజం.

తీయళవు అన్ఱి త్తెరియాన్ పెరిదు ఉణ్ణిన్
నోయళ విన్రిప్పడుం. 947

ఆకలి తీవ్రత తెలియకుండా, ముందూవెనకా చూడకుండా అధికంగా తిన్నట్లయితే అసంఖ్యాకములైన వ్యాధులు వస్తాయి.

నోయ్నాడి, నోయ్ముదల్ నాడి అదు తణిక్కుం
వాయ్నాడి వాయ్ప్ప చ్చెయల్. 948

వ్యాధి ఏమిటి? వ్యాధికి కారణం ఏమిటి? వ్యాధి తీరడానికి మార్గమేది? వీటిని పద్ధతి ప్రకారం పరిశీలించి చికిత్స చేయాలి. (శరీర రోగానికే కాక సామాజిక రోగానికి కూడ ఇది వర్తిస్తుంది)

ఉట్రాన్ అళవుం పిణి అళవుం కాలముం
కట్రాన్ కరుది చ్చెయల్. 949

వ్యాధి గ్రస్థుని వయసు, వ్యాధి స్వరూపం, చికిత్స తీసుకోవడానికి సరియైన సమయం – ఇవన్నీ పరిణతులైన వైద్యులు పరీక్షించిన తరువాతనే మొదలు పెట్టాలి.

ఉట్రవన్ తీర్పాన్ మరున్దు ఉళై చ్చెల్వాన్ ఎన్ఱు
అప్పాల్ నాఱ్ కూట్రే మరున్దు. 950

వ్యాధిగ్రస్థుడు, వైద్యుడు, ఔషధం, పక్కనే ఉండి సహాయం చేసేవాడు – ఈ విధంగా వైద్యపద్ధతి నాలుగు అంశాలను కలిగి ఉంటుంది.

96. కుడిమ్మై
ఉన్నతవంశం

ఇఱ్ పిఱన్దార్ కణ్ణల్లదు ఇల్లై ఇయల్బాగ
చ్చెప్పముం నాణుం ఒరంగు. 951

సమదృష్టి, ఆడంబరం లేని వినయ స్వభావం కలిగినవారు తప్ప మిగిలినవారు ఉన్నత వంశంలో జన్మించిన వాళ్లుగా భావింపబడరు.

ఒళుక్కముం వాయ్మైయుం నాణుం ఇమ్మూన్ఱుం
ఇళుక్కార్ కుడిప్పిఱన్దార్. 952

నిజాయితీ, సౌశీల్యం, మానం ఈ మూడింటి నుండి పైదొలగని వారే ఉన్నత వంశంలో జన్మించిన వాళ్లుగా భావింపబడుతారు.

నగై ఈగై ఇన్ సొల్ ఇగళామై నాన్గుం
వగై ఎన్బ వాయ్మై క్కుడిక్కు. 953

ముఖ వికసనం, దయాగుణం, మధురభాషణం, ఇతరులను గేలిచేయని సదాచారం – ఈ నాలుగు సద్గుణాలు కలిగినవారే ఉన్నత కుటుంబంలో జన్మించిన వారని చెబుతారు.

అడుక్కియ కోడి పెఱినుం కుడి ప్పిఱన్దార్
కున్ఱువ సెయ్దల్ ఇలర్. 954

ఎన్నోకోట్ల విలువజేసే అపూర్వములైన వస్తువులను వరుసగా ఇచ్చినప్పటికీ ఉన్నత కుటుంబంలో జన్మించినవాళ్లు, తమ కుటుంబానికి కళంకం తీసుకువచ్చే దుష్కృత్యాలను చేయరు.

వళంగువదుళ్ వీళ్న్ద కణ్ణుం వళంగుడి
పణ్బిన్ తలైప్పిరిదల్ ఇన్రు. 955

ప్రాచీన కాలం నుండి ఉన్నతమైనదిగా ప్రసిద్ధిచెందిన కుటుంబంలో జన్మించినవారు పేదరికంతో బాధపడుతున్నప్పటికీ ఇతరులకు దానమిచ్చే సదాచారాన్ని మాత్రం వదులుకోరు.

చలం పఱ్ఱి చ్చాల్బిల సెయ్యార్ మాశు అఱ్ఱ
కులం పఱ్ఱి వాళ్దుం ఎన్బార్. 956

నిష్కళంకమైన, ధర్మబద్ధమైన జీవనం సాగిస్తున్నవారు వంచనా పరులై చేయరాని పనులు చేయరు.

కుడి ప్పిఱన్దార్ కణ్ విళంగుం కుఱ్ఱం విసుంబిన్
మదిక్కణ్ మఱుప్పోల్ ఉయర్న్దు. 957

తాను పుట్టిన వంశానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకువచ్చే వ్యక్తుల చిన్నచిన్న లోపాలు ఆకాశంలో కనిపించే మచ్చలలాగ బహిరంగంగా తెలిసిపోతుంది.

నలత్తిన్ కణ్ నారిన్మై తోన్ఱిన్ అవనై
క్కులత్తిన్ కణ్ ఐయప్పడుం. 958

అందము, కీర్తి ప్రతిష్ఠలు అన్నీ ఉన్నప్పటికీ ప్రేమాభిమానాలు అనే సదాచారం లేనివాడుగా ఉన్నట్లయితే అతను పుట్టిన కులాన్నే సందేహించవలసి వస్తుంది.

నిలత్తిల్ కిడత్తమై కాల్ కాట్టుం; కాట్టుం
కులత్తిల్ పిఱన్దార్ వాయ్ చ్చొల్. 959

పండిన పంటను చూసినవెంటనే అది ఏ నేలలో పండింది అనేది తెలుసుకోవచ్చు. అదేవిధంగా ఒకరు మాట్లాడే మాటలను విని అతడు ఎలాంటి కుటుంబంలో జన్మించాడు అనేది గ్రహించవచ్చు.

నలం వేణ్డిన్ నాణ్ ఉడైమై వేణ్డుం; కులం వేణ్డిన్
వేణ్డుగ యార్క్కుం పణివు. 960

చేయకూడని పనులు చేయడానికి సిగ్గు పడడం, అందరితో వినయంగా ప్రవర్తించడం ఒకరి మంచిని, అతను జన్మించిన కులాన్ని ఉన్నత స్థితికి తీసుకువెళ్లే సోపానాలు.

97. మానం
మానం

ఇన్ఱి అయమైయా చ్చిఱప్పిన ఆయినుం
కున్ఱ వరుబ విడల్. 961

తన గౌరవ మర్యాదలకు భంగం కలుగుతుందని భావించినపుడు తప్పనిసరిగా చేయవలసిన పనులైనప్పటికీ వాటిని చేయకుండా ఉండడమే మంచిది.

సీరినుం సీరల్ల సెయ్యారే సీరొడు
పేరాణ్మై వేణ్డుబవర్. 962

కీర్తి ప్రతిష్ఠలకోసం జీవనం సాగించేవారు తమ మాన మర్యాదలకు కళంకం తీసుకువచ్చే పనులు చేయరు.

పెరుక్కత్తు వేణ్డుం పణిదల్; సిఱియ
సురుక్కత్తు వేణ్డుం ఉయర్వు. 963

వ్యక్తి ఉన్నత స్థితికి చేరుకున్నప్పుడు వినయంగా ప్రవర్తించాలి. ఆ పరిస్థితి తారుమారైనప్పుడు ఎవరికీ దాసోహం చెప్పక అణగిమణగి ఉండని ఆత్మాభిమానంతో జీవనం సాగించాలి.

తలైయిన్ ఇళిన్ద మయిర్ అనైయర్ మాన్దర్
నిలైయిన్ ఇళిన్దక్కడై. 964

ప్రజల హృదయాల్లో ఉన్నత స్థానాన్ని అందుకొన్నవారు కాలక్రమంలో మానమర్యాదలు కోల్పోయి దీనమైన పరిస్థితుల్లో ఉన్నప్పుడు తల నుండి రాలిన వెంట్రుకతో సమానంగా పరిగణింప బడతారు.

కున్ఱిన్ అనైయారుం కున్ఱువర్ కున్ఱువ
కున్ఱి అనైయ సెయిన్. 965

హిమాలయోత్తుంగంలాగ సమున్నత గంభీరంగా జీవనం సాగిస్తున్న వారలైనప్పటికీ ఒక చిన్న గురివింద గింజంత నీచ కార్యం చేసినట్లయితే కుంగిపోయి పతనమైపోతారు.

పుగళ్ ఇన్టాల్ పుత్తేళ్ నాట్టు ఉయ్యాదాల్; ఎన్మట్రు
ఇగళ్ వార్పిన్ సెన్రు నిలై? 966

నిందాపూర్వకమ్మైన మాటలను సహించి, మానాభిమానాలను వదులుకొని వినయ విధేయతలతో ఒకరి వెన్నంటి తిరగడం వల్ల కీర్తి లభిస్తుందా? లేక స్వర్గం లభిస్తుందా?

ఒట్టార్ పిన్ సెన్రు ఒరువన్ వాళ్దలిన్ అన్నిలైయే
కెట్టాన్ ఎన ప్పడుదల్ నన్రు. 967

తనను గౌరవ మర్యాదలతో చూడని వారి వెన్నంటి తిరుగుతూ జీవనం సాగించడం కన్నా చనిపోవడం ఎంతో మంచిది.

మరున్డో మట్రు ఊన్ ఓంబుం వాళ్క్కై పెరున్దగైమ్మై
పీడళియ వన్ద ఇడత్తు. 968

చావకుండా ఉండడానికి మందులేదు. అలా ఉన్నప్పుడు ప్రాణాలకన్న శాశ్వతమ్మైన మానాన్ని ప్రశంసించక, జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలనే ఆశతో తన గౌరవాన్ని తగ్గించుకోవడం నీచమ్మైన పని.

మయిర్ నీప్పిన్ వాళా క్కవరిమా అన్నార్
ఉయిర్ నీప్పర్ మానం వరిన్. 969

చమరీ మృగం శరీరంలోని రోమాలను తీసివేస్తే చనిపోతుంది. అదేవిధంగా మానం నశించి పోతున్నదని తెలిస్తే మానాభిమానాలు కలిగిన వాళ్లు ప్రాణాలనే కోల్పోతారు.

ఇళియవరిన్ వాళాద మానం ఉడైయార్
ఒళితొళుదు ఏత్తుం ఉలగు. 970

'మానాభిమానాలు కోల్పోయే పరిస్థితి వచ్చింది కదా!' అని తమ ప్రాణాలను పరిత్యజించే మానధనుల కీర్తిప్రతిష్ఠలను లోకం ఎప్పటికీ ప్రస్తుతిస్తూ ఉంటుంది.

98. పెరుమ్మై
గొప్పతనం

ఒళి ఒరువఱ్కు ఉళ్ల వెఱుక్కై; ఇళి ఒరువఱ్కు
అఱ్ఱు ఇఱన్దు వాళ్‌దుం ఎనల్. 971

ఒకరి జీవితంలో వెలుగులు నింపేది ప్రయత్నమే. ప్రయత్నం లేకుండా జీవనం సాగించడం హీనం.

పిఱప్పు ఒక్కుం ఎల్లా ఉయిర్కుం; సిఱప్పు ఒవ్వా
సెయ్ తొళిల్ వేఱ్ఱుమ్మై యాన్. 972

పుట్టుకతో అందరూ సమానులే. చేసే పనిలో, చూపించే సామర్థ్యంలో మాత్రమే భేదం చూడవచ్చు.

మేల్ ఇరున్దుం మేల్ అల్లార్ మేల్ అల్లర్; కీళ్ ఇరున్దుం
కీళ్ అల్లార్ కీళ్ అల్లవర్. 973

సదాచార దూరులు ఉన్నత పదవిలో ఉన్నప్పటికీ ఉన్నతులు కారు. హీనమైన పనులు చేయనివాళ్లు నిమ్న స్థాయిలో ఉన్నప్పటికీ ఉన్నతులుగా పరిగణింపబడుతారు.

ఒరుమ్మై మగళిరే పోల ప్పెరుమ్మైయుం
తన్నై త్తాన్ కొణ్డు ఒళుగిన్ ఉణ్ణు. 974

తన ధర్మాన్ని విస్మరించక ఒకడు తనను తానే రక్షించుకొని జీవనం సాగించ గలిగితే, ఆ వ్యక్తికి శీలసంపదలు కలిగిన స్త్రీలకు లభించే గౌరవ మర్యాదలు లభిస్తాయి.

పెరుమ్మై ఉడైయవర్ ఆఱ్ఱువార్ ఆఱ్ఱిన్
అరుమ్మై ఉడైయ సెయల్. 975

అపూర్వములైన పనులను సముచితమైన పద్ధతిలో చేసి ముగించే సమర్థులు గౌరవ మర్యాదలకు పాత్రమైనవారు.

సిఱియార్ ఉణర్చియుళ్ ఇల్లై పెరియారై
ప్పేణి క్కొళ్వేం ఎన్నుం నోక్కు. 976

పెద్దవాళ్లను ప్రస్తుతించి ఆమోదించే జ్ఞానం అల్పులకు ఉండదు.

ఇఱప్పే పురిన్ద తొళిత్ట్రాం సిఱప్పుమ్ తాన్
సీరల్లవర్ కణ్ పడిన్. 977

నీచమైన వాళ్లకు ఉన్నతస్థానం లభించినట్లయితే, వాళ్లు కన్ను మిన్ను తెలియక హద్దుమీరి ప్రవర్తిస్తారు.

పణియుమాం ఎన్రుం పెరుమ్మై; సిఱుమ్మై
అణియుమాం తన్నై వియన్దు. 978

సదాచారం కలిగినవాళ్లు అందరితోనూ, ఎల్లప్పుడూ మర్యాదగా ప్రవర్తిస్తారు. సదాచార దూరులైన అల్పులు తమనుతామే పొగడుకుంటూ ఉంటారు.

పెరుమ్మై పెరుమిదం ఇన్మై; సిఱుమ్మై
పెరుమిదం ఊర్న్దు విడల్. 979

అహంకారం లేకుండా వినయంగా ఉండడమే గొప్పతనం. అహంకారం ఎల్లల వరకు తీసుకువెళ్తుంది నీచత్వం.

అట్రం మఱైక్కుం పెరుమ్మై; సిఱుమ్మైదాన్
కుట్రమే కూఱి విడుం. 980

ఇతరుల దోషాలను దాచిపెట్టడం గొప్పతనం. ఇతరుల దోషాలనే చెప్పుకుంటూ ఉండడం నీచత్వం.

99. సాన్ఱాణ్మై
గుణగణాలు

కడన్ ఎన్బ నల్లవై ఎల్లాం కడన్ అఱిన్దు
శాన్ఱాణ్మై మేఱ్కొళ్బవర్కు. 981

చేయవలసిన బాధ్యతలు తెలుసుకొని, వాటిని ధర్మబద్ధంగా పూర్తిచేయడానికి తీసుకోవలసిన ప్రయత్నాలన్నీ మంచి బాధ్యతలనే చెప్పాలి.

గుణనలం శాన్ఱోర్ నలనే. పిఱనలం
ఎన్నలత్తు ఉళ్లదూ ఉం అన్ఱు. 982

సదాచారం ఒక్కటే పెద్దలకు అలంకారం; మరేదీ అలంకారం కాదు.

అన్బునాణ్ ఒప్పురవు కణ్ణోట్టం వాయ్మై యొడు
ఐన్దు శాల్బు ఊన్ఱియ తూణ్. 983

ప్రేమాభిమానాలు కలిగి ఉండడం, తప్పు చేయడానికి సిగ్గుపడడం, లోకనీతిని ప్రశంసించడం, దయా దాక్షిణ్యాలతో ప్రవర్తించడం, సత్యనిష్ఠ – ఈ అయిదూ సచ్ఛీలాన్ని భరించే స్తంభాలు.

కొల్లానలత్తదు నోన్మై; పిఱర్ తీమై
సొల్లా నలత్తదు శాల్బు. 984

ప్రాణాలను హరించని ధర్మాన్ని ఆధారంగా కలిగింది వ్రతం. ఇతరులు చేసే దోషాలను ఎత్తిచూపని సదాచారమే ఉన్నతమైనది.

ఆఱ్ఱువార్ ఆఱ్ఱల్ పణిదల్; అదు శాన్ఱోర్
మాఱ్ఱారై మాఱ్ఱుం పడై. 985

అహంకారం లేకుండా వినయంగా నడుచుకోవడమే మంచివాళ్ల సుగుణం. అందువల్ల పగను కూడ స్నేహంగా మార్చే సాధనంగా అది పెద్దలకు ఉపయోగపడుతున్నది.

శాల్బిఱ్కు క్కట్టళై యాదెనిల్ తోల్వి
తుల్లైయల్లార్ కుణ్ణుం కొళల్. 986

తనకు సమానస్థాయిలో లేనివాళ్ల వలన ఏర్పడే అపజయాన్ని కూడ అంగీకరించే మానసిక పరిణతి ఒకరి గొప్పతనానికి గీటురాయి.

ఇన్నాసెయ్ దార్క్కుం ఇనియవే సెయ్యాక్కాల్
ఎన్న పయత్తదో శాల్బు? 987

ఎవరైతే తమకు కీడు తలపెట్టారో వాళ్లకు మేలు చేయాలి. లేకపోతే గొప్పదనం అనే మంచి గుణం వల్ల ఏమి ప్రయోజనం?

ఇన్మై ఒరువఱ్కు ఇళివు అన్టు శాల్బెన్నుం
తిణ్మై ఉణ్డాగ ప్పెఱిన్. 988

ఔన్నత్యం అనే గుణం సంపదగా భావించినవారు పేదరికాన్ని హీనంగా భావించరు.

ఊళి పెయరినుం తాం పెయరార్ శాన్ద్రాణ్మైక్కు
ఆళి ఎనప్పడువార్. 989

తాము చేయవలసిన ధర్మాన్ని నిజాయితీగా చేస్తున్న పెద్దలు సముద్రాలన్నీ ముంచెత్తే ప్రళయకాలంలోనూ, తమ ధర్మం నుండి పైదొలగక స్థిరంగా ఉంటారు.

శాన్టవర్ శాన్రాణ్మై కున్టిన్ ఇరునిలత్తాన్
తాంగాదు మన్నో పొఱై. 990

పెద్దల సద్గుణాలు తగ్గిపోతున్నట్లయితే దానిని ఈ లోకం సహనంతో ఓర్చుకోదు.

100. పణ్బుడైమై
సభ్యత

ఎణ్బదత్తాల్ ఎయ్‌దల్ ఎళిదెన్బ యార్ మాట్టుం
పణ్బు ఉడైమై ఎన్నుం వళక్కు. 991

ఎవరైనప్పటికీ వాళ్లదగ్గర సరళంగా మెలిగితే అదే సభ్యతా సంస్కారాలనే సౌశీల్యాన్ని పొందడానికి సులభమైన మార్గం అవుతుంది.

అన్బు ఉడైమై ఆన్ర కుడిప్పిఱత్తల్ ఇవ్విరణ్డుం
పణ్బు ఉడైమై ఎన్నుం వళక్కు. 992

ప్రేమాభిమానాలు కలిగినవారుగా, ఉన్నత కుటుంబంలో జన్మించిన వారి లక్షణాలకు తగినవారుగా ఉండడమే సభ్యత.

ఉఱుప్పు ఒత్తల్ మక్కళొప్పు అన్ఱాల్. వెఱుత్తక్క
పణ్బు ఒత్తల్ ఒప్పదాం ఒప్పు. 993

సదాచారం లేని వారి శరీరంలోని అవయవాలను మాత్రమే తులనాత్మకంగా చూసి వారిని మానవ జాతిలో చేర్చి మాట్లాడడం తగదు. సదాచారం కలిగినవారే మానవులుగా పరిగణింపబడుతారు.

నయనొడు నన్ఱి పురిన్ద పయనుడైయార్
పణ్బు పారాట్టుం ఉలగు. 994

నీతిమార్గం నుండి పైదొలగక, సత్కార్యాలనేచేస్తూ ఇతరులకు ఉపయోగపడే విధంగా ప్రవర్తిస్తున్న వ్యక్తి సదాచారాన్ని లోకం ప్రశంసిస్తుంది.

నగైయుళ్ళుం ఇన్నాదు ఇగళ్చ్చి, పగై యుళ్ళుం
పణ్బుళ పాడఱివార్ మాట్టు. 995

నవ్వులాటకైనా ఒకరి గురించి నీచంగా మాట్లాడితే హాని కలుగుతుంది. పరిణత మనస్కులైనవాళ్లు శత్రువుల దగ్గర కూడ సభ్యతా సంస్కారాలతో నడుచుకుంటారు.

పణ్బు ఉడైయార్ పట్టు ఉణ్డు ఉలగం; అదు ఇన్రేల్
మణ్బుక్కు మాయ్‌వదు మన్. 996

లోక ప్రవర్తన అనేది సభ్యత కలిగిన వారిచే ప్రవర్తించాలి. లేకపోయినట్లయితే ఆ పద్ధతులు నశించి పోతాయి.

అరంపోలుం కూర్మైయ రేనుం మరం పోల్వర్
మక్కట్ పణ్బు ఇల్లాదవర్. 997

ఆకురాయిలాగ పదునైన బుద్ధి కలిగిన మేధావిగా ఉన్నప్పటికీ ప్రజలకు ఉండవలసిన సభ్యతా సంస్కారాలు లేకపోతే వాళ్లు చెట్లతో పోల్చబడుతారు.

నణ్బు అట్రార్ ఆగి నయమిల సెయ్‌వార్క్కుం
పణ్బు అట్రార్ ఆదల్ కడై. 998

స్నేహధర్మం పాటించకుండా దుష్కృత్యాలు చేస్తూ వస్తున్న వ్యక్తి దగ్గర మనం సభ్యత కలిగినవాళ్లలాగ నడుచుకోకపోయినట్లయితే అది నీచమైనకార్యంగా భావింపబడుతుంది.

నగల్ వల్లర్ అల్లార్క్కు మాయిరు జాలం
పగలుం బాట్ పట్టన్రు ఇరుళ్. 999

స్నేహితులతో కలసిమెలసి సంతోషంగా ఉండడం తెలియనివాళ్లకు పగటిపూట సైతం లోకం చీకటిగానే ఉంటుంది.

పణ్బు ఇలాన్ పెట్ర పెరుం జెల్వం నన్పాల్
కలంతీ మై యాల్ తిరిన్దట్రు 1000

పాత్ర చిలుము పడితే అందులో పోసిన పాలు ఏవిధంగా చెడిపోతాయో ఆవిధంగా సభ్యతా సంస్కారం లేనివాళ్ల సంపద కూడా నిష్ప్రయోజనమవుతుంది.

101. నన్ఱియిల్ సెల్వమ్
వ్యర్థ సంపద

వైత్తాన్ వాయ్ శాన్ర పెరుం పొరుళ్ అః దుణ్ణాన్
సెత్తాన్ సెయక్కిడన్దదు ఇల్. 1001

అణచుకోలేని కోరికలతో ఇల్లూవాకిలీ పట్టనంత ఆస్తిపాస్తులను కూడబెట్టి దానిని అనుభవించకుండా చనిపోతున్నవాడికి అలా చేర్చిపెట్టిన సంపదలవలన ఏమి ప్రయోజనం?

పొరుళానాం ఎల్లామెన్ఱు ఈయాదు ఇవఱుం
మరుళానాం మాణా ప్పిఱప్పు. 1002

ఎవరికీ ఏదీ ఇవ్వక తన దగ్గరున్న సొమ్ముతో అన్నీ జరుగుతుందంటూ దానిని వదలకుండా ఉన్నవాడు నీచాతి నీచుడు.

ఈట్టం ఇవఱి ఇశై వేణ్డా ఆడవర్
తోట్రం నిలక్కు ప్పొఱై. 1003

కీర్తి ప్రతిష్ఠలు వద్దనుకొని డబ్బు సంపాదించడం ఒక్కటే లక్ష్యంగా కలిగినవాళ్లు పుట్టడం, జీవనం సాగించడం ఈ భూమికి పెద్ద భారం.

ఎచ్చమెన్ఱు ఎన్ ఎణ్ణుం గొల్లో ఒరువరాల్
నచ్చప్పడాఅ దవన్? 1004

ఎవరి ఆదరాభిమానాలనూ అందుకోలేని ఒక వ్యక్తి, తన మరణం తరువాత నిలిచేది ఏది అని దేనిని తలుచుకోవడానికి వీలవుతుంది?

కొడుప్పదూ ఉం తుయ్ప్పదూ ఉం ఇల్లార్కు అడుక్కియ
కోడి ఉణ్డాయినుం ఇల్. 1005

సహాయం చేయడం వలన సంతోషించే స్వభావం లేకపోయినట్లయితే, కోట్లాది రూపాయల ధనం కూడబెట్టినప్పటికీ దానివలన ప్రయోజనం లేదు.

ఏతం పెరుం జెల్వం తాన్దు వ్వాన్ తక్కార్ క్కొన్టు
ఈదల్ ఇయల్బిలా దాన్. 1006

తాను అనుభవించక, కావలసిన వారికి సహాయం చేసే దయాస్వభావం లేక జీవించేవాడు తన సంపాదనకే అంటు రోగమవుతాడు.

అట్రార్కు ఒన్టు ఆట్రాదాన్ సెల్వం మిగనలం
పెట్రాళ్ తమియళ్ మూత్తట్రు. 1007

అర్థులను ఆదుకోలేని వ్యక్తి సంపద, అపూర్వమైన అందాలతో ఉన్న యువతి ఒంటరిగా ఉంటూ వృద్ధాప్య దశకు చేరుకోవడం లాంటిది.

నచ్చప్పడాదవన్ సెల్వం నడువూరుళ్
నచ్చుమరం పళుత్తట్రు. 1008

అందరూ ఏవగించుకునే వ్యక్తి దగ్గర పోగుపడిన ధనమూ, ఊరిమధ్య ఉన్న విషవృక్షానికి గుత్తులు గుత్తులుగా కాసిన పళ్లూ రెండూ వేర్వేరు కాదు.

అన్బు ఒరీ ఇత్తన్ సెట్రు అఱమ్ నోక్కాదు ఈట్టియ
ఒణ్ పొరుళ్ కొళ్వార్ పిఱర్. 1009

ప్రేమానురాగాలను పూర్తిగా వదలిపెట్టి కడుపుకు కూడ తినకుండా, తనను తాను మాడ్చుకొని ధర్మమార్గానికి విరుద్ధంగా కూడబెట్టిన సంపదను ఇతరులు కొల్లగొడతారు.

సీరుడై చ్చెల్వర్ సిఱు తుణి మారి
వఱంగూర్ న్తనైయదు ఉడైత్తు. 1010

సహృదయులైన ధనవంతులకు ఏర్పడే కొద్ది లేమినీడ కూడ కుండపోతగా వర్షం కురిసి తెరపి ఇచ్చిన దానితో సమానం.

102. నాణ్ఉడైమై

లజ్జ

కరుమత్తాల్ నాణుదల్ నాణు త్తిరునుదల్
నల్లవర్ నాణుప్పిఱ. 1011

తన చెడు నడత కారణంగా పడే సిగ్గుకు, సౌశీల్యంగల స్త్రీ సహజంగా పొందే సిగ్గుకు ఎంతో వ్యత్యాసముంది.

ఊణ్ ఉడై ఎచ్చం ఉయిర్ కెల్లాం వేఱిల్ల;
నాణ్ ఉడైమై మాన్దర్ సిఱప్పు. 1012

తిండి, బట్ట అందరికీ ఆవశ్యకాలే. అయితే అత్యావశ్యకమైంది ఇతరులు నిందించే పనులు చేయకుండా సిగ్గుతో జీవించడమే.

ఊనై క్కుఱిత్త ఉయిరెల్లాం; నాణెన్నుం
నన్మై కుఱిత్తదు శాల్బు. 1013

శరీరంతో పాటే ప్రాణాలున్నట్లు పేరు ప్రతిష్టలు అనేవి సిగ్గుతో పాటే ఉంటాయి.

అణి అన్రో నాణుడైమై శాన్రోర్కు అఃదిన్రేల్
పిణి అన్రో పీడు నడై. 1014

చేసిన ఒక పొరబాటు కారణంగా పెద్దలు తమలోతామే సిగ్గు పడతారు. అది వాళ్లకు ఒక ఆభరణంగా విరాజిల్లుతుంది. సిగ్గు అనే ఆభరణం లేకుండా ఎంత గంభీరంగా అడుగులు వేసినప్పటికీ ఆ నడక ఒక వ్యాధికి సమానమైనదిగా భావింపబడుతుంది.

పిఱర్ పళియుం తం పళియుం నాణువార్ నాణుక్కు
ఉఱైపది ఎన్నుం ఉలగు. 1015

తమకు ఏర్పడే అపనిందలకు మాత్రమేకాక ఇతరులకు వచ్చే అపనిందలకు కూడ బాధపడి సిగ్గుచెందే వాళ్లు సిగ్గు అనే సదాచారానికి నిలయమవుతారు.

నాణ్ వేలి కొళ్లాదు మన్నో వియన్ జాలం
పేణలర్ మేలాయవర్. 1016

సువిశాలమైన ఈ ప్రపంచంలో అన్ని రక్షణలకన్నా 'సిగ్గు' అనే కంచెను మాత్రమే ఉన్నతమైన వ్యక్తులు తమకు రక్షణగా కలిగి ఉంటారు.

నాణాల్ ఉయిరై త్తుఱప్పార్ ఉయిర్ ప్పొరుట్టాల్
నాణ్ తుఱవార్ నాణ్ ఆళ్బవర్. 1017

సిగ్గుపడే స్వభావం కలిగినవాళ్లు తమ మాన మర్యాదలను కాపాడుకోవడానికి ప్రాణాలనైనా వదులుకుంటారు. ప్రాణాలను కాపాడుకోవడం కోసం తమ మాన మర్యాదలను వదలుకోరు.

పిఱర్ నాణత్తక్కదు తాన్ నాణాన్ ఆయిన్
అఱం నాణత్తక్కదు ఉడైత్తు. 1018

సిగ్గుపడవలసినంతటి పని చేసి అపనిందల పాలైనవాళ్లు తాము చేసిన పనికి సిగ్గుపడకుండా ఉన్నట్లయితే 'ధర్మం' సిగ్గుపడి వాళ్లను వదలిపెట్టి వెళ్లిపోతుంది.

కులం జుడుం కొళ్గై పిళైప్పిన్; నలం జుడుం
నాణిన్మై నిన్ర క్కడై. 1019

వ్యక్తులు తాము అనుకున్న లక్ష్యం నుండి వైదొలగితే వంశానికే అపకీర్తి వస్తుంది. దానికి సిగ్గుపడకుండా ఇతరుల నిందకు గురయ్యే పనులుచేస్తే యోగక్షేమాలు నశిస్తాయి.

నాణ్ అగత్తు ఇల్లార్ ఇయక్కం మరప్పావై
నాణాల్ ఉయిర్ మరుట్టి యట్రు. 1020

ప్రాణాలున్నట్లు కనిపించే కీలుబొమ్మకు సిగ్గులేకుండా తిరిగే వ్యక్తికి భేదం లేదు.

103. కుడిసెయల్ వగై

వంశగౌరవం

కరుమం సెయ ఒరువన్ కైతూ వేన్ ఎన్నుం
పెరుమైయిన్ పీడుడై యదు ఇల్. 1021

తన బాధ్యతలను నిర్వహించడంలో పట్టువదలకుండా, అలసత్వం లేకుండా ఏవ్యక్తి ప్రయత్నం చేస్తాడో ఆవ్యక్తి పొందిన గౌరవానికి మించిన గౌరవం వేరొకటిలేదు.

ఆళ్వినైయుం ఆన్ఱ అఱివుం ఎన ఇరణ్డిన్
నీళ్వినైయాన్ నీళుం కుడి. 1022

సునిశితమైన పరిజ్ఞానంతో, అకుంఠిత దీక్షతో ఒకవ్యక్తి కృషి చేసినట్లయితే అతనికి, అతని కుటుంబంలోని వాళ్లకు గౌరవం సమున్నతంగా పెరుగుతుంది.

కుడిసెయ్‌వల్ ఎన్నుం ఒరువఱ్కు త్తెయ్‌వం
మడి దఱ్ఱు త్తాన్ మున్దుఱుం. 1023

వంశోన్నతికి అవిరామంగా కృషి చేసేవారికి దైవ కృప అని చెప్పబడే ప్రకృతి కూడ సహాయం చేస్తుంది.

సూళామల్ తానే ముడి వెయ్‌దుం తం కుడియై
త్తాళాదు ఉఱఱ్ఱు బవర్కు. 1024

తమ వంశానికి చెందిన కుటుంబాల అభివృద్ధి కార్యక్రమాలలో కాలయాపన చేయకుండా శ్రమించేవారిని విజయం వరిస్తుంది.

కుఱ్ఱం ఇలనాయ్ క్కుడిసెయ్‌దు వాళ్వానై
చ్చుఱ్ఱమా చ్చుఱ్ఱుం ఉలగు. 1025

నిష్కళంకమైనవాడుగా, తన ప్రజల యోగక్షేమాలకు పాటుపడే వాడుగా ఉన్న వ్యక్తిని తమ బంధువుగా భావించి అందరూ అతని చుట్టూ గుమిగూడుతారు.

నల్ ఆణ్మై ఎన్బదు ఒరువఱ్కు త్తాన్ పిఱన్ద
ఇల్ ఆణ్మై ఆక్కి క్కొళల్. 1026

సత్క్రమమైన పద్ధతిలో పరిపాలన నిర్వహించే సామర్థ్యం గలవారు తమ వంశానికి పేరు ప్రతిష్టలు తీసుకువస్తారు.

అమర్ అగత్తు వన్ కణ్ణర్ పోల త్తమర్ అగత్తుం
ఆట్రువార్ మేట్రే పొఱై. 1027

యుద్ధరంగంలో సైన్యాన్ని ముందుకు నడిపే సామర్థ్యం కొంతమంది వీరయోధులకు మాత్రమే ఉన్నట్లు వంశోన్నతికి పాటుపడే శక్త్యుత్సాహాలు కొంతమందికే ఉంటుంది.

కుడిసెయ్‌వార్కు ఇల్లై పరువం; మడిసెయ్‌దు
మానం కరుద క్కెడుం. 1028

తనమీద ఆరోపింపబడిన నీచమైన నిందారోపణలకు కలతచెందినా, పని చేయడానికి సరైన కాలం ఇంకా కలసిరాలేదని అలసత్వం చూపినా ప్రజల యోగక్షేమాలు నశిస్తాయి.

ఇడుంబైక్కే కొళ్ కలం కొల్లో కుడుంబత్తై
క్కుట్రం మఱైప్పాన్ ఉడంబు? 1029

తనవారిని కష్టాల నుండి సంరక్షించే వ్యక్తిని కష్టాలను ఓర్చుకోవడానికి పుట్టినవాడని ప్రజలు ప్రశంసిస్తారు.

ఇడుక్కణ్ కాల్ కొన్రిడ వీళుం అడుత్తూన్రుం
నల్లాళ్ ఇలాద కుడి. 1030

కష్టాలను ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు గల వ్యక్తి లేకపోయినట్లయితే ఆ వంశం కూలిపోతుంది.

104. ఉళవు
వ్యవసాయం

సుళన్రుం ఏర్ ప్పిన్నదు ఉలగం; అదనాల్
ఉళన్దుం ఉళ వే తలై. 1031

రకరకాల వృత్తులతో ఈలోకం ప్రవర్తిల్లుతున్నప్పటికీ అవన్నీ వ్యవసాయ వృత్తి మీదనే ఆధారపడి ఉన్నాయి. కాబట్టి ఎన్ని కష్టాలు వచ్చినప్పటికీ వ్యవసాయ వృత్తియే సర్వోన్నతమైంది.

ఉళువార్ ఉలగత్తార్కు ఆణి అద్దు ఆట్రాదు
ఎళువారై ఎల్లాం పొఱుత్తు. 1032

ఎన్నోరకాల వృత్తులు చేస్తూ వస్తున్న ఈ లోకంలోని ప్రజల ఆకలి తీర్చేది వ్యవసాయం. కాబట్టి అదే ఈ ప్రపంచానికి ఆధారభూతంగా ఉన్న ఇరుసు అని చెప్పబడుతుంది.

ఉళుదుణ్డు వాళ్వారే వాళ్వార్; మట్రు ఎల్లాం
తొళుదు ఉణ్డు పిన్ సెల్బవర్. 1033

పొలందున్ని జీవనం సాగించేవారిదే ఉన్నతమైన జీవనం. ఎందుకంటె మిగిలినవాళ్లు రైతులకు సేవలు చేస్తూ వాళ్లను ఆశ్రయించి జీవనం సాగించవలసి ఉంటుంది.

పలకుడై నీళలుం తం కుడైక్కీళ్ క్కాణ్బర్
అలగు ఉడై నీళలవర్. 1034

ఈలోకంలోని రాజులందరి గొడుగుల నీడలను తమ గొడుగు నీడ కిందికి తీసుకురాగల సామర్థ్యం కలిగిన వాళ్లు కర్షకులు.

ఇరవార్ ఇరప్పార్ క్కొన్రు ఈవర్ కరవాదు
కైసెయ్దు ఊణ్ మాలై యవర్. 1035

తానేస్వయంగా పొలందున్ని పంటలు పండించేరైతు వేరొకరి దగ్గరికి వెళ్లి చేతులు చాచి నిలబడడు. అంతేగాక తనముందు యాచిస్తూ నిలబడినవాళ్లకు దాచుకోకుండా ఇస్తాడు.

ఉళ్ళవినార్ కైమ్మడంగిన్ ఇల్లై విళైవదూ ఉం
విట్టే మెన్బార్క్కుం నిలై. 1036

అన్ని బంధాలను వదలించుకున్నామని చేప్పే సన్యాసులు కూడ రైతులమీద ఆధారపడే జీవించాలి.

తొడిప్పుళుది కఃశా ఉణక్కిన్ పిడి త్తెరువుం
వేణ్డాదు శాల ప్పడుం. 1037

ఒక పలం బరువున్న బురదను పావుపలం బురద అయ్యేంత వరకు పలు పర్యాయాలు దున్నినట్లయితే ఒక పిడికెడు ఎరువు కూడ వేయకనే పంటలు బాగా పండుతాయి.

ఏరినుం నన్ఱాల్ ఇడుదల్; కట్టపిన్
నీరినుం నన్ఱు అదన్ కాప్పు. 1038

దున్నడం కన్న ఎరువు వేయడం మంచిది. కలుపు తీయడం, నీళ్లు పెట్టడం ఈ రెండు కూడ చాలా మంచిది. దానికన్న ముఖ్యం పంటపొలాన్ని కాపాడుకోవడం.

సెల్లాన్ కిళవన్ ఇరుప్పిన్ నిలంబులన్దు
ఇల్లాళిన్ ఊడి విడుం. 1039

పంట పండించే రైతు తన పొలాన్ని రోజూవెళ్లి చూసుకోకపోతే భర్తమీద ద్వేషంతో వెళ్లిపోయిన భార్యలాగ అది కూడ పంట పండకుండా పోతుంది.

ఇలం ఎన్ఱు అశైఇ ఇరుప్పారై క్కాణిన్
నిలమ్ ఎన్నుం నల్లాళ్ నగుం. 1040

జీవనం సాగించడానికి ఎలాంటి మార్గమూలేదు, అని చెప్పుకుంటూ పనీపాటా లేకుండా తిరిగే సోమరిపోతులను చూసి భూమితల్లి పరిహసిస్తుంది.

105. నల్‌కురవు

దారిద్ర్యం

ఇన్మైయిన్ ఇన్నాదదు యాదెనిన్ ఇన్మైయిన్
ఇన్మైయే ఇన్నాదదు. 1041
దారిద్ర్యబాధకు ఉపమానంగా చూపించడానికి దారిద్ర్యబాధతప్ప వేరేదీ లేదు.

ఇన్మై ఎన ఒరు పావి మఱుమైయుం
ఇమ్మైయుం ఇన్రి వరుం. 1042
పాపిష్టిది అని అందరిచే నిందింపబడుతున్న ఘోరమైన పేదరికం ఒకరికి ఏర్పడితే ఆ వ్యక్తికి వర్తమానంలోనూ, భవిష్యత్తులోనూ శాంతి అనేదే ఉండదు.

తొల్‌వరవుం తోలుం కెడుక్కుం తొగైయాగ
నల్ కురవు ఎన్నుం నశై. 1043
ఒక వ్యక్తికి పేదరికం కారణంగా పేరాశ ఏర్పడితే అది అతని పరంపరాగతమైన వంశగౌరవాన్ని, కీర్తి ప్రతిష్ఠలను సమూలంగా నాశనం చేస్తుంది.

ఇఱ్‌పిఱన్దార్ కణ్ణేయుం ఇన్మై ఇళివన్ద
సొఱ్ పిఱక్కుం సోర్వు తరుం. 1044
భయంకరమైన పేదరికం సద్వంశంలో జన్మించిన వ్యక్తులను కూడ నీచంగా మాట్లాడేలాగ చేస్తుంది.

నల్ కురవు ఎన్నుం ఇడుంబైయుళ్ పల్‌కురై
త్తున్బంగళ్ సెన్ఱు పడుం. 1045
'పేదరికం' అనే కష్టం నుండి రకరకాల కష్టాలు పుడతాయి.

నల్ పొరుళ్ నన్గుణర్న్దు సొల్లినుం నల్ కూర్న్దార్
సొల్ పొరుళ్ సోర్వు పడుం. 1046

పేదరికంలో ఉన్న ఒకవ్యక్తి ఎన్నో గ్రంథాలను అధ్యయనం చేసి, అపూర్వములైన విషయాలను చెప్పినప్పటికీ వాటిని చెబుతున్న వ్యక్తి పేదవాడు కావడం వల్ల ఆ విషయాలను ఎవరూ పట్టించుకోరు.

అఱంసారా నల్ కురవు ఈన్రదా యానుం
పిఱన్ పోల నోక్క ప్పడుం. 1047

పేదరికం కారణంగా ధర్మమార్గం నుండి పైదొలగిన వ్యక్తిని అతని కన్న తల్లి సైతం పరాయివాడుగా భావిస్తుంది.

ఇన్రుం వరువదు కొల్లో నెరు నలుం
కొన్రదు పోలదు నిరప్పు. 1048

నిన్నటి మరణ సదృశమైన దార్రిద్ర్యబాధ నేడు రాకుండా ఉండాలని పేదవాడు తపిస్తుంటాడు.

నెరుప్పినుళ్ తుంజలుం ఆగుం నిరప్పినుళ్
యాదు ఒన్రుం కణ్పాడు అరిదు. 1049

నిప్పులోపల పడుకొని నిద్రపోవడం కూడ ఒకవ్యక్తివల్ల సాధ్యమే. కాని పేదరికం కారణంగా బాధపడేవ్యక్తి నిద్రపోవడం అనేది వీలుకానిపని.

తుప్పురవు ఇల్లార్ తువర త్తుఱవామై
ఉప్పిఱ్కుం కాడిక్కుం కూత్రు. 1050

లేమిలో ఉన్నవారు సన్యాసం స్వీకరించడమే సరియైనది. లేకపోయినట్లయితే మిగిలినవారి ఉప్పుకు గంజికి ఆపద.

106. ఇరవు
యాచన

ఇరక్క ఇరత్తక్కార్ క్కాణిన్; కరప్పిన్
అవర్ పళి తం పళి యన్రు. 1051

ఇవ్వగల అర్హత ఉన్నవారిదగ్గర ఒక వస్తువును అడిగి ఒక వ్యక్తి అడిగాడు. అలా అడిగిన తరువాత ఆవ్యక్తి ఆ వస్తువును తన దగ్గర ఉంచుకొని కూడ లేదనిచెప్పినట్లయితే, అలా చెప్పిన వాడికే అపనిందగాని అడిగిన వ్యక్తికి కాదు.

ఇన్బం ఒరువఱ్కు ఇరత్తల్ ఇరన్దలై
తున్బం ఉఱా అవరిన్. 1052

ఇచ్చేవారు, తీసుకునేవారు వీళ్ల ఇరువురి హృదయాలకు ఎలాంటి కష్టమూ కలగకుండా ఒక వస్తువును యాచించి తీసుకున్నప్పటికీ దాని వలన సంతోషమే కలుగుతుంది.

కరప్పు ఇలా నెంజిన్ కడనఱివార్ మున్ నిన్ఱు
ఇరప్పుమోరే ఎర్ ఉడైత్తు. 1053

హృదయంలో ఏదీ దాచుకోని స్వభావమూ, విధ్యుక్తధర్మమూ కలిగిన వ్యక్తి తన పేదరికం కారణంగా యాచించినప్పటికీ అది గౌరవమే అవుతుంది.

ఇరుత్తలుం ఈదలే పోలుం కరత్తల్
కనవిలుం తేట్రాదార్ మాట్టు. 1054

తన దగ్గర ఉన్నప్పుడు వట్టి చేతులు చూపి లేదని చెప్పడం, కలలో కూడ తలచుకోని వ్యక్తుల దగ్గరికి వెళ్లి, లేనివారు యాచించడం ఇతరులకు దానమిచ్చినంత ఉన్నతమైంది.

కరప్పిలార్ వైయగత్తు ఉణ్మైయాల్ కణ్ణిన్రు
ఇరప్పవర్ మేఱ్కొళ్వదు. 1055

తమ దగ్గర ఉన్నవాటిని లేదనకుండా ఇచ్చే ధర్మాత్ములు లోకంలో ఉండడం కారణంగానే లేనివాళ్లు వాళ్ల దగ్గరికి వెళ్లి యాచిస్తున్నారు.

కరప్పు ఇడుంబై ఇల్లారై క్కాణిన్ నిరప్పు ఇడుంబై
ఎల్లాం ఒరుంగు కెడుం. 1056

తమ దగ్గర ఉన్నవాటిని ఇవ్వడానికి మనసురాక దాచుకునే నీచ స్వభావం లేనివాళ్లను చూడగానే యాచకుల పేదరికంలోని కష్టాలు తొలగిపోతాయి.

ఇగళ్న్దు ఎళ్ళాదు ఈ వారై క్కాణిన్ మగిళ్న్దు ఉళ్లం
ఉళ్ళుళ్ ఉఢైప్పదు ఉడైత్తు. 1057

నీచంగానూ, ఎగతాళిగానూ మాట్లాడక దానమిచ్చే దయార్ద్ర హృదయులను చూసినప్పుడు యాచకుల హృదయం సంతోషంతో ఉప్పొంగుతుంది.

ఇరప్పారై ఇల్లాయిన్ ఈర్ గణ్మా ఙాలం
మరప్పావై సెన్రు వన్దట్రు. 1058

యాచకులు తమ దగ్గరికి రాకూడదని భావించే మనుష్యులకు, కదలాడే కొయ్యబొమ్మలకు ఎలాంటి భేదం లేదు.

ఈవార్ కణ్ ఎన్నుణ్డాం తోట్రం ఇరన్దు కోళ్
మేవార్ ఇలా అక్కడై? 1059

దానంగా తీసుకునే వ్యక్తులు లేకపోయినట్లయితే దానమిచ్చేవారికి కీర్తి ఏవిధంగా లభిస్తుంది?

ఇరప్పాన్ వెగుళామై వేణ్డుం; నిరప్పిడుంబై
తానేయుం సాలుం కరి. 1060

'లేదు' అని చెప్పే వ్యక్తుల దగ్గర యాచకులు కోపం తెచ్చుకోకూడదు. ఎందుకంటే తన స్థితిలాగ ఇతరుల స్థితికూడ ఉండవచ్చు అనడానికి తన పేదరికమే సాక్ష్యంగా ఉందికదా?

107. ఇరవచ్చం
యాచనా భయం

కరవాదు ఉవన్దు ఈయుం కణ్ణన్నార్ కణ్ణుం
ఇరవామ్మై కోడి ఉఱుం. 1061

తన దగ్గర ఉన్న సంపదను దాచుకోకుండా దానమిచ్చే కరుణామూర్తుల దగ్గర కూడ యాచన చేయకుండా ఉండడం కోటిరెట్లు గౌరవం కలిగిస్తుంది.

ఇరన్దుం ఉయిర్ వాళ్ దల్ వేణ్డిన్ పరన్దు
కెడుగ ఉలగు ఇయఱ్రి యాన్. 1062

బిచ్చమెత్తుకుని కొంతమంది జీవనం సాగించాలనే పరిస్థితి ఉన్నట్లయితే ఈ లోకాన్ని సృష్టించిన వాడుగా చెప్పబడుతున్నవాడు నాశనమైపోయి అల్లాడనీ.

ఇన్మై ఇడుంబై ఇరన్దు తీర్వా మెన్నుం
వన్మైయిన్ వన్ పాట్టదు ఇల్. 1063

భయంకరమైన ఈ పేదరికం కష్టాలను ఇతరులను యాచించి తొలగించుకోవచ్చు అని భావించే ఘోరం కన్నా వేరొక ఘోరం లేదు.

ఇడమెల్లాం కొళ్లా త్తగైత్తే ఇడమిల్లా
క్కాలుం ఇరవొల్లా చ్చాల్బు. 1064

జీవనం సాగించడానికి ఏ దారీలేని పరిస్థితుల్లో కూడ ఇతరుల దగ్గర చేతులు చాచి నిలబడని సదాచార స్వభావానికి ఈ లోకం సమానం కాదు.

తెళ్ నీర్ అడు పుఱ్కై యాయినుం తాళ్ తన్దదు
ఉణ్ణలిన్ ఊంగు ఇనియదు ఇల్. 1065

గంజి మాత్రమే తాగవలసిన పరిస్థితి అయినప్పటికీ, దానిని కూడ తానే స్వయంగా కష్టపడి సంపాదించిన సొమ్ముతో తాగితే దానికంటె తీయనైంది వేరొకటి లేదు.

ఆవిఱ్కు నీర్ ఎన్ఱు ఇరప్పినుం నావిఱ్కు
ఇరవిన్ ఇళివ న్దదు ఇల్. 1066

దాహంతో తపించి పోతున్న ఒక ఆవుకోసం నీళ్లు కావాలని యాచించినప్పటికీ అలా అడిగే నాలుకకు దానికంటె నీచమైంది వేరొకటి లేదు.

ఇరప్పన్ ఇరప్పారై ఎల్లాం ఇరప్పిన్
కరప్పార్ ఇరవన్ మిన్ ఎన్రు. 1067

తమ దగ్గర ఉన్నది దాచుకొని 'లేదు' అని చెప్పేవాళ్ల దగ్గరికి వెళ్లి యాచిస్తూ చేతులుచాచి నిలబడకండి అని రెండు చేతులూ పైకి ఎత్తి ప్రార్థిస్తున్నాను.

ఇరవు ఎన్నుం ఏమాప్పిల్ తోణి కరవు ఎన్నుం
పార్ తాక్క ప్పక్కు విడుం. 1068

తమ దగ్గర ఉన్నా దాచుకొని లేదు అని చెప్పే రాతి గుండెల మీద 'యాచన' అనే పడవ మోదినట్లయితే అది బద్దలైపోతుంది.

ఇరవు ఉళ్ల ఉళ్లం ఉరుగుం; కరవు ఉళ్ల
ఉళ్లదూ ఉం ఇన్రి క్కెడుం. 1069

యాచించి జీవనం సాగించే పేదల పరిస్థితి తలచుకొన్నప్పుడు గుండె కరిగిపోతుంది. ఉన్న దానిని ఇవ్వడానికి మనసు రాక దాచుకొని జీవించేవాళ్లను తలచుకుంటే కరగడానికి కూడ దారిలేక హృదయమే నశించిపోతుంది.

కరప్పవర్కు యాంగొళిక్కుం గొల్లో ఇరప్పవర్
చొల్లాడ పోప్ ఓం ఉయిర్. 1070

ఉన్నవాటిని దాచుకొని 'లేదు' అని చెప్పేవాళ్ల మాటలు వినగానే యాచకుల ప్రాణాలే పోతాయి కదా! అలా చెప్పేవాళ్ల ప్రాణాలు మాత్రం ఎక్కడ దాక్కొని ఉన్నాయో కదా?

108. కయమై
నీచత్వం

మక్కళే పోల్వర్ కయవర్; అవరన్న
ఒప్పారి యాంగణ్డదు ఇల్. 1071

మనుషుల్లో నీచస్వభావం కలిగినవాళ్ళు కొందరు ఉంటారు. కాని వాళ్ళు మంచివాళ్లలాగ తమను తాము చూపించుకుంటారు. మనుషుల్లో మాత్రమే ఇలా రెండు రకాలైన స్వభావాలను ఒకే ఆకారంలో చూడగలం.

నన్రఱి వారిన్ కయవర్ తిరువుడైయర్
నెంజత్తు అవలం ఇలర్. 1072

ఎల్లప్పుడూ మంచి విషయాలను గురించి ఆలోచిస్తూ వేదన చెందుతూ ఉన్నవాళ్ల కన్నా దేనిగురించీ దిగులు పడకుండా ఉండే నీచులు ఒక విధంగా అదృష్టవంతులు.

దేవర్ అనైయర్ కయవర్ అవరున్ తాం
మేవన సెయ్‌దొళుగలాన్. 1073

పురాణాలలో వచ్చే దేవతల వలె మనసు కోరుకున్నవన్నీ చేయగలవారు నీచులు కాబట్టి ఇరువురినీ సమానంగా భావించవచ్చు.

అగప్పట్టి ఆవారై క్కాణిన్ అవరిన్
మిగప్పట్టు చ్చెమ్మాక్కుం కీళ్ 1074

సభ్యతా సంస్కారాలు లేని నీచులు తమకంటే హీనమైన గుణాలు కలిగిన వ్యక్తులను చూస్తే, వాళ్లకంటే తాము ఉన్నతులమని గర్వం చెందుతారు.

అచ్చమే కీళ్ కళదు ఆచారం ఎచ్చం
అవా ఉణ్డేల్ ఉణ్డాం సిఱిదు. 1075

తమకు కావలసింది లభిస్తుంది అని తెలిసినప్పుడు నీచులు తమను తాము గుణవంతులుగా చూపించుకుంటారు. మిగిలిన సమయాల్లో వాళ్లు భయం కారణంగా మాత్రమే మంచి వాళ్లలాగ ప్రవర్తిస్తారు.

అఱైపఱై అన్నర్ కయవర్ తాంకేట్ట
మఱ్ఱై పిఱర్కు ఉయ్త్తు ఉరైక్కలాన్. 1076

భద్రంగా దాచిపెట్టవలసిన రహస్య విషయాలను విన్నమాత్రంలోనే, పరిగెత్తుకుంటూ వెళ్ళి ఇతరులకు చెప్పే నీచులను 'తప్పెట' అనే సాధనంతో పోల్చవచ్చు.

ఈర్ంగై విదిరార్ కయవర్ కొడిఱు ఉడైక్కుం
కూన్ కైయర్ అల్లాదవర్కు. 1077

చేతులు మడిచి చెంపమీద ఒక గుద్దుగుద్దే మొరటు వాళ్లకు ఇస్తారు కాని, దానగుణం లేని నీచులు పేదలకు తమ ఎంగిలి చేతులను కూడ విదల్చరు.

సొల్ల ప్పయన్ పడువర్ శాన్ఱోర్; కరుంబు పోల
కొల్ల ప్పయన్ పడుం కీళ్. 1078

తమ బాధలను పెద్దల దగ్గర చెప్పుకొన్న వెంటనే ఫలితం లభిస్తుంది. కాని నీచుల దగ్గర చెరకును నలిపి రసం తీసినట్లు పోరాటం చేస్తేగాని కోరిన ఫలితం దొరకదు.

ఉడుప్పదూ ఉం ఉణ్బదూ ఉం కాణిన్ పిఱర్ మేల్
వడుక్కాణ వఱ్ఱాగుం కీళ్. 1079

ఇతరులు ధరించిన దుస్తులను, తింటున్న ఆహారాన్ని చూసి ఓర్చుకోలేని నీచులు, ఆ వ్యక్తుల మీద దోషాలు ఆరోపించడంలో సమర్థులుగా ఉంటారు.

ఎఱ్ఱిఱ్కు ఉరియర్ కయవర్ ఒన్ఱు ఉఱ్ఱాక్కాల్
విఱ్ఱఱ్కు ఉరియర్ విరైన్దు. 1080

ఏదైనా కష్టం వచ్చినప్పుడు దాని నుండి తప్పించుకోవడానికి తమను తామే ఇతరులకు అమ్మివేయగల శక్తి నీచులకు మాత్రమే ఉంది.

III

ఇష్టం

కామం

109. తగై అణంగుఱుత్తల్
సౌందర్యారాధన

అణంగు కొల్ ఆయ్ మయిల్ కొల్లో కనంగుళై
మాదర్కొల్ మాలుం ఎన్ నెంజు. 1081

నన్ను వేదనకు గురిచేస్తున్న అందమా! రంగు రంగుల మయూరమా! ఈ యువతిని చూసి పరవశమవుతున్నదే నా హృదయం.

నోక్కినాళ్ నోక్కెదిర్ నోక్కుదల్ తాక్కు అణంగు
తానై క్కొండన్నదు ఉడైత్తు. 1082

ఆమె విసరుతున్న చూపులనే బాణాలకు మారుగా నేను ఆమెను చూశాను. ఆమె వెంటనే నన్ను తిరిగి చూసింది. అది ఎలా ఉందంటే, తాను ఒకర్తె మాత్రం దాడిచేయడం చాలదని చెప్పి సైన్యంతో వచ్చి నామీద దాడిచేసినట్లు తోచింది.

పణ్డు అఱియేన్ కూట్రమ్ఎన్బదనైఎ; ఇని యఱిన్దేన్
పెణ్ తగైయాల్ పేరమర్క్కట్టు. 1083

ప్రాణాలు హరించేవాడని చెప్పబడే దుర్మార్గుడైన యముని గురించి నాకు అంతకుముందు తెలియదు. ఆ యముడు నేడు యువతి రూపంలో చూపులనే బాణాలతో యుద్ధం చేస్తున్నాడనే నిజం ఇప్పుడు తెలుసుకున్నాను.

కణ్డార్ ఉయిరుణ్ణుం తోట్రత్తాల్ పెణ్ తగై
ప్పేదైక్కు అమర్న్దన కణ్. 1084

కోమలాకృతిగల ఈ యువతి కళ్లు మాత్రం ప్రాణాలు తీసేటట్లు కనిపిస్తున్నాయి. ఎందుకీ వ్యత్యాసం?

కూట్రమో కణ్ణో పిణైయో మడవరల్
నోక్కం ఇమ్మూన్రుం ఉడైత్తు. 1085

ప్రాణాలు హరించే మృత్యువా? సంభాషించే చూపులా? పట్టుబడకుండా తిరిగే ఆడ జింకా? ఈ యువతి చూపులు ఈ మూడు ప్రశ్నలను లేవనెత్తుతున్నదే?

కొడుంబురువం కోడా మఱైప్పిన్ నడుంగు అఞర్
సెయ్యల మన్ ఇవళ్ కణ్. 1086

ఈ యువతి కనుబొమలు వంపు తిరగకుండా నేరుగా ఉండి ఉంటే ఈమె చూపులు నన్ను ఇంతగా బాధపెట్టి ఉండవు.

కడా అక్కళిఱ్ఱిన్ మేల్ కణ్ పడాం మాదర్
పడా అ ములైమేల్ తుగిల్. 1087

మదించిన ఏనుగు కుంభస్థలం మీద పరిచిన ముఖపటలము చూశాను. అది యువతి నిక్కిన నిండు వక్షోజాలమీద కదలాడే వస్త్రంలాగ ఉంది.

ఒళ్ నుదఱ్కు ఓఒ ఉడైన్దదే ఞాట్పినుళ్
నణ్ణారుం ఉట్కుం ఎన్ పీడు. 1088

యుద్ధరంగంలో విరోధులను భయకంపితులు గావించే నా బలం, ఇదిగో నా ప్రియురాలి కాంతులీనే నుదుటికి దాసోహమని చెబుతూ ఉంది.

పిణైయేర్ మడనోక్కుం నాణుం ఉడైయాట్కు
అణి ఎవనో ఏదిల తన్దు. 1089

ఆడ జింకను పోలిన యౌవనం తొణికిసలాడే చూపులను, సిగ్గు బిడియాలను ప్రకృతి సహజంగానే ఆభరణాలుగా కలిగిన ఈ అందగత్తెకు కృత్రిమమైన నగలు ఎందుకు?

ఉణ్డార్ కణ్ అల్లదు అడునఱా క్కామం పోల్
కణ్డార్ మగిళ్ సెయ్‌దల్ ఇన్దు. 1090

మధుపును తాగినప్పుడే మత్తు కలుగుతుంది. కాని చూడగానే మత్తు కలిగించేది ప్రియురాలు మాత్రమే.

110. కుఱిప్పఱిదల్
సంజ్ఞలు

ఇరునోక్కు ఇవళ్ ఉణ్ కణ్ ఉళ్లదు; ఒరునోక్కు
నోయ్ నోక్కు ఒన్ఱు అన్నోయ్ మరున్దు. 1091

కాటుక దిద్దిన ప్రియురాలి కళ్లల్లో రెండురకాలైన చూపులు ఉన్నాయి. ఒకచూపు ప్రేమరోగాన్ని కలిగించే చూపు. మరొకటి ఆ వ్యాధికి ఔషధంగా ఉపయోగపడే చూపు.

కణ్ గళవు కొళ్లుం సిఱునోక్కం కామత్తిల్
సెంబాగం అన్ఱు పెరిదు. 1092

కడకంటితో చూస్తున్న ఆమె కొంటె చూపుల్లో ప్రేమలో సగభాగం కాదు; దానికంటె మించిన ప్రేమ ఉంది.

నోక్కినాళ్ నోక్కి ఇఱైంజినాళ్; అః దవళ్
యాప్పినుళ్ అట్టియ నీర్. 1093

ఆమె నన్ను చూసిన కడకంటి చూపులో లజ్జ పొంగులు వారింది. ఆ చేష్ట ఆమెకు నామీదున్న ప్రేమ పంటకు నీరుగా ఉంది.

యాన్ నోక్కుం గాలై నిలన్ నోక్కుం; నోక్కా క్కాల్
తానోక్కి మెల్ల నగుం. 1094

నేను చూస్తున్నప్పుడు తలవంచుకొని నేలను చూడ్డం, నేను చూడనప్పుడు నన్ను చూస్తూ తనలో తాను ఆనందిస్తూ చిరునవ్వులు కురిపించడం నామీద ఆమెకున్న ప్రేమకు గుర్తులు కావా?

కుఱిక్కొండు నోక్కామై అల్లాల్ ఒరు కణ్
సిఱక్కణిత్తాళ్ పోల నగుం. 1095

ఆమె నన్ను కళ్లారా నేరుగా చూడలేదుగాని, క్రీగంటితో నన్ను చూస్తూ తనలో తాను ఆనందం చెందుతోంది.

ఉఱా దవర్ పోల్ సొలినుం సెఱా అర్‌చొల్
ఒల్లై ఉణర ప్పడుం. 1096

లోపల ఉన్న ప్రేమను దాచుకొని పరాయివ్యక్తిలాగ పరుషంగా మాట్లాడినప్పటికీ ఈమె అంతరంగంలో కోపం లేకుండా ప్రేమతో నిండి ఉండడం త్వరలో బయటపడుతుంది.

సెఱా అచ్చిఱు సొల్లుం సెట్రార్ పోల్ నోక్కుం
ఉఱా అర్ పోన్టు ఉట్రార్ కుఱిప్పు. 1097

విరోధభావం లేని పరుషమైన మాటలు, శత్రువులను చూస్తున్నట్లుగా నిశితమైన చూపులు, బయటకు పరాయి వ్యక్తులలాగ నటిస్తూ హృదయంలోపల ప్రేమ కలిగిన వారిని చూపించే చిహ్నాలు.

అశైయియఱ్కు ఉణ్డు ఆణ్డు ఓర్ ఏర్యాన్ నోక్క
ప్పశైయినళ్ పైయ నగుం. 1098

నేను చూస్తున్నప్పుడు నామీద దయచూపించినట్లు మెల్లగా నవ్వుతుంది. అప్పుడు అసియాడుతున్న నడుము కలిగిన ఆ యువతి ఎంతో మనోహరంగా కనిపిస్తుంది.

ఏదిలార్ పోల ప్పొదు నోక్కు నోక్కుదల్
కాదలర్ కణ్ణేయుళ. 1099

ప్రేమించుకొన్నవారిలో ఒక ప్రత్యేక గుణం ఉంది. వాళ్లు అందరి నడుమ ఉన్నప్పుడు ఒకరి నొకరు అన్యులను చూస్తున్నట్లుగా చూసుకుంటారు.

కణ్ణొడు కణ్ణిణై నోక్కు ఒక్కిన్ వాయ్ చ్చొఱ్కళ్
ఎన్న పయనుం ఇల. 1100

ఏక మనస్కులైన ప్రేమికుల కళ్లు ఒకటిగా కలిసి పోయినట్లయితే నోటిమాటల అవసరం లేకుండా పోతుంది.

111. పుణర్చి మగిళ్దల్
సంభోగ సుఖం

కణ్డు కేట్టు ఉణ్డు ఉయిర్న్దు ఉట్రు అఱియుం ఐంబులనుం
ఒణ్ తొడి కణ్ణే ఉళ. 1101

గాజులు ధరించిన ఈ అందమైన యువతి దగ్గర చూసి ఆనందించడం, విని ఆనందించడం, స్పృశించి ఆనందించడం, ఆఘ్రాణించి ఆనందించడం అనే పంచేంద్రియాల ఆనందం నిండి ఉంది.

పిణిక్కు మరున్దు పిఱమన్ అణియిళై
తన్ నోయ్క్కు త్తానే మరున్దు. 1102

రోగాలను నయంచేసే ఔషధాలు చాలా ఉన్నాయి. కాని ప్రేమ రోగాన్ని నయం చేయడానికి మందు ఆ ప్రేయసియే.

తాం వీళ్వార్ మెన్ తోళ్ తుయిలిన్ ఇనిదు కొల్
తామరై క్కణ్ణాన్ ఉలగు. 1103

కమలాక్షుని లోకమనీ, స్వర్గలోకమనీ చెబుతుంటారే; అది ఏమిటి? ప్రేమను వర్షించే ప్రియురాలి బాహువులలో నిద్రించినట్లు అంత మధురంగా ఉంటుందా?

నీంగిన్ తెఱూ ఉం; కుఱుగుంగాల్ తణ్ ఎన్నుం
తీయాణ్డు ప్పెట్రాళ్ ఇవళ్? 1104

దూరంగా వెళ్తే దహించేది, దగ్గరికి సమీపించినపుడు చల్లబరిచేది అయిన ఈ కొత్త 'నిప్పు'ను ఈ యువతి ఎక్కడ సంపాదించిందో కదా!

వేట్టపొళ్దుదిన్ అవై అవై పోలుమే
తోట్టార్ కదుప్పినాళ్ తోళ్. 1105

ఆనందం కలిగించే వస్తువు కోరుకున్నప్పుడంతా లభిస్తే ఎలా ఉంటుందో ఆవిధంగా పుష్పాలంకృత అయిన ఈ పూబోడి బాహువులు ఆనందాన్ని కలిగిస్తున్నాయి.

ఉఱుదోఱు ఉయిర్ తళిర్ప తీణ్డలాల్ పేదైక్కు
అమిళ్దిన్ ఇయన్ఱన తోళ్. 1106

అందమైన ఈ యువతిని నేను కౌగలించుకొన్నప్పుడంతా నేను నూతనమైన ఉత్తేజాన్ని పొందుతున్నాను. దీనికి కారణం అందమైన ఈ యువతి భుజాలు అమృతంతో చేయబడి ఉండడమే.

తమ్మిల్ ఇరున్దు తమదు పాత్తు ఉణ్డట్రాల్
అమ్మా అరివై ముయక్కు. 1107

తానే స్వయంగా కష్టపడి సంపాదించిన సొమ్మును పదిమందికి పంచిపెట్టి తినడంలో ఉన్న ఆనందం, తన అందమైన భార్యను కౌగలించుకున్నప్పుడు కలిగే ఆనందానికి సమానమైంది.

వీళుం ఇరువర్క్కు ఇనిదే వళియిడై
పోళ ప్పడా అ ముయక్కు. 1108

ప్రేయసీ ప్రియులకు మిక్కిలి ఆనందాన్ని కలిగించేది ఏదంటే ఇరువురి మధ్యగాలి కూడా చొరడానికి వీలులేనంతగా గట్టిగా కౌగలించుకోవడమే.

ఊడల్ ఉణర్దల్ పుణర్దల్ ఇవై కామం
కూడియార్ పెట్ర పయన్. 1109

ప్రణయకలహం, దానివలన కలిగే ఆనందం, దానికంటె ఉన్నతమైన సంభోగ సుఖంలోని తన్మయానందం – ఇవి ప్రేమికులు పొందే ఫలాలు.

అఱిదోఱు అఱియామై కణ్డట్రాల్ కామం
సెఱిదోఱుం సేయిళై మాట్టు. 1110

మామిడి పండు రంగును పోలిన మేని వర్ణం కలిగి అందమైన ఆభరణాలను అలంకరించుకొన్న ఈ యువతిని కలుసుకున్నప్పుడంతా ఏర్పడే ప్రేమ, ఇంతవరకు తెలియని విషయాలను కొత్తగా తెలుసుకుంటున్నట్లు ఉంది.

112. నలం పునైందు ఉరైత్తల్
సౌందర్య ప్రశంస

నల్ నీరై వాళ్ి అనిచ్చమే – నిన్నినుం
మెల్ నీరళ్ యాం వీళ్బవళ్. 1111

శిరీష పుష్పం కోమలత్వాన్ని ప్రశంసిస్తున్నాను. అయితే ఆ పుష్పం కన్న కోమలమైంది నా ప్రేయసి.

మలర్ కాణిన్ మైయాత్తి నెంజే ఇవళ్ కణ్
పలర్ కాణుం పూవొక్కుం ఎన్ఱు. 1112

ఒక పుష్పాన్ని చూసి మైమరిచిపోతున్న ఓ మనసా! ఈమె కళ్లను చూడు. చాలామంది చూసి ఆశ్చర్యానికి లోనయ్యే పుష్పాలుగా విరాజిల్లుతున్నాయి.

ముఱిమేని ముత్తం ముఱువల్ వెఱినాట్రం
వేల్ ఉణ్ కణ్ వేయ్త్తోళవట్కు. 1113

ముత్యాల పళ్ల వరుస, వెదురును పోలిన భుజాలు, మావిచిగురులాంటి శరీరం, తన్మయత్వంతో ముంచెత్తే సౌరభాలు, కాటుక అలదిన శూలం లాంటి చూపులు; ఆమె నా ప్రియురాలు!

కాణిన్ కువళై కవిళ్న్దు నిలన్ నోక్కుం
మాణిళై కణ్ ఒవ్వేం ఎన్ఱు. 1114

నా ప్రియురాలిని కలువ పుష్పాలు చూశాయంటే 'ఈమె అందమైన కళ్లకు మనం సమానంగా లేకున్నామే!' అని తలవంచి నేలను చూస్తాయి.

అనిచ్చ ప్పూక్కాల్ కళైయాళ్ పెయ్దాళ్; నుసుప్పిఱ్కు
నల్లవడా అ పఱై. 1115

ఆమె శిరీష పుష్పాలను కాడలుతీయకుండా తలలో అలంకరించుకొంది. దాని కారణంగా ఆమె నడుము బరువును ఓర్వలేక పడిపోయింది. అందువలన విజయోత్సాహంతో మంచి వాయిద్యాలు మోగడం లేదు.

మదియుం మడన్దై ముగనుం అఱియా
పదియిన్ కలంగియ మీన్. 1116

యువతి ముఖానికి, చంద్రునికి వ్యత్యాసం తెలియక ఆకాశంలోని నక్షత్రాలు భ్రాంతితో తపిస్తున్నాయి.

అఱువాయ్ నిఱైన్ద అవిర్ మదిక్కు ప్పోల
మఱువుణ్డో మాదర్ ముగత్తు. 1117

క్షీణిస్తూ, వృద్ధి చెందుతూ కాంతులు వెదజల్లే చంద్రునిలోని చిన్న కళంకం కూడ ఈమె ముఖంలో కనిపించడం లేదే!

మాదర్ ముగం పోల్ ఒళివిడ వల్లైయేల్
కాదలై వాళ్తి మది. 1118

ఓ పూర్ణచంద్ర బింబమా! నువ్వు నా ప్రేమానురాగాలకు పాత్రం కాదలచుకుంటే, నా ప్రియురాలి ముఖంలాగ కాంతులు వెదజల్లుతూ చిరకాలం వర్ధిల్లు.

మలర్ అన్న కణ్ణాళ్ ముగమ్ ఒత్తి యాయిన్
పలర్ కాణ త్తోన్ఱల్ మది. 1119

ఓ చంద్రుడా! పుష్పాలతో పోటీపడే కళ్లను కలిగిన ప్రియురాలి ముఖానికి నువ్వు సాటిగా ఉండాలనుకుంటే (ఆ పోటీలో నువ్వు ఓడిపోకుండా ఉండాలంటే) అందరూ చేసే విధంగా నువ్వు కనిపించకుండా ఉండడమే మంచిది.

అనిచ్చముం అన్నత్తిన్ తూవియు మాదర్
అడిక్కు నెరుంజి ప్పళం. 1120

శిరీష పుష్పమైనా, హంసతూలిక అయినా రెండూ తుమ్మ ముల్లుగుచ్చుకొన్నట్లు బాధనుకలిగిస్తాయి. ఎందుకంటే నా ప్రియురాలి పాదాలు అంత మృదువైనవి.

113. కాదల్ సిఱప్పురైత్తల్
ప్రణయారాధన

పాలొడు తేన్ కలన్దట్రే పణి మొళి
వాల్ ఎయిఱు ఊఱియ నీర్. 1121

మధురాతి మధురంగా మాట్లాడుతున్న ఈమె ముత్యాల పళ్ల మధ్య ఊరుతున్న ఎంగిలినీరు పాలు తేనె కలిసినట్లుగా ఎంతో మధురంగా ఉంది.

ఉడంబొడు ఉయిరిడై ఎన్నమట్రు అన్న
మడన్దైయొడు ఎమ్మిడై నట్పు. 1122

ప్రాణము, శరీరము రెండు వేర్వేరుగా ఉండవు. అటువంటిదే మా అనుబంధం.

కరుమణియిల్ పావాయ్ నీ పోదాయ్; యాం వీళుం
తిరునుదఱ్కు ఇల్లై ఇడం. 1123

నేను ప్రేమిస్తున్న అందమైన యువతికి నా కళ్లల్లో చోటు ఇవ్వడం కోసం నాకంటిలోని కనుపాపా! ఆమెకు చోటిచ్చి నువ్వు వెళ్లిపో!

వాళ్దల్ ఉయిర్ క్కు అన్నళ్ ఆయిళై సాదల్
అదఱ్కు అన్నళ్ నీంగుమ్ ఇడత్తు. 1124

అపూర్వములైన గుణగణాలను ఆభరణాలుగా కలిగిన నా ప్రియురాలు నాతో కలసినపుడు, ప్రాణాలు శరీరంలో కలిసినట్లుగానూ, ఆమె నన్ను వదలి వెళ్తున్నప్పుడు నా ప్రాణాలు తొలగి పోతున్నట్లుగానూ నాకు తోస్తున్నది.

ఉళ్లువన్ మన్యాన్ మఱప్పిన్ మఱప్పఱియేన్
ఒళ్లమర్ క్కణ్ణాళ్ గుణం. 1125

కాంతులీనే చూపులుగల ప్రేయసి గుణగణాలను నేను గుర్తుకు తెచ్చుకోవడం లేదు. ఎందుకంటే వాటిని మరిచిపోతేకదా! గుర్తుకు తెచ్చుకోవడానికి.

కణ్ ఉళ్లిన్ పోగార్; ఇమైప్పిన్ పరువరార్;
నుణ్ణియర్ ఎం కాదలవర్. **1126**

నా ప్రియుడు నా కళ్లను వదలి ఎక్కడికీ వెళ్లడు. కనురెప్పలను మూసుకొన్నప్పటికీ బాధపడడు. కారణం వారు అంతటి మంచి హృదయం కలిగినవారు.

కణ్ ఉళ్లార్ కాదలవరాగ క్కణ్ణుం
ఎళుదేం కరప్పాక్కు అఱిన్దు. **1127**

నా ప్రియుడు నా కళ్లల్లోనే ఉన్నాడు. అందువల్ల కాటుక అలదితే ఎక్కడ మాయమై పోతాడోనని భయపడి కాటుక అలదకుండా ఉన్నాను.

నెంజత్తార్ కాదలవరాగ వెయ్‌దు ఉణ్డల్
అంజుదుం వేపాక్కు అఱిన్దు. **1128**

వేడి వేడి ఆహార పదార్థాలను తిన్నట్లయితే హృదయంలో ఉన్న ప్రియునికి వేడి తగులుతుందేమోనని భయపడేంతగా మనలో మనపై ఉన్నవారే ప్రేమికులు.

ఇమైప్పిన్ కరప్పాక్కు అఱివల్; అనైత్తిఱ్కే
ఏదిలర్ ఎన్నుం ఇవ్వూర్. **1129**

కంట్లో ఉన్న ప్రియుడు మాయమైపోతాడని భయపడి రెప్పలు ఆర్పకండా ఉన్నాను. ఇంతలో ఊరి ప్రజలు నిద్రపోనివ్వకుండా నన్ను బాధపెడుతున్న కఠిన హృదయుడని నా ప్రియుని దూషిస్తున్నారు.

ఉవన్దు ఉఱైవర్ ఉళ్లత్తుళ్ ఎన్ఱుం; ఇగందు ఉఱైవర్
ఏదిలర్ ఎన్నుం ఇవ్వూర్. **1130**

ప్రియుడు ఎల్లప్పుడూ నా ప్రాణంలో ప్రాణమై జీవిస్తున్నాడు. అది అర్థంచేసుకోలేని ఊరి ప్రజలు మేము ఒకరి నొకరు ఎడబాసి జీవిస్తున్నామని నిందించడం తప్పు.

114. నాణు త్తుఱవురైత్తల్
సిగ్గు వదలుట

కామం ఉళ్ళన్దు వరున్ది నార్కు ఏమం
మడల్ అల్లదు ఇల్లై వలి. 1131
ప్రేమకారణంగా బాధపడుతున్న యువకుని కాపాడ్డానికి మడల్ ఎక్కడంతప్ప బలమైన తోడు వేరేదీ లేదు. (ప్రియుడు తాను ప్రేమించిన ప్రియురాలిని పొందడం కోసం తాటి మట్టలతో చేసిన గుర్రం మీద ఎక్కి తన ప్రేమ ఊళ్లో అందరికీ తెలిసేలాగ ఊరంతా చుట్టి రావడాన్ని మడల్ ఎక్కడం అంటారు)

నోనా ఉడంబుం ఉయిరుం మడల్ ఏఱుం
నాణినై నీక్కి నిఱుత్తి. 1132
నా ప్రాణాలూ,శరీరమూ రెండూ ప్రియురాలు ఎడబాటును భరించలేక అల్లాడిపోతున్నందువల్ల నేను నా సిగ్గు బిడియాలను వదలుకొని మడల్ ఎక్కాలని సాహసించాను.

నాణొడు నల్లాణ్మై పణ్డు ఉడైయేన్ ఇన్రు ఉడైయేన్
కాముత్రార్ ఏఱుం మడల్. 1133
మంచి మగటిమి, సిగ్గు బిడియాలు నాలో ఉండేవి. కాని నేడు వాటిని వదలిపెట్టి ప్రియురాలి కోసం మడల్ ఎక్కడానికి సాహసించాను.

కామ క్కడుం పునల్ ఉయ్క్కుమే నాణొడు
నల్లాణ్మై ఎన్నుం పుణై. 1134
ప్రేమ అనే పెద్ద వెల్లువ నాలో ఉన్న సిగ్గు బిడియాలు, మగటిమి అని చెప్పబడే పడవలను కొట్టుకొని పోయేలా చేయగల బలం కలిగింది.

తొడలై క్కుఱున్దొడి తన్దాళ్ మడలొడు
మాలై ఉళక్కుం తుయర్. 1135
మేఖలను, సన్నని గాజులను ధరించిన ఈ యువతి సాయం సంధ్యావేదన అయిన ప్రేమను, మడలెక్కడం అనే పనిని నాకు అప్పగించింది.

మడల్ ఊర్దల్ యామత్తుం ఉళ్ళువేన్; మన్త
పడల్ ఒల్లా పేదైక్కు ఎన్ కణ్. 1136

ప్రియురాలి కోసం నాకళ్లు నిద్రపోకుండా తపిస్తున్నాయి. అందువల్ల మడల్ ఎక్కడం గురించి అర్ధరాత్రి సమయంలోనూ స్థిరంగా ఆలోచిస్తున్నాను.

కడల్ అన్న కామం ఉళన్దుం మడల్ ఏఱా
ప్పెణ్ణిన్ పెరున్దక్కదు ఇల్. 1137

అలలతో ఎగసి పడుతున్న సముద్రంలాగ ప్రేమవ్యాధి బాధపెడుతున్నప్పటికీ ఓర్పువహించి మడల్ ఎక్కకుండా ఉన్న ఈ యువతి ఔన్నత్యానికి సాటిలేదు.

నిఱైయరియర్ మన్ అళియర్ ఎన్నాదు కామం
మఱై యిఱన్దు మన్ఱు పడుం. 1138

పాపం, ఇతనికి మనసులో ఉన్నది దాచుకోవడం తెలియదు; దయనీయంగా కనిపిస్తున్నాడు, అని చూడక ఊళ్లో వాళ్లందరికీ తెలిసేలాగ బహిర్గతమైంది ఇతని ప్రేమ.

అఱిగిలార్ ఎల్లారుం ఎన్ఱే ఎన్ కామం
మఱుగిన్ మఱుగుం మరుణ్డు. 1139

'నాకు తప్ప వేరెవరికీ ఈ విషయం తెలియదు' అని అనుకొని నా ప్రేమ పరవశంతో వీధులన్నీ తిరుగుతున్నది కాబోలు!

యాం కణ్ణిన్ కాణ నగుబ అఱివు ఇల్లార్
యాం పట్ట తాం పడా వాఱు. 1140

ప్రేమ రోగంతో వాడిపోతున్న ప్రేయసీ ప్రియులు పడుతున్న బాధలను, అనుభవించి తెలుసుకోలేని వాళ్లు మాత్రమే ఆ ప్రేమ రోగంతో బాధపడేవాళ్లను చూసి నవ్వుతారు.

115. అలర్ అఱివుఱుత్తల్
వదంతులు

అలర్ ఎళ ఆరుయిర్ నిఱ్కుం; అదనై
ప్పలర్ అఱియార్ బాగ్గియత్తాల్. 1141

మా ప్రేమను గురించి ఊళ్లో వాళ్లందరూ నిందిస్తూ మాట్లాడుతున్నారు. అదే మమ్మల్ని ఒకటిగా చేర్చగలుగుతుందనే నమ్మకంతో ప్రాణాలు పోకుండా నిలిచి ఉన్నాయి. ఈ విషయం ఊళ్లో వాళ్లు తెలుసుకోలేక పోతున్నారు.

మలర్ అన్న కణ్ణాళ్ అరుమై అఱియాదు
అలర్ ఎమక్కు ఈన్దదు ఇవ్వూర్. 1142

ఈ వనజలోచన ఔన్నత్యం తెలుసుకోకుండా మా ఇరువురి మధ్య ప్రేమ ఉందనే వదంతి వ్యాపింపజేశారు. ఇది మాకు పరోక్షంగా ఎంతో సహాయం చేసింది.

ఊఱా అదో ఊరఱిన్ద కౌవై? అదనై
ప్పెఱా అదు పెట్రన్న నీర్తు. 1143

మా ప్రేమను గురించి ఊళ్లో గుసగుసలు, వదంతులు వ్యాపించవా? ఆ వదంతులు ఇంకా నాకు లభించని, నా ప్రియురాలి ప్రేమ లభించినంత ఆనందం కలిగిస్తుంది కదా!

కవ్వైయాల్ కవ్విదు కామం; అదు ఇన్జేల్
తవ్వెన్నుం తన్మై ఇళన్దు. 1144

ఊరి ప్రజల గుసగుసల కారణంగా మా ప్రేమ వృద్ధి చెందుతూ ఉంది. లేకపోతే నా ప్రేమ వాడిపోయి ఉండేది.

కళిత్తొఱుం కళ్లుణ్డల్ వేట్టట్రాల్ కామం
వెళిప్పడుం దోఱుం ఇనిదు. 1145

అందరికీ తెలిసేకొద్దీ ప్రేమ మధురంగా ఉంటుంది. అది కల్లు తాగినవాళ్లు మత్తెక్కిన కొద్దీ ఆకల్లునే అభిలషించినట్లు.

కణ్డదు మన్నుం ఒరునాళ్; అలర్ మన్నుం
తింగళై ప్పాంబు క్కొణ్డట్రు. **1146**

ప్రేయసీ ప్రియులు కలుసుకొన్నది ఒక్కరోజు మాత్రమే. అయినప్పటికీ చంద్రుని పాము మింగడమనే కల్పనా కథగా చెప్పబడే 'గ్రహణం' అనే సంఘటనలాగ ఆ సమాగమం ఊరంతా వ్యాపించింది.

ఊరవర్ కౌవై ఎరువాగ అన్నై సొల్
నీరాగ నీళుం ఇన్నోయ్. **1147**

యువతులమధ్య పరస్పరం ప్రీతిగా చిగురించిన ప్రేమ; ఊరిప్రజలు చెప్పుకునే వదంతులను ఎరువుగానూ, తల్లి కఠినోక్తులను నీళ్లుగానూ స్వీకరించి పెరుగుతుంది గాని వాడిపోదు.

నెయ్యాల్ ఎరినుదుప్పేం ఎన్టట్రాల్ కౌవైయాల్
కామం నుదుప్పేం ఎనల్. **1148**

ఊరి ప్రజల వదంతులకు భయపడి ప్రేమ నశించిపోతుందని చెప్పడం, మండుతున్న అగ్నిలో నెయ్యిపోసి ఆర్పడానికి ప్రయత్నించినట్లు అవుతుంది.

అలర్ నాణ ఒల్వదో అంజలోంబు ఎన్రార్
పలర్ నాణ నీత్తక్కడై. **1149**

'నిన్ను వదలిపెట్టి ఎక్కడికీ వెళ్లను, భయపడవద్దు' అని గట్టిగా చెప్పివెళ్లిన నా ప్రియుడు అందరూచూసి సిగ్గుపడేవిధంగా నన్ను వదలిపెట్టి వెళ్లిపోయాడు. అలాంటప్పుడు నేనుమాత్రం ఊళ్లో వాళ్ల వదంతులకు ఎందుకు సిగ్గుపడాలి?

తాం వేణ్డిన్ నల్గువర్ కాదలర్; యాం వేణ్డుం
కౌవై ఎడుక్కుం ఇవ్వూర్. **1150**

మేము కోరుకున్న విధంగానే ఊరి ప్రజలు నన్నూ అతన్నీ నిందిస్తూ ఉన్నారు. ఇక ప్రియుడు ఇష్టపడితే దానిని అంగీకరిస్తారు.

116. పిరివు ఆట్రామై
వియోగ బాధ

సెల్లామై ఉణ్డేల్ ఎనక్కు ఉరై; మట్రు నిన్
వల్ వరవు వాళ్వార్కు ఉరై. 1151

'వదలిపెట్టి వెళ్లను' అని అనుకుంటే ఆ సంతోషకరమైన వార్తను నా దగ్గర చెప్పు. నువ్వు వెళ్లి తీరాలనుకుంటే నువ్వు తిరిగి వచ్చేటప్పుడు ఎవరు ప్రాణాలతో ఉంటారో వాళ్ల దగ్గర వీడ్కోలు తీసుకో.

ఇన్ కణ్ ఉడైత్తవర్ పార్వల్; పిరివు అంజుం
పున్ కణ్ ఉడైత్తాల్ పుణర్వు. 1152

పూర్వం వారిని కళ్లారా చూస్తేనే ఆనందంగా ఉండేది. కాని ఇప్పుడు శరీరాన్ని ఆలింగనం చేసుకొని తన్మయత్వంలో ఉన్నప్పటికీ 'వియోగం' అనే భయం కారణంగా దుఃఖమే కలుగుతూ ఉంది.

అరిదరో తేట్రం అఱివు ఉడైయార్ కణ్ణుం
పిరివు ఓర్ ఇడత్తుణ్మై యాన్. 1153

ప్రియునికి వియోగ బాధ బాగా తెలుసు. అందువల్ల నన్ను వదలి వెళ్లవలసి వస్తే 'వదలిపెట్టి వెళ్లను' అని దృఢంగా వారు చెప్పిన దానిని నమ్మడానికి వీలుకాదు.

అళిత్తు అంజల్ ఎన్ఱు అవర్ నీప్పిన్ తెళిత్తసొల్
తేఱియార్కు ఉణ్డో తవఱు! 1154

'నిన్ను వదలిపెట్టి వెళ్లను, భయపడవద్దు' అని చెప్పిన నా ప్రియుడు నన్ను వదలిపెట్టి వెళ్లినట్లయితే, అతను చెప్పినది నమ్మడంలో ఏమి దోషముంది?

ఓంబిన్ అమైత్తార్ పిరివు ఓంబల్; మట్రవర్
నీంగిన్ అరిదాల్ పుణర్వు. 1155

ప్రేమికులు విడిపోయినట్లయితే తిరిగి కలుసుకోవడం అంత తేలికకాదు. అందువలన వారు ఎడబాసి వెళ్లకుండ మొదటే జాగ్రత్త పడాలి.

పిరివు ఉరైక్కుం వన్ కణ్ణర్ ఆయిన్ అరిదు అవర్

నల్గువర్ ఎన్నుం నశై. 1156

'వెళ్లివస్తాను' అని చెప్పి ఎడబాసి వెళ్లగలిగిన రాతి మనస్కుడు తిరిగివచ్చి ప్రేమ చూపిస్తాడు అని ఆకాంక్షించడం వ్యర్థం.

తుఱైవన్ తుఱన్దమై తూఱ్ఱా కొల్ మున్కై

ఇఱై ఇఱవా నిన్ఱవళై. 1157

'నన్ను వదలిపెట్టి ప్రియుడు వెళ్లిపోయాడు' అనే వార్తను నా ముంజేతులకు తొడిగి ఉన్న గాజు జారి పడిపోయి ఊళ్లో వాళ్లందరికీ దండోరా వేసి తెలియజేసిందికదా?

ఇన్నాదు ఇన్న ఇల్ ఊర్ వాళ్దల్; అదనినుం

ఇన్నాదు ఇనియార్ ప్పిరివు. 1158

మనల్ని అర్థం చేసుకొని ప్రేమచూపించేవారు లేని ఊళ్లో జీవించడం కష్టం. దానికంటె బాధాకరమైంది హృదయాన్ని దాచుకున్న ప్రియుని ఎడబాసి జీవించడం.

తొడిన్ చుడిన్ అల్లదు కామనోయ్ పోల

విడిన్ చుడల్ ఆఱ్ఱుమో తీ. 1159

ఒకరినొకరు చూసుకోకుండా, తాకకుండా ఎడబాసి ఉన్నప్పుడు ప్రేమరోగం శరీరాన్ని, హృదయాన్ని కాలుస్తుంది. కాని ఈ పరిస్థితి నిప్పులో లేదు. నిప్పు తాకితేనే కాలుస్తుంది.

అరిదు ఆఱ్ఱి అల్లల్ నోయ్ నీక్కి ప్పిరివు ఆఱ్ఱి

ప్పిన్ ఇరున్దు వాళ్ వార్ పలర్. 1160

ప్రియుడు దూరదేశాలకు వెళ్లడానికి తమ అంగీకారాన్ని తెలియజేసి దానివల్ల ఏర్పడే వేదనను సహించి ప్రాణాలతో ఉన్నవాళ్లు చాలామంది ఉండవచ్చు. కాని నేను?

117. పడర్ మెలిందిరంగల్
విరహ వేదన

మఱైప్పేన్ మన్ యాన్ ఇఃద్దో నోయ్యై ఇఱైప్పవర్కు
ఊఱ్రునీర్ పోల మిగుం. 1161

నీళ్లు పైకి తోడుతున్నకొద్దీ పెరిగే ఊటనీరులాగ, ఇతరులకు తెలియకుండా దాచినకొద్దీ ప్రేమబాధ కూడ వృద్ధిచెందుతూ ఉంటుంది.

కరత్తలుం ఆఱ్రేన్ ఇన్నోయ్యై నోయ్ సెయ్‌దార్కు
ఉరైత్తలుం నాణుత్తరుం. 1162

ప్రేమబాధను నావల్ల మరిచిపోవడానికి వీలుకావడం లేదు. దీనికి కారణమైన నా ప్రేయసి దగ్గర కూడ సిగ్గుచే ఈ విషయం చెప్పలేకపోతున్నాను.

కామముం నాణుం ఉయిర్ కావా త్తూంగుం ఎన్
నోనా ఉడంబిన్ అగత్తు. 1163

వియోగబాధను సహించలేక తపిస్తున్న ప్రాణాలతో కూడిన నా శరీరానికి ఒకవైపు ప్రేమవ్యాధి, మరొకవైపు దానిని వ్యక్తం చేయలేని సిగ్గు బిడియాలు కావడి కుండలులాగ వేలాడుతున్నాయి.

కామక్కడల్ మన్నుం ఉణ్డే; అదునీన్దుం
ఏమ ప్పుణై మన్నుం ఇల్. 1164

అలలతో ఎగసిపడే సముద్రంలాగ ప్రేమ నన్ను చుట్టుముట్టి బాధిస్తున్నది. కాని దానిని దాటుకొని పోవడానికి సురక్షితమైన పడవ నా దగ్గర లేదు.

తుప్పిన్ ఎవన్ ఆవర్ మన్‌కొల్ తుయర్ వరవు
నట్పినుళ్ ఆఱ్రుబవర్. 1165

ప్రేమానురాగాలతో ఉన్న సమయంలోనే వియోగ బాధను కలిగించిన ప్రియుడు, ఇక విరోధం ఏర్పడితే ఎలాంటివాడుగా ఉంటాడో?

ఇన్బం కడల్ మట్రు క్కామం అఃద్దు అడుం గాల్
తున్బం అదనిన్ పెరిదు. 1166

ప్రేమలో ఉన్న ఆనందం సముద్రం లాంటిది. కాని ప్రియుని ఎడబాటు వలన కలిగిన వేదన సముద్రం కన్న పెద్దది.

కామ క్కడుం పునల్ నీన్ది క్కరై కాణేన్
యామత్తుం యానే ఉళేన్ 1167

అర్ధరాత్రి అయినా నేను ఏ తోడూ లేకుండా ఒంటరిగా ఉన్నాను. అందువలన ప్రేమ అనే ఆనంద ప్రవాహంలో చిక్కుకొని గట్టుచేరలేక తపిస్తున్నాను.

మన్నుయిర్ ఎల్లాం తుయిట్రి అళిత్తు ఇరా
ఎన్ అల్లదు ఇల్లై తుణై. 1168

ఓ యామినీ! నువ్వు ఈలోకంలో ఉన్న జీవరాశులన్నింటినీ నిద్రపుచ్చి పాపం ఇప్పుడు నేను తప్ప వేరే తోడులేకుండా ఒంటరిగా ఉన్నావు.

కొడియార్ కొడుమ్మైయిన్ తాం కొడియ ఇన్నాళ్
నెడియ కళియుం ఇరా. 1169

రాత్రులు రోజు రోజుకూ దీర్ఘములై పోతున్నాయి. ఇది ఎంతో భయంకరంగా ఉంది. ఇది ప్రేయసీ ప్రియుల వియోగ బాధకన్నా తీవ్రమైంది.

ఉళ్ళం పోన్టు ఉళ్ వళి చ్చెల్‌గిట్ పిన్ వెళ్లనీర్
నీన్దల మన్నో ఎన్ కణ్. 1170

ప్రియుడు ఉన్న ప్రదేశానికి నా మనసు వెళ్లడానికి సాధ్యమైతే నా నల్లని చూపులు వారిని చూడ్డానికి కన్నీటి ప్రవాహంలో ఈదవలసిన అవసరం వచ్చి ఉండదు.

118. కణ్ విదుప్పళిదల్
దర్శనజనిత దుఃఖం

కణ్ తాం కలుళ్వదు ఎవన్ కోలో తణ్డానోయ్
తాం కాట్టయాం కణ్డదు? 1171

ఈ ప్రేమవ్యాధి నాకు సోకడం ఈ కళ్లు చేసిన నేరం కారణంగానే కదా? ఇప్పుడు అవేకళ్లు ప్రియుని చూసి ఏడవడం ఎందుకు?

తెరిన్దు ఉణరా నోక్కియ ఉణ్ కణ్ పరిన్దు ఉణరా
ప్పైదల్ ఉళ్లప్పదు ఎవన్? 1172

తరువాతి పరిణామాలను గురించి ఆలోచించకుండా పరవశంతో చూసిన కళ్లు ఈనాడు నా ప్రియుని ఎడబాయడం వల్ల వేదన అనుభవిస్తున్నది. మన వల్లనే అని తెలియకుండా తపించడం ఎందుకు?

కదుమెన త్తాం నోక్కి త్తామే కలుళ్లుం
ఇదు నగ త్తక్కదు ఉడైత్తు. 1173

తాముగా తుళ్లుతూ వెళ్లి వారిని చూసి ఆనందించిన కళ్లు ఈనాడు తమకు తామే ఏడుస్తున్నాయి. ఇది నవ్వు కోవలసిన విషయం.

పెయల్ ఆఱ్రా నీర్ ఉలన్ద ఉణ్ కణ్ ఉయల్ ఆఱ్ర
ఉయ్వు ఇల్ నోయ్ ఎన్కణ్ నిఱుత్తు. 1174

తప్పించుకొని జీవించలేని ప్రేమ రోగాన్ని నాకు ఇవ్వడానికి కారణమైన నా కళ్లు, ఈనాడు తాము ఏడవలేక వట్టిపోయాయి.

పడల్ ఆఱ్రా పైదల్ ఉళక్కుం కడల్ ఆఱ్రా
క్కామనోయ్ సెయ్ద ఎన్ కణ్. 1175

సముద్రం కంటె పెద్దదైన ప్రేమ వ్యాధి కలగడానికి కారణంగా ఉన్న నా కళ్లు ప్రస్తుతం నిద్రపోలేక వేదనతో అలమటిస్తున్నాయి.

ఓ ఇనిదే ఎమక్కు ఇన్నోయ్ సెయ్ద కణ్
తా అం ఇదప్పట్టదు. 1176
నా ప్రేమ వ్యాధికి కారణమైన కళ్లు నాలాగనే వాడిపోయి దుఃఖిస్తున్నాయి. ఇది నాకు ఆనందమే.

ఉళ్ణన్దు ఉళ్ణన్దు ఉళ్నీర్ అఱుగ విళైన్దు ఇళైన్దు
వేణ్డి యవర్ క్కణ్డ కణ్. 1177
ఆనాడు ఈ నయనాలు ఎన్నో ఆశలతో కోరి కోరి నా ప్రియుని చూశాయి. ఈనాడు నన్ను వదలిపెట్టి వెళ్లిన నా ప్రియుని తలుచుకుంటూ కన్నీరు కూడ ఇంకిపోగా బాధపడుతున్నాయి.

పేణాదు పెట్టార్ ఉళర్ మన్నే మఱ్ఱు అవర్
క్కాణాదు అమైవిల కణ్. 1178
నన్ను ఆదరించాలనే ఆలోచన లేక నన్ను ప్రేమించినవారు ఒకరు ఉన్నారు. వారిని చూడకుంటే నా కళ్లకు ప్రశాంతతలేదు.

వారాక్కాల్ తుంజా; వరిన్ తుంజా; ఆయిడై
అరజర్ ఉఱ్ఱన కణ్. 1179
ప్రియుడు ఇంకా వచ్చి చేరుకోలేదనే కారణంగా నిద్రపోవడంలేదు. వచ్చిన తరువాత కూడ నిద్రపోవడం లేదు. ఇలాంటి ఒక కష్టాన్ని అనుభవించడం ప్రేమికుల వల్లనే సాధ్యమవుతుంది.

మఱై పెఱల్ ఊరార్కు అరిదు అన్రాల్ ఎంపోల్
అఱైపఱై కణ్ణారగత్తు. 1180
ప్రేమికుల వేదనను దండోరా వేసి చూపించడానికి నాకళ్లే ఉన్నప్పుడు మేము దాచిపెట్టినది తెలుసుకోవడం ఊళ్లో వాళ్లకు అంత కష్టం కాదు.

119. పసప్పుఱు పరువల్
విరహంతో పాలిపోవడం

నయన్ద వర్కు నల్గామై సేర్ న్దేన్ పశన్దఎన్
వణ్బియార్కు ఉరైక్కో పిఱ? 1181

నన్ను ఎడబాసి వెళ్లడానికి నా ప్రియునికి నేను నా సమ్మతిని తెలియజేశాను. కాని ఇప్పుడు వియోగబాధ కారణంగా నా శరీరంలో పాండుర వర్ణం వ్యాపించింది. దీని గురించి నేను ఎవరి దగ్గరికి వెళ్లి చెప్పుకోను?

అవర్ తన్దార్ ఎన్నుం తగైయాల్ ఇవర్ తన్దు ఎన్
మేనిమేల్ ఊరుం పశప్పు. 1182

ఎడబాటు కారణంగా ప్రియునిచే ఏర్పడిందనే గర్వంతో పాండుర వర్ణం నా శరీరంలో అడ్డూ ఆపూ లేక వ్యాపిస్తున్నది.

సాయలుం నాణుం అవర్ కొణ్డార్ కైమ్మాఱా
నోయుం పశలైయుం తన్దు. 1183

నా ప్రియుడు నాకు పాండుర వర్ణాన్ని ఇచ్చి బదులుగా నా అందాన్నీ, సిగ్గునూ తీసుకొని వెళ్లిపోయాడు.

ఉళ్లువన్ మన్ యాన్; ఉరైప్పదు అవర్ తిఱమాల్
కళ్లం పిఱవో పశప్పు. 1184

నేను తలుచుకుంటున్నదీ, మాట్లాడేదీ వారి నిజాయితీని వారి గుణగణాలను. అలా ఉన్నప్పుడు నాకు తెలియకనే వేరే దారిలో ఈ పాండుర వర్ణం ఎలా చొరబడింది?

ఉవక్కాణ్ ఎం కాదలర్ సెల్వార్; ఇవక్కాణ్ ఎన్
మేని పశప్పు ఊర్వదు. 1185

నా ప్రియుడు నన్ను ఎడబాసి కొద్ది దూరం కూడ వెళ్లలేదు. అంతలోనే నా శరీరమంతటా పాండుర వర్ణం వ్యాపించింది కదా!

విళక్కు అఱ్ఱం పార్కుం ఇరుళే పోల్ కొణ్ కన్
ముయక్కు అఱ్ఱం పార్కుం పశప్పు. **1186**

దీపం వెలుగు తగ్గగానే వ్యాపించే చీకటి వలె ప్రియుని కౌగిలి కొద్దిగా సడలగానే ప్రేయసి శరీరమంతటా పాండుర వర్ణం వ్యాపిస్తుంది.

పుల్లిక్కిడన్దేన్ పుడై పెయర్న్దేన్; అవ్వళవిల్
అళ్లి క్కొళ్ వఱ్ఱే పశప్పు! **1187**

నా ప్రియుని కౌగలించుకొని పడుకున్నాను. తరువాత క్షణకాలం పక్కకు జరిగి పడుకున్నాను. అంతే ఒక్కసారిగా ఈ పాండుర వర్ణం నన్ను అలుముకున్నది.

పశన్దాళ్ ఇవళ్ ఎన్బదు అల్లాల్ ఇవళై
త్తుఱన్దార్ అవర్ ఎన్బార్ ఇల్! **1188**

ఈ శరీరం పాలిపోయిందని అందరూ అపనిందలు వేస్తున్నారు గాని, దీనికి కారణమైన నా ప్రియుడు నన్ను విడిచి వెళ్లాడని చెప్పేవాళ్లు ఎవరూలేరే!

పశక్క మన్నట్టాంగు ఎన్ మేని నయప్పిత్తార్
నల్‌నిలైయర్ ఆవర్ ఎనిన్. **1189**

ఎడబాసి వెళ్లడానికి నన్ను అంగీకరించేలా చేసిన నా ప్రియుడు క్షేమంగా ఉంటాడు అంటే పాండుర వర్ణం నా శరీరంలో వ్యాపించనీ!

పశప్పు ఎన ప్పేర్ పెఱుదల్ నన్ఱే నయప్పిత్తార్
నల్గామై తూఱ్ఱార్ ఎనిన్. **1190**

ఎడబాసి వెళ్లడానికి నన్ను అంగీకరింపజేసిన నా ప్రియుడు ప్రేమ లేనివాడు అని ఎవరూ అతన్ని దూషించనట్లయితే పాండుర వర్ణం కలిగిన దానను అనే పేరు నాకు రావడం మంచిదేకదా!

120. తనిప్పడర్ మిగుది
విరహ తీవ్రత

తాం వీళ్వార్ తం వీళ ప్పెట్రవర్ పెట్రారే
కామత్తు క్కాళిల్ కని. 1191

తాను ప్రేమించిన ప్రియుడు తనను ప్రేమించే భాగ్యం కలిగిన వాళ్లు, గింజలు లేని పండును పోలిన ప్రేమ జీవన ఫలాన్ని పొందిన వాళ్లవుతారు.

వాళ్ వార్క్కు వానం పయన్దట్రాల్ వీళ్ వార్క్కు
వీళ్ వార్ అళిక్కుం అళి. 1192

ప్రేమికులు ఒకరినొకరు సముచిత సమయంలో కలుసుకొని ప్రేమను పంచుకోవడం, జీవనానికి అవసరమైన సకాలంలో కురిసిన వర్షంతో సమానం.

వీళునర్ వీళప్పడు వార్క్కు అమ్మైయుమే
వాళునం ఎన్నుం సెరుక్కు. 1193

ప్రేమికులు ఎడబాయకుండా పరస్పరం ప్రేమతో కలసి ఉన్నప్పుడే వాళ్లకు ప్రేమైక జీవనం సాగిస్తున్నామనే అతిశయం ఏర్పడుతుంది.

వీళ ప్పడువార్ కెళీ ఇయిలర్ తాం వీళ్ వార్
వీళప్పడా అర్ ఎనిన్. 1194

ప్రేమించలేని దశ ఏర్పడితే ప్రియుడు స్నేహ భావం లేనివాడుగా పరిగణింప బడుతాడు.

నాం కాదల్ కొణ్డార్ నమక్కు ఎవన్ సెయ్‌బవో
తాం కాదల్ కొళ్ళాక్కడై? 1195

నేను ఇష్టపడి ప్రేమిస్తున్నట్లు వారుకూడా నన్ను ఇష్టపడాలి. అలా లేక పోయినట్లయితే వారివలన నాకు ఏం సుఖం లభించగలదు?

ఒరు తలైయాన్ ఇన్నాదు కామం కాప్పోల
ఇరుతలై యానుం ఇనిదు. 1196

కావడి కఱ్ఱ రెండువైపులా ఒకే కొలతను కలిగి ఉంటాయి. అదేవిధంగా ప్రేమ కూడ స్త్రీ పురుషులమధ్య సమానంగా వికసించాలి. ఒకవైపు మాత్రమే ఏర్పడే ప్రేమవల్ల ప్రయోజనం లేదు. దుఃఖమే కలుగుతుంది.

పరువరలుం పైదలుం కాణాన్ కొల్ కామన్
ఒరువర్ కణ్ నిన్ఱు ఒళుగువాన్? 1197

మన్మథుడు ఒకవైపునే ఉండడంవల్ల ప్రేమవ్యాధితో నేను బాధపడుతుండడం, నా శరీరంలో పాండుర వర్ణం వ్యాపించడం చూడకుండా ఉన్నాడుకాబోలు.

వీళ్ వారిన్ ఇన్‌సొల్ పెఱా అదు ఉలగత్తు
వాళ్ వారిన్ వన్ కణార్ ఇల్. 1198

ఎడబాసి వెళ్లిన ప్రియుని దగ్గరి నుండి ఒక్క మధురోక్తి కూడారాని పరిస్థితుల్లో ఈలోకంలో జీవనం సాగిస్తున్న యువతి కన్న రాతి మనస్కులు (దేనినైనా భరించేశక్తి కలిగినవారు) ఎవరూ ఉండరు.

నశై ఇయార్ నల్కార్ ఎనినుం అవర్ మాట్టు
ఇశైయుం ఇనియ సెవిక్కు. 1199

ప్రేమించినవాడు నామీద ప్రేమ చూపించక నన్ను ఎడబాసి ఉన్నప్పటికీ ప్రియుని ప్రస్తుతిస్తున్న మాటలు నా చెవుల్లో తేనెను వర్షిస్తున్నట్లు ఉన్నాయి.

ఉఱా అర్కు ఉఱునోయ్ ఉరైప్పాయ్ కడలై
చ్చెఱా అళియ్; వాళియ నెంజు. 1200

ఓ మనసా! నువ్వు వర్ధిల్లు! నీమీద ప్రేమాభిమానాలు లేనివారి దగ్గర నీ బాధలను చెప్పి ఓదార్పు పొందడం కన్న సముద్రానికి ఏతాము ఎత్తడం సులభమైన పని.

121. నినైందు అవర్ పులంబల్
ప్రేమికుల విలాపం

ఉళ్లినుం తీరా ప్పెరు మగిళ్ సెయ్‌దలాల్
కళ్లినుం కామం ఇనిదు. 1201

కల్లుతాగినప్పుడు మాత్రమే ఆనందాన్ని ఇస్తుంది. కాని తలచినంత మాత్రంలోనే హృదయానికి కలిగించే ఆనందం మధురమైంది.

ఎనైత్తు ఒన్ఱు ఇనిదే కాణ్ కామం తాం వీళ్ వార్
నినైప్ప వరువదు ఒన్ఱు ఇల్. 1202

ప్రియుడు నన్ను ప్రేమతో కౌగలించుకొన్నది తలుచుకుంటేచాలు. వియోగసమయంలో కలిగే దుఃఖం కలగడం లేదు. కాబట్టి ఏవిధంగా చూసినా ప్రేమ మధురమైందే.

నినైప్పవర్ పోన్ఱు నినైయార్ కొల్ తుమ్మల్
సినైప్పదు పోన్ఱు కెడుం. 1203

తుమ్ము వస్తున్నట్లుగా ఉండి రాకుండా ఆగిపోయింది. అదేవిధంగా నా ప్రియుడు కూడ నన్ను తలుచుకోవాలని అనుకొని తలుచుకోకుండా ఆగిపోయాడా?

యాముం ఉళంగొల్ అవర్ నెంజత్తు ఎన్నెంజత్తు
ఓ ఉళరే అవర్. 1204

నా ప్రియుడు నా హృదయంలో ఎడబాయకుండా ఉన్నట్లు, అతని హృదయాన్ని ఎడబాయకుండా నేను ఉన్నానా?

తమ్ నెంజత్తు ఎమ్మై క్కడి కొణ్డార్ నాణార్ కొల్
ఎమ్ నెంజత్తు ఓవా వరల్. 1205

ప్రియుడు తన హృదయంలో నాకు చోటు ఇవ్వకుండా తాను మాత్రం నా హృదయంలో సిగ్గులేకుండా ప్రవేశించాడు.

మఱ్ఱుయాన్ ఎన్ ఉళేన్ మన్నో అవరొడు యాన్
ఉఱ్ఱనాళ్ ఉళ్ల ఉళేన్. 1206
ప్రియునితో కలసి నేను ఆనందంగా గడపిన రోజులను తలచుకొని ప్రాణాలతో నిలిచి ఉన్నాను. మరి దేనిని తలచుకొని నేను ప్రాణాలతో ఉండగలను?

మఱప్పిన్ ఎవన్ ఆవన్ మఱ్కొల్? మఱప్పు అఱియేన్
ఉళ్లినుం ఉళ్లం సుడుం. 1207
మతిమరపు అనేదే లేకుండా తలచుకుంటూ ఉన్నప్పుడే వియోగ బాధ నన్ను కాల్చి వేస్తున్నదే! ఇక తలచుకోకుండా ఉంటే ఏమవుతుందోకదా!

ఎనైత్తు నినైప్పినుం కాయార్ అనైత్తు అన్రో
కాదలర్ సెయ్యుం సిఱప్పు! 1208
నేను ఎంత తలచుకొన్నప్పటికీ నా ప్రియుడు కోపగించుకోడు. నా ప్రియుడు నాకు చేసే పెద్ద సహాయం అదేకదా?

విళియుమ్ ఎన్ ఇన్నుయిర్ వేఱల్లం ఎన్బార్
అళియిన్మై ఆఱ్ఱ నినైన్దు. 1209
'మనం ఇరువురం ఒక్కటే, వేరు వేరు కాదు' అని చెప్పిన నా ప్రియుడు దయాదాక్షిణ్యాలు లేక నన్ను వదలిపెట్టి వెళ్లిపోయాడు. దానిని తలచుకొని దుఃఖించడం వలన నా ప్రాణాలు కొద్దికొద్దిగా పోతున్నది.

విడా అదు సెన్రారై క్కణ్ణి నాల్ కాణ
ప్పడా అది; వాళి మది 1210
ఓ చంద్రుడా! నువ్వు చిరకాలం వర్ధిల్లాలి. నన్ను ఎడబాయకుండా ఉన్న నా ప్రియుడు ఎడబాసి వెళ్లాడు. నా ప్రియుని నేను కళ్లతో వెతికి కనిపెట్టడానికి నువ్వు మాయం కాకుండా నాకు తోడుగా ఉండాలి.

122. కళవునిలై ఉరైత్తల్
స్వప్నాలు

కాదలర్ తూదొడు వన్ద కనవినుక్కు
యాదు సెయ్వేన్ కొల్ విరున్దు? 1211

ఈరోజునాకు కలలో ప్రియుడు పంపిన సందేశం వచ్చింది. బదులుగా ఆ కలకు నేను ఏమి విందు పెట్టి సత్కరించగలను?

కయల్ ఉణ్ కణ్ యాన్ ఇరప్ప త్తూంజిన్ కలన్దార్క్కు
ఉయల్ ఉణ్మై శాఱ్ఱువేన్ మన్. 1212

నా ప్రార్థనకు సమ్మతించి నా కాటుక కళ్లు నిద్రపోవాలి. అప్పుడు కలలో వచ్చిన నా ప్రియునికి నేను ఇంకా ప్రాణాలతో ఉన్నట్లు చెబుతాను.

ననవినాల్ నల్గాదవరై క్కనవినాల్
కాణ్డలిన్ ఉణ్డు ఎన్ ఉయిర్. 1213

ప్రియుడు నా జ్ఞాపకాలలోకి వచ్చి నా మీద ప్రేమాభిమానాలను వర్షించడం లేదు. అయినప్పటికీ స్వప్నంలో అయినా నా ప్రియుని చూడగలుగుతున్నందువల్ల నా ప్రాణాలు పోకుండా ఇంకా నిలిచి ఉన్నాయి.

కనవినాన్ ఉణ్డాగుం కామం ననవినాన్
నల్గారై నాడిత్తరఱ్కు. 1214

నా ప్రియుడు నేరుగా వచ్చి నా మీద ప్రేమ చూపడం లేదు. కాని 'కల' నా ప్రియుడు ఎక్కడ ఉన్నాడో తెలుసుకొని వచ్చి చూపించి నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది.

ననవినాల్ కణ్డదూ ఉం ఆంగె; కనవుమ్ తాన్
కణ్డ పొళ్ళుదే ఇనిదు. 1215

ప్రియుని ప్రత్యక్షంగా చూసినప్పుడు ఆనందం కలిగింది. ఇప్పుడు కలలో చూసినప్పుడుకూడ అదే ఆనందం కలుగుతోంది.

ననవు ఎన ఒన్ఱిల్లై ఆయిన్ కనవినాల్
కాదలర్ నీంగలర్ మన్. 1216

తటాలుమని మెలకువవచ్చి కలచెదరిపోకుండా ఉన్నట్లయితే ఆ కలలో నేను కలుసుకొన్న ప్రియుని ఎడబాయకుండా ఉండవచ్చుకదా!

ననవినాల్ నల్గా క్కొడియార్ కనవినాల్
ఎన్ ఎమ్మై పీళిప్పదు. 1217

నేరుగా వచ్చి ప్రేమానురాగాలు చూపని కఠినహృదయుడు అయిన నా ప్రియుడు కలలో వచ్చి నా విరహవేదనను అధికం చేయడం ఎందుకు?

తుంజుంగాల్ తోళ్ మేలర్ ఆగి విళిక్కుం గాల్
నెంజత్తర్ ఆవర్ విరైన్దు. 1218

నిద్రపోతున్నప్పుడు కలలో వచ్చి, నా భుజాలమీద వాలి నాకు ఆనందాన్ని కలిగించినవాడు మేలుకొన్నప్పుడు ఎక్కడికీ వెళ్లిపోలేదు; నా హృదయం అంతటా ఆవరించి స్థిరంగా ఆవాసం ఏర్పరచుకున్నాడు.

ననవినాల్ నల్గారై నోవర్ కనవినాల్
కాదలర్ క్కాణాదవర్. 1219

కలలో ప్రియుని చూడలేనివాళ్లు మాత్రమే ప్రియుడు నేరుగా వచ్చి చూడలేదే అని బాధపడతారు.

ననవినాల్ నం నీత్తార్ ఎన్బర్ కనవినాల్
కాణార్ కొల్ ఇవ్వూరవర్. 1220

నా ప్రియుడు నన్ను ఎడబాసి ఉన్నాడని అతన్ని అందరూ నిందిస్తున్నారు. ఆవిధంగా ఎడబాసి వెళ్లిన తమ ప్రియులను ఊరివాళ్లు స్వప్నంలో చూడ్డంలేదా?

123. పొళుదుకండు ఇరంగల్
సంధ్యాసమయం

మాలైయో అల్లై మణన్దార్ ఉయిర్ ఉణ్ణుం
వేలై నీ వాళ్హిపొళుదు. 1221

నీవు సంధ్యా సమయంగా ఉండక ప్రియుని ఎడబాసి ప్రేయసి ప్రాణాలను తాగే వేలాయుధంగా ఉన్నావు నువ్వు వర్ధిల్లు!

పున్కణ్ణై వాళ్హి మరుళ్ మాలై ఎంకేళ్ పోల్
వన్ కణ్ణదో నిన్ తుణై? 1222

కాంతివిహీనమైన ఓ సంధ్యాకాలమా! నువ్వుకూడ మాలాగ బాధపడుతున్నావా? నా ప్రియునిలాగ, నీ ప్రియుడు కూడ దయా దాక్షిణ్యాలు లేనివాడా?

పని అరుంబి పైదల్ కొళ్ మాలై తుని అరుంబి
త్తున్బం వళర వరుం. 1223

చెంత నా ప్రియుడు ఉన్నపుడు భయపడుతూ పాండుర వర్ణంతో వచ్చే సంధ్యా సమయం నేడు నా ప్రాణాలను తోడుతూ నాకు తీరని దుఃఖాన్ని కలిగిస్తోంది.

కాదలర్ ఇల్ వళ్హి మాలై కొలై క్కళత్తు
ఏదిలర్ పోల వరుం. 1224

ప్రేయసీ ప్రియులు ఒకరినొకరు ఎడబాసి ఉన్నప్పుడు వచ్చే సంధ్యాసమయం, యుద్ధరంగంలో శత్రువులు విసరుతున్న ఖడ్గంలాగ వేగంగా వస్తూ ఉంది.

కాలైక్కు చ్చెయ్ద నన్ఱు ఎన్ కొల్? ఎవన్ కొల్యాన్
మాలైక్కు చ్చెయ్ద పగై! 1225

సంధ్యాసమయం సమీపించగానే ప్రేమికుల బాధ అధికమవుతూ ఉంటుంది. అందువల్ల ఎడబాసి ఉన్న ప్రేమికులు 'ప్రాతః కాలానికి మేముచేసిన ఉపకారం ఏమిటి? సంధ్యా సమయానికి మేము చేసిన అపకారం ఏమిటి?' అని చెప్పుకొని బాధ పడుతున్నారు.

మాలైనోయ్ సెయ్దల్ మణన్దార్ అగలాద
కాలై అఱిన్దదు ఇలేన్. 1226

సాయం సంధ్య ఇంత భయంకరమైన వేదన కలిగిస్తుందని ప్రియుడు నన్ను ఎడబాయకుండా ఉన్నప్పుడు నాకు తెలియకపోయింది.

కాలై అరుంబి ప్పగల్ ఎల్లాం పోదు ఆగి
మాలై మలరుం ఇన్నోయ్. 1227

ప్రేమ అనేది ప్రభాత సమయాన మెల్లగా చిపురించి, పగలంతా పెరిగి సాయం సంధ్యలో పుష్పించే ఒక వ్యాధి.

అళల్ పోలుం మాలైక్కు తూదు ఆగి ఆయన్
కుళల్ పోలుం కొల్లుం పడై. 1228

గొల్లవాని వేణునాదం ప్రియుని ఎడబాటు కారణంగా నన్ను దహించి వేస్తున్న సంధ్యాసమయాన్ని తెలియజేసే దూతలాగ వచ్చింది. అది యుద్ధరంగంలో శత్రువులను హతమార్చే ఆయుధాల శబ్దంలాగ నా చెవుల్లో ప్రతిధ్వనిస్తూ ఉంది.

పదిమరుణ్డు పైదల్ ఉళక్కుం మదిమరుణ్డు
మాలై పడర్ తరుం పోళ్దు. 1229

నా బుద్ధి జ్ఞానాలను వివసత్వం చేసే ఈ సాయంసంధ్యా సమయం ఈ ఊరినంతా దఃఖంలో ముంచెత్తి వేస్తున్నట్లు నాకు తోస్తున్నది.

పొరుళ్ మాలై యాళరై ఉళ్లి మరుళ్ మాలై
మాయుం ఎన్ మాయా ఉయిర్. 1230

డబ్బు సంపాదించుకొని రావాలని వెళ్లిన నా ప్రియుని తలచుకుంటూ జీవిస్తున్నాను. కాని మైమరపించే ఈ సంధ్యా సమయం నా ప్రాణాలను హరించివేస్తున్నదే!

124. ఉఱుప్పునలన్ అళిదల్
అవయవాల సౌందర్య క్షీణత

సిఱుమై నమక్కు ఒళియచ్చేణ్ సెన్ఱార్ ఉళ్ళి
నఱుమలర్ నాణిన కణ్. 1231

విరహవేదనలో ముంచివేసిన తన ప్రియుడు ఎక్కడో దూరదేశాలకు వెళ్ళిపోయాడని బాధపడుతున్న ప్రేయసి కళ్లు సౌందర్య విహీనములై పుష్పాలముందు సిగ్గుపడుతున్నాయి.

నయన్దవర్ నల్గామై సొల్లువ పోలుం
పశన్దు పనివారుం కణ్. 1232

ప్రియుడు ప్రస్తుతం తన మీద ప్రేమానురాగాలు చూపించలేదని నయనాలు పాండుర వర్ణం పొంది కన్నీళ్లు కురిపిస్తున్నాయి.

తణన్దమై చాల అఱివిప్ప పోలుం
మణన్ద నాళ్ వీంగియ తోళ్. 1233

కౌగిలించుకున్నప్పుడు ఉప్పొంగిన భుజాలు నేడు చిక్కిపోయి ఉన్నాయి. ప్రియుని ఎడబాటును తెలియజేస్తున్నాయి కాబోలు.

పణైనీంగి పైన్దొడి సోరుం తుణై నీంగి
త్తొల్గవిన్ వాడియ తోళ్. 1234

ప్రియుని ఎడబాసి ఉన్నందువల్ల బలంగా ఉన్న భుజాలు పూర్వమున్న అందాలను కోల్పోయాయి. బంగారు గాజులు కూడ జారి కింద పడిపోతున్నాయి.

కొడియార్ కొడుమై ఉరైక్కుం తొడియొడు
తొల్కవిన్ వాడియ తోళ్. 1235

గాజులు జారి కింద పడిపోతున్నాయి. భుజాలు సౌందర్యాన్ని కోల్పోయి నన్ను ఎడబాసి ఉన్న నా ప్రియుని క్రూరత్వాన్ని ఊళ్లో వాళ్లందరికీ తెలియజేస్తున్నాయి.

తొడియొడు తోళ్ నెగిళ్గ నోవల్ అవర్రై
క్కొడియార్ ఎనక్కూఱల్ నొన్దు. 1236

నా భుజాలు సన్న బడడం, గాజులు జారి కింద పడిపోవడం చూసినవాళ్లు నా ప్రియుడు దయాదాక్షిణ్యాలు లేనివాడని చెబుతున్నప్పుడు నా హృదయం బాధపడుతున్నది.

పాడు పెఱుదియో నెంజే కొడియార్క్కు ఎన్
వాడు తోళ్ పూశల్ ఉర్రైత్తు! 1237

ఓ నా హృదయమా! దయాదాక్షిణ్యాలు లేక నన్ను ఎడబాసి వెళ్లిన అతనితో వాడి కృశించిపోయిన నా భుజాల బాధను చెప్పి పేరు సంపాదించుకో!

ముయంగి క్కైగళై ఊక్క ప్పశన్దదు
పైన్దొడి ప్పేదై నుదల్. 1238

గట్టిగా కౌగిలించుకొన్న చేతుల బిగి కొద్దిగా సడలగానే, ఆ చిన్న ఎడబాటును కూడ ఓర్చుకోలేక నా ప్రేయసి నుదురు పాండుర వర్ణం దాల్చింది.

ముయక్కు ఇడై త్తణ్వాళి పోళ్గ ప్పశప్పు ఉట్రు
పేదై పెరుమళై క్కణ్. 1239

బిగి కౌగిలిలో ఉన్నప్పుడు నడుమ చల్లని గాలి దూరితే దానినే ఒక పెద్ద ఎడబాటుగా భావించి ప్రేయసి విశాలమైన నయనాలు పాండుర వర్ణం దాల్చాయి.

కణ్ణిన్ పశప్పో పరువరల్ ఎయ్దిన్ట్రే
ఒణ్ణుదల్ సెయ్దదు కణ్డు. 1240

తీవ్రమైన విరహవేదన కారణంగా ఫాలభాగం పాండుర వర్ణం దాల్చింది. దానిని చూసి ఆమె కళ్లు కూడ వైవర్ణ్యం చెంది వేదనతో పరితపించాయి.

125. నెంజొడు కిళత్తల్

స్వగతం

నినైత్తు ఒన్రు సొల్లాయొ నెంజే ఎనైత్తు ఒన్రు
ఎవ్వనోయ్ తీర్క్కుం మరున్దు? 1241

ఓ మనసా! ఏ మందుతోనూ నయం కాని నా ప్రేమవ్యాధి నయం కావడానికి ఏదైనా ఒక మందును ఆలోచించి చెప్పవా?

కాదల్ అవర్ ఇలరాగ నీ నోవదు
పేదైమై వాళి ఎన్ నెంజు. 1242

ఓ మనసా! నువ్వు వర్ధిల్లు! ప్రియుడు మన ప్రేమను గౌరవించి రానప్పుడు నువ్వు మాత్రం అతన్ని తలచుకొని బాధపడ్డం అవివేకం.

ఇరున్దు ఉళ్లి ఎన్బరిదల్ నెంజే! పరిన్దుళ్లల్
పైదల్ నోయ్ సెయ్‌దార్ కణ్ ఇల్. 1243

ఓ మనసా! విరహవేదనకు గురిచేసిన ప్రియునికి మనమీద దయా దాక్షిణ్యాలు లేనప్పుడు నువ్వుమాత్రం అతన్ని తలచుకొని బాధపడ్డం ఎందుకు?

కణ్ణుం కొళచ్చేఱి నెంజే! ఇవైయెన్నై
త్తిన్నుం అవర్ క్కాణల్ ఉఱ్ఱు. 1244

ఓ మనసా! నువ్వు ప్రియుని దగ్గరకు వెళ్లినప్పుడు నా కళ్లను కూడ పిలుచుకొని వెళ్లు. లేకపోతే వారిని చూడాలంటూ ఆ కళ్లు నన్నే తినివేస్తున్నట్లు ఉన్నాయి.

సెఱ్ఱార్ ఎనక్కై విడల్ ఉణ్డో నెంజే యామ్
ఉఱ్ఱాల్ ఉఱా అదవర్? 1245

ఓ మనసా! మనం ప్రేమించినప్పటికీ మన దగ్గరికి రాని అతను మనల్ని ద్వేషిస్తున్నాడని భావించి అతని మీదున్న ప్రేమను వదులుకోవచ్చా?

కలన్దు ఉణర్తుం కాదలర్ క్కణ్డాల్ పులన్దు ఉణరాయ్
పొయ్క్కాయ్వు కాయ్దు ఎన్నెంజు. 1246

ఓ మనసా! కౌగిలించుకొని ప్రణయకలహాన్ని పోగొట్టే ప్రియుని మీద కోపం తెచ్చుకోకుండా ఉన్న నువ్వు ఇప్పుడు అతనిపై చూపుతున్న కోపం వట్టిదేకదా!

కామం విడు ఒన్ఱోనాణ్ విడు; నల్ నెంజే!
యానో పొటేన్ ఇవ్విరణ్డు. 1247

ఓ నా మంచి హృదయమా! ఒకటి ప్రేమతో బాధపడ్డమైనా వదలిపెట్టు. లేకపోతే దానిని ధైర్యంగా చెప్పలేకపోతున్న సిగ్గునైనా వదలిపెట్టు. ఈ రెంటినీ ఒకే సమయంలో ఓర్చుకునే శక్తి నాకు లేదు.

పరిన్దు అవర్ నల్గార్ ఎన్ఱు ఏంగి ప్పిరిన్దవర్
పిన్ సెల్వాయ్; పేదై; ఎన్ నెంజు. 1248

ప్రియుడు నామీద ప్రేమలేక ఎడబాసి వెళ్లిపోయాడని బాధపడుతున్న అదే సమయంలో ప్రియుని వెనుకనే వెళ్లి తిరుగుతున్న నా హృదయం ఒక అవివేకి.

ఉళ్లత్తార్ కాదలవర్ ఆగ ఉళ్లి నీ
యారుళై చ్చేటి ఎన్ నెంజు? 1249

ఓ మనసా! ప్రియుడు హృదయంలోనే ఆవాసం ఏర్పరచుకొని ఉండగా నువ్వు అతన్ని తలచుకుంటూ ఎక్కడ వెతుకుతున్నావు?

తున్నా త్తుఱన్దారై నెంజత్తు ఉడై యేమా
ఇన్నుం ఇళత్తుం కవిన్. 1250

ఎడబాసి వెళ్లిన ప్రియుని తలపుల్లో పెట్టుకోవడం వలన శరీరం సౌందర్య విహీనమై క్షీణించి పోతోంది.

126. నిఱైయళిదల్
స్థైర్యం కోల్పోవడం

కామక్కణిచ్చి ఉడైక్కుం నిఱై యెన్నుం
నాణుత్తాళ్ వీళ్త్త కదవు. 1251
ప్రేమవాంఛ అనేది గొడ్డలిగా మారి, సిగ్గు అనే తాళం వేసి ఉన్న మనోధైర్యమనే తలుపును బద్దలు చేస్తూ ఉంది.

కామమ్ ఎన ఒన్ఱో కణ్ణిన్ఱు ఎన్ నెంజత్తై
యామత్తుం ఆళుం తొళిల్. 1252
ప్రేమవాంఛ అనేది దయాదాక్షిణ్యాలు కించిత్తైనా లేనిది. ఎందుకంటె అది అర్ధరాత్రి అయినప్పటికీ నా హృదయంపై అధికారం చలాయించి నన్ను బాధపెడుతూ ఉంది.

మఱైప్పేన్ మన్ కామత్తైయానో? కుఱిప్పిన్రి
త్తుమ్మల్ పోల్ తోన్ఱి విడుం. 1253
ఎంతో ప్రయత్నంచేసి అణచుకొన్నప్పటికీ తుమ్ము మనల్ని మీరి బయటకు వస్తుంది. అదేవిధంగా ప్రేమ భావం కూడ ఎంతో ప్రయత్నించినప్పటికీ బయటకు చూపించి వేస్తుంది.

నిఱైయుడై యేన్ ఎన్బేన్ మన్ యానో? ఎన్కామం
మఱై యిఱన్దు మన్ను పడుం. 1254
నేను ఎంతో మనోధైర్యం కలిగినదానను అని నానమ్మకం. కాని నా ప్రేమను ఎంతగా దాచుకొన్నప్పటికీ అది బహిర్గతమైంది.

సెట్రార్ పిన్ సెల్లా పెరున్తగైమై కామనోయ్
ఉట్రార్ అఱివదు ఒన్ఱు అన్ఱు. 1255
తనను వదలిపెట్టి వెళ్లిన ప్రియుని శత్రువుగా భావించి అతని వెంట వెళ్లని మనోధైర్యం ప్రేమరోగంతో బాధపడుతున్న వాళ్లకు ఉండదు.

సెట్రవర్ పిన్ సేఱల్ వేణ్డి అళిత్తరో
ఎట్రు ఎన్నై ఉట్ర తుయర్. 1256

నన్ను వదలి వెళ్లిన ప్రియుని వెతుక్కుంటూ వెళ్లే పరిస్థితి నా హృదయానికి కల్పించిన ప్రేమ వ్యాధి ఎంతటి బలమైందో కదా?

నాణ్ ఎన ఒన్రో అఱియలం కామత్తాల్
పేణియార్ పెట్ప సెయిన్. 1257

మనమీద ప్రేమగొన్నవారు మన మీదున్న ప్రేమ కారణంగా మనకు ఇష్టమైనవి చేస్తున్నప్పుడు సిగ్గు అనే సదాచారం ఉన్నట్లే నాకు తెలియడంలేదు.

పన్మాయ క్కళ్వన్ పణిమొళి అన్ట్రో నం
పెణ్మై ఉడైక్కుం పడై. 1258

సౌశీల్యమనే నా స్థైర్యాన్ని బద్దలుచేసే సైన్యంగా ఉన్నది, మాయలెన్నో తెలిసిన నా ప్రియుని ప్రేమపూరితములైన మాటలేకదా!

పులప్పల్ ఎన చ్చెన్ట్రేన్; పుల్లినేన్ నెంజం
కలత్తల్ ఉఱువదు కణ్డు. 1259

ప్రియునితో ప్రణయకలహం చేయాలని వెళ్లాను. కాని నా హృదయం నన్ను వదలిపెట్టి వారితో కలిసి పోవడం చూసి నేను నా పట్టుదలను వదలుకొని అతన్ని ఆలింగనం చేసుకున్నాను.

నిణమ్ తీయిల్ ఇట్టన్న నెంజినార్కు ఉణ్డో
పుణర్న్దు ఊడి నిఱ్పేం ఎనల్. 1260

నిప్పులో పడవేసిన వెంటనే కరిగిపోయే కొవ్వులాంటి మృదు హృదయం కలిగిన వాళ్లు సంగమించిన తరువాత ప్రణయకలహంలో స్థిరంగా ఉండడానికి వీలవుతుందా?

127. అవర్వయిన్ విదుంబల్

వలపు పెంపు

వాళ్ అఱ్రు ప్పు ట్క్రొ్ర్ద కణ్ణుం; అవర్ సెన్ర
నాళ్ ఒఱ్రి త్తేయ్న్ద విరల్. 1261

వస్తారు వస్తారు అని దారితెన్నులు చూస్తూ కళ్లు కాంతిని కోల్పోయాయి. ఎడబాసి ఉన్న దినాలను గోడమీద చుక్కలుగా గుర్తులు పెట్టి వాటిని తడిమి తడిమి లెక్క పెట్టడం వల్ల వేళ్లు అరిగిపోయాయి.

ఇలంగిళాయ్! ఇన్రు మఱప్పిన్ ఎన్ తోళ్ మేల్
కలంగళియుం కారిగై నీత్తు. 1262

ఓ చెలీ! ప్రియుని ఎడబాసి ఉన్న నేను విరహబాధను మరిచిపోవడానికి ప్రయత్నించాను. అందువల్ల నా భుజాలు అందాలను కోల్పోయి సన్నబడ్డాయి. తమంతట తామే గాజులు కూడ జారిపోతున్నాయి.

ఉరన్ నశైఇ ఉళ్లం తుణైయాగ చ్చెన్రార్
వరల్ నశైఇ ఇన్నుం ఉళేన్. 1263

ఉత్సాహమే తోడుగా తీసుకొని జయించాలనే ఆకాంక్షతో వెళ్లిన నా ప్రియుడు త్వరలో తిరిగివస్తాడు. దానికోసమే నేను ప్రాణాలతో ఉన్నాను.

కూడియ కామం పిరిన్దార్ వరవు ఉళ్లి
క్కోడు కొడు ఏఱుం ఎన్ నెంజు. 1264

ప్రేమానురాగాలతో కలసిమెలసి ఉన్న నా ప్రియుడు నన్ను ఎడబాసి వెళ్లాడు. అతడు ఎప్పుడు వస్తాడోనని నా హృదయం చెట్టు చిటారుకొమ్మపై కూర్చొని ఎదురు చూస్తూ ఉంది.

కాణ్గ మన్ కొణ్గనై క్కణ్ణార; క్కణ్డపిన్
నీంగుం ఎన్ మెన్తోళ్ పశప్పు. 1265

నా కళ్లారా ప్రియుని చూస్తాను. చూసిన తరువాతనే నా శరీరంలో వ్యాపించిన పాండుర వర్ణం తొలగిపోతుంది.

వరుగ మన్ కొణ్ గన్ ఒరునాళ్; వరుగువన్
పైదల్ నోయ్ ఎల్లాం కెడ. 1266

నన్ను దుఃఖ సముద్రంలో ముంచెత్తివెళ్లిన నా ప్రియుడు తప్పకుండా ఒకరోజు వస్తాడు. వస్తే నా వేదన పూర్తిగా తొలగిపోయే విధంగా అతనితో ఆనందంగా గడుపుతాను.

పులంపేన్ కొల్ పుల్లువేన్ కొల్లో కలప్పేన్ కొల్
కణ్ అన్న కేళిర్ వరిన్? 1267

నా కంటిపాప అయిన నా ప్రియుడు రాగానే అతనితో ప్రణయ కలహం వహించేదా? లేక గట్టిగా ఆలింగనం చేసుకునేదా? లేక అలక, కలయిక రెండూ కలసిచేసేదా? ఆ ఆనందాన్ని తలచుకొన్నప్పుడు ఏదీ అర్థం కావడం లేదు.

వినై కలన్దు వెన్టగ వేన్దన్; మనై కలన్దు
మాలై అయర్ కం విరున్దు. 1268

మన నాయకుడు తాను అనుకున్న పనిలో విజయం సాధించాలి. (అతడు గెలిస్తే అప్పుడు నా భర్త కూడ తిరిగివస్తాడు) అలా జరిగితే నేను సాయంత్రం విందు భోజనం సిద్ధం చేస్తాను.

ఒరునాళ్ ఎళునాళ్ పోల్ సెల్లుం సేణ్ సెన్టార్
వరునాళ్ వైత్తు ఏంగుబవర్కు. 1269

దూర ప్రాంతాలకు వెళ్లిన ప్రియుడు తిరిగివచ్చే రోజు కోసం ఎదురు చూసేవాళ్లకు ప్రతిరోజూ ఒక యుగంగా తోస్తుంది.

పెఱిన్ ఎన్నాం పెట్రక్కాల్ ఎన్నాం ఉఱిన్ ఎన్నాం
ఉళ్లం ఉడైత్తు క్క క్కాల్? 1270

వేదనను భరించలేక మనోధైర్యాన్ని కోల్పోయిన తరువాత ప్రేమికులు ఒకరినొకరు కలుసుకోవడం వల్లగాని, ఆలింగనం చేసుకోవడం వల్లగాని ఏమి ప్రయోజనం?

128. కుఱిప్పఱివుఱుత్తల్
భావ ప్రకటన

కరప్పినుం కైయిగన్దు ఒల్లానిన్ ఉణ్ కణ్
ఉరైక్కల్ ఉఱువదు ఒన్రు ఉణ్డు. 1271

బయటికి చెప్పక దాచుకోవడానికి ప్రయత్నించినప్పటికీ దాగకుండా చూపులు చెప్పగల సందేశం ఒకటుంది. అది ఎడబాటును సహించలేని ప్రేమ.

కణ్ నిఱైన్ద కారిగై క్కాంబు ఏర్ తోళ్ పేదైక్కు
ప్పెణ్ నిఱైన్ద నీర్మై పెరిదు. 1272

కంటికి విందులు చేసే అందం, వెదురును పోలిన భుజాలు కలిగిన నా ప్రేయసికి సౌశీల్యమే గొప్ప అందం.

మణియిల్ తిగళ్దరు నూల్పోల్ మడన్తై
అణియిల్ తిగళ్ వదు ఒన్రు ఉణ్డు. 1273

రత్నాల హారంలో కనిపించకుండా దాగిన దారంలాగ యువతి అందంలో నన్ను పారవశ్యంలో ముంచెత్తే భావం ఏదో ఉంది.

ముగై మొక్కుళ్ ఉళ్లదు నాట్రంపోల్ పేదై
నగై మొక్కుళ్ ఉళ్లదు ఒన్రు ఉణ్డు. 1274

వికసించని మొగ్గలో సువాసనలు దాగి ఉన్నట్లు యువతి చిరునవ్వు అనే మొగ్గలో ఆమె ప్రియుని జ్ఞాపకాలు నిండి ఉంటాయి.

సెఱిదొడి సెయ్దిఱన్ద కళ్లం ఉఱుదుయర్
తీర్క్కుమ్ మరున్దు ఒన్రు ఉడైత్తు. 1275

రకరకాల రంగు గాజులను ధరించిన నా అందాలరాశి కొంటె చూపుల్లో తీవ్రమైన నా వేదనను పోగొట్టగల మందు ఉంది.

పెరిదు ఆఱ్ఱి ప్పెట్ప క్కలత్తల్ అరిదు ఆఱ్ఱి

అన్బు ఇన్మై సూళ్వదు ఉడైత్తు. 1276

ప్రియుడు నన్ను గట్టిగా కౌగిలించుకున్నాడు. మళ్లీ అతను నన్ను ఎడబాసి వెళ్తున్న సూచన అది తెలియచేస్తున్నది.

తణ్ అం తుఱైవన్ తణన్దమై నమ్మినుం

మున్నం ఉణర్న్ద వళై. 1277

జల సమృద్ధితో కూడిన ప్రాంతాల నుండి వచ్చిన ప్రియుని కౌగిలిలో నేను ఉన్నాను. అతడు నన్ను వదలి వెళ్తున్నాడనే విషయాన్ని ముందుగానే సూచిస్తున్నట్లుగా నాచేతి గాజులు జారిపోయాయి.

నెరునఱ్ఱు చ్చెన్ఱార్ ఎం కాదలర్; యాముం

ఎళు నాళేం మేని పశన్దు. 1278

నిన్ననే నా ప్రియుడు నన్ను ఎడబాసి వెళ్లాడు. అయినప్పటికీ ఎన్నో రోజులు గడిచిపోయినట్లు పాండుర వర్ణం నా శరీరమంతటా వ్యాపించిందే!

తొడినోక్కి మెన్తోళుం నోక్కి అడినోక్కి

అఃద్దు ఆణ్డు అవళ్ సెయ్దదు. 1279

విరహవేదన కారణంగా జారిపోతున్న గాజులను, సన్నబడిన భుజాలను చూసిన నా ప్రేయసి తన పాదాలవైపు చూసింది. అది ప్రియుని వెన్నంటి వెళ్లాలనే తన కోరికను సూచన ద్వారా తెలియజేసినట్లుంది.

పెణ్ణినాల్ పెణ్మై ఉడైత్తు ఎన్బ కణ్ణినాల్

కామనోయ్ సొల్లి ఇరవు. 1280

తన ప్రేమవాంఛను కళ్లద్వారా తెలియజేసి ప్రియునితో కలసివెళ్లడానికి సిద్ధంగా ఉన్న ఈమె స్త్రీత్వానికే స్త్రీత్వాన్ని చేకూర్చినట్లుంది.

129. పుణర్చి విదుంబల్
సంగమాభిలాష

ఉళ్ల క్కళి త్తలుం కాణ మగిళ్ దలుం
కళ్లుక్కు ఇల్ కామత్తిఱ్కు ఉణ్డు. 1281
కల్లుతాగితేనే ఆనందం. అయితే ప్రేమ అలాంటిది కాదు. తలచుకొంటేనే ఆనందం. ప్రేమికులు ఒకరినొకరు చూసుకొంటేనే ఆనందం.

తినైత్తుణైయుం ఊడామై వేణ్డుం పనైత్తుణైయుం
కామం నిఱైయ వరిన్. 1282
తాటిచెట్టు అంత ఎత్తుగా ప్రేమ వృద్ధిచెందినపుడు నువ్వు గింజంత ప్రణయ కలహం లేకుండా ఉండాలి.

పేణాదు పెట్పవే సెయ్యినుం కొణ్గనై
క్కాణాదు అమైయల కణ్. 1283
నాపై ప్రేమానురాగాలను చూపక ప్రియుడు తన ఇష్టంవచ్చినట్లు ప్రవర్తిస్తూ ఉన్నప్పటికీ నా కళ్లు మాత్రం అతన్ని చూడకుండా ప్రశాంతంగా ఉండవు.

ఊడఱ్ కణ్ సెన్రేన్ మన్ తోళి! అదు మఱన్దు
కూడఱ్ కణ్ సెన్రదు ఎన్ నెంజు. 1284
ప్రణయకలహం చేయాలని వెళ్లినప్పటికీ, నా హృదయం దానిని మరిచిపోయి అతనితో సంగమించడానికి అంగీకరించింది. అదే ప్రేమలో ఉన్న ఔన్నత్యం.

ఎళుదుం గాల్ కోల్కాణా క్కణ్ణే పోల్ కొణ్ గన్
పళి కాణేన్ కణ్డ విడత్తు. 1285
కళ్లకు కాటుక పెడుతున్న సమయంలో కాటుక పుల్ల కనిపించదు. అదేవిధంగా ప్రియుని చూసినప్పుడు అతనిదోషాలను నేను మరిచిపోతాను.

కాణుంగాల్ కాణేన్ తవఱాయ; కాణాక్కాల్
కాణేన్ తవఅల్లవై. 1286

వారు నా దగ్గర ఉన్నప్పుడు వారి తప్పులు ఏవీ నాకు కనిపించవు. వారు దగ్గర లేనప్పుడు వారి తప్పులు తప్ప వేరేదీ కనిపించదు.

ఉయ్త్తల్ అఱిన్దు పునల్ పాయ్బవరే పోల్
పొయ్త్తల్ అఱిన్దు ఎన్ పులందు. 1287

ప్రవాహం వెల్లువలో కొట్టుకు పోతానని తెలిసికూడ నీటిలో దూకేవారిలాగ, గెలుపు లభించదు అని తెలిసినప్పటికీ ప్రణయ కోపం వహించడం వల్ల ఏమి ప్రయోజనం?

ఇళిత్తక్క ఇన్నా సెయినుం కళిత్తార్కు
క్కళ్ళట్రే కళ్వనిన్ మార్బు. 1288

కల్లుతాగి మైమరిచినవారికి ఆ కల్లు మీద మరింత ప్రీతి ఏర్పడుతుంది. అదేవిధంగా నువ్వునన్ను ఎంతగా వేదనకు గురిచేసినప్పటికీ నీ వక్షస్థలం నన్ను పరవశుని చేస్తూ ఉంది.

మలరినుం మెల్లిదు కామం; సిలర్ అదన్
సెవ్వి తలైప్పడువార్. 1289

ప్రేమ మాధుర్యం పువ్వుకన్న ఎంతో మృదువైంది. దానిని మృదువుగా పొందడానికి ప్రయత్నించేవారు చాలా కొద్దిమందే ఉన్నారు.

కణ్ణిన్ తునిత్తే కలంగినాళ్ పుల్లుదల్
ఎన్నినుం తాన్ విదుప్పుట్రు. 1290

ప్రేయసి చూపులతో తన ప్రణయకోపాన్ని తెలియజేసింది. దగ్గరికి వెళ్లగానే నాకంటె వేగంగా వచ్చి నన్ను గట్టిగా కౌగిలించుకొంది.

130. నెంజొడు పులత్తల్
మనస్సును మందలించడం

అవర్ నెంజు అవర్క్కు ఆదల్ కణ్డుం ఎవన్ నెంజే
నీ ఎమక్కు ఆగాదదు? 1291

ఓ మనసా! మనల్ని తలచుకోకుండా ఉండడానికి అతని మనసు అతనికి తోడుగా ఉన్నప్పుడు నువ్వుమాత్రం ఎందుకు నాకు తోడుగా ఉండక అతనినే తలుచుకుంటూ కృశించడం ఎందుకు?

ఉఱా అదవర్ క్కణ్డ కణ్ణుం అవరై
చ్చెఱా అరెన చ్చేఱి ఎన్ నెంజు. 1292

ఓ మనసా! వారు మనమీద ప్రేమ చూపించడం లేదని తెలిసిన తరువాత కూడ మనల్ని అసహ్యించుకోరనే నమ్మకంతో అతని దగ్గరికి వెళ్తున్నావుకదా?

కెట్టార్కు నట్టార్ ఇల్ ఎన్బదో నెంజే! నీ
పెట్టాంగు అవర్ పిన్ సెలల్? 1293

ఓ మనసా! నీవు నన్ను వదలిపెట్టి అతని వెన్నంటి వెళ్లావు. అది ఎలా ఉందంటే కష్టాలలో బాధపడుతున్నవారికి స్నేహితులు తోడుగా ఉండరని చెబుతున్నట్లు ఉంది.

ఇని అన్న నిన్నొడు సూళ్వార్ యార్ నెంజే!
తుని సెయ్దు తువ్వాయ్ కాణ్ మట్రు. 1294

ఓ మనసా! మొదట ప్రణయకలహం వహించి దాని తరువాత దాని ఫలితాన్ని సంగమంలో అనుభవించుదామని అనుకోవు. ఇలాంటి విషయాలు నీకు ఎవరు చెబుతారు? నేను చెప్పను.

పెఱా అమై అంజుం; పెఱిన్ పిరువు అంజుం;
అఱా అ ఇడుంబైత్తు ఎన్ నెంజు. 1295

నా మనసును కష్టాలు తరుముకుంటూ వస్తున్నాయి. ప్రియుని చూడలేదే అనేభయం, అతను వస్తే మళ్లీ వెళ్లిపోతాడేమో అనే భయం.

తనియే ఇరున్దు నినైత్త క్కాల్ ఎన్నై
త్తినియ ఇరున్దదు ఎన్ నెంజు. 1296

ఒంటరిగా ఉన్నప్పుడు ప్రియుని ఎడబాటు తలుచుకుంటే నా మనసు నన్నే తినివేసినంత బాధ కలుగుతుంది.

నాణుం మఱన్దేన్ అవర్ మఱక్కల్లా ఎన్
మాణా మడ నెంజిల్ పట్టు. 1297

నా ప్రియుని మరిచిపోలేక వాడి వత్తులై పోతున్న నా మనసుతోపాటు మరిచి పోరాని సిగ్గును కూడ మరిచిపోయాను.

ఎళ్లిన్ ఇళివాం ఎన్డు ఎణ్ణి అవర్ తిఱం
ఉళ్లుం ఉయిర్ క్కాదల్ నెంజు. 1298

నన్ను ఎడబాసివెళ్లిన ప్రియుని నిందించడం తనకే నీచమని తెలిసినందువల్ల అతని గుణగణాలను మాత్రమే ప్రేమతో నిండిన నా హృదయం తలుచుకుంటూ ఉంది.

తున్బత్తిఱ్కు యారే తుణై యావార్ తాముడైయ
నెంజం తుణైయల్ వళి? 1299

కష్టాలు పైబడినప్పుడు దానిని ఓర్చుకోవడానికి మనసే సహాయంగా లేకపోతే మరి ఎవరు తోడుగా ఉంటారు?

తంజం తమరల్లర్ ఏదిలార్ తామ్ ఉడైయ
నెంజం తమర్ అల్ వళి. 1300

మన హృదయమే మనకు బంధువుగా లేనప్పుడు మిగిలినవాళ్లు ఎలా బంధువులుగా ఉంటారు?

131. పులవి

ప్రణయ కలహం

పుల్లాదు ఇరా అప్పులత్తై; అవర్ ఉఱుం
అల్లల్ నోయ్ కాణ్ కం సిఱిదు. 1301

అతను విరహవేదనతో అల్లాడుతుండడం చూడ్డంకోసం ప్రణయ కలహం వహించి అతనికి కౌగిలి ఇవ్వకుండా కొంతసేపు పోట్లాడు.

ఉప్పు అమైన్దట్రాల్ పులవి; అది సిఱిదు
మిక్కట్రాల్ నీళ విడల్. 1302

ప్రణయ కలహానికి, సమాగమానికి మధ్య ఉన్న సమయం ఉప్పులాగ మితంగా ఉండాలి. కాలవ్యవధి అధికమైతే ఆహారంలో ఉప్పు అధికమైనట్లు.

అలన్దారై అల్లల్ నోయ్ సెయ్దట్రాల్ తమ్మై
ప్పులన్దారై ప్పుల్లా విడల్. 1303

ప్రణయ కలహంలో ఉన్నప్పుడు ప్రియుని కోపాన్ని పోగొట్టి కౌగలించుకోకపోవడం అనేది కష్టాలలో ఉన్నవారిని మరింత కష్టాలకు గురిచేసినట్లు ఉంటుంది.

ఊడియ వర్రై ఉణరామై వాడియ
వళ్లి ముదల్ అరిన్దట్రు. 1304

ప్రణయకలహం వహించి ఉన్నవారిపై ప్రేమ చూపించక దూరంగా ఉంచడం అనేది అంతకు ముందే వాడిపోయి ఉన్న తీగను మొదలంట కోసినట్లు అవుతుంది.

నలత్తగై నల్లవర్కు ఏర్ పులత్తగై
పూ అన్న కణ్ణార్ అగత్తు. 1305

పుష్పాలను పోలిన చూపులు కలిగిన యువతులు హృదయంలో పుట్టే ప్రణయ కలహం సభ్యతా సంస్కారాలు కలిగిన ప్రియులకు అందం చేకూరుస్తుంది.

తునియుం పులవియుం ఇల్లాయిన్ కామం
కనియుం కరుక్కాయుం అఱ్ఱు. 1306

ప్రేమికుల మధ్య చిన్నదో పెద్దదో ప్రణయ కలహం ఏర్పడి దానివలన కలిగే ఆనందంతో కూడిన జీవితం సాగించాలి. అలాలేకపోతే మగ్గిపోయిన పండులాగ, ముదరని పచ్చికాయలాగ జీవితం నిష్ప్రయోజనమవుతుంది.

ఊడలిన్ ఉణ్డు ఆంగు ఓర్ తున్బం పుణర్వదు
నీడువదు అన్ఱు కొల్ ఎన్ఱు. 1307

ప్రేమికులు ఇరువురూ సమాగమ సుఖసంతోషాలతో గడుపుతున్న సమయం ఎక్కడ తరిగిపోతుందేమోనని అనుకోవడం వల్ల ప్రణయ కలహంలోనూ ఒకరకమైన వేదన ప్రేమికులకు ఉంది.

నోదల్ ఎవన్ మఱ్ఱు నొన్దార్ అఃద్దు అఱియుం
కాదలర్ ఇల్లా వఴి. 1308

'మనల్ని తలుచుకునే కదా బాధపడుతున్నారు' అనేది గ్రహించలేని ప్రియుడు లేనప్పుడు బాధపడడం వలన ఏమి ప్రయోజనం?

నీరం నిఴలదు ఇనిదే; పులవియుం
వీఴునర్ కణ్ణే ఇనిదు. 1309

నీడలో ఉన్న నీరు చల్లగానూ, తీయగానూ ఉంటుంది. అదేవిధంగా ప్రేమైక హృదయుల ప్రణయకలహం కూడ మధురంగానే ఉంటుంది.

ఊడల్ ఉణంగ విడువారోడు ఎన్ నెంజం
కూడువేం ఎన్బదు అవా. 1310

ప్రణయకలహాన్ని శాంతింపజేయక కృశింపజేసి వేడుకచూసేవారితో కలసి ఉందామని నా హృదయం తహతహలాడ్డానికి అణచుకోలేని ఆశయే కారణం.

132. పులవి నుణుక్కం
ప్రణయ కలహ సూక్ష్మత

పెణ్ ఇయలార్ ఎల్లారుం కణ్ణిన్ పొదు ఉణ్బర్
నణ్ణేన్ పరత్తనిన్ మార్బు. 1311

యువతులందరూ నిన్ను తలుచుకొని కళ్లతో ఆస్వాదించడం వల్ల సౌశీల్యంలేని నీ వక్షస్థలాన్ని నేను కౌగిలించుకోను.

ఊడి యిరున్దేమా త్తుమ్మినార్ యాం తమ్మై
నీడువాళ్గ ఎన్బాక్కు అఱిన్దు. 1312

ప్రణయకలహంలో ఉన్నప్పుడు అతను తుమ్మాడు; వెంటనే ప్రణయకోపం మరిచిపోయి నువ్వు 'చిరంజీవ!' అని దీవిస్తావని.

కోట్టుప్పూ చ్చూడినుం కాయుం ఒరుత్తియై
క్కాట్టియ చూడినీర్ ఎన్ఱు. 1313

కొమ్మమీద పూచిన పుష్పాలను కొన్ని నేను అలంకరించుకున్నాను. ఏ యువతికి చూపించడం కోసం వీటిని ధరించావని ప్రియురాలు నామీద అలుకపూనింది.

యారినుం కాదలం ఎన్ఱేనా ఊడినాళ్
యారినుం యారినుం ఎన్ఱు. 1314

'మరి ఎవరికన్నా అధికంగా నిన్నే ప్రేమించాను' అని ప్రేమాతిశయంతో చెప్పాను. ప్రేయసి ఆ మాటలను తప్పుగా అర్థం చేసుకొని 'ఎవరికన్నా? ఎవరికన్నా?' అని ప్రశ్నించి నాపై ప్రణయకోపం పూనింది.

ఇమ్మై ప్పిఱప్పిల్ పిరియలం ఎన్ఱేనా
క్కణ్ నిఱై నీర్ కొణ్డవళ్. 1315

'ఈ జన్మలో మన బంధం వీడిపోదు' అని నేను చెప్పగానే అలా అయితే మరుజన్మ అనేది ఒకటి ఉందా? అప్పుడు మనమధ్య ఎడబాటు ఉంటుందని చెబుతున్నావా?' అని అడిగి కళ్లల్లో నీళ్లు పెట్టుకుంది ప్రేయసి.

ఉళ్లినేన్ ఎన్ఱేన్ మఱ్ఱు ఎన్ మఱన్దీర్ ఎన్ఱెన్నై
ప్పుల్లాళ్ పులత్త క్కనళ్. 1316

'నిన్ను తలచుకొన్నాను' అని ప్రియురాలితో చెప్పడం ఆలస్యం, అలా అయితే నువ్వు నన్ను మరిచిపోయినందు వల్లనేకదా తలచుకోవడానికి వీలైంది?' అని అడిగి 'ఎందుకు మరిచిపోయారు?' అని ప్రణయకలహం వహించింది.

వళుత్తినాళ్ తుమ్మినే నాగ అళిత్తు అళుదాళ్
యార్ ఉళ్లి త్తుమ్మినీర్ ఎన్ఱు? 1317

తుమ్మాను. అలవాటు ప్రకారం ఆమె నన్ను దీవించింది. వెంటనే ఏమి సందేహమో, 'నేను ఇక్కడ ఉండగా ఎవరు మిమ్మల్ని తలచుకున్నారు?' అని అడిగి ఏడవడం ప్రారంభించింది.

తుమ్ము చ్చెఱుప్ప అళుదాళ్ నుమర్ ఉళ్లల్
ఎమ్మై మఱైత్తిరో ఎన్ఱు? 1318

ప్రేయసి ప్రణయకోపం తెచ్చుకుంటుందని భయపడి తుమ్ము ఆపుకున్నాను. దానిని చూసి 'మీకు ఆత్మీయులైన వాళ్లు మిమ్మల్ని తలుచుకోవడం నాకు తెలియకుండా దాస్తున్నారా?' అని అడిగి ఏడ్చింది.

తన్నై ఉణర్త్తినుం కాయుం పిఱర్క్కు నీర్
ఇన్నీరర్ ఆగుదిర్ ఎన్ఱు? 1319

నేను వినయ విధేయతలతో ఆమె ప్రణయకోపాన్ని పోగొట్టి ఆమెను ఆనందింపజేశాను. వెంటనే ఆమె 'ఓహో! నువ్వు ఇలాగే మిగిలిన యువతుల దగ్గర కూడ ప్రవర్తిస్తావుకదా?' అని చెప్పి విలపించింది.

నినైత్తు ఇరున్దు నోక్కినుం కాయుం అనైత్తు నీర్
యార్ ఉళ్లి నోక్కినీర్ ఎన్ఱు? 1320

అసమానమైన ఆమె సౌందర్యాన్ని తలచుకొని రెప్పలార్పకుండా ఆమెనే చూస్తూ ఉన్నాను. ప్రేయసి అది గమనించి 'ఎవరితోనన్ను పోల్చి చూస్తున్నారు?' అని కోపం తెచ్చుకుంది.

133. ఊడల్ ఉవగై
ప్రణయ కలహ మాధుర్యం

ఇల్లై తవఱు అవర్కు ఆయినుం ఊడుదల్
వల్లదు అవర్ అళిక్కు మాఱు. 1321

ఏ తప్పూలేని సమయంలో కూడ ప్రేమికుల మధ్య ఏర్పడే ప్రణయ కలహం వాళ్ల ప్రేమను వృద్ధి చేస్తుంది.

ఊడలిన్ తోన్ఱుం సిఱుతుని నల్ అళి
వాడినుం పాడు పెఱుం. 1322

ప్రేమికులమధ్య పుష్పించిన ప్రేమానురాగాలు కొద్దిగా కృశించడానికి ప్రణయకోపం కారణంగా ఉన్నప్పటికీ దానివలన ఏర్పడే కొద్దిబాధ కూడ మెచ్చుకోదగిందే.

పులత్తలిన్ పుత్తేళ్ నాడు ఉణ్డో నిలత్తొడు
నీర్ ఇయై న్దన్నార్ అగత్తు? 1323

నేలలో నీరు కలిసిపోయినట్లుగా ప్రేమానురాగాలతో కలసిమెలసి ఉన్న ప్రేమికులు ప్రణయకలహం వహించడం కన్న నూతన ప్రపంచం వేరొకటి ఉంటుందా?

పుల్లి వీడా అప్పులవియుళ్ తోన్ఱుమ్ ఎన్
ఉళ్ళం ఉడైక్కుం పడై. 1324

ఒకరి నొకరు గట్టిగా కౌగిలించుకోని కారణం ప్రణయకలహం. ఆ ప్రణయకలహంలోనే నా మనోధైర్యాన్ని బద్ధలుచేసే సైన్యం కూడ దాగి ఉంది.

తవఱిలర్ ఆయినుం తాం వీళ్వార్ మెన్ఱోళ్
అగఱలిన్ ఆంగు ఒన్ఱు ఉడైత్తు. 1325

ఎలాంటి తప్పు చేయని పరిస్థితుల్లో కూడ తన హృదయాన్ని దోచుకున్న ప్రేయసి ప్రణయకలహానికి గురై ఆమె సన్నని బాహువుల నుండి వైదొలగి ఉండడంలోనూ ఆనందం ఉంది.

ఉణలినుం ఉణ్డదు అఱల్ ఇనిదు; కామం
పుణర్ దలిన్ ఊడల్ ఇనిదు. 1326

భుజించడం కన్న భుజించిన ఆహారం జీర్ణం కావడం ముఖ్యం. అదేవిధంగా కౌగిలికన్నా ప్రణయకలహం వహించడంలోనే ప్రేమికులకు సుఖం ఉంది.

ఊడలిల్ తోట్రవర్ వెన్డార్; అదు మన్నుం
కూడలిల్ కాణ ప్పడుం. 1327

ప్రణయకలహం అనే యుద్ధంలో ఓడిపోయినవారే గెలిచినవారు. ఈ నిజం ప్రణయకలహం ముగిసిన తరువాత తెలుస్తుంది.

ఊడి ప్పెఱుగువం కొల్లో నుదల్ వెయర్ప
క్కూడలిల్ తోన్టియ ఉప్పు. 1328

నుదుటిమీద చెమటబిందువులు మొలకెత్తే విధంగా సంగమించడం వలన ఏర్పడిన ఆనందం మళ్లీ ఒక పర్యాయం ప్రణయకలహం ద్వారా పొందవచ్చు కదా?

ఊడుగ మన్నో ఒళియిళై; యాం ఇరప్ప
నీడుగ మన్నో ఇరా. 1329

కాంతులు వెదజల్లే ముఖం కలిగిన అందాల ప్రేయసి ప్రణయకోపం వహించాలి. ఆమె ప్రణయకోపాన్ని పోగొట్టడానికి నేను ఆమెను బ్రతిమలాడాలి. ఈ ఆనందం అనుభవించడానికై ఈరాత్రి సుదీర్ఘంగా కొనసాగాలి.

ఊడుదల్ కామత్తిఱ్కు ఇన్బం; అదట్కు ఇన్బం
కూడి ముయంగ ప్పెఱిన్. 1330

ఒకరికొకరు ముద్దుగా పైపైకి కోపం తెచ్చుకొని ఎడబాసి ఉండడం అనేది ప్రణయకలహం. ఇరువురూ కలసిన తరువాత ప్రణయ సుఖాన్ని అధికంగా అనుభవించడానికి ఇది సహాయం చేస్తుంది. కాబట్టి ప్రణయ కలహం వహించడం ఒక మధురమైన కృత్యమవుతుంది.

తిరుక్కుఱళ్

అకారాది క్రమ పట్టిక

కేడుం పెరుక్కముం ఇల్లల్ల; నెంజత్తు 115
కొక్కొక్క కూంబుం పరువత్తు;! మఱ్ఱదన్ 490